సమావేశము – III
వాల్యూం – I
నెం. 4

వెల : రూ. 180–00
27 జూలై, 2024
శనివారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. 2023–2024 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ. ... 01

2. వాయిదా ప్రతిపాదనలు ... 105

3. 2024–2025 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ –వ్యయ పట్టిక (బడ్జెట్) పై జరిగిన సాధారణ చర్చకు ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక & ప్రణాళిక మరియు ఇంధన) ప్రత్యుత్తరం. ... 105

J. 122

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్.ప్రసన్న కుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీమతి ఎస్. నాగమణి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎస్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
		శ్రీ సి.కె.వినోద్‌కుమార్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(మూడవ సమావేశం - నాలుగవ రోజు)

శనివారము, జూలై 27, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER:– I am to announce to the House that the Cut Motions to the Demands for Grants for the year 2024-2025 will be received upto 5.00 P.M. today, the 27th July, 2024.

2024–25 సంవత్సరానికి వార్షిక ఆదాయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ. చర్చను ప్రారంభించవలసిందిగా శ్రీ హరీష్‌రావు గారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట):– ధన్యవాదాలు అధ్యక్షా. నేను ప్రారంభించే ముందు మీకు, ప్రభుత్వానికి ఒక చిన్న విజ్ఞప్తి. మేము మాట్లాడేటప్పుడు టివి స్క్రీన్‌లలో మమ్మల్ని చూపించడం లేదు అధ్యక్షా. నిన్న, మొన్న కూడా అట్లానే అయింది. మొన్న పార్లమెంటులో రాహుల్‌గాంధీగారు కూడా అదే చెప్పారు. వారు మాట్లాడుతుంటే టివి స్క్రీన్ చూపించడం లేదని ఆయన చెప్పారు. రాహుల్ గాంధీకి వారసులమని చెప్పుకునే మీరు కనీసం అలాంటి పనులు చేయకుండా మేము మాట్లాడేటప్పుడు ప్రతిపక్షాన్ని టివిల్లో చూపించాలి, టివి స్క్రీన్లు తిప్పొద్దని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

రెండవది - గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు చాలా అనుభవజ్ఞులు. వారు ప్రతిపక్షంలో కూడా పదేళ్ళు ఉన్నారు. మేము మాట్లాడేటప్పుడు అంతరాయం కలిగించకుండా... గతసంవత్సరం 2023-24 బడ్జెట్ పై ఇక్కడ (ప్రతిపక్షం)నుంచి భట్టిగారు దాదాపు గంట సేపు మాట్లాడారు. ఆర్థిక మంత్రిగా నేను అక్కడ కూర్చుని ఉన్నాను. ఒక్కసారి కూడా మా మంత్రులు గానీ, నేను గానీ సీట్లలోనుంచి లేవలేదు, ఒక్క నిమిషం కూడా డిస్టర్బ్ చేయలేదు. వారు మొత్తం మాట్లాడిన తరువాతనే నేను సమాధానం ఇచ్చాను. కాబట్టి ఆ సంయమనం ఉండాలని నేను మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ..

మిస్టర్ స్పీకర్:– హరీష్‌రావు గారూ, మీ మొట్టమొదటి ప్రసంగంలో మిమ్మల్ని టివిలలో చూపించడం లేదని చెప్పారు. అది పొరపాటు. అందరినీ పర్‌ఫెక్ట్‌గా టివిలలో చూపిస్తున్నాము.

శ్రీ డి.శ్రీధర్ బాబు (మంథని):– అధ్యక్షా, హరీష్ రావుగారు సీనియర్ శాసన సభ్యులు, వారి ప్రతి మాటను కూడా గౌరవిస్తున్నాము. వారు కూడా లెజిస్లేటివ్ మంత్రిగా, ఫైనాన్స్ మినిస్టరుగా పనిచేశారు. వారు ఈరోజు రాహుల్‌గాంధీగారి ప్రస్తావన తీసుకువచ్చారు. రాహుల్‌గాంధీగారిని టివిలల్లో ఎన్నిసార్లు చూపిస్తున్నారో దానికంటే పదిరెట్లు ఎక్కువ సార్లు చూపిస్తున్నాము. వారు న్యాయపరంగా కరెక్టుగా మాట్లాడితే, సందర్భాన్ని పురస్కరించుకుని మాట్లాడితే ఇంకో పదిసార్లు కూడా చూపించడానికి మీ అనుమతి ద్వారా, లేదంటే మీ కార్యాలయం నుంచి చూపెడతారని మాకు గొప్ప నమ్మకం ఉంది.

రెండవది- అప్పుడు భట్టిగారు వాస్తవాలు మాట్లాడారు, వాస్తవాలు మాట్లాడారు కనుకనే మీదగ్గరి నుంచి కూడా (బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు) ఏ అంతరాయం లేకుండేది. దయచేసి హరీష్‌రావుగారు కూడా వారికున్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని వాస్తవాలు మాట్లాడితే తప్పకుండా సభ సజావుగా జరుగుతుందని నా అభిప్రాయం అధ్యక్షా.

(ఒక్కసారి మైకు ఇవ్వండని గౌరవ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ టి. హరీష్ రావు:- సార్, ఇట్లా మంత్రులు సీట్లలోనుంచి లేవడం సబబు కాదు. దయచేసి కూర్చోండి, అట్లా ఉండదు. అన్నా ఎల్.ఎ.మినిస్టరుగారూ, కొంచెం చెప్పండి. అధ్యక్షా, గౌరవనీయులు ఎల్.ఎ.మినిస్టరు గారు రాహుల్ గాంధీగారి బాటలో నడుస్తామని చెప్పారు. అదే రాహుల్ గాంధీ గారు పాంచ్ న్యాయ్ గురించి చెప్పారు. ఎం.ఎల్.ఎలు పార్టీ మారితే వెంటనే డిస్‌క్వాలిఫై కావాలన్నారు, కావున పార్టీలు మారిన వారితో వెంటనే రాజీనామా చేయించండి.

(షేమ్ షేమ్.. అని బీఆర్ఎస్ సభ్యులు అన్నారు)

రెండవది అధ్యక్షా, మేము కూడా సబ్జెక్టే మాట్లాడతాం, we will not deviate from the subject. పదేళ్ళు మేము కూడా ప్రభుత్వంలో ఉన్నాము. మా అనుభవాలను ఈ ప్రభుత్వానికి, ఈ రాష్ట్రానికి మేలు జరిగే విధంగా వాస్తవాలు మాట్లాడే ప్రయత్నమే చేస్తాము. అయితే ఒక్క రిక్వెస్టు అధ్యక్షా, బడ్జెట్ సమావేశాలు మొత్తం నాలుగు రోజులే పెట్టారు. పద్దులపై కూడా మాట్లాడే అవకాశం తక్కువగా ఉంది. అందువల్ల కొంచెం ఎక్కువ సమయం ఇవ్వండి. మేము ఈ రాష్ట్రం కోసం, ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఈ ప్రభుత్వానికి కొన్ని మంచి సూచనలు ఇస్తాము. కొంచెం దయచేసి అంతరాయం కలిగించకుండా సమయం ఇవ్వాలని విజ్ఞప్తి.

అధ్యక్షా, the more a Government blames others, the more it reveals its own failures and inabilities. ఏ ప్రభుత్వమైతే ఇతరులను ఎక్కువగా నిందిస్తుందో, ఆ ప్రభుత్వం తన అసమర్థతను, వైఫల్యాలను బయటపెట్టుకుంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి వ్యాఖ్యానించడానికి ఈ మాటలు సరిగ్గా సరిపోతాయి. బడ్జెట్ ప్రసంగం అంతా బీఆర్ఎస్‌ను తిట్టిపోయడం కోసం తయారు చేసినట్టు ఉంది. ఒక రాజకీయ కరపత్రంలాగా ఉంది. బడ్జెట్ ప్రసంగానికి ఉండాల్సిన గంభీరత గానీ, దార్శనికత గానీ ఏమాత్రం కనపడలేదు. Formulation of policy కన్నా humiliation of opposition మీదనే భట్టిగారు ఎక్కువ దృష్టిపెట్టినట్లుగా కనపడ్డది.

అధ్యక్షా, నేను సూటిగా ఒక్క మాట అడుగుతున్నాను. ఎన్ని రోజులు మా పేరు చెప్పి బ్రతుకుతారు? మీరు చేసింది ఏందో, చెయ్యబోయేది ఏందో గది చెప్పండ్రి. ఎనిమిది నెలలు గడుస్తున్నాయి.

(మీరు పది సంవత్సరాలు ఉన్నారు అధికారంలో, ఏం చేశారంటూ అధికార పార్టీ సభ్యులు అన్నారు.)

మన రాష్ట్రంలో దశ, దిశలేని పాలన నడుస్తోంది. ఈరోజు వరకు ఒక్క పాలసీని సమగ్రంగా రూపొందించలేదు, ప్రజలకు వెల్లడించలేదు. ఎంతసేపు ఉత్త రాజకీయ రొద. కాయ కొరుకుడు మాటలు. విజన్ లేదు, విషయం లేదు. ఇప్పటివరకు సాధించిన ఒక్క విజయం లేదు. ఆర్థిక మంత్రిగారు స్వీపింగ్ కామెంట్లు చేయడంలో సిద్ధ హస్తులని ఈ బడ్జెట్ నిరూపించింది. ఒకవైపు బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్ళుగా అన్ని రంగాలలో పూర్తిగా వైఫల్యం చెందిందని రాశారు, మరొకవైపు ఇదే బడ్జెట్ పుస్తకంలో రాష్ట్ర తలసరి ఆదాయం 3 లక్షల 47 వేల 829 రూపాయలని చెబుతున్నారు. ఇంత సెల్ఫ్ కంట్రడిక్షనా అధ్యక్షా. ఇంత కన్ఫ్యూజనా, ఇంత కుట్రనా అని నేను అడుగుతున్నాను. ఎందుకంటే 2014వ సంవత్సరంలో మా ప్రభుత్వం అధికారం చేపట్టినపుడు దేశ తలసరి ఆదాయం, ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినపుడు తెలంగాణ రాష్ట్రం/మనం 11వ స్థానంలో ఉన్నాము.

10.10 ఉ. అధ్యక్షా, మా పది సంవత్సరాల పాలనా ఫలితం.. ఈరోజు గోవా, సిక్కింలాంటి చిన్న రాష్ట్రాలను

మినహాయిస్తే, తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలపడం జరిగింది. అధ్యక్షా, భట్టిగారిని నేను అడుగుతా ఉన్నా. తలసరి ఆదాయం ఇంత గొప్పగా పెరిగిందంటే పదేళ్ల మా పాలన ఫలితమా, ఎనిమిది నెలల్లో మీ పరిపాలనలో పెరిగిందా అని దయచేసి చెప్పాలని నేను కోరుతున్నా. ఒకసారి గుండె మీద చేయి వేసుకుని చెప్పండి. ఎవరి పరిపాలనలో ఈ రోజు దేశంలో తలసరి ఆదాయంలో మొదటి స్థానంలో నిలబడ్డది? అధ్యక్షా, నాలుగున్నర లక్షలు లేని జీఎస్‌డీపీని పద్నాలుగున్నర లక్షలకు తీసుకుపోయింది మా బీఆర్ఎస్ పాలననా, మీ 8 నెలల కాంగ్రెస్ పాలననా అని నేను అడుగుతా ఉన్నాను. 2014లో దేశ జీడీపీకి తెలంగాణ కంట్రిబ్యూషన్ 4.1 శాతం అయితే, ఈరోజు అది 5 శాతానికి పెరిగిందంటే ఇది 10 ఏళ్ల మా శ్రమ ఫలితమా, 8 నెలల మీ డ్రామా ఫలితమా అని నేను అడుగుతా ఉన్నా అధ్యక్షా.

అధ్యక్షా, 2013-14లో కోటి ఏడు లక్షల టన్నులున్న పంటల ఉత్పత్తిని నాలుగు కోట్ల టన్నులకి తీసుకుపోయింది మా పరిపాలన ఫలితమా మీ 8 నెలల పాలననా అని నేను అడుగుతున్నా. మేము వ్యవసాయానికి ఏమీ చేయకుండానే నాలుగు రెట్లు ఎక్కువ పంట పండిందా? తెలంగాణ రాష్ట్రం వచ్చిన నాడు కరెంటు పరిస్థితి ఏంది? ఆనాడు అడ్డు, అదుపు లేని కరెంటు కోతలు, పారిశ్రామికవేత్తలు ఇందిరా పార్కు దగ్గర ధర్నాలు, వ్యవసాయానికి అర్ధరాత్రి కరెంటు, గృహ అవసరాలకు పట్టపగలు కరెంటు కోతలు! కాని ఆరు నెలల్లోనే పరిస్థితి చక్కదిద్ది వ్యవసాయానికి చాలినంత కరెంటు ఇచ్చాం, రెండేళ్ల వ్యవధిలో అన్ని రంగాలకు నాణ్యమైన 24 గంటల కరెంటు ఇచ్చిన ప్రభుత్వం మా ప్రభుత్వం కాదా అధ్యక్షా? ఇవన్నీ చూస్తుంటే ఈ చెయ్యి పార్టీ వాళ్లు కూడా చెవుల్లో పుష్పగుచ్ఛాలు పెడతారని భట్టిగారి ప్రసంగం విన్నాక అర్థమవుతోంది అధ్యక్షా. ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 7778 మెగావాట్లు. పురోభివృద్ధి లేదని మీరు చెప్పిన ఒక్క దశాబ్దంలోనే తెలంగాణ స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 19,483 మెగావాట్లకు పెరిగింది. మీరు చేసిందానికంటే మూడింతలు చేశాం. ఈ మధ్య అదనంగా 1400 మెగావాట్లు ఎన్‌టీపీసీ నుండి కూడా వచ్చింది. మీ ఇందిరమ్మ రాజ్యంలో తలసరి విద్యుత్తు వినియోగం ఎంతుందో తెలుసా? 1196 యూనిట్లు. అనుకున్నంత అభివృద్ధి సాధించలేదని గౌరవ ఆర్థిక మంత్రిగారు చెప్పిన బీఆర్ఎస్ పాలనలో తలసరి విద్యుత్తు వినియోగం 2349 యూనిట్లకు పెరిగింది. ఇదంతా కాదు భట్టన్నా. ఇంత పెరిగింది, అంత పెరిగింది అని నేను చెబుతా, బుక్కులల్లో ఉంటది కుల్లంకుల్లా. మీరు ఒక్క పది నిమిషాలు టీ బ్రేక్ ఇవ్వండి. నేను, భట్టిగారు పోయి, అసెంబ్లీ ముంగట గన్‌పార్కు దగ్గర రోడ్డుమీద నిలబడతాం. రోడ్డు మీద పోయే పది మందిని బీఆర్ఎస్ పాలనలో కరెంటు మంచిగుందా, కాంగ్రెస్ వచ్చిన 8 నెలల్లో కరెంటు మంచిగుందా అనడుగుదాం. కుల్లంకుల్లా జనం చెబుతారు కదా అధ్యక్షా. మాది బాగలేదు, బాగలేదు, పురోభివృద్ధి సాధించలేదని మాటలు చెబితే అయిపోతదా?

ఈ కరెంటు గురించి గౌరవ మన సభానాయకులు ఇదే అసెంబ్లీలో అప్పుడు తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుడిగా ఇటువైపు ఉండి, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మీద రేవంత్‌రెడ్డి గారన్న మాటలు నేను ఒక్కసారి గుర్తుచేయదలచుకున్నా. ఆనాటి కాంగ్రెస్ పాలనలో తన తండ్రిగారు చనిపోతే ఊళ్లో దహన సంస్కారాలు చేసిన తరువాత, కరెంటు లేకపోతే గంటల సేపు ఎదురు చూసి, కరెంటు లేక, నీళ్లు లేక నెత్తిమీద నీళ్లు చల్లుకుని, ఇంటికాడికి పోయిన అని రేవంత్ రెడ్డిగారు ఆనాటి కాంగ్రెస్ పార్టీ పాలనలో కరెంటు పరిస్థితి గురించి ఇదే సభలో చెప్పారు అధ్యక్షా. ఇవ్వాళ పరిస్థితి ఏడికొచ్చిందంటే.. చివరికి గౌరవ మంత్రులో, ముఖ్యమంత్రి గారో ఎక్కడన్నా మీటింగ్‌లు పెట్టుకుంటే జనరల్‌గా పోలీసు వాళ్లు భద్రత కోసం వెళతారు. మీటింగులకు పోలీసువాళ్లు పోయి, భద్రత కోసం వాళ్లు నిలబడితే అధ్యక్షా, ఈ రోజు కరెంటోళ్లు పోయి, నిలబడుతున్నారు. పోలీసోళ్లతోపాటు, ఏడ మంత్రిగారి మీటింగున్నా, ముఖ్యమంత్రిగారి మీటింగున్నా కరెంటోళ్లు జనరేటర్లు పట్టుకుని నిలబడుతున్నారు.

(షేమ్, షేమ్ ..అని ప్రతిపక్ష బీఆర్ఎస్‌పార్టీ సభ్యుల నినాదాలు)

అప్పుడు కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత మా పార్టీలో ఉన్న కేశవరావు గారింటికి పోయినారు. ముఖ్యమంత్రిగారు లోపలికి పోయారు, బయట కరెంటు పోయింది. అది పత్రికల్లో ప్రముఖంగా వచ్చింది.

(అంతరాయం)

ఓపిక, ఓపిక, ఇంకా చాలా చెప్పేది ఉంది, జర ఆగే. గత కాంగ్రెస్ పరిపాలనలో వృద్ధులకు ఇచ్చిన పింఛన్ రెండు వందల రూపాయలు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు చేశాం. రెండవసారి అధికారంలోకి రాగానే రెండు వేలు చేశాం. మా దశాబ్ద కాలంలో ఇచ్చిన మాట ప్రకారం వృద్ధాప్య పింఛన్లు రెండు వందల నుండి రెండు వేల రూపాయలు చేశాం అధ్యక్షా. మీ సోకాల్డ్ ప్రజాపాలనలో చెప్పిన వంద రోజుల గడువు దాటిపోయింది. నాలుగువేల పింఛన్ నాలుక మీదనే ఉన్నది. ఉన్న రెండువేలు కూడా సక్కగ రాక అవ్వాతాతల పరిస్థితి అధోగతి అయింది. 2021లో విడుదలైన నీతి ఆయోగ్ నివేదికలో ఏముంది అధ్యక్షా?

Telangana is the seventh largest State in terms of Gross State Domestic Product (GSDP) and has clocked a CAGR of more than 11% since 2015-16. It is one of the fastest growing States in the Country. The State's economy has grown at an average annual rate of more than 9% since its formation which is significantly higher than the growth rate it had attained before its formation as a separate State.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆర్థికంగా, వేగంగా అభివృద్ధిని సాధించిందని నీతి ఆయోగ్ కుండ బద్దలు కొట్టినట్లు చెప్పినా, అనుకున్నంత పురోభివృద్ధి సాధించలేదనే ప్రచారాన్ని ఏమనాలి అధ్యక్షా? వీళ్లముందు గోబెల్స్ కూడా పనికిరారు. ఇది గోబెల్స్ ప్రచారం కాకపోతే ఏంది అధ్యక్షా? ఆర్థిక మంత్రిగారు వాక్రుచ్చిన పురోగతి లేని దశాబ్ద కాలంలో మన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవార్డులు తెలంగాణ పల్లెలకు టాప్ 20లో 19 అవార్డులు మన తెలంగాణ రాష్ట్రానికే వచ్చినాయి. దీన్ని బట్టి తేలేదేమిటంటే ఈ బడ్జెట్‌లో ఉన్నదంతా వాస్తవాల విస్మరణ, అవాస్తవాల విస్తరణ. ఈ ప్రభుత్వానిది ఎంత సంకుచిత వైఖరంటే దశాబ్ద కాలంలో మేము సాధించిన అద్భుతమైన ప్రగతికి సంబంధించిన వివరాలు ప్రజలకు అందుబాటులో లేకుండా చెయ్యాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉన్న మొత్తం సమాచారాన్ని డిలీట్ చేశారు అధ్యక్షా. Government is a continuous process. మా పదేళ్ల పాలనలో ఉన్న మొత్తం సమాచారం డిలీట్ చేస్తారా అధ్యక్షా? ఇంతకంటే చిల్లర వ్యవహారం ఇంకోటి ఉంటుందా అధ్యక్షా? ముఖ్యమంత్రిగారూ.. మీరు కంప్యూటర్ మెమొరీ నుండి డిలీట్ చేయగలుగుతారేమో కాని ప్రజల మెమొరీ నుండి డిలీట్ చేయలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అధ్యక్షా, అక్షరాలను మలిపేస్తారేమో గాని అనుభవాలను మలిపేయలేరు.

ఈ బడ్జెట్ గురించి చెప్పాల్సిన అవసరముంది. ముఖ్యంగా బడ్జెట్‌లో చూస్తే ఆర్థిక మంత్రిగారు చాలా అందంగా చెప్పారు. వాస్తవాలకు దగ్గరగా ఉందని, నిద్రలేని రాత్రుళ్లు గడిపామని, మేము డాంబికానికి పోకుండా, రియలిస్టిక్ బడ్జెట్ ప్రవేశపెట్టామని గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఇది పూర్తిగా సత్యదూరము. అవాస్తవాలతో కూడుకున్నది. ఆచరణ సాధ్యం కానటువంటి, ఆదాయం రానటువంటి లెక్కలతో బడ్జెట్‌ను కూర్చేటటువంటి ప్రయత్నం చేశారు. నిన్ననే మనం అసెంబ్లీలో మాట్లాడాము. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి అన్యాయం చేస్తుందని, బడ్జెట్‌లో ఒక్క రూపాయి ఇవ్వలేదని ఈ రాష్ట్రానికి జరిగిన అన్యాయం మీద మనం తీవ్రమైన నిరసనను కేంద్రానికి తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేశాము. భట్టిగారు కూడా ఇదే అసెంబ్లీలో పోయినసారి మాట్లాడారు. ఇది అసెంబ్లీ రికార్డు (పుస్తకాన్ని సభలో ప్రదర్శిస్తూ) దీన్ని కూడా చదివి వినిపిస్తా. అయితే బడ్జెట్‌లో భట్టిగారు ఏం పెట్టారు? 2023-24వ సంవత్సరంలో, అంటే ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుండి మనకు వచ్చిన గ్రాంట్లు రూ.9729 కోట్లు. కాని ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఎంత పెట్టారు మీరు? రూ.21,636 కోట్లు పెట్టారు. అంటే పోయిన సంవత్సరం ఇచ్చినంత కూడా ఇవ్వలేదని, తెలంగాణకు మొండిచేయి చూపారని ఇదే సభలో మనం తీర్మానం చేస్తాము. కాని మీరేమంటారు, రూ.21,636 కోట్లు వస్తుందని భట్టిగారు ఈ బడ్జెట్‌లో చెప్పారు.

10.20 ఉ. భట్టిగారు ఇదే అసెంబ్లీలో పోయినసారి ఏమన్నారో నేను చదివి వినిపిస్తాను. పేజీ నెం.19, పేరాగ్రాఫ్-1. మన రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గత సంవత్సరం వరకు కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ దాదాపు రూ.8 వేల కోట్ల నుండి 10 వేల కోట్లు దాటడం లేదు. ప్రతీ సంవత్సరం మనం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను ఆశిస్తున్నాము కానీ, కేంద్రం నుండి ఏమీ రావడం లేదని చెబుతున్నారు, ఇది వారికి తెలిసిందే అని వారు నన్ను ఉద్దేశించి మాట్లాడారు. మరి ఇప్పుడు. మీకు తెలిసిందే కదా, మరి నువ్వు ఎట్లా పెట్టావు రూ. 21 వేల కోట్లు? అంటే ఈ బడ్జెట్ అవాస్తవాలతో కూడుకున్నటువంటిది. రూ. 21 వేల 636 కోట్లు కేంద్రం నుండి గ్రాంట్ల రూపంలో వస్తుందని ఏదైతే పెట్టారో ఇది వాస్తవాలకు దూరంగా ఉంది. భట్టి గారికి ఇంకా బాగా అర్థం కావాలంటే నేను ఇంకా పెరిగాయా, ఇంకా ఏమన్నా వస్తాయా, భట్టిగారు బాగా ఆలోచించి పెడతారు, ప్రతిపక్షంలో అనుభవజ్ఞులు కదా అని సెంట్రల్ బడ్జెట్‌ను కూడా చూడడం జరిగింది. సిఎస్ఎస్ క్రింద 2023-24 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం పెట్టింది రూ. 4 లక్షల 60 వేల 614 కోట్లు. ఈ సంవత్సరం CSS-Centrally Sponsored Schemes క్రింద రాష్ట్రాలకు ఇచ్చే డబ్బు రూ. 5 లక్షల 5 వేల 978 కోట్లను పెట్టారు. అంటే గత సంవత్సరం కంటే రూ. 45 వేల కోట్లు ఎక్కువ పెట్టడం జరిగింది. దేశం మొత్తానికి 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కలిపి వారు పెంచినది రూ. 45 వేల కోట్లు. కానీ మా గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారు ఒక్క మన రాష్ట్రానికే రూ.12 వేల కోట్లు అదనంగా వస్తాయని పెట్టారు. ఇది సాధ్యమా అని నేను అడుగుతున్నాను.

అదే విధంగా ట్యాక్స్ రెవెన్యూను పరిశీలించినట్లైతే, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం దాదాపు రూ. 26,383 కోట్లు ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని వారు బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. వాస్తవానికి ఇంత గ్రోత్ ఒక్కసారే రాదు. అధ్యక్షా. ఒకవైపు ఆర్థిక మాంద్యం అంటున్నారు, ఇంకొక వైపు మీ వ్యవహారాల వల్ల రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ ఆగమైపోయింది. కుదేలైపోయింది. కానీ, I will be going into the details.

(అంతరాయం)

బాయ్ సాబ్, You should have patience. బాయ్ సాబ్, నేను రెండు గంటల పాటు అప్పులు చెబుతాను, ఆస్తులు చెబుతాను. నీ లిక్కర్ కథ అంతా చెబుతాను. జర్ర ఓపిక పట్టు. విను. నేను మాట్లాడినంక మీకు అవకాశం ఉంటుంది. నువ్వే మాట్లాడు. నేను తప్పు చెబితే నువ్వు సమాధానం చెప్పు. మధ్యలో రాకు.

అధ్యక్షా, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్స్.. దీనిలో గత సంవత్సరం మనకు వచ్చింది రూ. 14,295 కోట్లు. ఈ సంవత్సరం స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్స్ ద్వారా రూ.18,228 కోట్లు ఆదాయం వస్తుందని బడ్జెట్‌లో భట్టి గారు ప్రతిపాదించారు. ఏ విధంగా వస్తుంది? దాదాపు రూ. 4 వేల కోట్లు దీని ద్వారా అదనపు ఆదాయం రాష్ట్రానికి వస్తుందని దానిని మేము ఖర్చు పెడతామని అన్నారు. నేను భట్టి గారిని అడుగుతున్నాను. ఒకవైపు మీరు వచ్చిన తరువాత గత ఎనిమిది మాసాలుగా చూస్తే మంత్ ఆన్ మంత్ మనకు స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్స్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గుముఖం పట్టింది. ఒక వైపు దీని ద్వారా ఆదాయం తగ్గుతుంటే మరొక వైపు దాదాపు రూ.4 వేల కోట్లు పెరుగుతుందన్నారు. ఏ రకంగా పెంచుతారు? రైతుల చేతుల్లో ఉండే వ్యవసాయ భూముల ధరలు పెంచుతారా? రిజిస్ట్రేషన్ ఫీజు పెంచుతారా? పేద, మధ్యతరగతి ప్రజలు కొనుక్కునే అపార్ట్‌మెంట్ల మీద వాటి విలువలు పెంచుతారా? రిజిస్ట్రేషన్ ఫీజులు పెంచి ప్రజల మీద భారం వేస్తారా? ఏ రకంగా ఈ నాలుగు వేల కోట్లు ఆదాయాన్ని పెంచుతారో, ఈ సభ ద్వారా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని గౌరవనీయులైన భట్టిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఎక్సైజ్ విషయానికి వస్తే.. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గుతో తలదించుకోవాలి.

(అంతరాయం)

మంచిగ వినండి. నేను చెప్పింది విన్న తరువాత తల దించుకునే పరిస్థితి తప్ప తల ఎత్తుకునే పరిస్థితి ఉండదు మీకు. 2023-24లో ఎక్సైజ్ ద్వారా ఈ రాష్ట్రానికి ప్రతిపాదించిన బడ్జెట్ ఆదాయం రూ. 19,884 కోట్లు. ఇందులో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి షాప్స్‌ను ఆక్షన్‌లో పెడతాము. ఈ సంవత్సరం ఇది ఉండదు. మరలా

వచ్చే సంవత్సరం ఆక్షన్ ఉంటుంది. అయితే ఆ షాప్స్ ఆక్షన్స్ పెట్టినప్పుడు రూ. 2 వేల కోట్లు అదనంగా వస్తుంది. అయితే ఈసారి ఆ ఆదాయం లేకపోయినా, గౌరవనీయులైన భట్టిగారు ఎక్సైజ్ ద్వారా రూ.25 వేల 617 కోట్లు పెట్టడం జరిగింది. అంటే ఎక్సైజ్ సుంకం ద్వారా పోయిన సంవత్సరం కంటే రూ. 5,773 కోట్లు అదనంగా వస్తుందని ఈ బడ్జెట్‌లో పెట్టారు. అంతే కాకుండా వ్యాట్ బై ఎక్సైజ్.. వ్యాట్ రూపంలో రూ. 2760 కోట్లు ఆదాయం ఎక్కువ వస్తుందని పెట్టారు. అంటే గత సంవత్సరం కంటే ఈ బడ్జెట్‌లో మొత్తం దాదాపు రూ. 7,773 కోట్లు ఎక్కువ వస్తుందని పెట్టారు. బడ్జెట్ మీద మొత్తం ఆదాయం 42 వేల కోట్ల 049 రూపాయలు వస్తుందని ఈ ప్రభుత్వం ఆశిస్తున్నది. గతంలో ఇదే భట్టిగారు ఇదే అసెంబ్లీలో మాట్లాడారు. అప్పుడు దాదాపు రూ. 25 వేల కోట్ల ఆదాయాన్ని వీరు ఇప్పుడు రూ.42 వేల కోట్లు చేశారు. భట్టిగారు ఎక్సైజ్ మీద ఏం మాట్లాడారో చదివి వినిపిస్తాను.. "గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సమస్య అత్యంత భయానకంగా మారింది. బెల్ట్ షాపులు పెట్టి ప్రజలను విపరీతంగా పీడిస్తున్నారు. దీని గురించి ఆలోచన చేయండి." అంటే ప్రతిపక్షములో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలోకి రాగానే మర్చిపోతారు. ఆరోజు గ్రామానికో బెల్ట్‌షాపు ఉంది. ఇప్పుడు మీరు చెప్పిన రూ. 42 వేల కోట్లు కావాలంటే గల్లీకో బెల్ట్ షాపు పెడతారు మీరు. గల్లీకో బెల్ట్ షాపు పెట్టే పరిస్థితి వచ్చింది.

(అంతరాయం)

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, హరీష్ రావు గారు చెప్పిన దానిలో వాస్తవికత ఎంత అంటే.. 2023లో దాదాపు 19 వేల కోట్ల ఆదాయం అని మాట్లాడారు. వాస్తవంగా ఆ లెక్కకు వస్తే 2014లో ఎక్సైజ్ ఆదాయం కేవలం రూ.10 వేల కోట్లు. వారి ప్రభుత్వ హయాంలో చివరి సంవత్సరం 2023-2024లో రూ. 34 వేల 8 వందల 069 కోట్ల ఆదాయం వచ్చింది అధ్యక్షా. అదనంగా చూపించిన ఆదాయం రేట్లు పెంచో కాదు అధ్యక్షా. టెక్నాలజీని ఉపయోగించుకొని అక్రమంగా ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు, ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చే దానిలో pilferages తగ్గించి రాష్ట్ర ఆదాయం పెంచాం. అంతేగానీ రేట్లు పెంచో, బెల్టుషాపులు పెంచో ఆదాయం పెంచలేదు. ఈ వాస్తవాలను గమనించాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- ఒక సబ్మిషన్ సార్.

మిస్టర్ స్పీకర్:- మీరు ఏమన్నారు? సబ్జెక్ట్ వచ్చినప్పుడు ఆ కన్సర్న్డ్ మినిస్టర్ మాట్లాడానికి అవకాశం ఉందన్నారు. మీ లెక్కల ప్రకారం వారిచ్చే సమాధానాన్ని మీరు కూడా వినాలి. వివేకానంద గారూ, సభా సమయాన్ని వృథా చేయవద్దు. ప్లీజ్ అంత జోష్‌కు రాకండి.

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్, ఎల్ఎ మినిస్టర్ గారు ఉన్నారు. అనుభవజ్ఞులైన ఉప ముఖ్యమంత్రిగారున్నారు. ఇది బడ్జెట్ మీద చర్చ. అబ్జెక్షన్ ఉంటే ఎల్ఎ మినిస్టర్ గారు గానీ, డెప్యూటీ సిఎం/ ఫైనాన్స్ మినిస్టర్ గారు గానీ లేవాలి. రేపు పద్దుల మీద చర్చ ఉంది. అప్పుడు కన్సర్న్డ్ మినిస్టర్ గారిని చెప్పమనండి అభ్యంతరం లేదు. ఇప్పుడు ఒక శాఖకు ఒక్కొక్క మంత్రి లేస్తే నేను 32 శాఖల గురించి మాట్లాడాలి. అప్పుడు అందరు మంత్రులు లేస్తారా? రేపటి నుండి పద్దులున్నాయి. దాని మీద మాట్లాడమనండి. ఇప్పుడు ఏదన్నా చెప్పవలసి ఉంటే డెప్యూటీ సిఎం చెప్పాలి. నేను డీవియేట్ అయితే ఎల్ఎ మినిస్టర్‌గారు మాట్లాడాలి. లేదా సభా నాయకుడికి అవకాశం ఉంటుంది. దయచేసి మంత్రుల నుండి అంతరాయం లేకుండా చూడండి.

గౌరవనీయులు జూపల్లి కృష్ణారావు గారు 7 వేల కోట్ల రూపాయలు పెంచుతున్నామని వాస్తవాలు ఒప్పుకున్నందుకు వారికి ధన్యవాదాలు. ఈసారి దాదాపు రూ.42 వేల కోట్ల ఆదాయాన్ని మేము గల్లికో బెల్టు షాపు పెట్టి ప్రజల రక్త మాంసాలు పీల్చి పిప్పి చేసి వసూలు చేస్తామని ఆయన ఒప్పుకున్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

10.30 ఉ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):-** అధ్యక్షా, గతంలో హరీష్‌రావు గారు లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ మరియు ఫైనాన్స్ మినిస్టర్‌గా చేశారు.

(అంతరాయం)

సభలో ఇవాళ పది సంవత్సరాలు వారు ఆర్థిక విధ్వంసం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, అసలు ఈ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఇవ్వలేనటువంటి కటకటలాడే పరిస్థితిలో ఈ రాష్ట్రాన్ని నెట్టేస్తే, ఇప్పుడే కొద్దిగా గాడిలో పెట్టి నెల నెల మొదటి తారీఖున వారికి జీతాలిస్తూ, వ్యవసాయాన్ని, సంక్షేమాన్ని, పరిశ్రమల్ని, హైదరాబాదు నగరాన్ని, మహిళల్ని మరియు యువతను అందరినీ దృష్టిలో పెట్టుకొని ఒక ఆలోచనా భరితమైన బడ్జెట్ ప్రవేశపెడితే, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ హర్షిస్తున్నారు. కానీ, హరీష్ రావు గారొక్కరికి మాత్రం చాలా కంటగింపుగా ఉన్నది అధ్యక్షా. ఏంది, ఈ రాష్ట్రాన్ని బాగుపరచడం కోసం ఈ విధంగా బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు, మాలాగా ఆదాయాన్ని అంతా రకరకాల మార్గాల్లో ఖాళీ చేస్తే అయిపోయేది కదా, ఇదేమిటీ అని అనుకుంటున్నారు. వారు మాట్లాడుతూ, మేము వాస్తవాలే మాట్లాడుతాము, మేము చెప్పినదంతా మీరు విన్న తర్వాత చెప్పండి అని అన్నారు. నేను సైలెంట్‌గా కూర్చొని రాసుకుంటున్నాను. వారు లేచి ఏం చెప్పారు? ఎక్సైజ్ మినిస్టర్ గారు లేచారట. వారు రూ.7వేల కోట్ల ఆదాయాన్ని పెంచడానికి గల్లీ గల్లీలో బెల్ట్ షాపులు పెడతాము, మేము పెంచుతామని వారు చెప్పారట. ఇప్పుడే కదా. అందరూ విన్నారు కదా అధ్యక్షా. ఆ మాట వారు అన్నారా? ఇంతకంటే అన్యాయంగా ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ఈ రాష్ట్ర ప్రజలకు భ్రమలు కల్పించి పదేళ్ళు ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఇప్పుడు మళ్ళీ మొదలుపెట్టారు. 5 నిమిషాల్లో భ్రమలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా? మేము వాస్తవాలను జాగ్రత్తగా ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం క్రిటికల్, ఎనలిటికల్‌గా మీరు మేము పెట్టిన బడ్జెట్ మీద ఇదిగో ఈ శాఖకు ఇంత కేటాయించారు, ఈ బడ్జెట్ సరిపోలేదు, ఈ శాఖకు తగ్గించి, ఈ శాఖకు పెంచారు. దీనివల్ల యువతకు నష్టం అవుతుంది. రూ.72 వేల కోట్లు కేటాయించడం వల్ల వ్యవసాయ శాఖకు నష్టం జరుగుతుంది. అంత బడ్జెట్ కేటాయించకుండా ఉండవలసింది. మాలాగా రూ.15, 20 వేల కోట్లు కేటాయించి ఉంటే బాగుండేది. హైదరాబాద్ నగరానికి రూ.10వేల కోట్లు పెట్టారు. ఎందుకు అనవసరంగా పెట్టారు. దీనిని గాలికి వదిలేస్తే, మాలాగా కొద్దిగా వర్షం రాగానే మొత్తం మురికి నీరంతా రోడ్డు మీదకు వచ్చి ఇబ్బంది పడేవారు. అట్లా చేయాలి గాని ఇదంతా ఏంటని చెబితే బాగుంటుంది. ఇవన్నీ వదిలేసి ఏదేదో మాట్లాడుతున్నారు. నేను ఇప్పటికీ కూడా చెబుతున్నాను. నేను మీరు చెప్పే ప్రతి దానిని వింటున్నాను. అసలు మేము ఏం అనుకున్నాము. ఇంత బాగా బడ్జెట్ పెట్టుకున్నాము. నిన్న ఎల్ఓపిగారు బడ్జెట్ వినడానికి వచ్చారు కదా! ఎల్ఓపి గారు వచ్చారు కదా. వారు ఇవాళ వచ్చి ఏమైనా మాట్లాడతారేమో, విని సమాధానం చెబుతామని అనుకున్నాను. కానీ, వారు రాలేదు. వారు రాకపోగా, మీరు మాత్రం అన్ని...., వారు రాలేదు. బాధ్యత ఏమిటి అనేది దీని ద్వారానే స్పష్టంగా అర్థమవుతుంది. వారు ఏదో మాట్లాడాలి కాబట్టి, గుడ్డ కాల్చి మీద వేస్తామంటే ఎట్లా అండీ? ఇది కరెక్ట్ కాదు హరీష్‌రావు గారు. మీరు పద్ధతిగా మాట్లాడండి. మేము డెఫినెట్‌గా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, తమ ద్వారా భట్టి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఫైనల్‌గా భట్టి గారు కూడా డిస్ప్యూట్ చేయలేదు. ఒక విషయంలో మాత్రం ఎక్సైజ్ మంత్రి గారైనా, ఉప ముఖ్యమంత్రి గారైనా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ.7,200 కోట్లు..

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను మళ్ళీ చెబుతున్నాను సార్. ఇట్లా సభను గానీ, సభను తప్పుదోవ పట్టించడానికి గానీ, ఈ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించడానికి గానీ ప్రయత్నం చేస్తే, ఇది సరైన పద్ధతి కాదు అధ్యక్షా. నేను మరొకసారి వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు చెప్పింది నేను ఒప్పుకున్నానట. ఏం ఒప్పుకున్నాను అధ్యక్షా? మీ ముందే కదా మాట్లాడింది. అంటే, ఇంతకంటే పచ్చిగా నేను అనకూడదు అబద్ధమని. ఇంతకంటే సత్యదూరమైన మాటలు ఇంత భయంకరంగా భ్రమలు కల్పిస్తే ఎట్లా అధ్యక్షా? అది హౌస్‌లోనే నిమిషంలోనే, రోజులో కూడా కాదు. నిమిషంలోనే ఇంత భ్రమలు కల్పిస్తే ఎట్లా?

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, నేను ఏమి తప్పు చెప్పలేదు. గత ఆర్థిక సంవత్సరం కంటే ఈ ఆర్థిక సంవత్సరం

ఎక్సైజ్ మీద రూ.7,200 కోట్లు ఆదాయం పెరుగుతోంది. ఈ సంవత్సరం రూ.42వేల కోట్లు ఎక్సైజ్ మీద మేము ఆదాయం తెచ్చుకుంటామని బడ్జెట్‌లో పెట్టారా లేదా అని భట్టి గారిని చెప్పమనండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను లెక్కలన్నీ మీరు మాట్లాడేటప్పుడు మరొకసారి చెప్తాను. అయినా మీరు తొందర పడుతున్నారు కాబట్టి చెప్తున్నాను. ఇప్పుడే చెప్పండి, అప్పటిదాకా ఎందుకు? ఎక్సైజ్‌లో ఆక్షన్ పెట్టాము గత సంవత్సరం అందుకే మాకు ఆదాయం పెరిగింది. ఈ సంవత్సరం కదా పెట్టాల్సింది. నిజమే. మేము కూడా అనుకున్నాము. ఈ సంవత్సరం కదా ఆక్షన్ పెట్టాల్సింది. మీరు ముందే ఎందుకు కూశారు? ముందే ఎందుకు కూశావు నువ్వు. మీరు ఈ సంవత్సరం పెట్టాల్సిన ఆక్షన్‌ను ఎన్నికల కంటే ముందే ఎందుకు పెట్టుకున్నారు? అంటే, అందులో ఎంత దొరికితే అంత దోచుకుందామనే ఆలోచన మీది. అది తప్పితే ఇంకొకటి లేదు. రెండవది, ఇంకో మాట చెప్తున్నాను. టానిక్ లాంటి దుకాణాలు పెట్టి ఆక్షన్ ద్వారా స్పష్టంగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం ప్రభుత్వానికి రానివ్వకుండా సంబంధం లేకుండా అడ్డగోలుగా మీరు లైసెన్లు ఇచ్చి టానిక్ వంటి దుకాణాలు పెట్టి ప్రభుత్వానికి రావల్సిన ఆదాయాన్ని కొద్ది మంది కుటుంబాల చేతిలో పడేటట్లు చేశారు. అటువంటి దాన్ని మేము పోనివ్వము. ఆ ఆదాయమంతా రాష్ట్రానికి వచ్చేట్లు చేస్తాము.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అంటూ నినదించారు)

అటువంటి వ్యక్తుల చేతుల్లోకి రాష్ట్ర ఖజానాను పోనివ్వకుండా జాగ్రత్తగా మేము కాపాడుతున్నాము. ఆ లెక్కలు కూడా చెప్తాను. మీరు తొందర పడుతున్నారు. కాబట్టి, ముందే చెప్పాను. ఇంకా దాని గురించి ఉన్నాయి. అన్ని చెప్తాను.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, మీరు విన్నారు. ఈ సభను చూస్తున్న ప్రజలు కూడా వింటున్నారు. నేను చెప్పిన రూ.42 వేల కోట్లు ఎక్సైజ్ మీద ఆదాయం పెంచుకుంటున్నారు. గత సంవత్సరం కంటే రూ.7,200 కోట్లు పెంచుతున్నారనే దానిని డిస్ప్యూట్ చేయలేదు. నేను చెప్పింది నిజం. అయితే వారు స్వీపింగ్ రిమార్క్స్ చేశారు. మేము ఏదైనా తప్పు చేస్తే, మీరు ప్రభుత్వంలో ఉన్నారు. ఎంక్వైరీ వేసి చర్యలు తీసుకోండి. You are at liberty. కాని బాధ కలిగే అంశం ఏమిటంటే, గౌరవనీయులైన మన సభా నాయకులు సభలో లేరు. గతంలో మా మీద ఆరోపణలు చేశారు. తెలంగాణ బెల్ట్ షాపుల తెలంగాణ అయ్యిందని, బొందల గడ్డ తెలంగాణ అయిందని వీళ్ళు మాట్లాడారు. మరీ, ఇప్పుడు మీరు మద్యాన్ని నియంత్రించి బెల్ట్ షాపులు ఎత్తివేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. నిజంగా మద్యాన్ని నియంత్రిస్తే బెల్ట్‌షాపులు ఎత్తేసే, ఆదాయం రూ.42 వేల కోట్లు ఎట్లా వస్తుంది? అంటే, మీరు బెల్ట్ షాపులు ఎత్తేస్తారా? గల్లీకొక బెల్ట్ షాపు పెడతరా లేదా? ఏ విధంగా ఆదాయం తెస్తారో గౌరవనీయులు ఆర్థిక మంత్రి గారు సమాధానం ఇచ్చేటప్పుడు చెప్పమనండి. నేను ఏమంటున్నానంటే, మీరు ఆదాయం పెరుగుతుందన్నారు. రూ.7,వేల కోట్ల ఆదాయం ఎట్లా పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. ఏ రూపంలో పెంచుకుంటారో మీ సమాధానంలో చెప్పండి. నేను బడ్జెట్‌లో చూశాను అధ్యక్షా, బడ్జెట్‌లో రెండు విషయాలు చెప్పారు. మొదటి అంశం గత సంవత్సరం రూ.2,760 కోట్లు బీర్ల మీద ఆదాయం వస్తే, ఈ సంవత్సరం రూ.3,500 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. అంటే, బీరు ధర పెంచుతారా? ఎట్లా వస్తుందో చెప్పండి. రెండవ అంశం చీప్‌లిక్కర్, విస్కీల మీద గత సంవత్సరం రూ.11 వేల కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సంవత్సరం రూ.15,500 కోట్లు వస్తాయని స్పష్టంగా బడ్జెట్ పెట్టారు. అంటే చీప్‌లిక్కర్, విస్కీల ధర పెంచి ప్రజల మీద భారం వేస్తారా? ఎట్లా వస్తుందో సమాధానం చెప్పండి. స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను. అయితే, మొత్తంగా ఈ ఎక్సైజ్ ఆదాయాన్ని ప్రజలను, ఈ తెలంగాణను బొందల గడ్డ తెలంగాణ చేయకండి. బెల్ట్ షాపులు ఎత్తి వేయండి.

(అంతరాయం)

ఈ ఆదాయాన్ని ఇంకో రూపంలో ప్రయత్నం చేయండి గాని, ఎక్సైజ్ ఆదాయాన్ని పెంచి పేద ప్రజల మీద భారం వేయవద్దు, మద్యాన్ని ప్రోత్సహించవద్దని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(పలువురు అధికార పక్ష సభ్యులు హరీష్ రావు గారు ప్రసంగాన్ని ముగించాలన్నారు)

అధ్యక్షా, అన్నా నేను ఇంకా ఐదు పైసలే మాట్లాడాను. ఇంకా చాలా చెప్పేది ఉంది ఆగండి.

(అంతరాయం)

భాయ్‌సాబ్, కొత్త సభ్యులు చాలామంది ఉన్నారు. నేనేమి గర్వంగా ఫీల్ అవట్లేదు. నాక్కూడ అర్థం కావడానికి పదేళ్ళు పట్టింది. వినండి. వింటే మీకు కూడా నాలెడ్జ్ వస్తుంది. భవిష్యత్తులో మీరు కూడా బాగా మాట్లాడడానికి ఉపయోగపడుతుంది. నేను చెప్పేదాంట్లో తప్పుంటే you will get an opportunity. కాంగ్రెస్ పార్టీ తరపున కూడా ఇద్దరు సభ్యులు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. నా తప్పులు ఉంటే మీరు ఎత్తి చూపండి. మాట్లాడండి. వినడం ద్వారా మేము కూడా ఈ సభలో అక్కడ కూర్చోని విని నేర్చుకున్న వాళ్ళమే అని తెలుపుతున్నాను. చాలా మందికి సభలో రాగానే నాలెడ్జ్ రాదు. వినడం ద్వారా మనం అర్థం చేసుకొని నాలెడ్జ్‌ను గెయిన్ చేసుకోవాలి. కొంచెం ఓపికగా ఉంటే మీకు కూడా ఉపయోగపడుతుంది. ఏమైనా తప్పుంటే మీరు చెప్పండి. Don't disturb me please.

(అంతరాయం)

భాయ్‌సాబ్, నేను మంచిగా బడ్జెట్ మీద మాట్లాడుతున్నాను. disturb చేయకండి. స్పీకర్ సార్, సభను ఆర్డర్‌లో పెట్టండి సార్. నేను మంచిగా ఆర్డర్‌లో మాట్లాడుతున్నాను. వారిని కొద్దిగా ఆర్డర్‌లో పెట్టండి సార్. నాన్ ట్యాక్స్ రెవెన్యూలో గత సంవత్సరం మనకు వచ్చిన ఆదాయం రు.23,819 కోట్లు. ఈ సంవత్సరం గౌరవనీయులైన ఆర్థిక మంత్రి గారు రూ.35,208 కోట్లు నాన్ ట్యాక్స్ రెవెన్యూ వస్తుందని బడ్జెట్‌లో పెట్టారు.

10.40 ఉ. నాన్ ట్యాక్స్ రెవెన్యూ క్రింద మేజర్‌గా మన రాష్ట్రానికి మైనింగ్ నుంచి వస్తుంది. అఫ్‌కోర్స్ అందులో కూడా దాదాపు 2000 కోట్ల రూపాయలు పెట్టారు. అది అంత ప్రాక్టికల్‌గా లేదు. ఒకవైపు బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ యాక్టివిటి తగ్గింది. శ్యాండ్ సేల్స్ తగ్గింది. మెటల్ సేల్స్ తగ్గాయి. కరీంనగర్‌లో మొత్తం గ్రానైట్ బంద్ అయిపోయింది. సరే అది అంత ఈజీగా లేదు. బడ్జెట్‌లో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ తక్కువగా పెట్టారు. ఒక రకంగా మైనింగ్‌లో మీరు పెట్టిన ఆదాయం కూడా అంత రియలిస్టిక్‌గా లేదు.

ఇకపోతే అన్నింటికంటే ముఖ్యమైన విషయాన్ని చెప్తాను, సభ్యులు మంచిగా వినాలి. మేము గతంలో రెవెన్యూ రిసోర్స్ మొబిలైజేషన్ క్రింద ఒక 6వేల కోట్ల రూపాయల భూములు అమ్మడం జరిగింది. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయాలని మేము భూములు అమ్మడం జరిగింది. అప్పుడు ఇదే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మన సభా నాయకులు రేవంత్ రెడ్డి గారు ఏమన్నారంటే.. భూములు పెద్దలిచ్చిన ఆస్తి, మన సోకుల కోసమో, మనం బ్రతుకడానికో మనం భూములు అమ్మవద్దని నేటి ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇక భట్టన్న కూడా ఇదే సభలో మాట్లాడుతూ మా మీద ఒంటి కాలి మీద లేశారు. శ్రీధర్ బాబు గారు, భట్టి విక్రమార్క గారు.. మీరు భూములు ఎట్లా అమ్ముతారు, భూములు అమ్ముతారా అని కోర్టుల్లో కేసులు వేశారు, సభలో, బయట తిట్టారు. రచ్చ రచ్చ చేశారు. కానీ ఈ బడ్జెట్‌లో ఏమి పెట్టారో తెలుసా అధ్యక్షా. 10వేల కోట్ల రూపాయలు భూములు అమ్మడం ద్వారా రెవెన్యూ సమీకరిస్తామని గౌరవనీయులైన ఆర్థిక మంత్రి గారు చెప్పారు. (ఈ సమయంలో షేమ్ షేమ్ అంటూ గౌరవ బీఆర్ఎస్ సభ్యులు నినదించారు). is it not dual stand, is it not double standard ఆరోజు భూములమ్మితే వ్యతిరేకిస్తారు, మేమైతే కొద్దిగా అమ్మడం జరిగింది. మీరైతే ఏకంగా 24వేల కోట్లు మేము భూములమ్మడం ద్వారా ప్రత్యేకంగా సాధిస్తామని బడ్జెట్‌లో పెట్టారు. అధ్యక్షా, బడ్జెట్‌లో 10వేల కోట్ల రూపాయలు భూములమ్మడం ద్వారా సాధిస్తారట, మరో 14వేల కోట్లు అడిషనల్ రెవెన్యూ మొబిలైజేషన్ అని పేర్కొన్నారు. శాసన సభ కన్న పెద్దది ఏముంది అధ్యక్షా? మరి ఆ 14వేల కోట్లు అడిషనల్ రెవెన్యూ మొబిలైజేషన్ ఏ రకంగా వస్తుంది. మీరు ఈ సభకు చెప్పనంత బ్రహ్మ పదార్థం ఏంటి? ఆర్థిక మంత్రి గారు సమాధానం చెప్పేటప్పుడు ఈ 10వేల కోట్లు ఎట్లా ఏ భూములమ్ముతారు, ఏ రకంగా అమ్ముతారు, ఈ 14వేల కోట్లు అడిషనల్ రెవెన్యూ మొబిలైజేషన్ ఏ రకంగా వస్తుంది అనే విషయాన్ని చెప్పాలని కోరుతున్నాను. ఈ 24వేల కోట్ల

రూపాయలను ఏవిధంగా తెస్తారనే విషయానికి సమాధానం చెప్పాలని నేను కోరుతున్నాను. ఈ భూములమ్మడం వద్దని మీరు గతంలో మాట్లాడారు. నిజంగా మీ మాట మీద మీకు గౌరవం ఉంటే, ఆనాడు మీరు చెప్పిన మాట నిజమైతే దాన్ని ఉపసంహరించుకోవాలని నేను వారిని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, మొత్తంగా నాన్ ట్యాక్స్ రెవెన్యూ 35వేల కోట్ల రూపాయలుగా చూపించారు. అందులో 24వేల కోట్లు భూములమ్ముతారట. మరి వాటిని అమ్ముతారా? ఒక వైపు ఆర్థిక మాంద్యం ఉంది. హైదరాబాద్‌లో పెళ్ళికో, ఆరోగ్య పరంగానో అర్జెంట్‌గా ఒక ప్లాట్ అమ్ముదామంటే అమ్మలేని పరిస్థితి వచ్చింది. సరే దానికి కారణం మీరే. మరీ లోతుగా పోతే పాలిటిక్స్ అవుతాయి కానీ ఇంకొక సారి మాట్లాడుతా. అంటే ఓవరాల్‌గా చూస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్-ఇన్-ఎయిడ్ 12వేల కోట్ల రూపాయలు ఎక్కువగా పెట్టుకున్నారు. అదే విధంగా నాన్‌ట్యాక్స్ రెవెన్యూలో కూడా రాని 35వేల కోట్ల రూపాయలు పెట్టే ప్రయత్నం చేశారు. ట్యాక్స్ రెవెన్యూ క్రింద ఎక్సైజ్‌లో 7వేల కోట్ల ఆదాయం పెంచుతామంటారు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లో 4వేల కోట్లు పెంచుతామంటారు. అన్‌రియలిస్టిక్‌గా బడ్జెట్ ప్రిపరేషన్ జరిగిందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఒక వైపు రానటువంటి, ఆచరణ సాధ్యం కానటువంటి ఆదాయాన్ని ఎక్కువ చేసి చూపించే ప్రయత్నం చేశారు. ఇంకొకవైపు తప్పకుండా ఖర్చు పెట్టవలసిన డబ్బునేమో తక్కువ చేసి చూపించారు. అధ్యక్షా, మనందరం చూశాము, బడ్జెట్ బుక్‌లో భట్టి గారి బడ్జెట్ ప్రసంగంలో వారు ఏక కాలంలో రుణ మాఫీ 31వేల కోట్ల రూపాయలతో మేము చేస్తున్నామని చెప్పారు. నేను ఇంటికి వెళ్ళిన తరువాత వాళ్ళిచ్చిన పెన్ డ్రైవ్ ఓపెన్ చేసి 31వేల కోట్ల రూపాయలను ఎక్కడ, ఎలా పెట్టారని మొత్తం లెక్క చూశాను. అది ఎస్సీ సబ్ ప్లాన్‌లో కొంత, ఎస్టీ సబ్ ప్లాన్‌లో కొంత, జనరల్‌లో కొంత పెట్టారు. డీటెయిల్డ్‌గా మొత్తం చూశాను. మొత్తం తీస్తే 26వేల కోట్ల రూపాయలు మాత్రమే వస్తుంది. అసలు రుణమాఫీ గురించి ఒక దశలో 41వేల కోట్లన్నారు, 35వేల కోట్లన్నారు, 31వేల కోట్లన్నారు, కానీ బడ్జెట్‌లో చూస్తే మాత్రం 26వేల కోట్లు మాత్రమే పెట్టారు. మరి మిగతా 5వేల కోట్లు ఎక్కడ నుంచి ఇస్తారు, లేదా ఈ సంవత్సరం ఇవ్వకుండా వచ్చే సంవత్సరం ఇస్తారా, లేదు రుణమాఫీ విషయంలో చాలా కోతలు పెట్టారు కదా, లేక రేషన్ కార్డులని, పి.యం కిసాన్ అని, ఎన్.పి.ఏ అకౌంట్స్ అని రీషెడ్యూల్ అకౌంట్స్ అని, రకరకాలుగా కోతలు పెడుతున్నారు. మరి కోతలతోనేమైనా 31వేల కోట్ల నుంచి 26వేల కోట్లకు తగ్గిస్తారా అనేది వారి సమాధానంలో స్పష్టత ఇవ్వాలని గౌరవనీయులు భట్టి గారిని తమరి ద్వారా కోరుతున్నాను. ఇంకొక బాధ కలిగే విషయం ఏంటంటే అధ్యక్షా, డిసెంబర్ 9వ తారీఖున రుణ మాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పింది. సరే వారికి ఆర్థిక వెసులుబాటు కలగలేదా, లేదా కారణాలేమైనా ఇప్పుడు 15 ఆగస్టు లోపు చేస్తామంటున్నారు. కానీ బ్యాంకుల్లో ఏమి జరుగుతోందంటే .. డిసెంబర్ 9వ తారీఖు వరకే వడ్డీ చెల్లించి, డిసెంబర్ 9వ తారీఖు నుంచి జూలై వరకు ఉన్న అప్పును రైతులే కట్టాలని చెప్పి బ్యాంకు వాళ్ళు ఆ వడ్డీని రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. ఎందుకంటే డిసెంబర్ 9వ తారీఖున చేస్తామని ఇప్పుడు ఆగస్టు 15 తారీఖుకు రుణమాఫీని ఆలస్యం మీరు చేశారు. మొదటి సంతకం అన్నారు, మొదటి రోజున చేస్తామని అన్నారు, కారణాలేమైనా ఆగస్టు15 వరకు చేస్తామన్నారు. ఆలస్యానికి కారణం మీరైతే, వడ్డీ రైతులెందుకు చెల్లించాలని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఒక చిన్న ఉదాహరణ మీకు నేను తెలియజేస్తున్నాను అధ్యక్షా. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం, రైతు పేరు సాధు ఆంజనేయులు, కొత్తపేట గ్రామంలోని రైతుకు డిసెంబర్ 9వ తేది నాటికి 90,879 రూపాయాల అప్పు ఉన్నది. మీరు 90,879 రూపాయలు మాఫీ చేసినట్లుగా మెసేజ్ వచ్చింది. వారు సంతోషంగా బ్యాంకుకు వెళ్ళారు. (ఈ సందర్భంలో సభకు బ్యాంకు అధికారి రాసిచ్చిన ఒక జిరాక్స్ కాపీని మరియు రైతు డబ్బు కట్టిన రిసీప్ట్‌ను సభకు చూపిస్తూ) బ్యాంకు అధికారి ఆ రైతుకు డిసెంబర్ 9 నాటికి వడ్డీ రాష్ట్రప్రభుత్వం ఇచ్చింది, డిసెంబర్ 9వ తారీఖు నుంచి జూలై 22 వరకు వడ్డీ 9వేల రూపాయలైంది, ఆ వడ్డీ కడితేనే రుణమాఫీ చేస్తామని రాసిచ్చారు. ఆ రైతు 9వేలు కట్టి రిసీప్ట్ తెచ్చుకున్నారు (ఈ సందర్భంలో సభకు రైతు తెచ్చుకున్న రిసీప్ట్‌ను చూపించారు). అంటే మీరు ఆలస్యం చేసి రైతుల మీద వడ్డీ భారమేయడం

న్యాయమా? దీని మీద ఆర్థిక మంత్రి గారు తమ సమాధానంలో చెప్పాలి. ఇదొకటే కాదు, ఇంకా చాలా ఉదాహరణలు నా దగ్గర ఉన్నాయి. కరీంనగర్ జిల్లా, కొహెడ మండల రైతులు కూడా రోడ్డెక్కి ఈ వడ్డీ భారం మామీద ఎంద ుకు వేస్తున్నారని ధర్నా చేశారు. I request the Hon'ble Finance Minister, while he is giving the reply he should clarify this.

అధ్యక్షా, ఇక పోతే ఆరోగ్యశ్రీ విషయానికి వస్తే.. ఆరోగ్యశ్రీకి సంబంధించి ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్లుగా పత్రికల్లో చూశాను. మేము ఆరోగ్య శ్రీ రేట్లు 20 శాతం పెంచామని నిర్ణయం తీసుకున్నారు మంచిదే. ఇంకా కొన్ని వ్యాధులను కూడా యాడ్ చేశామని చెప్పారు, ఇంకా మంచిదే. ఆర్యోగ శ్రీ యొక్క స్కేల్ కూడా 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి, 10లక్షల వరకు ఉచిత వైద్యం చేసుకోవచ్చని అన్నారు. చాలా మంచిది. కానీ బడ్జెట్ చూస్తే పోయినసారి మేము 11వందల 1కోటి రూపాయలు పెడితే ఈసారి తగ్గించి, 1వెయ్యి 65కోట్ల రూపాయలు పెట్టారు. ఇది ఎట్లా సాధ్యం? మీరు వ్యాధుల సంఖ్య పెంచి 5లక్షలను 10లక్షలకు పెంచి 20శాతం రేట్లు పెంచి బడ్జెట్ తగ్గిస్తే ఇది ఆచరణ సాధ్యమేనా అని నేను అడుగుతున్నాను. అధ్యక్షా, ఇక్కడ ఒక చిన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. ప్రభుత్వాలు మారుతుంటాయి. ఎవరం కూడా పర్మనెంట్ కాదు. మా ప్రభుత్వం వచ్చినప్పుడు గౌరవనీయులు కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా కూర్చొని ఒక మాటన్నారు. గౌరవనీయులు మాజీ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ పథకం చాలా మంచి పథకం. మా ప్రభుత్వం పేరు కూడా మార్చకుండా యధావిధిగా ఆ పథకాన్ని కొనసాగిస్తామని చెప్పి 10 సంవత్సరాలు కొనసాగించాము. అదే విధంగా వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రారంభించినటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ గానీ, 108 వంటి మంచి పనులను సభా వేదికగా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మెచ్చుకున్నారు. ఆ పథకాలను కొనసాగించారు. కేసీఆర్ కిట్ అనే మంచి పథకం ఉన్నది. అది చాలా మంచి పథకం. దాని ద్వారా మన రాష్ట్రంలో IMR (Infant Mortality Rate) and MMR (Mother Mortality Rate) గణనీయంగా తగ్గి దేశంలోనే అతి తక్కువ మాతా శిశు మరణాలు నమోదు చేసిన రాష్ట్రంగా మూడవ స్థానంలో తెలంగాణను నిలిపాము. అంటే నేను ఒకటే కోరుతున్నాను. ఒక వేళ మీకు కేసీఆర్ అని పేరు ఇష్టం లేకపోతే పేరు మార్చుకోండి, మాకేమీ అభ్యంతరం లేదు. కానీ దయచేసి న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్ అనే పథకాలను కొనసాగించండి. మీరు పేరు మార్చుకున్నా మాకేమీ అభ్యంతరం లేదు కానీ రాజకీయాల కోసం ఆ పేద గర్భిణీ స్త్రీల కడుపు కొట్టకండి. రేపు పుట్టబోయే బిడ్డల భవిష్యత్తు మీద దెబ్బ కొట్టకండి, న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్ పథకాలను దయచేసి కొనసాగించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, ఇంకొక ప్రధానమైన విషయం. అప్పుల విషయంలో పదే పదే మా ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. అయితే గౌరవనీయులు భట్టి గారు నేను చెప్పేది విని వారి సమాధానంలో నాది తప్పైతే వారు క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను. ఇది సభలో ఆ రోజు ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శ్వేత పత్రం. (ఈ సందర్భంలో శ్వేత పత్రం జిరాక్స్ కాపీని సభకు చూపించారు). ఇదే విషయాన్ని గౌరవనీయులు నిన్న భట్టి గారు తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. నేను సభ రికార్డ్ కూడా సెట్ చేయాలనుకుంటున్నాను. వాస్తవాలు కూడా మీ ముందు , మీ ద్వారా గౌరవ ప్రభుత్వం ముందు, ప్రజల ముందు పెట్టాలని అనుకుంటున్నాను. అధ్యక్షా, బీఆర్ఎస్ ప్రభుత్వం 6లక్షల 71వేల 757కోట్ల రూపాయల అప్పు చేసిందని పదే పదే సభలో, బయట కూడా చెబుతున్నారు. నిన్న బడ్జెట్ ప్రసంగంలో కూడా చెప్పారు. డిసెంబర్ 23వ తేది నాడు మీరు విడుదల చేసిన శ్వేత పత్రంలో నాలుగు రకాల అప్పులను మీరు చూపించారు. అందులో రెండు రకాల అప్పులేమో రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులు. రెండు రకాల అప్పులేమో రాష్ట్రప్రభుత్వం చెల్లించదు, రాష్ట్రప్రభుత్వం మీద భారం లేనటువంటి అప్పులు. అందులో ప్రభుత్వ హామీ లేనిది, ప్రభుత్వం చెల్లించనిది 59వేల 414 కోట్ల రూపాయలు, ప్రభుత్వ హామీ ఉండి ప్రభుత్వం చెల్లించవలసిన అవసరం లేనిది రూ.95,462 కోట్లు.

10.50 ఉ. ఈ రెండూ కలిపితే రూ.1,54,876 కోట్లు. అంటే, మీరు చెప్పిన రూ.6,71,757 కోట్లలో ఈ రూ.1,54,876 కోట్లు తీసివేస్తే, అవి రూ.5,16,881 కోట్లు. దీంట్లో మా ప్రభుత్వం ఏర్పడే నాటికే చేసిన అప్పులు మాకు వారసత్వంగా వచ్చింది 72,658కోట్ల రూపాయలు. దానిని కూడా తీసి వేస్తే 4 లక్షల 44 వేల 223 కోట్ల రూపాయలు, ఈ 4 లక్షల 44వేల 233 వేల కోట్ల రూపాయలలో వారసత్వంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి వచ్చిన అంటే ప్రభుత్వం హామీ ఇచ్చి, ప్రభుత్వమే చెల్లించే ఎస్‌పివికి సంబంధించిన 11వేల609 కోట్ల రూపాయలున్నాయి. దానిని కూడా మనం తొలగించినట్లయితే 4 లక్షల32వేల 614 కోట్ల రూపాయలు. ఈ ప్రభుత్వం శ్వేత పత్రంలో కూడా కొంచెం ఇంటలిజెంట్‌గా ఎలా పెట్టారంటే మా ప్రభుత్వం దిగిపోయే నాటికి ఎంత ఉందనేది పెడితే బాగుండేది కాని అలా కాకుండా.. FRBM loans - 2023-24 B.E. అని పెట్టారు. 2023 డిసెంబర్‌లోనే ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి నాలుగు నెలల్లో తీసుకోబోయే ఎఫ్ఆర్‌బిఎమ్ లోన్స్‌ను కూడా మా ప్రభుత్వ ఖాతాలో వేయడమంటే చాలా గ్రేట్. ఈ రకంగా జమవేసిన డబ్బు ఎంతంటే 6వేల115 కోట్ల రూపాయలు. ఈ 6వేల 115 కోట్ల రూపాయలను కూడా తీసేస్తే మా బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో తెచ్చిన అప్పు 4లక్షల 26వేల 499 కోట్ల రూపాయలు. వాస్తవం ఇదైతే ఇంకొకవైపు వారు 7లక్షల కోట్ల రూపాయలని దుష్ప్రచారం చేస్తున్నారు.

నేను బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అనేక సందర్భాలలో భట్టి విక్రమార్కగారు సిఎల్‌పి నాయకుడిగా మాట్లాడుతుండేవారు. ఈ 4లక్షల26వేల 499 కోట్ల రూపాయలకు సంబంధించి కూడా కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు, కరోనా లాంటి మహమ్మారికి ప్రపంచమే గడగడలాడిన ఒక ప్రత్యేకమైన పరిస్థితిని వరుసగా రెండు సంవత్సరాలు మనం ఎదుర్కొన్నాము. ఈ 4లక్షల26వేల 499 కోట్ల రూపాయలలో కూడా వాస్తవానికి ఏం జరిగిందంటే.. కేంద్ర ప్రభుత్వం రెండు నిర్ణయాలు తీసుకున్నది. ఒకటి - డిస్కంల అప్పులన్నీ రాష్ట్ర ప్రభుత్వాలే తీసుకోవాలని పార్లమెంటులో చట్టం చేసి బలవంతంగా రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉదయ్ అనే పథకాన్ని తెచ్చి రుద్దారు. అలా మన రాష్ట్రానికి 9వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వం మీద అప్పు భారం పడింది. రెండవది - 14వ ఆర్థిక సంఘం నుంచి రాష్ట్రానికి గ్రాంటుగా రావలసిన డబ్బు గురించి దేశంలో డబ్బు లేదు, కొంత ఇబ్బంది ఉన్నది గ్రాంటుకు బదులుగా మీరు అప్పు తెచ్చుకోండని 2వేల459 కోట్ల రూపాయలకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తం నిర్ణయం తీసుకున్నది, అందులో తెలంగాణ రాష్ట్రం కోసం కూడా బడ్జెట్‌లో పెట్టుకున్నది గ్రాంటుగా రావలసిన డబ్బు రాకుండా అప్పుగా తెచ్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అదొకటి మా ప్రభుత్వం మీద భారం పడింది. కేంద్ర ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల వల్ల దాదాపుగా 11, 12 వేల కోట్ల రూపాయలు మన రాష్ట్రం మీద భారం పడింది.

మనం ఎప్పుడైనా జిఎస్‌డిపిలో మూడు శాతం మాత్రమే అప్పు తెచ్చుకుంటాము. కానీ కరోనా వచ్చినప్పుడు దేశం మొత్తం కూడా ఆర్థిక మాంద్యం వచ్చింది. ప్రజలకు ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. ఈ దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, అన్ని రాష్ట్రాలలోని ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలు వరుసగా అదనపు ఎఫ్ఆర్‌బిఎమ్ ఇచ్చి మీరు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చేయండి, ఖర్చు పెట్టండి, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది, డబ్బులు చెలామణిలో లేకపోతే ప్రజలకు ఇబ్బంది అవుతుందని 2020 - 21లో 1.75శాతం అదనంగా జిఎస్‌డిపి అప్పు తెచ్చుకోవాలని 17వేల558 కోట్ల రూపాయలు కరోనా మొదటి సంవత్సరంలో తేవాల్సి వచ్చింది. కరోనా రెండవ సంవత్సరంలో 1శాతం అంటే 10వేల 784 కోట్లరూపాయలు తేవాల్సి వచ్చింది. అంటే వరుసగా రెండు సంవత్సరాలు కరోనా వల్ల 28వేలకోట్ల రూపాయలు, ఇంకొక 12వేలకోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం యొక్క విధానపరమైన నిర్ణయాల వల్ల అప్పు, ఈ రెండూ కలిపితే దాదాపు అనివార్యంగా 41 వేల 159 కోట్ల రూపాయలు కరోనా మరియు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల మనం అదనంగా తీసుకోవాల్సి వచ్చింది. అంటే ఈ 41వేల కోట్ల రూపాయలను కూడా తీసివేస్తే నార్మల్ ప్లాన్‌లో మా పదేండ్ల పాలనలో మేం చేసిన రాష్ట్ర ప్రభుత్వం కట్టే అప్పు

ఎంతంటే 3లక్షల 85వేల 340 కోట్ల రూపాయలుగా తేలింది. కాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తిమ్మిని బమ్మి చేసి, వాస్తవాలను వక్రీకరించి, మా బీఆర్ఎస్ ప్రభుత్వం 7లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని ప్రజల దృష్టికి తీసుకొస్తున్నారు. ఇక్కడ ఇంకొక విషయాన్ని గురించి కూడా చెప్పాల్సి ఉన్నది. అప్పులు ఎడా, పెడా చేశామని, ఎక్కడ అప్పు దొరికితే అక్కడ తెచ్చామని బదనాం చేశారు. కానీ మేం బాధ్యతతో చేశాం, మేం ఆస్తుల కల్పన కోసం చేశాం, అవకాశాలున్నా మేం అప్పులు తీసుకోలేదు.

నేను బాధ్యతతో చెబుతున్నాను. మీరు విద్యుత్తు సంస్కరణలు చేయండి, అయిదేండ్లపాటు ఏటా పాయింట్ ఫైవ్ శాతం ఎఫ్ఆర్బిఎమ్ అదనంగా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అంటే 30వేల కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చుకునే అవకాశం ఉన్నది. మన పక్కన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో విద్యుత్తు సంస్కరణలు అమలు చేశారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేశారు, ఇంకా దేశంలోని అనేక రాష్ట్రాలలో విద్యుత్తు సంస్కరణలు అమలుచేసి వాళ్లు 30వేల కోట్ల రూపాయల అప్పు తెచ్చుకున్నారు. ఇదే సభలో సభా నాయకుడిగా ఉన్న కెసిఆర్ గారు నా గొంతులో ప్రాణం ఉండగా విద్యుత్తు సంస్కరణలు అమలు చెయ్యను, ఆ 30వేల కోట్ల రూపాయలు మాకు అవసరం లేదు, మేం ఒకపని తక్కువ చేసుకున్నా సరే గాని విద్యుత్తు సంస్థలను ప్రైవేటుపరం చేయము, మీటర్లు పెట్టము అని సభా నాయకుడిగా చెప్పారు. నిజంగా అప్పు పుడితే మేం తెచ్చుకోవచ్చనుకుంటే ఆ 30వేల కోట్ల రూపాయల అప్పు తెచ్చుకొని ఉండేవాళ్లం. ఆరోజు మాకు ఆ అవకాశం ఉన్నా కూడా దానిని వినియోగించుకోలేదంటే మా ప్రభుత్వం బాధ్యత ఈ రాష్ట్రం పట్ల, భవిష్యత్తు తరాల పట్ల ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరించామనేది కూడా ఒకసారి గుర్తు తెచ్చుకోవాలి.

మిస్టర్ స్పీకర్:– హరీష్‌రావు గారూ, ఒక నిమిషం. సభ ఒకవేళ ఒక గంట ఉంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సభ్యులు 65 మంది ఉన్నారు కాబట్టి వాళ్లు 32 నిమిషాలు మాట్లాడాలి. సభ రెండు గంటలు నడిస్తే 65 నిమిషాలు మాట్లాడాలి. మూడు గంటలు సభ నడిస్తే 97 నిమిషాలు మాట్లాడాలి. బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సభ్యులు 38 మంది ఉన్నారు కాబట్టి గంటసేపు సభ నడిస్తే 19 నిమిషాలు మాట్లాడాలి. రెండు గంటలు నడిస్తే 38 నిమిషాలు మాట్లాడాలి. మూడు గంటలు నడిస్తే 57 నిమిషాలు మాట్లాడాలి. బీజెపికి సంబంధించి 8మంది సభ్యులు ఉన్నారు కాబట్టి గంటసేపు సభ నడిస్తే 4 నిమిషాలు మాట్లాడాలి. రెండు గంటలు నడిస్తే 8 నిమిషాలు మాట్లాడాలి. మూడు గంటలు నడిస్తే 12 నిమిషాలు మాట్లాడాలి. ఎంఐఎంకు సంబంధించి 7 మంది సభ్యులు ఉన్నారు కాబట్టి గంటసేపు సభ నడిస్తే 4 నిమిషాలు మాట్లాడాలి. రెండు గంటలు నడిస్తే 7 నిమిషాలు మాట్లాడాలి. మూడు గంటలు నడిస్తే 11 నిమిషాలు మాట్లాడాలి. సిపిఐకి సంబంధించి ఒక సభ్యుడు ఉన్నందున గంటసేపు సభ నడిస్తే 1 నిమిషం మాట్లాడాలి. రెండు గంటలు నడిస్తే 2 నిమిషాలు మాట్లాడాలి. మూడు గంటలు నడిస్తే 3 నిమిషాలు మాట్లాడాలి. ఇది ఒరిజినల్‌గా సభ ముందున్న సమయం. ఇటువంటి పరిస్థితులలో అన్ని పార్టీల సభ్యులు ఇంకా మాట్లాడాలి, ఆ తరువాత ఉప ముఖ్యమంత్రిగారు సమాధానమివ్వాల్సి ఉన్నది. ఇక్కడ మాట్లాడిన అంశాలపై సమాధానం ఇచ్చిన తర్వాత గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు ఎగువ సభకు కూడా వెళ్లి అక్కడ కూడా వారు సమాధానం ఇవ్వాలి కాబట్టి దయచేసి త్వరత్వరగా ప్రసంగాన్ని ముగించాలని హరీష్‌రావు గారిని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబు:– అధ్యక్షా, మీరు చెప్పిన సూచన మేరకు సభ నడిపించాలి. సభను డెమాక్రటిక్‌గా నడిపించాలనే ఉద్దేశంతో మా ముఖ్యమంత్రి గారు, మా ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్నదేమంటే సభను ఎన్ని గంటలైనా మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నాము. కాబట్టి సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఇందాక గౌరవ సభ్యులు చెప్పిందేమంటే మేం కూడా గత పది సంవత్సరాలు అధికారంలో కూర్చున్నామని చెప్పారు. వారి అనుభవాన్ని కూడా దృష్టిలో పెట్టుకొనే వారు ఇప్పటివరకు ఒక గంట సేపు పూర్తి స్థాయిలో మాట్లాడారు, పూర్తి స్థాయిలో సమయం కూడ అయిపోయింది. కాబట్టి దయచేసి చెబుతున్నదేమంటే ఈ రోజు ఇక్కడే కాదు.

11.00 ఉ. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు శాసన పరిషత్తుకు వెళ్లాలి. వారు అక్కడ కూడా సమాధానం చెప్పాలి. దయచేసి సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకొని, వారికి క్లుప్తంగా, సంక్షిప్తంగా మాట్లాడే అనుభవం ఉంది. వారి ఉపన్యాసం ప్రారంభమై ఇప్పటికే గంట సమయం అయింది. వారి సమయం పూర్తయింది కాబట్టి, మరో సభ్యుడికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః- అధ్యక్షా, ఇది 2023-24 బడ్జెట్ అసెంబ్లీ ప్రతి (2023-24 బడ్జెట్ డిబేట్స్ పుస్తకాన్ని స్పీకర్ గారికి చూపించడం జరిగింది). అప్పటి కాంగ్రెస్ పార్టీలో ఈనాటి ఉప ముఖ్యమంత్రి గారు, వారి సిఎల్‌పి నాయకత్వంలో ఆరుగురు సభ్యులుండేవారు. వారు ఆరోజు 11.30గంటలకు ప్రారంభించి 12.30గంటల వరకు without single interruption, ఒక్క మంత్రి కూడా లేవకుండా Non-stop గా ఒక గంట సేపు మాట్లాడారు. ఇది రికార్డ్, గౌరవ మంత్రివర్యులు సీతక్క గారికి ఈ పుస్తకాన్ని అందించండి. చదువుకోవాలి అక్క.

శ్రీ డి.శ్రీధర్ బాబుః- అధ్యక్షా, అప్పుడు కూడా ప్రొసీజర్‌పరంగా రూల్ 152 మేరకు మాట్లాడటం జరిగింది. అప్పుడున్న 18మంది శాసనసభ్యుల లెక్కల ప్రకారమే అప్పుడున్న గౌరవ సభాపతి గారు ఆ సమయం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఆ లెక్కలోకి పోతే తప్పు-ఒప్పు అన్ని కూడా బయటకు వస్తాయి. కాబట్టి, దయచేసి సభ్యులు సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః- లెక్కలు ప్రారంభించింది మీరా? నేనా. మీరు లెక్కలు చెబితే, నేను చెప్పాల్సి వచ్చింది. నేను చేయలేదు కదా. నేను మాట్లాడుతుంటే ఆపి, లెక్కలు చెప్పింది మీరు. ఈ శాసనసభకు బడ్జెట్‌కంటే ప్రధానమైనది మరోటి ఉండదు. ఈ శాసనసభకు అత్యంత ప్రాధాన్యత కలిగినటువంటి అంశం బడ్జెట్. శాసనసభలో చర్చించాల్సిన అంశమే బడ్జెట్. బడ్జెట్‌పై చర్చించడానికే సమయం లేదంటే, ఇదెక్కడి పద్ధతి అధ్యక్షా? ప్రధాన ప్రతిపక్షం నుండి ఒక్కరు కాదు, ఇద్దరు, ముగ్గురు మాట్లాడే ఆనవాయితీ ఉంటుంది. అందుకే లోపలికి వచ్చి మిమ్మల్ని కూడా రెక్వెస్ట్ చేయడం జరిగింది. ఇంకా నాలుగేండ్లు ప్రభుత్వానికి అవకాశం ఉంది. మేమేమైనా తప్పులో, ఒప్పులో ఎత్తిచూపితే అందులో న్యాయం ఉంటే సరి చేసుకుంటే ప్రభుత్వానికే మంచిపేరు వస్తుంది. భేషజాలకు పోయి, మమ్మల్ని మాట్లాడనీయకుండా మా గొంతు నొక్కితే నష్టం జరిగేది ప్రభుత్వానికే. So, you should take it in a sportive manner. మేము చెప్పేదాంట్లో వాస్తవాలు తీసుకొని సరిచేసుకుంటే మీకే మంచిపేరు వస్తుంది. లేదూ మీరు చేయలేకపోతే ప్రజల్లో మీకే చెడ్డపేరు వస్తుంది. మా గొంతు ఇక్కడ నొక్కుతారేమో గానీ ప్రజల గొంతునైతే నొక్కలేరు కదా. ప్రజా క్షేత్రంలోనైతే మా గొంతు నొక్కలేరు కదా. కాబట్టి, దయచేసి ఇంకో గంటన్నర సేపు ఇవ్వాలి. I need 2.30 hours. మొదటి గంటలో ఉప ముఖ్యమంత్రి గారు మూడుసార్లు లేచారు. జూపల్లి గారు ఒకసారి లేచారు. శ్రీధర్‌బాబు గారు రెండుసార్లు లేచారు. దాదాపు ఇరవై నిమిషాల సమయం వాళ్లే తీసుకున్నారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు ః- రెండున్నర గంటలు ఏమిటీ అధ్యక్షా? చెప్పదలచుకునేది వారికి కూడా తెలుసు. ఇప్పటికే గంటన్నర అయిపోయింది. ఇంకా రెండున్నర గంటలు అంటే ఎట్లా అధ్యక్షా?

శ్రీ టి. హరీష్ రావుః- శ్రీధర్‌బాబు గారూ, గంట సమయంలో ఇరవై నిమిషాలు మీరే తీసుకున్నారు. మీరు అడ్డుకోకపోతే నాకు ఇంకా ఇరవై నిమిషాల సమయం మిగిలేది. అయితే వారు అప్పుల గురించి మాట్లాడుతున్నారు. నాణానికి ఒకవైపే చూపిస్తున్నారు గానీ, మేము సృష్టించిన ఆస్తుల గురించి కూడా ఈ ప్రభుత్వం చెప్పాలి కదా అధ్యక్షా. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టి ఈ రాష్ట్రంలో ప్రతి ఇంటికి త్రాగునీరు ఇచ్చింది మా ప్రభుత్వం క్రియేట్ చేసిన ఆస్తి కాదా అధ్యక్షా? ఇదే మహబూబ్ నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్‌ల మీద రూ.4,000కోట్లు ఖర్చు పెట్టి 6,36,000ఎకరాలకు నీళ్లు ఇచ్చి ఆస్తుల కల్పన చేసింది నిజం కాదా అధ్యక్షా? అధ్యక్షా, మొన్నీమధ్య సీతారామ ఎత్తిపోతల పంపులు ఆన్ చేసి నెత్తిన నీళ్లు చల్లుకున్నారు. రూ.8,000కోట్లు సీతారామ ప్రాజెక్టు

మీద ఖర్చు పెట్టింది ఆస్తి కాదా అధ్యక్షా? దేవాదుల మీద రూ.6,000కోట్లతో మూడువందల రోజులు నడిచేవిధంగా సమ్మక్క బ్యారేజీ మీద రూ.2,000కోట్లు. కాళేశ్వరంలో రూ.94,000కోట్లు. పాలమూరు ఎత్తిపోతల పథకం మీద రూ.27,000కోట్లు. తుమ్మిళ్ల, భక్తరామదాసు ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసి అటు ఖమ్మం జిల్లాలో, ఇటు మహబూబ్ నగర్ జిల్లాలోని ఆలంపూర్‌కు నీళ్లు ఇచ్చింది నిజం కాదా? రోడ్లు, భవనాల శాఖ కింద మా పదేళ్ల కాలంలో 8,200కిలోమీటర్ల డబుల్ లేన్ రోడ్లు చేసింది ఈ రాష్ట్రానికి మేము క్రియేట్ చేసిన ఆస్తి కాదా? 321కిలోమీటర్ల ఫోర్‌లేన్ రోడ్లు, 382 బ్రిడ్జీలు. దేవాలయాల్లో యాదాద్రితోపాటు మిగతా దేవాలయాల మీద రూ.2,000కోట్లు ఖర్చు పెట్టింది ఈ రాష్ట్రానికి ఆస్తి కాదా? రైతుబంధు క్రింద రూ72,000కోట్లు ఇచ్చాం. రైతు బీమాకు రూ.6,800కోట్లు. రైతు రుణమాఫీ మీద రూ.28,000కోట్లు. రైతులకు ఉచిత విద్యుత్ మీద రూ.61,000కోట్లు. గొర్రెల పంపిణీకి రూ.5,000కోట్లు. ఆసరా పింఛన్లకు రూ.61,000కోట్లు.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్):– అధ్యక్షా, అర్థవంతమైన చర్చకు మాకు ఎప్పుడూ అభ్యంతరం లేదు. కానీ, అబద్ధాల ప్రాతిపదికన ప్రజలు శిక్షించిన తరువాత కూడా ఇంకా ఊకదంపుడు ఉపన్యాసాలతోని ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తే ప్రజలేమి అమాయకులు కాదు సార్. నిన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో లెక్క తేల్చారు. ఆ లెక్కతో సరిపోక, ఇట్లనే మొదటి శాసనసభ సమావేశాల్లో తొండిలెక్కలన్నీ చెబితే పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్న ఇచ్చారు. అయినా కూడా ఆలోచనా మారలేదు, విధానమూ మారలేదు. 159కిలోమీటర్లతో ఆనాటి కాంగ్రెస్ పార్టీ అద్భుతంగా ప్రపంచానికే ఆదర్శంగా ఉండే అవుటర్ రింగు రోడ్డును నిర్మిస్తే, లక్షల కోట్ల రూపాయల విలువైన అవుటర్ రింగురోడ్డు టోల్‌ను పల్లి బటానీలకు అమ్ముకున్నట్లు రూ.7,000కోట్లకు తెగనమ్మారు. గొర్రెల పథకం చూస్తే, ఇవాళ్ల ఎన్ని గొర్రెలిచ్చారో, ఎన్నిగొర్రెలున్నాయో లెక్కలు తేలాయి. గొర్రెల పథకం విషయంలో ఏసిబి వారు మీద, మీద తడిమి చూస్తే ఇప్పటికే రూ.700కోట్లు గొర్రెల పేరుమీద దిగమింగారని రిపోర్ట్స్ వచ్చాయి. కెసిఆర్ కిట్‌లో అవినీతి ఏమి జరిగిందో వారు కోరుకుంటే దానిమీద కూడా విచారణకు పోదాం. ఇదే కాకుండా గొప్ప పథకం అని చెప్పుకున్న బతుకమ్మ చీరల మీద కూడా విచారణకు పోదాం. చేనేత కార్మికులకు పని కల్పిస్తున్నామని చెప్పి సూరత్ వెళ్లి కిలోల కింద చీరలు తీసుకువచ్చి, ఆడబిడ్డలను మభ్యపెడితే, ఆడబిడ్డలే బయటకు వచ్చి వాటిని తగులబెట్టారు. వాటిని ఎక్కడ కడుతున్నారంటే, వ్యవసాయ పొలాలల్లో పిట్టలను బెదిరించడానికి బతుకమ్మ చీరలు కడుతున్నారు. అధ్యక్షా, వాటిని ఆడబిడ్డలు ఎవరూ కట్టలేదు. బతుకమ్మ పండగ అనేది తెలంగాణ ఆడబిడ్డకు ఒక సెంటిమెంట్. ఆ సెంటిమెంట్‌ను కూడా దోపిడీకే ఉపయోగించుకుంటున్నారు. మా యాదవ సోదరులు అమాయకులు, మంచివారు. నమ్మితే ప్రాణమిచ్చేవారు. మా కురమ – యాదవ సోదరులను అడ్డం పెట్టుకొని వందలాది కోట్ల రూపాయలు కొల్లగొట్టి మింగగా, వారి పంపకాల్లో పంచాయతీలు వస్తే, వారే పోలీస్‌స్టేషన్స్‌లో ఫిర్యాదు చేసుకోగా, ఆ కేసును విచారణకు తీసుకుంటే ఈరోజుకి మీద, మీదనే రూ.700కోట్లు వచ్చాయని ఇప్పుడు ఈ.డి. వాళ్లు వచ్చి కూర్చున్నారు.

అదేవిధంగా మొన్నటివరకు మాకు పదేపదే సవాల్ విసిరారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద మేము పెట్టింది రూ80,000కోట్లు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.80,000కోట్లయితే లక్షకోట్ల రూపాయల అవినీతి ఎట్లా జరిగింది, రాహుల్‌గాంధీ గారు లీడర్ కాదు, రీడర్ అని .. ఇట్లాంటి మాటలు వీళ్లే మాట్లాడారు. ఇప్పుడేమో కాళేశ్వరానికి రూ.94,000కోట్లు ఖర్చు పెట్టామని అంటున్నారు. ఎట్ల కూలిందో, ఏమైనా మిగిలి ఉందా? లేదా అని నిన్ననే వెళ్లి చూశారు. ఇలా ఇన్ని తప్పిదాలు చేసి ఉన్నవన్నీ అమ్మారు. తమరు రంగారెడ్డి జిల్లా నుండి రిప్రజెంట్ చేస్తున్నారు. మా భూములన్నీ అమ్ముకొని మాకు కనీసం రోడ్లు కూడా వేయలేదు, డ్రైనేజీకి కనీసం మురికి కాలువలు నిర్మించుకోవడానికి నిధులివ్వలేదని మా ప్రాంతంలో కళాశాలలు కట్టుకోవడానికి నిధులివ్వలేదని మా సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డిగారు ఎప్పుడూ మొత్తుకుంటారు. ఎన్ని వేలకోట్ల రూపాయల భూములమ్మారో లెక్క తీద్దాం. ఈరోజు వారు అప్పుల లెక్క చెబుతున్నారు గానీ, అమ్ముకున్న లెక్క చెప్పడం లేదు. మేము ఇది కట్టాం,

అది కట్టాం అని కట్టడాల లెక్క చెబుతున్నారు. కానీ, అమ్ముకున్న లెక్కలు కూడా తెలియాలి కదా సార్.

మన తాత, ముత్తాతలు మన ఇంట్లోని ఆడబిడ్డలకు ఉండాలని బంగారం, ఆభరణాలు, ఆస్తులు ఇస్తారు. కానీ, ఇంట్లో ఎవరో ఒకరు వ్యసనాలకు లోనై తాగుడుకో, జూదానికో అలవాటు పడి తాతలు, ముత్తాతల నుండి వచ్చిన బంగారాన్ని అంతా తెగనమ్ముకుంటారు. భూములు తాకట్టు పెడతారు. తాతలు, ముత్తాతలు సంపాదించిన గౌరవం మీద ఊర్లో అప్పులు పుడితే, దానిని కూడా తీసుకువచ్చి ఎక్కడిదక్కడ ఖతం పట్టిస్తారు. మేము పాలమూరోళ్లము ఏమి అన్యాయం చేశాము అధ్యక్షా? చంద్రశేఖర్ రావుకి ఏమి అన్యాయం చేశాం?

11.10 ఉ. ఇవాళ పదేళ్ళయినా, నేను మిమ్మల్ని ఒక్కటే మాట అడగదలచుకున్నాను. ఏమన్యాయం చేశామధ్యక్షా, పాలమూరు వాళ్ళం. మేము చంద్రశేఖర్ రావుకి ఏమన్యాయం చేశాం? ఏం చేసినాం? 2009లో కరీంనగర్ జిల్లాలో అక్కడ ఓడగొడతారని భయపడి పాలమూరు జిల్లాకు వలస వస్తే, వలసలు పోయే పాలమూరు జిల్లా ప్రజలు గుండెల్లో పెట్టి చూసుకొని, భుజాల మీద మోసి పార్లమెంటుకి పంపిస్తే, పార్లమెంటుకు పోయి...

(అధికార మరియు ప్రతిపక్ష సభ్యుల వాద ప్రతివాదాలతో సభకు అంతరాయం కలిగింది)

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- ...ఆనాడు ఆదరించి భుజాల మీద మోసి పార్లమెంటుకి పంపిస్తే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, వచ్చిన తెలంగాణ రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా వారి బాధ్యత ఏంది అధ్యక్షా? పాలమూరు జిల్లా ప్రాజెక్టుని పూర్తి చేయొద్దా అధ్యక్షా? ఈరోజుకి కూడా, ఉమ్మడి రాష్ట్రంలో ఏ అన్యాయానికి, ఏ నిర్లక్ష్యానికి పాలమూరు జిల్లా గురయ్యిందో, మా తట్ట పని, పార పని వలస బతుకులు ఎట్లున్నయో, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పదేళ్ళలో అంతకంటే దారుణంగా తయారయ్యాయి. పదేళ్ళ తెలంగాణ రాష్ట్రంలో కూడా అదే కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల, సంగంబండ, రాజోలిబండ, జూరాల... ఏ ప్రాజెక్టు కూడా ఈ పది సంవత్సరాలల్లో దాదాపుగా పదిహేడున్నర లక్షల కోట్లు, అప్పులు లెక్కలైతే 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా, మా పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తికాకపోవడానికి వీళ్ళ దుర్మార్గం కారణం కాదా?

రంగారెడ్డి జిల్లా... ఆనాడు మీరు గానీ, అక్కడ కూర్చున్న వారు గానీ, రాజశేఖర రెడ్డిగారిని ఒప్పించి, ప్రాణహితలో ప్రారంభమయ్యే ప్రాజెక్టను చేవెళ్ళకు తీసుకువచ్చి, చేవెళ్ళలో శిలాఫలకం వేయించి, చేవెళ్ళ ప్రాంతంలో రంగారెడ్డి జిల్లాలో వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన ప్రాజెక్టులను, రంగారెడ్డి జిల్లాని ఎడారిగా మార్చడానికి, మెదక్ జిల్లా వరకు నియంత్రించి, ఈరోజు 3000 టిఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలుస్తుంటే, గోదావరి జలాలు సముద్రంలోనైనా కలవాలిగానీ, చేవెళ్ళకు గానీ, వికారాబాద్‌కు గానీ, తాండూరుకు గానీ, పరిగికి గానీ, కొడంగల్‌కు గానీ గోదావరి జలాలు ఇవ్వొద్దని కుట్ర చేసి, ఈరోజు అక్కడ కూర్చున్నోళ్ళు అర్థాంతరంగా, అసంపూర్తిగా ఆపిన పనులను పరిశీలించడానికి మనం పోలేదా అధ్యక్షా? చేవెళ్ళ చౌరాస్తాలో శిలాఫలకం ముందర మనం నిరసన తెలపలేదా అధ్యక్షా? రంగారెడ్డి జిల్లా ఏం పాపం చేసింది అధ్యక్షా? రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకుంటారు, రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఆస్తులు అమ్ముకుంటారు.

(అధికార మరియు ప్రతిపక్ష సభ్యుల వాద ప్రతివాదాలతో సభకు అంతరాయం కలిగింది)

ఇవాళ చేవెళ్ళ ప్రాజెక్టును మొత్తం నిర్వీర్యం చేసి, ఇంకా సిగ్గు లేకుండా, మేము ఎలగబెట్టినమని ఇయాల ఈడకొచ్చి మాటలు చెప్తున్నారా? కాంగ్రెస్ పార్టీకి పోయినసారి 19 మంది ఎమ్మెల్యేలుంటే, ఐదు మంది, ఆరు మందని ఎట్లా లెక్కలు చెప్పాడధ్యక్షా?

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):**-** సార్, ఇది ఏమిటి సార్? ఇది కరెక్టు కాదు.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ సమాజం మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాళ్ళూ చేతులు విరిచేసి(న. అయినా మారకపోతే పార్లమెంటు ఎన్నికలల్లో

ఉరి తీసిన్రు. గుండుసున్నా. గుండుసున్నా ఇచ్చినాక కూడా బుద్ధి మారకుండా ఇట్లా మాట్లాడుడు కరెక్టు కాదు అధ్యక్షా. విద్యుత్తు మీద కూడా... మా మంత్రివర్యులు చెప్తారు... విద్యుత్తు మీద కేంద్ర ప్రభుత్వంతో మేమేదో పోరాటాలు చేశామని..., తప్పుడు ఒప్పందాలు ఏమేమి చేసిన్రో, మీటర్లు పెట్టడానికి ఒప్పుకున్న అనుమతులేమిటో అన్ని లెక్కలు తీసి ఇదే సభలో పెట్టి అడుగుతాం, కడుగుతాం. వారు నిజంగానే చాలా నిజాయితీగా నడిపుంటే, మీ ద్వారా వారిని ఒక్కటే మాట అడుగుతున్నా. బతుకమ్మ చీరల మీద, కేసీఆర్ కిట్ల మీద, గొర్రెల పంపకాల మీద... ఈ మూడు పథకాల మీద... మీరు కొత్త పథకాలంటున్నారు కదా! వీటి మీద విచారణకు సిద్ధంగా ఉన్నారా? దీని మీద సమాధానం చెప్పండని నేనడుగుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు:– స్పీకర్ సార్, ఇప్పుడు నేను...

(మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు తమకు మాట్లాడే అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

అట్లుండదు సార్, మీరు కూర్చోండి సార్. సభానాయకుడికే ఉంటుంది, మీకుండదు. మీరు కూర్చోండి.

(మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు తమకు మాట్లాడే అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

ఎల్.ఏ. మినిస్టరు గారూ, మీరు చెప్పాలి. This is not the way of running the House. L.A.Minister garu... శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి గారూ, ఇది పద్ధతి కాదు, మీరు చెప్పండి సభ ఎట్లా నడపాలో, మీరు అనుభవజ్ఞులు. This is not the way.

(మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు తమకు మాట్లాడే అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని పదే పదే కోరసాగారు)

మిస్టర్ స్పీకర్:– వారు మాట్లాడిన తరువాత మీకు మైకిస్తాను. దయచేసి కూర్చోండి. ప్లీజ్...

శ్రీ టి. హరీష్ రావు:– ఎల్.ఏ. మినిస్టరు గారూ, మీరు చెప్పాలి సార్, ఇది కరెక్టు కాదు సార్. మీ మెంబర్స్‌ని మీరు కంట్రోల్ చేసుకోవాలి. How it is correct?

(మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు తమకు మాట్లాడే అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని పదే పదే కోరసాగారు)

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్... వారు మాట్లాడిన తరువాత మీకు మైకిస్తాను.

శ్రీ టి. హరీష్ రావు:– స్పీకర్ సార్, ఇప్పుడు గౌరవనీయులు సభానాయకుడు గారు ఒక 20 నిమిషాలు మాట్లాడారు. సంతోషం. He is at liberty. వారు నన్నొక పది ప్రశ్నలడిగారు. I want to answer those questions. కానీ, సపరేట్‌గా నాకు టైమిస్తానంటే, నేను వారికి ఆన్సర్ ఇస్తాను. ఎందుకంటే, నేను బడ్జెట్ మీద మాట్లాడాలా? లేదా ముఖ్యమంత్రి గారు నాకు ప్రశ్నలేశారు, ముఖమంత్రి గారు నాకు వేసిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పమంటారా? బడ్జెట్ మీద మాట్లాడమంటారా? నేను రెండూ చేస్తాను. నాకు కొద్దిగా టైమియ్యాలి. ముఖ్యమంత్రి గారు మధ్యలో లేచి డీవియేట్ చేశారు. డీవియేట్ వారు చేశారుగానీ, నేను చేయలేదు. I have to answer the Hon'ble Chief Minister.

మిస్టర్ స్పీకర్:– హరీష్ రావు గారూ, మీకు తెలియంది కాదు...

శ్రీ టి.హరీష్ రావు:– అరే, మరి ఎట్ల సార్? ఇప్పుడు. నేను చెప్పకపోతే, ముఖ్యమంత్రిగారు ఒప్పయితరు, నేను తప్పు అయితా.. నేను చెప్పకపోతే. ఆయన నోటికొచ్చినట్లు ఆయన మాట్లాడొచ్చా సార్?

మిస్టర్ స్పీకర్:– లేదు, లేదు. మీకు తెలియంది కాదు. సభానాయకుడు ఎప్పుడైనా సభలో క్వశ్చన్ చేసేందుకు వీలుంది.

శ్రీ టి.హరీష్ రావు:– కరెక్టే సార్, మరి ఆయన నాకు ప్రశ్నలేసిండు కదా సార్?

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, సభానాయకులు కోరింది... ఈరోజు ప్రతిపక్ష నాయకులు వచ్చి సమాధానం చెప్పాలని కోరారు. వారు స్పష్టతతో అడిగారు. ప్రతిపక్ష నాయకుడిని వచ్చి, వారడిగిన ప్రతి ప్రశ్నకూ సమాధానం చెప్పమనండి. దాని తదుపరి ఏమైనా తప్పో ఒప్పో ఉంటే మేము కూడా సవరించుకుంటాం. We are very open to it. So, గౌరవ సభ్యులు హరీష్ రావు గారిని కోరుతున్నాను please restrict... బడ్జెట్‌కు సంబంధించిన అంశాలపైనే... ఇప్పటికే గంటంబావు అయ్యింది అధ్యక్షా. ఇప్పటికి కేవలం ఐదు నిమిషాలే గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంటర్వీన్ అయ్యారు. One hour 10 minutes... గౌరవ సభ్యులని మీద్వారా కోరుతున్నాను, దయచేసి, కంక్లూడ్ చేస్తే, చాలా మంది సభ్యులు కూడా మాట్లాడేది ఉంది. దయచేసి కంక్లూడ్ చేయమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారు..

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, first of all, ORR పైన.. ముఖ్యమంత్రిగారు తెగనమ్మారన్నారు. which is not correct. It is only TOT. అది మళ్ళీ మనకే వస్తుంది. అది ప్రభుత్వ ఆస్తిగానే ఉంటుంది తప్ప..., ఆ రికార్డును వాళ్ళు రెక్టిఫై చేసుకోవాలి, అది నెంబర్ వన్. నెంబర్ టూ అధ్యక్షా, వారు ఇంకో మంచి మాటన్నారు. మనకు తాతలూ, తండ్రులూ ఆభరణాలు, ఆస్తులిస్తారు. అవి అమ్ముకుంటారా? అన్నారు. మరి మీ.., ఉప-ముఖ్యమంత్రిగారి బడ్జెట్‌లో 24 వేల కోట్లు భూములమ్మి ఈ బడ్జెట్‌కు నిధులు సమకూరుస్తామన్నారు, దాన్నేమంటారో ముందు సమాధానం చెప్పండి. నెంబర్ త్రీ. మహబూబ్‌నగర్ ఎంపీగా కేసీఆర్ గారు ఏం చేసిను? అన్నారు. మీరున్న గత తెలుగుదేశం పార్టీ, మీరిప్పుడున్న కాంగ్రెస్ పార్టీ... వీరిద్దరే పాలమూరు వెనుకబాటుతనానికి కారణం. 1985లో శంకుస్థాపన చేసిన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్... 1985 నుంచి 2014 వరకు 29 సంవత్సరాలలో మీరిచ్చిన ఆయకట్టు కేవలం 26 వేల ఎకరాలు. మేము ప్రభుత్వంలోకి రాగానే 4 వేల కోట్లు ఖర్చుపెట్టి, 6 లక్షల 36 వేల ఎకరాలకు నీళ్ళిచ్చింది నిజమా, కాదా అని నేనడుగుతున్నాను.

(పలువురు ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు)

మీరు, మీ so called తెలుగుదేశం, కాంగ్రెస్‌లు మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. మేము 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మహబూబ్‌నగర్ జిల్లాలో(జిల్లా విభజన జరిగిన తర్వాత) పెట్టాం. అధ్యక్షా, ఇట్లా మహబూబ్‌నగర్ జిల్లాకు ఏమి చేశామో చర్చ పెడతామంటే, ఒకరోజు పెట్టండి. నేను డీటెయిల్డ్‌గా చెప్పడానికి రెడీగా ఉన్నా.

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కూడా నేనేదో 80 వేల కోట్లు అన్నానని అన్నారు. ఇరిగేషన్ వైట్ పేపర్ మీరు విడుదల చేసిన రోజు, ఇక్కడి నుంచే నేను మాట్లాడాను. ఆరోజూ 94 వేల కోట్లని చెప్పాను, ఈరోజూ 94 వేల కోట్లని చెప్పాను. మీరు సరిగ్గా గుర్తుపెట్టుకోక, సభను తప్పుదోవ పట్టించారు. ఇకపోతే, ఇంకా చాలా విషయాలడిగారు. ఆయనకు అన్నిటికీ సమాధానం చెప్పగలుగుతాను. బతుకమ్మ చీరల విషయంలో మహిళలని అవమానపరిచే విధంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలి. లేదా, దానిని సభ రికార్డుల నుంచి తొలగించాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా సేపు చెప్పారు. కానీ, నేను అటుపోతే సబ్జెక్టు డీవియేట్ అవుతుందని, అందులోకి డీటెయిల్డ్‌గా పోవడం లేదు. కానీ, ఎప్పుడైనా డిస్కషన్ పెట్టండి, I am ready to answer any question. అధ్యక్షా, ఇట్లా, అప్పులు, ఆస్తుల గురించి మాట్లాడే క్రమంలో ఈరోజు మెడికల్ కాలేజీలు గానీ, నర్సింగ్ కాలేజీలు గానీ, మీరు కూర్చుంటున్న సచివాలయం గానీ, అప్పుడప్పుడూ మీరు రివ్యూకి పోతున్నటువంటి పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ గానీ, గురుకులాలు గానీ, రైతు వేదికలు గానీ, ఇవాళ మా భట్టి అన్న ఉంటున్న ప్రగతి భవన్ గానీ... ఇట్లా ఎన్నో ఆస్తుల కల్పన కూడా చేశాం. అందువల్ల, దయచేసి, ఎప్పుడూ గత ప్రభుత్వం మీద దుమ్మెత్తడం మాని, మీరేమి చేస్తారో చెప్పండి. అప్పుల విషయంలో క్లారిఫై చేశాం. ఇక భవిష్యత్తులో అనవసరంగా తప్పుడు ప్రచారం, గోబెల్స్ ప్రచారం మానుకోవాలని నేను కోరుతున్నాను. ఇకపోతే, 6 గ్యారెంటీలు..

11.20 ఉ. ఈ ఆరు గ్యారెంటీల విషయానికి వస్తే ప్రముఖ తత్వవేత్త మార్టిన్ లూథర్‌కింగ్ ఒక మాట అన్నారు. Each betrayal begins with a trust. ప్రతి ద్రోహం

కూడా నమ్మకంతోనే పుడుతుందన్నారు. ఈ కొటేషన్ ఈ ప్రభుత్వానికి సరిగ్గా సరిపోతుంది.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

ఈ ప్రభుత్వం వాళ్లు తమ మొదటి వాగ్దానానికి మొదటి శాసనసభ సమావేశంలోనే తిలోదకాలు ఇచ్చారు. నమ్మక ద్రోహాల పరంపరకు నాంది పలికిను. I am sorry to say, but unfortunately this shows the original attitude of this Congress Government. అభయ హస్తం పేరిట మ్యానిఫెస్టో రూపొందించారు. అందులో ఆరు గ్యారెంటీలను ప్రముఖంగా ప్రస్తావించారు. మ్యానిఫెస్టోలో ఉన్న వాగ్దానాల మీద విశ్వాసం కల్పించడం కోసం, మరో వాగ్దానం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, హామీకి మొదటి శాసన సభ సమావేశాలలోనే చట్టబద్ధత కల్పిస్తామని, వీరి జాతీయ నాయకుడు పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ గారి ముని మనవడు, ఇందిరాగాంధీ గారి మనవడు, రాజీవ్, సోనియా గాంధీ గారి సుపుత్రుడు, AICC మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారి చేత భూమి, ఆకాశాలు దద్దరిల్లే విధంగా ఎన్నికలలో ప్రచారం చేశారు. వారలా ప్రకటించగానే PCC అధ్యక్షుడు, అదే విధంగా CLP లీడర్‌గారు ఈ రకంగా మాది గ్యారెంటీ కార్డని ఇద్దరూ చేరొక దిక్కు సంతకాలు పెట్టి, ఇంటింటికీ పంచారు.

(ఈ సందర్భంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ సభ్యులు.. ఆరు గ్యారెంటీ హామీలు, బాండ్ పేపర్లు మరియు సోనియాగాంధీగారి లెటర్‌లకు సంబంధించిన కలర్ జిరాక్స్ ల్యామినేటెడ్ ప్రతులను/ప్లకార్డులను ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించారు)

ఏం రాశారు అధ్యక్షా దీని మీద...వంద రోజుల్లో నెరవేరుతుంది ప్రతి గ్యారెంటీ అని..

మిస్టర్ స్పీకర్:– ఎల్.ఎ.మినిస్టర్ గారు...

(పలువురు బీఆర్ఎస్ పార్టీ సభ్యుల అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:– అధ్యక్షా, గౌరవ శాసన సభాపతి గారిని నేనొకటే కోరుతున్నాను, Rules of Procedure and Conduct of Business ప్రకారం వారీవిధంగా ప్లకార్డులు తీసుకురావడం, ఎంతవరకు.....

(పలువురు బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'ప్లకార్డులు కాదు' అంటూ అంతరాయం)

definitely that is a placard. At the same time, ఈరోజు మేము చెబుతున్నాము, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ చెప్పినట్లుగా వారి ప్రస్తావన ఎవ్వరికి వర్తిస్తుందంటే, టీఆర్ఎస్ పార్టీ వారికే, మాకు కాదు.

(ట్రెజరీ బెంచీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మేము వచ్చి ఏడు నెలలే అవుతోంది.

(పలువురు బీఆర్ఎస్ పార్టీ సభ్యుల అంతరాయం)

మ్యానిఫెస్టోకు సంబంధించి మా ఉప ముఖ్యమంత్రిగారు మరియు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు గత పది సంవత్సరాల పాటు టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్థం చేయగా, దానిని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తూ ఒకటి తరువాత ఒకటి మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి అంశాన్ని అమలు చేసే కార్యాచరణలో ఉన్నాం. ఆ విషయంలో వెనుకకు పోము. ఈరోజు జవహర్‌లాల్ నెహ్రూగారి ముని మనవడు, ఇందిరాగాంధీ గారి మనవడు, రాజీవ్, సోనియా గాంధీ గారి తనయుడు రాహుల్‌గాంధీగారి నేతృత్వంలోనే ఈరోజు మా మ్యానిఫెస్టోకు సంబంధించిన ప్రతి అంశాన్ని తప్పకుండా అమలు చేస్తాం అధ్యక్షా.

(ట్రెజరీ బెంచీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మిస్టర్ స్పీకర్:– హరీష్ రావుగారు ... దయచేసి మీరందరూ ప్లకార్డులను మార్షల్స్‌కు ఇచ్చేయండి.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు.. 'వారికి భయమవుతోందేమో' అంటూ వ్యాఖ్యానించారు)

భయమవుతలేదు. సభకు అంతరాయం కలిగించొద్దండి.

శ్రీ టి. హరీష్ రావు:– మీకు కాదు వాళ్ళకి సార్. We respect you, Sir. అధ్యక్షా, ఇంత అంతరాయం

కలుగుతుంటేనా టైం పోతోంది. దయచేసి interruptions తగ్గించండి. వాళ్ళు మూడు గంటలు సమాధానం చెప్పినా కూర్చుంటా, వింటా అధ్యక్షా. Let them not disturb. అధ్యక్షా, వంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ఆరోజు (బాండ్ పేపర్ల ప్రతులు చూపుతూ) భట్టి విక్రమార్కగారిచ్చిన బాండ్ పేపర్. ఇది భట్టన్న తన శాసన సభ నియోజకవర్గంలో ప్రతి ఇంటికిచ్చిన బాండ్ పేపర్. బాధాకరమైన విషయమేమిటంటే పెద్దావిడ, we respect her, గౌరవనీయులు సోనియా గాంధీగారి చేత కూడా లెటర్ రాయించారు. ప్రతి ఇంటికి దీనిని పంపారు. (సంబంధిత లెటర్ ప్రతిని చూపుతూ) ఇందులో 'మేము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే మా గ్యారెంటీలు అమలు చేస్తామని మీ తల్లిగా మాటిస్తున్నాను' అని రాశారు. పాపం అమ్మగారి చేత కూడా అబద్ధం చెప్పించారు. అంటే, మీరు చేసిన పనేంది? సోనియా గాంధీగారి చేత లెటర్ రాయించి, ఆ అమ్మగారి ప్రతిష్ఠ మసకబారే విధంగా చేశారు.

(అంతరాయం)

రాహుల్‌గాంధీ పరువు తీశారు. బాండ్ పేపర్ ఇజ్జత్ తీసేశారు. ఈరోజు ఆరు గ్యారెంటీల అమలుకు చట్టబద్ధత చేస్తారని, ప్రజలెంతో ఆశగా ఎదురు చూశారు. కానీ, ఆశగా ఎదురు చూస్తున్న ఆ ప్రజల కళ్లల్లో దుమ్ము కొట్టారు. ప్రజలను పక్కదోవ పట్టించేందుకు మొదటి శాసన సభ సమావేశాల్లో, వారేదైతే ఈ ఆరు గ్యారెంటీలకు చట్ట బద్ధత కల్పిస్తారనుకున్నామో, అది లేకుండా శ్వేత పత్రాల పేరిట మొదటి శాసన సభలో కపట నాటకం ఆడారు. చట్టబద్ధత ఏమైందని అడుగుదామంటే, రాహుల్ గాంధీగారు ఢిల్లీలో ఉంటారు. చట్టబద్ధత హామీ ఏమైందో ఏ కాంగ్రెస్ నాయకుడు కూడా దాని గురించి మాట్లాడడం లేదు. ముఖ్యమంత్రిగారిని అడుగుదామంటే, ఆయనను మాట్లాడించే వశం కాదు. ఆయనను మాట్లాడిస్తే ప్రతిపక్షం మీద frustrationతో రగిలిపోతారు. ఆయన మాటలెట్లుంటాయంటే, పేగులు మెడలేసుకుంటా, కనుగుడ్లతో గోటీలాడుకుంటా, లాగులో తొండలు చొరగొడతా, పండబెట్టి తొక్కుతా, గోసి ఊడగొడతా, లాగులూడగొడతా అంటూ రాక్షస భాషలో చెలరేగిపోతుంటే, పాపం సామాన్య ప్రజలకు ఈ ముఖ్యమంత్రిగారిని చట్టబద్ధత ఏమైంది? ఆరు గ్యారెంటీలు ఏమైందని అడిగే ధైర్యముంటదా అధ్యక్షా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావుగారూ, బడ్జెట్ పైన మాట్లాడండి.

శ్రీ తన్నీరు హరీష్ రావు :- ఇవన్నీ నేను మాట్లాడుతలేను. గౌరవ సభా నాయకుడన్న మాటలే యాది చేసినా.

మిస్టర్ స్పీకర్:- అది బడ్జెట్‌లో ఉన్నదా? బడ్జెట్ మీద మాట్లాడండి.

శ్రీ టి హరీష్ రావు:- OK అధ్యక్షా. ఒక రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు హైదరాబాదులో అల్లూరి సీతారామరాజుగారి కార్యక్రమానికి వెళ్ళారు. నేననుకోకుండా టి.వి. చూస్తున్నాను. అల్లూరి సీతారామరాజు గారి జన్మదిన వేడుక అనుకుంటా.. వెంకయ్యనాయుడు గారు వేదిక మీదున్నారు. ఆ వేదికలో వెంకయ్యనాయుడు గారు, కొంత మంది ప్రముఖులు.. రాజకీయాలలో భాష బాగా లేదు, రోజు రోజుకూ దిగజారిపోతోంది అంటుంటే..

(బడ్జెట్‌పై మాట్లాడమనండి అధ్యక్షా.. అంటూ ట్రెజరీ బెంచీ సభ్యుల నుండి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావుగారూ, ప్లీజ్..

శ్రీ టి. హరీష్ రావు:- ముఖ్యమంత్రిగారు ఆరోజు ప్రమాణం చేశారు. ఇయాలటి నుంచి నేను భాష మార్చుకుంటా, మంచిగ మాట్లాడుతా అన్నాడు.

(అంతరాయం)

కానీ మార్చుకోలేదు. వారలా మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు. మా బాధల్లా ఆ ముఖ్యమంత్రి కుర్చీకి ఉండే గౌరవం పెరగాలి, ఈ రాష్ట్రం యొక్క ప్రతిష్ఠ మసకబారొద్దనేదే మా తాపత్రయం తప్ప వేరే లేదు. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను అధ్యక్షా.

(అంతరాయం)

గ్రూప్-2 ఉద్యోగాల కోసం నిరుద్యోగులందరూ కూడా రోడ్ల మీదకు వచ్చి వాళ్ళు వాయిదా వేయాలని అడిగితే, గౌరవ ముఖ్యమంత్రిగారేమన్నారంటే.. 'ఎవరయ్యా వాయిదా వేయమని అడిగేది? సన్నాసులడుగుతున్నారు వాయిదా వేయమని' అని అన్నారు. అన్నంక మూడు రోజులకేవాయిదా వేశారు, మరిప్పుడు ఎవరు సన్నాసులు?

(అంతరాయం)

నేననేదేమంటే, దయచేసి అలా మాట్లాడకూడదు. అదే విధంగా, మోతీలాల్ అనే నిరుద్యోగి నిరాహార దీక్ష చేస్తే ముఖ్యమంత్రిగారేమన్నారు? ఆయన అప్లికేషనే పెట్టలేదు, ఆయనకసలు హాల్ టికెట్టే లేదని అన్నారు. తెల్లారాక మూడు హాల్ టికెట్లు బయటపెట్టిండు. ఎవరి గౌరవం దెబ్బతిన్నది? ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నప్పుడు, బాధ్యతాయుతంగా మాట్లాడితే రాష్ట్ర గౌరవ బాగుంటుంది, వారికి కూడా మంచిగుంటది. ముఖ్యమంత్రిగారి రాజకీయ రొదలో, తిట్ల దాడిలో ఆరు గ్యారెంటీల చట్టబద్ధత ఏమైంది మహాప్రభో అనే .....

(ట్రెజరీ బెంచీ సభ్యుల నుండి అభ్యంతరం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు దాదాపు గంటన్నర అయింది మాట్లాడబట్టి, గంటన్నరకెల్లి ఒక్కసారి కూడా బడ్జెట్ మీద ఆయన మాట్లాడకపోగా...

(అంతరాయం)

ఆయన భయపడుతున్నాడు. ఆయన గ్యారెంటీలంటున్నాడు. గౌరవ హరీష్‌గారు మాట్లాడిందంతా కూడా సభను తప్పుదోవ పట్టించేదిగా ఉన్నది. ఆయన గ్యారెంటీల విషయమంటున్నాడు. 2001లో కొండా లక్ష్మణ్ బాపూజీ గారింట్లో పార్టీ పెట్టినప్పుడు, మేము తెలంగాణ పార్టీ పెడుతున్నాం, తెలంగాణ వస్తే, మొట్టమొదటి ముఖ్యమంత్రి దళితుడైతడు, దళితున్ని చేయలేకపోతే మెడ మీద తల తీసుకుంటా అని ఆరోజు మొదలయ్యాయి. అబద్దాలంటే వీళ్ళవి, మోసాలంటే వీళ్ళవి. డబుల్ బెడ్రూం కడతా, డబుల్ బెడ్రూంలో బిడ్డ, అల్లుడొస్తే ఎక్కడ పడుకోవాలె? మేకనెక్కడ కట్టేసుకోవాలని అన్నారు. మీరన్న మాటలు చూస్తే.. హరీష్‌రావుగారు 24 గంటల కరెంటిచ్చినారన్నారు. నేను బండసోమారం అనే సబ్ స్టేషన్‌కి వెళ్లాను, అక్కడ బసవయ్య అనే ఆపరేటర్ చెప్పిండు. వీడియో రికార్డింగ్ కూడా ఉన్నది. నేను నా తొమ్మిదేళ్ళ సర్వీస్‌లో, ఎన్నికలకు ముందు, ఎప్పుడూ కూడా 14 గంటల కరెంటు రాలేదని నాకు రికార్డు తీసి చూపిస్తే, రాత్రికి రాత్రి లాగ్ బుక్కులు వాపసు తీసుకువచ్చారు. మోసాలు, దగా, కుట్రలు, అబద్ధాలు అన్నీ నేర్పింది ఎవరు? అవన్నీ టీఆర్ఎస్ పార్టీ పుట్టిన తరువాతనే పుట్టినాయి. వారు దళితుణ్ణి ముఖ్యమంత్రిని చేశారా? ఆఖరికి అప్పుడు ప్రతిపక్షంగా మా దళిత నాయకుడుంటే చూసి ఓర్వలేక, 13 మంది శాసనసభ్యులనిసంతలో పశువుల్లాగా కొని ప్రతిపక్షహోదా లేకుండా చేశారు. ఇవాళ హరీష్‌రావుగారు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది.

11.30 ఉ. మొత్తం మోసం, దగా, కుట్రలు, కుతంత్రాలు., వారు మాట్లాడితే ఒక్క పాయింటు కూడా సబ్జెక్టు మీద లేదు. అందుకే హరీష్‌రావుగారూ, మీ దగ్గర సబ్జెక్టు లేదు. నిన్న టివిలల్లో చూపించారు. నిన్న కెసిఆర్‌గారు మీడియా పాయింటుకు పోయి .. రేపు కాంగ్రెసు పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్ మీద అసెంబ్లీకి వచ్చి చీల్చి ఛండాడుతా అంటే నేను తొమ్మిదిన్నరకే వచ్చి కూర్చున్నాను సార్ ఈయన చీల్చి ఛండాడుతాడేమోనని. ఆయనకు వచ్చే మొఖం లేక ఈయన్ని పంపించిండు.

(షేమ్ షేమ్ ..అని అధికార పార్టీ సభ్యులు అన్నారు)

మా బడ్జెట్‌లో ఏమున్నది? వ్యవసాయం కోసం 72 వేల కోట్లు పెట్టాము, ఇరిగేషన్‌కు 22 వేల కోట్ల రూపాయలు పెట్టాము. చేసేదే బడ్జెట్‌లో పెట్టాము. మీలాగా మోసపు బడ్జెట్ పెట్టలేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తే చీల్చి ఛండాడుతా అనే ఈ మొనగాడు ఒక్క మాట మాట్లాడలేదేంటధ్యక్షా నోట్లకెల్లి. ఈరోజు మేము, మా ముఖ్యమంత్రి, మా డెప్యూటీ సీఎం గార్లు మంచి బడ్జెట్ ప్రవేశ

పెడితే ఈరోజు దాని గురించి ఇలా మాట్లాడుతున్నారు. నిజంగా ఇప్పటికైనా హరీష్‌రావు గారు సమాధానం చెప్పి..

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు శ్రీ హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పోడియం వద్దకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి. హరీష్‌రావు గారూ ప్లీజ్, మీరు ఇక్కడికి వచ్చుడు కాదు. సబ్జెక్టును డీవియేషన్ చేయకపోతే ఇవన్నీ రావు. డీవియేషన్ చేయొద్దని చెప్పండి. సబ్జెక్టును డీవియేషన్ చేయకుండా బడ్జెట్ మీదనే మాట్లాడండి, మీరు మాట్లాడితే వాళ్లు మాట్లాడతారు. నేను మీ మాట మీద గౌరవం పెట్టి ఏ మంత్రికి కూడా అవకాశం ఇవ్వకుండా గంటన్నర నుంచి నేను మీ మాటలు వింటున్నాను. మీరు డీవియేట్ కాకండి. బడ్జెట్ పైననే మాట్లాడండి. బడ్జెట్ పైననే మాట్లాడండి ప్లీజ్.

(అంతరాయం)

శ్రీ టి.హరీష్ రావు:- స్పీకర్ సార్, ఇప్పుడు గంటన్నర నుంచి నేను మాట్లాడుతున్నా అంటున్నారు. గంటన్నరలో ముఖ్యమంత్రిగారు, ఉప ముఖ్యమంత్రిగారు, శ్రీధర్ బాబుగారు, జూపల్లి గారు, కోమటిరెడ్డిగారు ఐదుగురు మంత్రులు మనిషికి మూడుసార్లు లేస్తే ఇగ గంటన్నరలో నేను ఏంమాట్లాడినట్లు. Is it not a disturbance అధ్యక్షా?

రెండవది, ఇప్పుడు నేను కోమటిరెడ్డిగారికి ఘాటుగా సమాధానం చెప్పగలుగుతాను, కానీ నా బాధ ఏంటంటే it will deviate. [1]*** .... ఆయనేమి మాట్లాడిండు?

(అధికార పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం)

SRI T. HARISH RAO:- Yes, you are a [2]*** . I will tell..

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారూ, ఆ మాటను విరమించుకోండి, ఆ మాటను విరమించుకోండి.

శ్రీ టి.హరీష్ రావు:- ఓ.కె., మీకు ఇబ్బంది ఉంటే తొలగించుకోండి. నాకేమీ అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్:- ఆ పదాన్ని తొలగించండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, హరీష్ రావుగారికి... [3]*** ....

(బీఆర్ఎస్ సభ్యులచే తీవ్ర అభ్యంతరం)

దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని అన్నాడా లేదా? మీ మామ మాట్లాడిండా లేదా? మీ మామ అన్నడా లేదా? చెప్పు.

మిస్టర్ స్పీకర్:- రికార్డుల నుంచి తొలగిస్తున్నాము. మీరిద్దరూ మాట్లాడింది కూడా తొలగిస్తున్నాము.

శ్రీ టి.హరీష్ రావు:- స్పీకర్ సార్, ఇదే కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు.. [4]*** దాన్నేమంటారు అధ్యక్షా. ఇదే కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు.. జిల్లా కలెక్టర్లకు సచివాలయాలు అద్భుతంగా కట్టారు కెసిఆర్ గారని ఈయనగారే చాలా సార్లు మెచ్చుకున్నారు. ఈరోజు నేను ఎందుకు ఆ మాట అన్నానంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, మేము అగ్రికల్చర్‌కు 72 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టాము అన్నారు. అంటూనే మళ్ళీ వెంటనే ఇరిగేషన్‌కు రూ.22 వేల కోట్లు పెట్టాము అన్నాడు. ఆయనకి అర్థం కానిది ఏంటంటే భట్టి గారు చేసిన అంకెల గారడి వారికి అర్థం కాలేదు. వారు పెట్టిన అగ్రికల్చర్ రూ.72 వేల కోట్లలో అందులోనే ఇరిగేషన్ ఉన్నది, అందులోనే కరెంటు ఉన్నది అన్ని కలిపి మాయ చేసి అగ్రికల్చర్‌కు ఏదో ఎక్కువ పెట్టిన అని భట్టి గారు చేసిన మాయను ఆయన అర్థం చేసుకోక అగ్రికల్చర్‌కు రూ.72 వేల కోట్లు పెట్టాము అని వేరే చెప్పారు, ఇరిగేషన్‌కు రూ.22 వేల కోట్లని వేరే చెప్పాడు. అందుకొరకే నేను ఆ మాట అన్నాను తప్ప వేరేది లేదు. ఆయనకి ఇబ్బంది అయితే నాకేమీ అభ్యంతరం లేదు.

ఇకపోతే అధ్యక్షా నేను గౌరవనీయులు భట్టిగారిని ఒకటే విషయం కోరుతున్నాను. I demand. మీకు ప్రజల పట్ల ఏమాత్రం ప్రేమాభిమానాలు ఉన్నా, భయభక్తులున్నా మీరిచ్చిన హామీల మీద ఏమాత్రం గౌరవమున్నా ఒప్పుకోండి, మీకు నీతి, నిజాయితీ ఉంటే ఈ బడ్జెట్ ప్రసంగంలో మొదటి

1*** "Expunged as ordered by the Chair.
2*** "Expunged as ordered by the Chair"
3*** "Expunged as ordered by the Chair.
4*** "Expunged as ordered by the Chair"

వాక్యంలోనే "తెలంగాణ ప్రజలారా మమ్మల్ని క్షమించండి, మేము మాట తప్పినాం, వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేయలేకపోయామని" కన్ఫెషన్ నోట్‌తో ఉండాల్సింది అధ్యక్షా. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పండని నేను డిమాండ్ చేస్తున్నాను. బిఆర్ఎస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని కాదు, ప్రజలని లక్ష్యంగా చేసుకుని మీరు మాట్లాడాలి. ప్రజలను లక్ష్యంగా చేసుకుంటే ప్రజలు ఇష్ట పడతారు, ప్రజలు గమనిస్తున్నారు, ప్రజల పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించండి. అభయహస్తం మానిఫెస్టోలో ఆరు గ్యారంటీలలో 13 హామీలున్నాయి. వాటి అమలు మాట అటుంచి 13 హామీల ప్రస్తావన కూడా భట్టి గారి బడ్జెట్ ప్రసంగంలో లేకపోవడం నిజంగా దురదృష్టకరం. ఓట్ ఆన్ అకౌంట్‌లో ఆరు గ్యారెంటీల అమలు కోసం రూ.53 వేల కోట్లు పెడితే, పూర్తి బడ్జెట్‌లో అది రూ.47 వేలకు తగ్గిపోయింది. పెరుగుతదని ఆశించాం. ఓట్ ఆన్ అకౌంట్‌లో 53 వేల కోట్లు పెట్టి, పూర్తి స్థాయి బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీల అమలుకు కోత పెట్టి రూ.47 వేల కోట్లకు తగ్గించారు.

ఈరోజు మీరిచ్చిన హామీలు ఒక్కసారి గమనిస్తే ఎన్ని ధోకాలు చేశారు? ధోకా లేకుండా తెలంగాణ ప్రజలకు ఒక్కటన్నా అమలుచేశారా? మీరు ఆరు గ్యారెంటీలలో చెప్పారు. ప్రతి మహిళకు నెలకు రూ.2500/- ధోకా. (ధోకా ధోకా అంటూ బిఆర్ఎస్ సభ్యుల కోరస్) అవ్వాతాతలకు రూ.4000/- ఫించను - ధోకా. దివ్యాంగులకు రూ.6000/ -ఫించను - ధోకా, అన్ని పంటలకు మద్ధతు ధరకు రూ.500 బోనస్, కళ్యాణలక్ష్మి పథకంతో తులం బంగారం, ప్రతి రోజూ సిఎం ప్రజా దర్బార్, ప్రభుత్వంలో ఆర్‌టిసి విలీనం, నిరుద్యోగ భృతి రూ.4000/-, ఉద్యోగ ఉపాధ్యాయులకు నాలుగు డిఏలు, పిఆర్‌సి, మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు, 25,000 పోస్టులతో మెగా డిఎస్‌సి, విద్యార్థులకు ఐదులక్షల విద్యాభరోసా కార్డు, డిశంబరు 9వ తేది రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా రైతన్నలకు, కౌలు రైతులకు 15 వేల రూపాయలు, ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం .. ధోకా.. ధోకా.. ధోకా .. కాంగ్రెసు పార్టీనే ఒక పెద్ద ధోకాగా మారింది అధ్యక్షా.

అధ్యక్షా, కాంగ్రెసు మానిఫెస్టోలో మొట్టమొదటి హామీ మహాలక్ష్మి పథకం. అది మహిళలందరినీ ఆకర్షించిన ప్రధానమైన అంశం. ఆ మహిళలకు నెలకు రూ.2500లు చెల్లిస్తామని ఆరోజు చెప్పారు. కానీ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడచిపోయింది. మీరిప్పటికి అమలుచేసుంటే ప్రతి మహిళ అకౌంటులో 20,000 రూపాయలు పడి ఉండేవి. ఈరోజు బడ్జెట్‌లో మహాలక్ష్మి పథకానికి ఏమైనా లక్ష్మిని కేటాయించారా అంటే లేదు. మహాలక్ష్మి పథకం కోసం గత ఓట్ ఆన్ అకౌంట్‌లో రూ.4,500 కోట్లు ప్రతిపాదించారు. కానీ పూర్తి స్థాయి బడ్జెట్ వచ్చేసరికి మహాలక్ష్మి మాయమైంది.

పార్లమెంటు ఎన్నికల ముందు ఓట్లకోసం పెట్టారు ఇప్పుడు అమలు విషయంలో మొండి చేయి చూపించారు. అధ్యక్షా, ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు జరుగుతున్న న్యాయం ఇదా అధ్యక్షా? నేను వారిని కోరేది ఒక్కటే. మహాలక్ష్మి పథకాన్ని మీరు సత్వరమే అమలు చేయండి, బడ్జెట్‌లో నిధులు కేటాయించండి, లేదంటే తెలంగాణ మహాలక్ష్ములు మీ పాలిట మహాకాళులవుతారు జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాను.

అదేవిధంగా గ్యాస్ సిలిండరు- ఎన్నికలకు ముందు రూ.500లకే గ్యాస్ సిలిండరు అందరికీ ఇస్తామన్నారు. కానీ ఈరోజు షరతులు పెట్టారు.

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- సాధారణంగా వ్యాపార ప్రకటనలలో ఈ రకమైన వైఖరి ఉంటది. పెద్ద అక్షరాలతో ఆకర్షణీయమైన ఆఫర్లు పెట్టి, క్రింద ఎక్కడో చిన్న చిన్న షరతులు వర్తిస్తాయని కనిపించకుండా పెడతారు. ప్రభుత్వ వైఖరి కూడా వ్యాపార వ్యవహారం లాగ ఉండటం శోచనీయం. మేము కోరేది ఒక్కటే తెల్ల రేషన్ కార్డులున్నవారందరికీ ఈ ఉచిత గ్యాస్ సిలిండరు సబ్సిడీ పథకాన్ని వర్తింపచేయాలని కోరుతున్నాము.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం పెట్టారు. మంచిదే మేము వెల్‌కమ్ చేస్తున్నాము. కానీ బస్సులు సరిపోక ప్రజలు నానా యాతనలు పడుతున్నారు. బస్సులో స్థలం సరిపోక గొడవలు పడుతున్నారు, కొట్టుకుంటున్నారు.

విద్యార్థులు ప్రమాదకరంగా ఫుట్‌బోర్డ్ ప్రయాణం చేస్తున్నారు. అందువల్ల దయచేసి కొత్త బస్సులు కొనండి, బస్సుల సంఖ్య పెంచండి, ఎక్కడైతే 1500 గ్రామాలకు బస్సులు లేవో ఆ గ్రామాలకు బస్సులు వేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రైతు భరోసా - దయచేసి రైతుభరోసాను వానా కాలం పంటకాలానికంటే ముందు ఇవ్వాలి. ఆలస్యమవుతుంది. తొందరగా రైతుభరోసాను అందించాలని కోరుతున్నాను. వ్యవసాయ కూలీలకు రూ.12,000 ఇస్తామని బడ్జెట్‌లో చెప్పారు. ఈ రాష్ట్రంలో 52 లక్షల మంది ఎన్.ఆర్.ఇ.జి.ఎస్‌లో నమోదు చేసుకున్నటువంటి కూలీలు ఉన్నారు. మొత్తం 52 లక్షల మందికి సంవత్సరానికి రూ.12,000/- చొప్పున కోతలు, షరతులు పెట్టకుండా వారందరికీ ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

11.40 ఉ. అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అభయ హస్తంలో భాగంగా ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్‌లో బోనస్ ఇచ్చే పంటల లిస్టు స్పష్టంగా చెప్పారు. వరి, మొక్కజొన్న, కందులు , సోయాబీన్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరుకు, జొన్న అన్నింటికి రూ.500 బోనస్ ఇస్తామన్నారు. వీటి మద్దతు ధరలకు అదనంగా ఐదు వందల రూపాయలు బోనస్ ఇస్తామని చాలా క్లారిటీగా మేనిఫెస్టోలో చెప్పారు. ఇప్పుడేమంటున్నారు? బోనస్ కేవలం వరికే అంటున్నారు. అది కూడా కేవలం సన్నాలకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కుతా ఉన్నారు. డిక్లరేషన్‌లో ఆరోజు మీరు వరికి పెట్టిన మద్దతు ధర రూ.2,183 అనేది దొడ్డురకం వడ్ల మద్దతు ధర. ఇంత స్పష్టంగా పేర్కొని, ఇప్పుడు సన్నాలకు మాత్రమే అని ఎట్లా ప్రకటిస్తారు అని అడుగుతా ఉన్నా.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు, డిప్యూటి సిఎంగారు, ఎల్‌పి మినిస్టర్‌గారు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు, జూపల్లి కృష్ణారావుగారు అందరూ కలిసి వాళ్లు ముప్పై నిమిషాలు మాట్లాడారు. మీరు ఇప్పటిదాకా 68 నిమిషాలు మాట్లాడారు. మీరు 55 నిమిషాలు మాట్లాడవలసి ఉంది. తొందరగా కంక్లూడ్ చేస్తే, వేరే సభ్యులకు అవకాశం దొరుకుతుంది.

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్, బడ్జెట్ అనేది శాసన సభలో చాలా ముఖ్యమైనది. మీరిట్లా మా గొంతు నొక్కే ప్రయత్నం చెయ్యొద్దు. నేను సబ్జెక్టు డీవియేట్ కాను అధ్యక్షా. ఐదుగురు మంత్రులు, ముఖ్యమంత్రిగారు మాట్లాడితే, వాళ్లకు సమాధానం చెప్పడానికే పావుగంట పోయింది కదా. నా టైం డీవియేట్ అయింది కదా. దయచేసి kindly cooperate. తెలంగాణలో మనకు పండేదే 90 శాతం దొడ్డు వడ్లు అధ్యక్షా. అంటే 90 శాతం దొడ్డు వడ్లకు మీరు బోనస్ ఇయ్యమంటే అప్పుడు ఆ పదిశాతం కూడా ఎందుకు వేస్తారు అధ్యక్షా? అందులో మెజారిటీ ఇంటి మందం తిండిగింజల కోసం సన్న వడ్లు వేసుకుంటారు. అంటే మార్కెట్లోకి వచ్చేటటువంటి దొడ్డు వడ్లకు ఇవ్వమంటే ఇది రైతులకు మీరు మాట ఇచ్చిన వడ్లకు బోనస్ బోగస్ అయితది. దయచేసి మీరు మేనిఫెస్టోలో చెప్పినట్లు అన్ని పంటలకు, అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వండి అని చెప్పి నేను కోరుతా ఉన్నాను. సన్నాల సాగు పెంచండి. కాని దొడ్డు రకానికి ద్రోహం చేయకండని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గృహ జ్యోతి ప్రారంభయింది. సంతోషం. I appreciate. కాని గృహ జ్యోతి కూడా పాక్షికంగానే జరుగుతా ఉంది. నేను కోరేది ఒక్కటే. రాష్ట్రంలో 90 లక్షల మంది తెల్ల రేషన్ కార్డు హోల్డర్స్ ఉన్నరు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల వరకు గృహ జ్యోతిని వర్తింపచేసి, న్యాయం చెయ్యాలని గౌరవ ప్రభుత్వాన్ని, ఉప ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఇకపోతే ఐదవ గ్యారెంటీ యువ వికాసం. దీని క్రింద విద్యార్థులకు ఇచ్చే ఐదు లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ఇంకా అందలేదు. ఆ కార్డుంటే ఫీజులే కట్టవలసిన అవసరం లేదన్నారు. ఇప్పటివరకు కార్డు లేదు, కాకరకాయ లేదు. అధ్యక్షా, ఆ ఊసే ఎత్తుత లేరు. యువ వికాసం మరో మోసం కాకుడదని, ఈ యువ వికాసాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారంభించే విధంగా ఆ భగవంతుణ్ణి నేను ప్రార్థిస్తున్నాను.

ఆరో గ్యారెంటీ గురించి ఈ బడ్జెట్‌లో ప్రస్తావన కూడా లేదు. చేయూత అనే గ్యారెంటీ గురించి ఎన్నికల సభల్లో గౌరవ

ముఖ్యమంత్రిగారు ఎంత గొప్పగా చెప్పారు అధ్యక్షా? అవ్వా నీ పింఛన్ ఎంత, రెండువేలు. ఇదిగో డిసెంబర్ 9 నాడు ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. నీకు నాలుగు వేల రూపాయలు వస్తాయి, డిసెంబర్లో. మీ మనవడు వచ్చి, పెట్రోల్‌కో, డీజిల్‌కో ఐదొందలో, వెయ్యి రూపాయలో ఇవ్వమని నీ కాళ్లు ఒత్తుతడు అన్నాడు ఈ ముఖ్యమంత్రి. ముఖ్యమంత్రిగారి మాటలు నమ్మి, మురిసిపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి....

(అంతరాయం)

శ్రీ బీర్ల ఐలయ్య:– అధ్యక్షా, హరీష్‌రావు గారు మాట్లాడేది శుద్ధ తప్పు. ఇంతకు ముందు వారు మా మంత్రివర్యులను అన్న మాటలు వాపసు తీసుకోవాలి. పదేళ్లు ప్రభుత్వంలో ఉండి, దళితుడు ముఖ్యమంత్రి అని చెప్పారు. డబుల్ బెడ్ రూం అన్నారు. రుణ మాఫీ అన్నారు, మూడు ఎకరాల భూమి అన్నారు. ఇవ్వాళ ఏ ఒక్కటీ చేయలేదు. మా తల్లి సోనియమ్మ ఇచ్చినటువంటి అభయ హస్తం, ఆరు గ్యారెంటీలు మా ప్రభుత్వం ఒకటొకటి అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక, తెలంగాణ మహిళల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక హరీష్‌రావు గారు మండుతున్నారు. తెలంగాణ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని ఛీ కొట్టారు, పార్లమెంటు ఎన్నికల్లో జీరోకి వచ్చారు. ప్రతిపక్ష నాయకుడు మా గౌరవ ముఖ్యమంత్రిగారి కళ్లల్లో కళ్లు పెట్టి చూడలేకపోతున్నారు. చీల్చి చెండాడుతా అన్న మాజీ ముఖ్యమంత్రిగారు ఏడ పండుకున్నారు? మా గౌరవ ముఖ్యమంత్రిగారు చేసే కార్యక్రమాలు నచ్చి, ప్రజలు పార్లమెంటులో మాకు ఎనిమిది సీట్లు ఇచ్చారు. గ్రామాలల్లో రెవెన్యూ వ్యవస్థ మొత్తం పోయింది. విఆర్వోలు, విఆర్ఏలను మొత్తం తీసేశారు. మా దృష్టికి వంద సమస్యలు వస్తే, తొంభై సమస్యలు ధరణి వల్ల వస్తున్నాయని తేలింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత రెవెన్యూ డిపార్టుమెంటు గురించి, ధరణి గురించి ఆలోచన చేస్తున్నది. గ్రామాల్లో సమాచారం లేకుండా, విఆర్వో, విఆర్ఏల వ్యవస్థను నాశనం చేసి, ధరణి మొత్తం కూడా నాశనం చేశారు. మీరా బడ్జెట్ మీద మాట్లాడేది?

మిస్టర్ స్పీకర్:– హరీష్‌రావు గారూ, మీకు మళ్లీ, మళ్లీ విన్నవం చేస్తున్నా. మీరు డీవియేట్ కాకండి, డీవియేట్ అయితే అక్కడనుండి ఈ విధంగా వస్తుంది.

శ్రీ టి.హరీష్‌రావు:– నేను ఎక్కడా కూడా డీవియేట్ కాలేదు అధ్యక్షా. వంద రోజుల్లో అమలు చేస్తామని బాండ్ పేపర్ మీద రాసిచ్చిన ఆరు గ్యారెంటీలలో చేయూత పథకం గురించి మాట్లాడాను తప్ప, I didn't deviate, I restrain to my subject Sir. అధ్యక్షా, ఇప్పుడు ఏం జరుగుతుందంటే పోస్టాఫీసు దగ్గరకు, బ్యాంకుల దగ్గరకు వచ్చి అవ్వ, తాతలు మా నాలుగు వేలు ఎప్పుడు పడుతున్నాయి బిడ్డా అని ఎంతో ఆర్తితో, ఆవేదనతో అడుగుతున్నారు. దివ్యాంగ సోదర, సోదరీమణులు దీనంగా ఎదురుచూస్తున్నారు. ఒంటరి మహిళలు కంటనీరు పెట్టుకుంటున్నారు. వితంతులు, డయాలసిస్ పేషెంట్లు, బోదకాల బాధితులు, నేతన్నలు, గీతన్నలు నాలుగువేల పింఛన్ ఎప్పుడొస్తదా అని కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ఇవ్వాళ పరిస్థితేందంటే నాలుగువేల మాట దేవుడెరుగు. ఆ ఇచ్చే రెండువేలు కూడా చక్కగ వస్తలేదు. అధ్యక్షా, మే నెల పింఛన్, జూన్ నెల పింఛన్ రెండు నెలల పింఛన్ ఈరోజు వరకు పెండింగ్ ఉన్నది. ఇవ్వాళ 27వ తారీఖు అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు ఫైవ్ మినిట్స్‌లో కంక్లూడ్ చెయ్యండి, ప్లీజ్.

శ్రీ టి. హరీష్‌రావు:– అధ్యక్షా, మేము అనేది ఒకటే అధ్యక్షా. ఇప్పటికైనా నాలుగు నెలల పింఛన్ ఇవ్వండి, పెండింగ్‌లో ఉన్న రెండు నెలల పింఛన్ కూడా వెంటనే రిలీజ్ చేసి, వారిని ఆదుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయంలో ఏం చెప్పాలని బాగా ఆలోచించాను. బడ్జెట్ ప్రసంగంలో భట్టిగారు ఒక మాటన్నారు. చేతగానమ్మకు మాటలెక్కువ.....

శ్రీమతి దనసరి అనసూయః– అధ్యక్షా, వారు పింఛన్ ఇవ్వట్లేదని చెబుతున్నారు కదా. వీళ్ల ప్రభుత్వ హయాంలోనే జూలై 2020 నెలలో ఇవ్వాల్సిన పింఛన్ ఇవ్వకుండా ఆగస్టు నెలలో ఇచ్చారు. అప్పటి నుండి ఒక నెల లేటవుతూ వస్తోంది. అది కూడా మా మీద పెట్టి చెబుతున్నారు. ఆన్ రికార్డు నా దగ్గరుంది. అలాగే చేయూత అని మాట్లాడుతున్నారు. వీళ్లు 2018లో ఎలక్షన్ మానిఫెస్టోలో మేము 65 సంవత్సరాలను 57 సంవత్సరాలకు తగ్గించి, అందరికీ పింఛన్లు ఇస్తామన్నారు. మూడున్నర ఏళ్ల తరువాత 57 సంవత్సరాలకు పింఛన్లు ఇచ్చారు. అదేగాకుండా వీళ్ల హయాంలో డబుల్ పింఛన్లు తీసుకునేవారు. సర్వీసు మూలంగా వచ్చే పింఛన్ 24 వేలు, 30 వేలు తీసుకునేవాళ్లకు కూడా ఈ రెండు వేల పింఛన్ కూడా వర్తింపచేశారు. దాదాపు ఐదు వేల మందికి. అదే గాకుండా, ఒక కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉంటూ కూడా, అక్కడ వచ్చే అలవెన్సులు తీసుకుంటూ, ఈ ఆరువేల పింఛన్ కూడా తీసుకున్నారు.దానిని నిరూపిస్తా. మరి ఇలాంటివన్నీ మేము సరిచేస్తున్నాము. మీరు అద్భుతంగా మా మీద అబద్ధాలను ప్రచారం చేసి, మీరున్నప్పుడు కూడా 31వ తారీఖు, 21వ తారీఖు , 16,27 తారీఖుల్లో ఇచ్చారు. 2014 నుండి మొత్తం డేటా మా దగ్గరుంది. మీరు చెప్పేదే కరెక్టు అని, మిగతా వాళ్లు చెప్పేది తప్పు అని, మేము తప్ప ఈ దేశాన్ని పరిపాలించేటోళ్లు లేరు అనే విధంగా మాట్లాడ్డం సరైంది కాదు. నేను ఈ రికార్డు ఇస్తా, హరీష్‌రావు గారు చూసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః– అధ్యక్షా, వీళ్లు ఎంతసేపు మా గురించి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. మేము సరిగా చేయలేదు కనుకనే మమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. రేపు మీరు కూడా ఈడికి వస్తారా, రండి. మీరు తప్పులు చేస్తే మీరు ఈడికి వస్తరు, మేము ఆడికి వస్తం. సరే, సీతక్కగారికి నా మనవి. అక్కా రెవ్యూ చేసుకోండి. మే, జూన్ నెలల పింఛన్ రాలేదు. ఇప్పుడు జూలై నెల 27వ తారీఖు. మూడు రోజులైతే ఆగస్టు వస్తది. మూడు నెలల పింఛన్ పెండింగ్ అయితది. నేను ఊర్లకు వెళ్లి, డెరెక్టుగా పెన్షనర్లతో మాట్లాడి చెబుతున్నా. ఇవ్వాళ ఉదయం అసెంబ్లీలో మాట్లాడుతా కనుక పెన్షనర్లకు ఫోన్ చేసి, అడిగి తెలుసుకుని, ఒకటికి, రెండుసార్లు క్రాస్‌చెక్ చేసుకుని మాట్లాడుతున్నా.

11.50 ఉ. నేను ఆ విధంగా తొందరపడి మాట్లాడను అధ్యక్షా. రెండు నెలల నుండి పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పుడు మూడవ నెల కూడా వస్తోంది. ఇప్పుడు బడ్జెట్ ప్రసంగంలో భట్టీగారు అన్నట్లు చేతకానమ్మకు మాట లెక్కువ అనే మాట మాకు వర్తించదు, aptగా కాంగ్రెస్ పార్టీకీ, మీకే వర్తిస్తుంది. మొత్తం మీద వీరి స్ట్రాటజీ ఏమిటంటే.. "ఎన్నికలప్పుడు బజాయించు హామీల ఢంకా, అమలు చేయకుండా ఉండేందుకు వెతకాలి ఏదో ఒక వంక". మేనిఫెస్టోలో మొదటి పేజీ చాప్టర్ మొదటి లైన్‌లో వీరు చెప్పిందేమంటే పూర్తి స్థాయి ప్రజాస్వామిక పరిపాలన అందిస్తామన్నారు. అంటే ప్రజలకు భావ ప్రకటన స్వేచ్ఛకు నిరసన తెలియజేసే హక్కుకు హామీ పెడతామనే కదా అధ్యక్షా. కానీ వాస్తవంలో ఏం జరుగుతోంది అధ్యక్షా. రాహుల్ గాంధీ గారు ఎన్నికల ముందు సిటీ సెంట్రల్ లైబ్రరీ మెట్ల మీద కూర్చొని మీకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, మీకు జాబ్ క్యాలెండర్ ఇస్తామని స్వయంగా ఆయన హామీ ఇస్తే జరిగిందేమిటి అధ్యక్షా? పరీక్షల కోసం సిటీ సెంట్రల్ లైబ్రరీలో విద్యార్థులు చదువుకుంటుంటే అక్రమంగా పోలీసులు చొరబడి గేట్లకు తాళాలు వేసి విద్యార్థులను నిర్బంధించి లాఠీలతో వీరంగం చేసి వారి వీపులను చిట్లగొట్టారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః– హరీష్ రావు గారూ, మీ సభ్యుల దగ్గర ఉన్న ప్లకార్డ్సును బయటికి పంపిస్తేనే సభను నడిపిస్తాను. లేకపోతే నడిపించను.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబుః– ప్లకార్డ్సుకు సంబంధించి పదే పదే నిబంధనలను ఉల్లంఘించి వ్యవహారం చేస్తున్న గౌరవ సభ్యుల పైన మీరు చర్య తీసుకోవాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము అధ్యక్షా.

శ్రీ టి. హరీష్ రావుః– అధ్యక్షా, ఆ సిటీ సెంట్రల్ లైబ్రరీలో ఉన్న పుస్తకాల రచయితల ఆత్మలు ఘోషించి

ఉంటాయి. అందులో ఈ మధ్య మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి బహూకరించిన కాళోజీ 'నాగొడవ' పుస్తకం కూడా అక్కడ ఉండే ఉంటుంది. రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలన ప్రతాపం చూసి పాపం కాళోజీ ఆత్మ ఎంత తల్లడిల్లిందో, కాళోజీ నాగొడవ ఎంత ఘోషించిందో అధ్యక్షా! నడిరోడ్డు మీద నిరుద్యోగులపై లాఠీ ఝుళిపించడమే మీరు చెప్పిన పూర్తి స్థాయి ప్రజాస్వామ్యమా? ఆర్ట్స్ కాలేజీలో జరుగుతున్న లాఠీ ఛార్జీలను చిత్రీకరిస్తున్న ఒక జర్నలిస్ట్‌ను అసభ్య పదజాలంతో బూతులు తిట్టి కొట్టడమేనా కాంగ్రెస్ మార్క్ ప్రజా పాలన అని అడుగుతున్నాను. అంగన్‌వాడీలను, ఆశా వర్కర్లను తమ డిమాండ్ల కోసం రోడ్డు ఎక్కితే అణచివేత, ప్రతిపక్ష కార్యకర్తలపై ప్రతీకార దాడులు, మొత్తం మీద కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు ఏ విధంగా ఉందంటే విద్యార్థినులకు ఇస్తామన్న స్కూటీలలా లేదు, పోలీసులు విచ్చల విడిగా ప్రయోగిస్తున్న లాఠీలలా ఉంది అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:– సమయం అయిపోయింది. కన్‌క్లూడ్ చెయ్యండి.

శ్రీ టి.హరీష్‌రావు:– అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల కాలంలో లా అండ్ ఆర్డర్ ఎంత ఘోరంగా దెబ్బ తిన్నదంటే, 500 మర్డర్స్, 60 డెకాయిటీస్, 400 రాబరీస్, 10,000 థెఫ్ట్ కేసులు, 1800 రేప్ కేసులు జరిగాయి. హోంమంత్రిగా ముఖ్యమంత్రిగారే ఉన్నారు. ఈరోజు ఆర్థిక మంత్రిగారు వీటికి సంబంధించి సమాధానం చెప్పాలి. గత జూన్ నెలలో ఒక నెలలోనే హైదరాబాద్ నగరంలో 28.

శ్రీ డి. శ్రీధర్ బాబు:– అధ్యక్షా, నడి రోడ్డు మీద మిట్ట మధ్యాహ్నం ఇద్దరు అడ్వకేట్లను చంపిన వారిపై ఏ కేసు, ఏ చర్య తీసుకోకుండా, వారు ఈ విధంగా మాట్లాడుతున్నారంటే, ఇంతకు ముందు వెంకన్న గారు చెప్పినట్లు దయ్యాలు వేదాలు పలికినట్లుగా ఉందని హరీష్ రావు గారికి తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– కన్‌క్లూడ్ చెయ్యండి.

శ్రీ టి.హరీష్ రావు:– నేను రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మాట్లాడుతున్నాను అధ్యక్షా. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల కాలంలో లక్షకు పైగా కేసులు నమోదు అయ్యాయి. ఈ మధ్య ఒక అమ్మాయి పోలీస్ కంప్లైంట్ ఇవ్వడానికి ఆటో ఎక్కిపోతే ఆ ఆటో వారు కారులో ఎక్కించి గ్యాంగ్ రేప్ చేశారు. హైదరాబాద్ నగరంలో ఇలాంటి పరిస్థితి ఉంటే మన నగరం యొక్క ప్రతిష్ఠ దెబ్బతింటుంది. దయచేసి ఆలోచించండి. నేను ఇంకో ఉదాహరణ కూడా చెప్పదలుచుకున్నాను. ఈ మధ్య ఒక మంత్రిగారు, నేను పేరు చెప్పను గానీ, రాత్రి పూట సుమారు 10.30 గంటల సమయంలో ఒక మంత్రిగారి పాపకు ఐస్‌క్రీం తినాలని ఉంటే వారిద్దరూ కలిసి హైదరాబాదులో బయటికి వెళ్లగా ఎక్కడ చూసినా షాపులు బందు ఉన్నాయంట. అన్ని షాపులు బందు ఉన్నాయని తిరగ్గా తిరగ్గా ఒక ఉత్తర్ ప్రదేశ్‌కి చెందిన వ్యక్తి చిన్న బండిని నడుపుకుంటూ వెళుతుంటే.. ఏమిటీ షాపులన్ని బందు ఉన్నాయని అడగ్గా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏం జరిగిందో ఏమో పోలీసు వారు లాఠీ ఛార్జీలు జరుపుతున్నారు, పది గంటలకే దుకాణాలు బందు చేస్తున్నారని ఆ ఐసుక్రీం బండి ఆయన చెప్పాడంట. ఈ విషయాన్ని ఆ మంత్రిగారు ఒక వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్ట్‌గా ముఖ్యమంత్రిగారికి చెబితే ఆ విషయాన్ని రాష్ట్రంలోని అధికారులందరూ విని, మన ప్రభుత్వం వచ్చిన తరువాత పోలీసు వారు ఎటు పడితే అటే కొడుతున్నారంట. పది గంటలకే దుకాణాలు బందు చేసుకునే పరిస్థితి వచ్చింది. నేను తెలియజేసేది ఏమంటే పెట్టుబడులు రావాలన్నా, ఉద్యోగాల కల్పన జరగాలన్నా లా అండ్ ఆర్డర్ అనేది రాష్ట్రానికి చాలా ముఖ్యం. లా అండ్ ఆర్డర్ సబ్జెక్ట్ వచ్చినప్పుడు చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నాయి. చెబుతాను.

మిస్టర్ స్పీకర్:– కన్‌క్లూడ్ చేయండి. నేను మైకు కట్ చేస్తే బాగుండదు.

శ్రీ టి. హరీష్ రావు:– దయచేసి లా అండ్ ఆర్డర్ మీద దృష్టిపెట్టండి. జరుగుతున్న మర్డర్స్, రాబరీలు, రేప్‌లు లక్షకు పైగా ఈ ఎనిమిది నెలల కాలంలో కేసులయ్యాయి. వీటిని సమీక్ష చేయాలని ప్రభుత్వాని కోరుతున్నాను. వీలైతే వివరాలు ఇవ్వండి.

ప్రజా పాలన విషయానికి వస్తే, గతంలో రాహుల్ గాంధీగారు ప్రజా దర్బార్ మే హర్ దిన్ జనతా మే హమారా చీఫ్ మినిస్టర్ మిలేంగే అని చెప్పారు. కానీ ముఖ్యమంత్రిగారు నేను ప్రమాణ స్వీకారం చేస్తున్నాను, ఇనుప కంచెలన్నీ పగలగొడుతున్నాను, రేపటి నుండి వెళుతున్నాను అని ఒక్కనాడు వెళ్లడం జరిగింది. తరువాత ముఖ్యమంత్రిగారి నుండి మంత్రులు, వారి నుండి IASలు.....,

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– గౌరవ ముఖ్యమంత్రిగారూ..

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :– అధ్యక్షా, ఈ సభలో బడ్జెట్ మీద చర్చ నడుస్తున్న సందర్భంగా వాస్తవాల ప్రాతిపదికను మాట్లాడాలనేదే మా భావన. అందుకే ప్రతిపక్షాలకు ఇంత సమయం ఇచ్చి, వారు విలువైన సూచనలు ఇస్తే తప్పకుండా ఈ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో సహేతుకమైన సూచనలు ఉంటే తీసుకొని ముందుకు వెళ్లాలి అన్నదే మా ప్రభుత్వం యొక్క ఆలోచన. అందుకే ప్రతి పక్ష నాయకుడు రాకపోయినా, వారి తరఫున ఎవరు మాట్లాడినా, ఆ సమయం అంతా వారికి ఇవ్వడం జరిగింది. ఇది మా ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తున్న విధానం. తమరి నాయకత్వంలో సభ సజావుగా నడపడానికి సహకరిస్తున్న విధానమని తెలియజేస్తున్నాను. అయితే సభను సభ్యులు తప్పు దోవ పట్టిస్తున్నప్పుడు రికార్డులను సరిదిద్దవలసిన బాధ్యత సభానాయకుడిగా నామీద ఉన్నది. ఎందుకంటే ఈ సభలో నిటారుగా నిలబడి నోరు తెరిస్తే సత్యదూరమైన అంశాలను ప్రస్తావించి, మేమే కేంద్రంతో నిటారుగా నిలబడి కొట్లాడినాము, మీటర్లు పెట్టమంటే పెట్టనన్నాము, దాదాపు రూ. 30 వేల కోట్లు వచ్చేది ఉన్నా, అప్పులు తీసుకునే అవకాశం ఉన్నా మేము తిరస్కరించాము అని చాలా సేపు ఉపన్యాసం ఇచ్చిండు అధ్యక్షా. ఎంత అబద్ధం అంటే అధ్యక్షా, సంతకాలు పెట్టిన డాక్యుమెంట్స్‌ను నేను ఈరోజు సభలో పెట్టదలుచుకున్నాను. వాస్తవంగా వారు ఏమన్నా సూచనలు ఇస్తారేమో మేము రాసుకొని తద్వారా ఏమన్నా సవరించుకొని, ముందుకు వెళదామనే ఆలోచనతో మేము, మా సభ్యులందరం వచ్చి కూర్చున్నాము. నేను ఈ డాక్యుమెంటును చదివి వినిపించిన తరువాత వారికి ఇస్తాను. వారిని ఒకసారి చూసుకోవాలని, ఎందుకంటే గతంలో చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికే బహిరంగవేదికల మీద అబద్ధాలు ఆడితే పర్వాలేదు. కానీ, సభలో కూడా అబద్ధాల ప్రాతిపదికన ఇంకా బుకాయించాలని చూడడం అనేది ఏ మాత్రం సమంజసం కాదు. అందుకే ఈ రికార్డులను సవరించడానికి ఈ వాస్తవాలను, ఒప్పందాలను ఈ సభలో పెడుతున్నాను అధ్యక్షా.Tripartite Memorandum of Understanding - Ministry of Power, Government of India, Government of Telangana and Telangana State Power Distribution Companies. The Tripartite Memorandum is made on 4th day of January 2017.

12.00 మ.

అధ్యక్షా, అంటే మూడు పార్టీలు.. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, DISCOMs అంటే విద్యుత్తు సరఫరా చేసే 3 సంస్థలు కలిసి కేంద్ర ప్రభుత్వంతో Tripartite Agreement జనవరి 4, 2017న చేసుకున్నారు. ఈ అగ్రిమెంట్ 28 పేజీల అగ్రిమెంట్ అధ్యక్షా. ఈ రోజు నేను పేజీ నంబర్ 7 లో ఉన్న లైన్ చదువుతున్నాను. Achieving 100% distribution transformers metering by June 30, 2017, అదేవిధంగా achieving 100% feeder metering by 30th June, 2017.. అంటే మేము డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర నూటికి నూరు శాతం జూన్ 30 తేదీ లోపల మేము మీటర్లు బిగిస్తామని, అదేవిధంగా మీకు ఫీడర్ దగ్గరలో కూడా మీటర్లు జూన్ 30 తేదీ లోపలే పెడతామని, ఇంతేకాక installation of smart meters for all consumers above 500 units / month by 31st December, 2018 and consumers consuming above 200 units month by 31st December, 2019 .. జనవరి 4వ తేదీన ఒప్పందం చేసుకొని ఏం చెప్పారు అధ్యక్షా అంటే, జూన్ 30 తేదీ లోపలే అంటే దాదాపు 6 నెలలోపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర నూటికి నూరు శాతం మేము మీటర్లు బిగిస్తామని అన్నారు. అదే విధంగా 500 యూనిట్లు గానీ, 200 యూనిట్లు వాడుకునే వాళ్ళకు 31 డిసెంబర్, 2018, అదేవిధంగా 31 డిసెంబర్, 2019 నూటికి నూరు శాతం గృహ వినియోగదారులకు, అదేవిధంగా వ్యవసాయ

డిస్ట్రిబ్యూషన్లు ఉన్న దగ్గర మేము మీటర్లు పెడతామని ఒప్పందాలు చేసి సంతకాలు పెట్టారు. ఈ అగ్రిమెంటులో సంతకాలు పెట్టింది ఎవరు? ఆ పేర్లు కూడా చెబుతాను. ఎందుకంటే, ఈ రికార్డులను సవరించాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఎందుకంటే వీళ్లు చెప్పే అబద్ధాలను భవిష్యత్తులో కొత్తగా వచ్చే ఎమ్మెల్యేలు అంతా నిజం అనుకునే ప్రమాదం ఉంది. ఇందులో సంతకాలు పెట్టిన దాంట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున Sri Ajay Mishra, IAS, Special Chief Secretary , Energy Department, Government of Telangana, DISCOM Southern Power Distribution Company of Telangana Limited నుండి శ్రీ జి. రఘుమారెడ్డి. అదేవిధంగా DISCOM Northern Power Distribution Company నుండి ఏ.గోపాల్‌రావు.. ఈ అధికారులు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసి, ఈ సంతకాలు పెట్టి అన్ని దగ్గర్ల మీటర్లు పెడతామన్న మాట వాస్తవం అధ్యక్షా.

(ఈ సందర్భంగా పలువురు అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అంటూ నినదించారు.)

ఈరోజు తమరి ద్వారా నేను స్పష్టమైన వివరాలను తెలంగాణ సమాజానికి చెప్పదలచుకున్నాను. జనవరి 4, 2017 నాడు కేంద్ర ప్రభుత్వంతో, నరేంద్ర మోదీ గారితో ఆ నాటి తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు మేము డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు నూటికి నూరు శాతం ఆరు నెలల్లోపల మీటర్లు బిగిస్తామని, అదేవిధంగా గృహ వినియోగదారులకు కూడా 2018 డిసెంబర్ లోపల 500 యూనిట్ వాడే వినియోగదారులకు, అదేవిధంగా 200 యూనిట్లు వాడే వాళ్లకు 31 డిసెంబర్, 2019 లోపల మీటర్లు బిగిస్తామని నరేంద్ర మోదీ గారితో ఒప్పందం చేసుకున్న మాట వాస్తవము. సభను తప్పుదోవ పట్టించిన హరీష్‌రావు గారికి తమరి ద్వారా ఈ అధికారిక రికార్డులను నేను అందిస్తున్నాను. అదేవిధంగా వారు మాట్లాడిన అబద్ధాలను రికార్డుల నుండి తొలగించి, ఆ రికార్డులను సవరించాల్సిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను. తమరి ద్వారా ఈ రికార్డును వారికి నేను ఇవ్వదలచుకున్నాను.

ఎందుకంటే ఆ కాగితాలు ఎక్కడున్నాయో మాకేం తెలుసు మీరేంది అని..., అందుకే అధ్యక్షా. మా వెంకట్ రెడ్డి గారు వారికి హాఫ్ నాలెడ్జ్ అనే మాట చెప్పారు. వారికేమో హాఫ్ నాలెడ్జ్, పెద్దాయనకేమో ఫుల్ నాలెడ్జ్. ఇక మేము ఏం చేస్తాము అధ్యక్షా!

(సభలో హర్షధ్వనులు)

అందుకే సభలో వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది.

(ఈ సందర్భంలో రికార్డు పత్రాలను గౌరవ ముఖ్యమంత్రి గారు గౌరవ సభాపతి ద్వారా హరీష్‌రావు గారికి అందించడం జరిగింది.)

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, సరే, దానిని చూసి స్పందిస్తాను. ప్రజలకైతే తెలుసు కదా! ఈ రాష్ట్రంలో ఏ వ్యవసాయ బావి దగ్గరైనా, ఏ రైతుకైనా మా ప్రభుత్వం మీటరు పెట్టిందా అధ్యక్షా? మీటర్లు పెట్టినామా అధ్యక్షా? నిజంగా మాకు రూ.30 వేల కోట్లు అప్పు తీసుకొచ్చే అవకాశం ఉన్నా కూడా తేలేదు అని నేను చెప్పాను. రూ.30 వేల కోట్లు అప్పు మేము తెచ్చామా 0.5 ఎఫ్ఆర్‌బిఎం క్రింద? చెప్పమనండి. We have not taken any single rupee on electricity reforms. ఇదే విషయం నేను చెప్పాను. దానికి కట్టుబడి ఉన్నాను. ఆ పేపర్లు పంపండి, చదివి రేపు నేను సభలో డేటెయిల్డ్‌గా సమాధానం చెబుతాను. ముఖ్యంగా బీసీల విషయంలో ఈ ప్రభుత్వం ఆనాడు కామారెడ్డి డిక్లరేషన్‌లో లక్షకోట్ల రూపాయలు ఐదేళ్ళలో బిసీలకు ఖర్చు పెడుతామని చెప్పారు. లక్ష కోట్లు అంటే సంవత్సరానికి రూ.20 వేల కోట్లు బడ్జెట్ పెట్టాలి. కానీ, గౌరవనీయులు ఆర్థికశాఖా మంత్రి గారు ఈ బడ్జెట్‌లో కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే పెట్టారు. అది ఏ విధంగా ఖర్చు పెడతారు? మరి ఆ లక్ష కోట్లు ఎట్ల నింపుతారో కూడా వారు చెప్పాలి. ముఖ్యంగా చేనేత కార్మికులు, పేదల గురించి బిసీల గురించి మాట్లాడుతున్నాను. దళితుల గురించి, మైనారిటీల గురించి మాట్లాడుతున్నాను.

(అంతరాయం)

మీరు అధికారంలోకి వచ్చిన తరువాత చేనేత కార్మికుల నోటికాడి బుక్క ఎత్తగొట్టారు. 14 మంది చేనేత కార్మికులు

ఆత్మహత్య చేసుకున్నారు. దయచేసి రివ్యూ చేయండి. చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వండి. వాళ్ళ బకాయిలివ్వండి. వాళ్ళ ఆత్మహత్యల్ని నివారించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే వాళ్ళు రోడ్లెక్కి ధర్నాలు చేస్తున్నారు. బంద్‌కు కాల్ ఇస్తున్నారు. త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

ఎంబిసి కులాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెడతామన్నారు. ఆ ఊసే రాలేదు. మైనారిటీల కోసం

ان لوگوں نے وعدہ کیا تھا کہ ہم ہمارے مسلمان بھائیوں اور بہنوں کے لئے بجٹ میں چار ہزار کروڑ روپے رکھیں گے، لیکن ان کے لئے صرف تین ہزار کروڑ روپے ہی رکھے گئے ہیں۔ یہ حکومت چھوٹے بھائی کے طور پر بڑے بھائی کے راستہ پر چل رہی ہے۔ وہاں بڑے بھائی کے پاس نہ کوئی ایم پی مسلمان نہیں ہے، نہ کوئی منسٹر مسلمان ہے۔ یہاں اپنی ریاست میں بھی نہ کوئی مسلمان کانگریس کا ایم ایل اے ہے، نہ کوئی مسلمان کانگریس کا ایم ایل سی ہے۔ اس حکومت نے کسی مسلمان کو منسٹر بھی نہیں بنایا ہے۔ اقلیتوں کے ووٹوں سے آپ حکومت بنانا چاہتے ہیں، لیکن میں حکومت سے پوچھنا چاہتا ہوں کہ ان کو حکومت میں جگہ کیوں نہیں ملتی۔ اماموں اور موذنوں کو دس ہزار روپے دینے کا وعدہ کیا گیا تھا، لیکن ابھی تک اس پر بھی عمل نہیں کیا گیا۔ اقلیتی سب پلان کے لئے ہزار کروڑ روپے دینے کا وعدہ کیا گیا تھا، لیکن بجٹ میں وہ بھی نہیں دیا گیا ہے۔

మైనారిటీలకు దయచేసి న్యాయం చేయాలని కోరుతున్నాను.

(బెల్)

ఈ రోజు మీరు సమయం ఇవ్వట్లేదని అన్ని పేజీలు వదిలేస్తున్నాను. అధ్యక్షా, నిరుద్యోగుల విషయంలో నేను ఒకటే కోరుతున్నాను. ఏడాదిలోగా రెండు లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. దానికి అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు పెట్టారా అని చూశాను. కానీ, కొత్త ఉద్యోగాలకు బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు లేవు. ఉద్యోగులకు పెండింగులో ఉన్న 5 డిఏల గురించి కేటాయింపులు లేవు. ఉద్యోగులకు కొత్త పీఆర్సీకి అనుగుణంగా కేటాయింపులు లేవు. ఇటు నిరుద్యోగులకు, అటు ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారు. నేను గౌరవనీయ ముఖ్యమంత్రి గారిని, సభా నాయకున్ని కోరుతున్నాను. ఆ రోజు మీరిచ్చిన హామీలే గ్రూప్–2, గ్రూప్–3కి పోస్టులు పెంచుతామని అన్నారు పెంచండి. మీరు మాట్లాడితే లీగల్ సమస్య వస్తుందని అంటున్నారు. గతంలో ఇదే సభలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో పోస్టులు పెంచారు, సమస్య రాలేదు. విభజించబడ్డ ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో గ్రూప్–2 లో పోస్టులు పెంచారు లీగల్ సమస్య రాలేదు. మీరిచ్చిన హామీని నిలబెట్టుకోండి. భట్టి గారు ఇక్కడ నిలబడి గ్రూప్–1 కి 1:100కి అవకాశం ఇవ్వాలని గౌరవనీయులు భట్టి గారు ఈ సభలో అడిగారు. కానీ, అక్కడ కూర్చోగానే మారినట్లు కనబడుతోంది. దానికి కూడా లీగల్ సమస్య రాదు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు 1:100 చేశారు. ఎటువంటి లీగల్ సమస్య లేకుండా ఆ అవకాశం ఇవ్వడం జరిగింది. భేషజాలకు పోకుండా దయచేసి నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలుపుకొని అమలు చేయాలని నేను తమ ద్వారా వారిని కోరుతున్నాను. నిరుద్యోగులకు రూ.4వేల భృతి పోయినసారి అడిగితే, భట్టి గారు ఇదే సభలో మేము అటువంటి హామీ ఇవ్వలేదని అన్నారు. దయచేసి చూసుకొని నిరుద్యోగులకు భృతి ఎప్పటి నుండి ఇస్తారో తెలపండి. మీ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. దాని గురించి కూడా తెలపాలని కోరుతున్నాను. హైదరాబాదులో అభివృద్ధి జరగలేదన్నారు. చెబితే ఇంకో పది పేజీలు ఉన్నది కాని, టైం లేదు.

మిస్టర్ స్పీకర్:– సమయం లేదు. కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్‌రావు:– మేము దీని గురించి లాస్ట్‌లో మాట్లాడుతాము. కాని, హైదరాబాదుకు మేము చేసిన అభివృద్ధి వల్లనే హైదరాబాద్ ప్రజలు నిండుగా మమ్మల్ని అన్ని రకాలుగా ఆశీర్వదించిన విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని తెలుపుతున్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి హర్షధ్వనులు)

అంతెందుకు, చంద్రబాబునాయుడు చెప్పలేదా? మొన్న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో మాట్లాడుతూ, నేను అభివృద్ధి చేశాను నా తర్వాత కేసీఆర్ గారి ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని బాగా అభివృద్ధి చేసిందని చంద్రబాబునాయుడు వీరి గురువు.. సారీ, గురువు అనకూడదేమో,. వీరి సహచరుడు కూడా చెప్పారు కదా అధ్యక్షా. 8 నెలల కాంగ్రెస్ పాలన చూసిన తరువాత ఒకటి

అనిపించింది. "నమ్మి నారపోస్తే పుచ్చి బుర్రలైనట్లుంది" వీరి పాలన. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది. రాష్ట్ర బడ్జెట్‌లో చూస్తే, అభయహస్తం కాస్తా శూన్యహస్తంగా మారింది. వాస్తవిక అంచనాలతో రూపొందించిన బడ్జెట్ అని మంత్రి గారు చెప్పినా బడ్జెట్‌కు వాస్తవికతకు చాలా దూరం ఉంది. ఇది ప్రజల బాగోగులకు కేంద్రంగా తయారైన బడ్జెట్ కాదు. రాజకీయం ఎక్కువ, ప్రజల కోణం తక్కువ. 6 గ్యారంటీలకు అనుగుణంగా హామీలు కనపడలేదు. బడ్జెట్ ప్రసంగంలో భట్టి గారు చెప్పినట్లు సంపద వల్ల సమర్థత రాదు కానీ, సమర్థత వల్ల సంపద వస్తుందని వారు గుర్తు పెట్టుకోవాలి. ఈ ప్రభుత్వానికి సమర్థత లేదు, వాస్తవిక అంచనాలు లేవు, అందుకే ఆశించిన సంపద రావడం లేదు. ఫలితంగా ప్రజా సమస్యలు పరిష్కారం కావనే నిరాశ ఈ బడ్జెట్ మిగిల్చింది. రాబోయే బడ్జెటైన ఆశాజనకంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఇకనుంచైనా ఈ ప్రభుత్వం రాజకీయాలు కేంద్రంగా కాకుండా ప్రజలు కేంద్రంగా ఆలోచించే సద్బుద్ధిని ఆ భగవంతుడు ఈ ప్రభుత్వానికి ప్రసాదించాలని కోరుకుంటూ నమస్కారం.

12.10 మ. **శ్రీ డా. టి. రామ్మోహన్ రెడ్డి (పరిగి):-** అధ్యక్షా, బడ్జెట్ పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో కష్టాలు, ఎన్నో ఇబ్బందులు, బానిస సంకెళ్ళ నుంచి.. ఈ బిఆర్ఎస్ సభ్యులు హరీష్ రావు గారు మాట్లాడుతున్నారు. మా నాయకున్ని జైలులో పెడితే కూడా తెలంగాణలో ఉన్న ప్రజలకు ధైర్యం నూరిపోసి వరి పంట వేస్తే ఉరి వేసుకోవాలని కేసీఆర్ ఆ రోజు మాట్లాడితే, నువ్వు నీ ఫామ్ హౌజ్‌లోనే వరి పంట పండిస్తున్నావని డ్రోన్ కెమెరాలు పెట్టి వీడియో తీయించి రైతాంగానికి బాసటగా ఉండి ఆ రోజు పి.సి.సి అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషిచేసిన వ్యక్తి . అలాంటి మా రేవంత్ రెడ్డి గారి గురించి, అలాగే భట్టి విక్రమార్క గారు 'పీపుల్స్ మార్చ్' పేరిట అదిలాబాద్ నుంచి ఖమ్మం జిల్లా వరకు సుదీర్ఘమైన పాద యాత్ర చేసి ప్రజల యొక్క కష్టాలు, పేద రైతాంగం యొక్క కష్టాలు తెలుసుకొని ఆ కష్టాలన్నింటిని కూడా మాలాంటి సహచర శాసన సభ్యులతో, నాయకులతో మాట్లాడి ఒక మంచి మ్యానిఫెస్టో ఏర్పాటు చేసి ఆ మ్యానిఫెస్టోను ఏ విధంగా మనం అమలు చేయాలనేది కూడా సుదీర్ఘంగా మేము దానిపై ఎక్సర్‌సైజ్ చేసి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న క్రమంలో ఈ విధంగా హరీష్ రావు గారు అభాండాలు వేయడం తెలంగాణ సమాజంలో ఎవరూ హర్షించరన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని మహాకవి దాశరథిగారు చెప్పిన తెలంగాణను సాకారం చేసిన శ్రీమతి సోనియా గాంధీ గారి ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వ తొలి పూర్తి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ఉపముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే తమ కలలు సాకారం అవుతాయని తెలంగాణ ప్రజలు ప్రాణాలకు సైతం వడ్డి సుదీర్ఘ కాలం ఉద్యమించారు. ఈ ఉద్యమాల తీవ్రత వెనకబడ్డ తెలంగాణ ప్రజల ఆవేదన గుర్తించి కాంగ్రెస్ నేతృత్వంలోని యు.పి.ఏ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత దశాబ్ద కాలంలో రాష్ట్ర పురోభివృద్ధి ఆశించిన మేరకు జరగలేదు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామని వట్టి ఉత్తర కుమార ప్రగల్భాలు పలికిన గత ప్రభుత్వ పాలకులు అన్ని రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందారు. పురోభివృద్ధి అటుంచి రాష్ట్ర ప్రజల సంక్షేమం సన్నగిల్లింది. అభివృద్ధి అంటగట్టింది. రాష్ట్రం అప్పుల పాలైంది. అదే విధంగా ఇలాంటి పరిస్థితుల్లో మా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు ప్రజల యొక్క కష్టాలు తెలుసుకొని ఒక మంచి బడ్జెట్‌ని 2లక్షల 91వేల 155కోట్ల రూపాయలతో, అందులో రెవెన్యూ వ్యయం 2లక్షల 20వేల 954 కోట్ల రూపాయలు, మూల ధన వ్యయం 33వేల 487 కోట్లతో రూపొందించారు. ఈ విధంగా బడ్జెట్‌ని పెద్ద ఎత్తున నిధులను సమీకరణ చేసుకోవడానికి ఎంతో ఆలోచనతో, ఎంతో ఆవేదనతో పేద ప్రజల గురించి తను పొందుపరచడం జరిగింది. దీనిలో ఆర్ ఎండ్ బి శాఖకు 5వేల 730 కోట్ల రూపాయలు, హోమ్ శాఖకు 9వేల 564 కోట్ల రూపాయలు, విద్యారంగానికి 21వేల 231 కోట్ల రూపాయలు, నీటి పారుదల శాఖకు 22వేల 300 కోట్ల రూపాయలు, స్త్రీ శిశు సంక్షేమానికి

ఈ బడ్జెట్‌లో 2వేల 736 కోట్ల రూపాయలు, ఐటి రంగానికి 774 కోట్ల రూపాయలు, విద్యుత్తు రంగానికి 16 వేల 410 కోట్ల రూపాయలు రూపాయలు, బిసి వెల్ఫేర్‌కి 9వేల 200 కోట్ల రూపాయలు, వైద్య ఆరోగ్య శాఖకు 11వేల 468 కోట్ల రూపాయలు, మైనార్టీ సంక్షేమానికి 3,003 కోట్ల రూపాయలు, ఎస్సీ సంక్షేమానికి 33వేల 124 కోట్ల రూపాయలు, ఎస్టీ సంక్షేమానికి 17వేల 056 కోట్ల రూపాయలు, రీజినల్ రింగ్ రోడ్డుకు 15వేల 025 కోట్ల రూపాయలు, మూసీ ప్రక్షాళన కోసం 1,500 కోట్ల రూపాయలు, మెట్రో వాటర్ వర్క్స్‌కి 3వేల 385 కోట్ల రూపాయలు, హైడ్రా ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి 200 కోట్ల రూపాయలు, విమానాశ్రయం మెట్రోకు 100 కోట్ల రూపాయలు, ఔటర్ రింగ్ రోడ్డుకు 200 కోట్ల రూపాయలు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు 500 కోట్ల రూపాయలు, ఓల్డ్‌సిటి మెట్రోకు 500 కోట్ల రూపాయలు, ఎమ్.ఎమ్.టి.ఎస్ కోసం 50 కోట్ల రూపాయలు, హార్టికల్చర్‌కు 737 కోట్ల రూపాయలు, పశుసంవర్ధక రంగానికి 1వెయ్యి 980 కోట్ల రూపాయలు, ప్రజా పంపిణీకి 3వేల 836 కోట్ల రూపాయలు, పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు 29వేల 816 కోట్ల రూపాయలు, ట్రాన్స్‌కో మరియు డిస్కంలకు 16వేల 410 కోట్ల రూపాయలు, అడవులు మరియు పర్యావరణ శాఖకు 1వెయ్యి 064 కోట్ల రూపాయలు, పరిశ్రమల శాఖకు 2వేల764 కోట్ల రూపాయలు, ఐటి శాఖకు 774 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ విధంగా అన్ని శాఖలకు కూడా ఏ విధంగా నిధులు అవసరమున్నాయో ఆ విధంగా నిధులన్నిటినీ కూడా చాలా దార్శనికతతో ఆలోచన చేసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు పొందుపరిచారు.

ప్రజల ఆకాంక్షలతో కాంగ్రెస్ పార్టీ ఆశయాలను సమన్వయపరిచి ఎన్నికల ముందు మేమిచ్చిన హామీలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచాలన్న దృఢ దీక్షతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మేమిచ్చిన హామీలు ఎన్నికల్లో ఏదోవిధంగా గెలవాలనే ఉద్దేశంతో ఇచ్చినవి కావు. ప్రజల గుండె చప్పుళ్ళకు స్పందించి రూపొందించినవి. సంకల్ప బలం, చిత్తశుద్ధి, సమర్ధత, నిజాయితీ పునాదులతో నిర్మితమైనటువంటి మా ప్రభుత్వానికి అలవి కానివి లేనేలేవని నిరూపించడం జరిగింది. ఇందులో తొలి మెట్టుగా రాష్ట్ర మహిళలందరికీ కూడా ఇప్పటికే 'మహాలక్ష్మీ పథకం' క్రింద ఆర్‌టిసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగింది. సమాజంలో సగ భాగమైన మహిళలకు ఆర్టీసీ బస్సులో ప్రయాణమంటే వాళ్ళు ఎంత సంతోషంగా ఉన్నారంటే, వాళ్ళ సొంత ఊరికి వెళ్ళి వారి సొంత తల్లిదండ్రులను కలవాలన్న, వాళ్ళ పిల్లలు చదువుకుంటే వెళ్ళి ఒకసారి ఎట్లా చదువుతున్నావమ్మ అని పలకరించి రావాలన్న మహిళలు ఈ రోజు ఆర్‌టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. ఎప్పుడైనా సరే వాళ్ళు ఏదైనా కష్టమొచ్చి 'రాజీవ్ గాంధీ ఆరోగ్య శ్రీ' పథకం క్రింద ఆసుపత్రికి వెళ్ళి వైద్యం చేయించుకోవాలంటే బస్సులో వెళ్ళి చేయించుకుంటున్నారు. మా ప్రభుత్వం 'రాజీవ్ గాంధీ ఆరోగ్య శ్రీ' పథకాన్ని పది లక్షలకు పెంచడం జరిగింది. గతంలో పేరు మార్చలేదని హరీష్‌రావు గారు చెప్పారు. 'రాజీవ్ గాంధీ ఆరోగ్య శ్రీ' పథకం ఉంటే ఈ బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు రాజీవ్ గాంధీ గారి పేరే తీసివేశారు. ఈ రోజు ఇక్కడ సన్నాయి నొక్కులు మన శాసన సభలో మాట్లాడడమనేది చాలా బాధకరం. కేసీఆర్ కిట్‌ను మనం తీసివేయలేదు అధ్యక్షా. 'న్యూట్రీషన్ కిట్' అని చెప్పి దాన్ని ఏ విధంగా ఇంకా మంచిగా అభివృద్ధి చేయాలనే దాని గురించి ఆలోచించి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాన్ని కొనసాగిస్తుందని నేను తమ దృష్టికి తెలియజేస్తున్నాను. అదే విధంగా ఇందులో 'మహాలక్ష్మీ పథకం' క్రింద వంట గ్యాస్ గురించి ఉంది. వెనకటికి ఇళ్ళలో కట్టెల పొయ్యిలు ఉండేవి. ఊది ఊది వాళ్ళకు క్యాన్సర్ లాంటి రోగాలు వచ్చేవి. అలాంటి రోగాలు రావద్దని మహిళా తల్లులు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఇచ్చిన మాట ప్రకారం 500 రూపాయలకే గ్యాస్ సిలండర్లని ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా తలసరి ఆదాయం విషయానికి వస్తే .. 2023-24 సంవత్సరంలో ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం 3లక్షల 47వేల 299 రూపాయలుగా ఉంది. జాతీయ తలసరి ఆదాయం 1లక్ష 83వేల 236 రూపాయలుగా ఉంది. జాతీయ ఆదాయంతో పోల్చితే తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం 1లక్ష 64వేల 063

రూపాయలు ఎక్కువగా ఉంది. అంటే మన రాష్ట్రం సంపన్న తెలంగాణ రాష్ట్రం. ఈ సంపన్న తెలంగాణ రాష్ట్రమివ్వడానికి కాంగ్రెస్ పార్టీ యొక్క పోరాటం మూలంగా సోనియా గాంధీ గారు మన్మోహన్‌సింగ్ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవద్దని, తెలంగాణ రాష్ట్రంలో 'నీళ్ళు, నిధులు, నియామకాలు' రావాలనే యొక్క ఆకాంక్షతోనే, అక్కడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనకు రాజకీయంగా నష్టం వస్తుందని తెలిసినా కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజల యొక్క కోరికను, సకల జనుల యొక్క కోరికను తీర్చాలనే ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగింది. ఆ రోజు కేసీఆర్ గారు ఒక్కరే పార్లమెంట్ సభ్యులు. ఆ రోజు పార్లమెంట్‌లో తెలంగాణ యొక్క ప్రకటన వచ్చి తీర్మానం యాక్సెప్ట్ చేసే సమయంలో కేసీఆర్ గారు సభలో కూడా లేరు. అప్పటికే విజయశాంతి గారు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఆ యొక్క పార్లమెంట్ సభ్యుని మూలంగా తెలంగాణ రాష్ట్రం రాలేదు. యుపిఏ మిత్ర కూటమిలందరూ కలిసి అందరినీ ఒప్పించి సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ విషయం తెలంగాణ ప్రజలందరూ గుర్తించారు. అయితే అప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధన గురించి బొంత పురుగునైనా ముద్దు పెట్టుకుంటా అని చెప్పి కేసీఆర్ గారు పలు సందర్భాల్లో చెప్పడం జరిగింది. కానీ తెలంగాణ రాష్ట్రమిస్తే బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని చెప్పి విలీనం చేయకుండా, దళితుణ్ణే ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి చేయకుండా దళిత సోదరులనే మోసం చేశారు.

12.20 మ. చాలా మంది బీసీ సోదరులకు కేసీఆర్ గారు ఏమి చెప్పారంటే వచ్చే ఎన్నికలలో మీ బీసీలనే ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పారు. గతంలో ఎస్.సి, ఎస్.టిలకు సబ్‌ప్లాన్‌ను మనం పరిగి నియోజకవర్గం నుంచే అమలులోకి తీసుకొచ్చాము. పరిగి లోపల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో సబ్‌ప్లాన్‌ను తీసుకువచ్చాము, తిరుమలాపురం దగ్గర మనం ఎస్టీ సబ్‌ప్లాన్ తీసుకువచ్చాము. ఎస్.సి, ఎస్.టిలకు జనాభా నిష్పత్తి ప్రకారం సబ్‌ప్లాన్ తీసుకురావడంతోబాటు వారికి సంబంధించిన వాటా వారికే చెందే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు మన కాంగ్రెస్ ప్రభుత్వ నేతృత్వంలో ఒక చట్టం తీసుకొస్తే దానికి బీఆర్ఎస్ పార్టీ వారు తూట్లు పొడిచారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైతే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, బీసీలకు సబ్‌ప్లాన్ చేస్తామని మాట ఇచ్చారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసి హైదరాబాద్‌కు వచ్చి గుర్రాలను తీసుకొని, ఏనుగుల స్వారీ చేసుకొని వచ్చి మేమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తెచ్చామనే విధంగా ప్రకటనలు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేసి మొట్టమొదటిసారిగా అధికారంలోకి వచ్చారు. నాయొక్క దళిత సోదరుడు సంపత్ కుమార్ నేను మేమిద్దరం కలిసి 2014వ సంవత్సరంలో శాసనసభ్యులుగా ఉన్న సమయంలో అతని సభ్యత్వం శాశ్వతంగా తొలగించారు. కష్టపడి ఎన్నో కలలతో పైకి వచ్చిన యువకుడు, నా సహచరుడు దళిత సోదరుడిని శాశ్వతంగా ఈ శాసనసభ సభ్యత్వం నుండి తొలగించారు ఆ సమయంలో ఆ కుటుంబం చాలా బాధ పడింది.

అదే విధంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారిని 5*** అని హరీష్‌రావు గారు అన్నారు. పాపం కోమటిరెడ్డి గారు కొడుకు చనిపోయి ఎంతో బాధలో ఉండి కూడా వారి బాధను దిగమింగుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అప్పుడు వారు ఐ.టి శాఖ మంత్రిగా ఉండి కూడా అప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం రాజీనామా చేయడం జరిగింది. తెలంగాణకు కేటీఆర్ కూడా ఐ.టి శాఖ మంత్రిగా గత ప్రభుత్వంలో ఉన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు అలాంటి ఐ.టి శాఖను చిత్తుకాగితంగా రాజీనామా రాసిపడేసి వారి మొఖాన కొట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావాలని ఉద్యమించిన నాయకుడు మన కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు. అలాంటి నాయకుడిని హరీష్‌రావు గారు 6*** అన్నందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మా కాంగ్రెస్ సభ్యులమంతా ఈ సభ ద్వారా డిమాండు చేస్తున్నాము. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వీరి డెవలప్‌మెంట్ ఏ విధంగా ఉండేదంటే మన జిల్లా హైదరాబాదు ఉండేది, ఇంతకు ముందు హైదరాబాదు పార్లమెంటు వికారాబాదు, తాండూరు కూడా ఉండేది. అట్లాంటి హైదరాబాద్ జిల్లాకు......మనది గ్రామీణ ప్రాంతం

5*** "Expunged as ordered by the Chair".
6*** "Expunged as ordered by the Chair"

అయినప్పటికీ మన హైదరాబాదు జిల్లా పరిధిలోఉండేది. మా అన్న ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం చేస్తున్నప్పుడు శివారెడ్డిపల్లి గ్రామం, పరిగి తాలూకా హైదరాబాద్ జిల్లా అని మా అన్నకు (రవీందర్ రెడ్డి గారికి) నేను ఉత్తరం రాసేది. అలాంటి మన జిల్లాను పూర్తిగా వెనుకబడిన ప్రాంతంగా చిత్రీకరించి వికారాబాద్ జిల్లాలో కలిపి వెనుకకు నెట్టేసి మన తలసరి ఆదాయం లక్ష 80వేల రూపాయల వరకు నెట్టేసి ఈ రోజు రంగారెడ్డి జిల్లాను 9లక్షల 46వేల కోట్ల రూపాయలకు తీసుకుపోవడం జరిగింది. అంటే ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత సమతుల్యత పాటించిందో మనమందరం ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. మన జిల్లా పరిషత్ రంగారెడ్డిగా ఉన్నప్పుడు ఏ విధంగా నీళ్లు వచ్చాయో చూశాము, నేను ఆరోజు శాసనసభ్యుడిగా ఉండి రాజీవ్ శర్మ చీఫ్ సెక్రటరిగా ఉంటే ఆయనకు ఉత్తరం ఇచ్చాను....మా జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను ఒక పార్లమెంటుగా చేయండి గాని మమ్మల్ని వెనుకబడిన జిల్లాగా చేయకండని ఒక ఉత్తరం ఇస్తే వారు దానిని పట్టించుకోకుండా జోగులాంబ జోన్‌లో తీసుకుపోయి జోగులాంబలో కలిపారు.

నా మిత్రుడు సంపత్‌కుమార్ అనే వారు మీ రంగారెడ్డి జిల్లాలో ఉద్యోగాలున్నాయి, మీది అభివృద్ధి చెందిన ప్రాంతం అలాంటి మీ ప్రాంతాన్ని తీసుకువచ్చి మా ప్రాంతంలో కలిపారు ఏందన్నా అని బాధ పడుతూ అక్కడ ఉద్యోగాలు లేవంటే వికారాబాద్ ప్రాంత రైతులు, ప్రజలంతా కళ్లలో నీళ్లు పెట్టుకొని వారంతా వారి పిల్లలకు ఉద్యోగాలు రావలని బాధపడుతుంటే మేమందరం కలిసి ఆ రోజు గులాంనబీ ఆజాద్‌ను కలిసి పరిగి నియోజకవర్గం మన్నెగూడ వద్ద హెలికాప్టర్‌లో ల్యాండ్ చేపించినప్పుడు రాజస్థాన్ నుండి సచిన్‌పైలెట్ గారు వచ్చారు ఆరోజు మనం మీటింగ్ పెట్టాము. తెల్లారే ఆరోజు ఎంపీ ఎలక్షన్స్ ప్రచారానికి అప్పటి మన ముఖ్యమంత్రి కేసిఆర్ గారు వికారాబాద్ కలెక్టరేట్ దగ్గర ఒక మీటింగ్ పెట్టుకున్నారు. ఆ మీటింగ్‌కు కేసిఆర్ గారు వచ్చినప్పుడు అక్కడికి మా పార్టీ ప్రచారానికి వచ్చిన జనాలను చూసి ఇంటలిజెన్స్ నివేదికలు తెప్పించుకొని చూసి మరలా మన జిల్లాను చార్మినార్ జోన్‌లోకి తీసుకురావడానికి మన కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటం లేకపోతే మనల్ని ఆరు నెలలు అక్కడకి తీసుకుపోయి జోగులాంబ జోన్‌లో కలిపి మనలను పూర్తిగా అన్యాయం చేసిన పార్టీ ఏదైతే ఉందంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని చెప్పవచ్చు.

అదేవిధంగా ప్రాణహిత చేవెళ్ల ఆదిలాబాద్ నుండి సముద్రానికి పోయే నీళ్లను కాలువల ద్వారా తీసుకొచ్చి వికారాబాద్, చేవేళ్ల, పరిగి ప్రాంతాలకు రావాలని వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్‌లోఒక మీటింగ్ పెట్టిన సందర్భంలో ఆరోజు వై.యస్. రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన ప్రాంతానికి నీళ్లు రావాలంటే మీ అందరి సమక్షంలోనే మన రాజశేఖర్‌రెడ్డి గారు మన ప్రాంతానికి నీళ్లు ఇస్తామని ప్రకటించారు. పులుసుమామిడి దగ్గర మీ నియోజకవర్గంలో, వికారాబాద్, పరిగిలో నా నియోజకవర్గానికి ఆల్‌రెడీ ట్రాన్స్‌టాయ్ ఇండియా అనే కంపెనీకి కంట్రాక్టు కుదిరింది. కానీ కేసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత మన ప్రాంతానికి అవార్డయిన కాంట్రాక్టును రద్దు చేశారు. మనం అండర్‌గ్రౌండ్ టన్నెల్‌లకు 100మీటర్ల వరకు దిగాము, కిలోమీటర్ల వరకు పని నడుస్తోంది, శంకర్‌పల్లి, చందిప్ప దగ్గర, ఆ పనులన్నింటిని రద్దు చేసి సంగారెడ్డికి మళ్లించారు. సంగారెడ్డికి మళ్లిస్తే మనకు అభ్యంతరం లేదు కానీ మన ప్రాంత ప్రజల కడుపుకొట్టి, మన ప్రాంత పిల్లలకు ఉద్యోగాలు రాకుండా చేశారు. ఈ విధంగా మన నీళ్లను రద్దు చేసి కొండపోచమ్మ రిజర్వాయర్‌కు తీసుకుపోవడమే కాకుండా మన ప్రాంత పనులు ఏమి కూడా చేయకుండా ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్‌గారు, మంత్రులు, ఎమ్మెల్యేలు మోసం చేశారని ప్రజలు గుర్తించారు కాబట్టే మన ప్రాంతంలో నాలుగు సీట్లకు నాలుగు సీట్లు కాంగ్రెస్ ప్రభుత్వమే గెలిచిందంటే దానికి తార్కాణం మన ప్రాంతానికి తీరని మోసం చేయడమే అని చెప్పవచ్చు.

అదే విధంగా హరీష్‌రావు గారు ప్రజావాణి గురించి మాట్లాడారు. నాకొక మాట చెప్పేదేమంటే గత ప్రభుత్వంలో పని చేసిన ఒక మంత్రిగారు కేసిఆర్ గారిని కలవడానికి వెళ్లినప్పుడు, అపాయింట్‌మెంట్ లేకుండా వచ్చావని తిట్టి పంపిస్తే పాపం అతను బయటికి వచ్చి కళ్లలో నీళ్లు తీసుకున్నాని చెప్పాడు. కానీ మా ప్రభుత్వంలో ఆ విధంగా లేదు. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు మాకు చెప్పిందేమంటే మా

ఎమ్మెల్యేలు ఎవరైనా సరే ప్రతి రోజూ సాయంత్రం నాలుగున్నర గంటల నుండి ఐదున్నర, ఆరు గంటల వరకు ఎవరు కలవాలనుకున్నా, నేరుగా వచ్చి ముఖ్యమంత్రి గారిని కలిసి వారి జిల్లాల సమస్యలు, మండలాల సమస్యలు, అభివృద్ధి సమస్యలు, గ్రామాల సమస్యలు, నేరుగా మా ముఖ్యమంత్రిగారికే చెప్పుకునే విధంగా మాకు అవకాశం కల్పిస్తున్నారు. అదే విధంగా ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలే స్వయంగా రెప్రజెంట్ చేసే విధంగా ప్రజావాణి అనే కార్యక్రమాన్ని నిర్వహించి అందుకు అక్కడ ఒక ఐఏఎస్ అధికారిని నియమించాము. ఎవరైనా సరే పోయి అక్కడ పిటిషన్ ఇచ్చే విధంగా వెసులుబాటు కల్పించాం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి పనులు చేయకపోగా, చేసిన మంచి పనిని కూడ ఈ రోజు హరీష్‌రావు గారు విమర్శించడం చాలా బాధాకరం అని చెప్పవచ్చు.

గతంలో రాజీవ్‌గాంధీ గారు చెప్పిందేమంటే కేంద్రం నుండి ఒక రూపాయి నిధులు వస్తే గ్రామాలకు కేవలం పదిహేను పైసలు మాత్రమే అందుతోందని, మిగతా పైసలు అంతా మధ్యలోనే ఆవిరైపోతున్నాయని, ఇలా జరుగకుండా ఎక్కడ ఎలాంటి ఇబ్బంది ఉన్నా అవి ప్రభుత్వం దృష్టికి రావాలంటే ప్రజావాణి ఉండాలని ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, మంత్రులకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని తీసుకున్నారు. ప్రభుత్వ పథకాలు, పాలన ఫలితాలు అర్హత ఉన్న వారికి అందినప్పుడే వారు నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఉంటారని, అవసరమైనప్పుడు వారి గళం విప్పి తమ సమస్యలను ఎలా తెల్పుకోవాలో, ఎలా నిర్ణయించుకోవాలో వారికి తెలుస్తుందని అటువంటి వారి సమస్యలను వెనువెంటనే రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే సౌలభ్యం రాష్ట్రస్థాయిలో ఈ ప్రజావాణి కార్యక్రమం ద్వారా వీలవుతుందని ఈ ప్రజావాణి కార్యకమాన్ని తీసుకువచ్చాము. గతంలో సామాన్యులను దుర్భేద్యమైన ప్రగతి భవన్ ముళ్లకంచెలు తొలగించి తలుపులు తెరిచి మహాత్మాజ్యోతిబాపూలే ప్రజాభవన్‌గా మార్చడం జరిగింది. అక్కడ వారానికి రెండు రోజులు ప్రజావాణి నిర్వహిస్తూ సామాన్య ప్రజల విశ్వసనీయత చూరగొన్నాము అధ్యక్షా. ప్రజల నుండి అందుకున్న ప్రతి అర్జీకి రశీదు ఇస్తున్నాము, అర్జీలన్నింటిని ఒక పోర్టల్ ద్వారా సంబంధిత అధికారులకు వాటిని పరిష్కరించడానికి వెంటనే పంపడము జరుగుతుంది. ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఒక ప్రత్యేక ఐఏఎస్ అధికారిని నియమించాము.

అదే విధంగా మా కాంగ్రెస్ ప్రభుత్వం భూతద్దంలో చూపించకుండా రెవెన్యూ అంచనాలకు తగ్గట్టుగా మా బడ్జెటు ప్రవేశపెట్టడం జరిగింది. బడ్జెటు పూర్తిగా తెలంగాణ ఆకాంక్షలకు అద్దం పట్టినట్లుగా, రాష్ట్రప్రజల ప్రయోజనాలకు పెద్దపీట వేసింది. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు రైతు పక్షపాతి. గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్దమ్మ తల్లి సాక్షిగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రకారం రైతులకు ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది. అదే విధంగా ఇంకా లక్ష యాభైవేల రూపాయలను ఈ నెలాఖరులోగా మాఫీ చేస్తాము. అదే విధంగా వచ్చే నెల ఆగస్టు 15 మువ్వన్నెల జెండా ఎగురవేసే లోపు రెండులక్షల రుణమాఫీ చేస్తాము. అక్కడక్కడ ఒక ఇంట్లో ఇద్దరు, ముగ్గురు అప్పులు తీసుకుంటే..

12.30 మ. ..మొదటి దఫా రాకపోతే, రెండవ దఫా వస్తుంది. రెండవ దఫా రాకపోతే మూడవ దఫా లోపల రెండు లక్షల వరకు రుణమాఫీ తప్పకుండా మాఫీ అయిపోతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మా శాసనసభ్యులందరినీ కూర్చోబెట్టి చెప్పారు. గ్రామాల్లో ఎక్కడైనా ఎవరికైనా ఋణమాఫీ జరగలేదంటే, ఏ మాత్రం సంకోచించకుండా మీరు వారినుండి పిటిషన్స్ తీసుకోవాలని చెప్పారు. రైతు వేదికల వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు వ్యవసాయ అధికారులుంటారు. రైతులు వారి అర్జీలను అధికారులకి ఇస్తే ఎక్కడైన సాంకేతిక లోపాలుంటే బ్యాంకు అధికారులతో మాట్లాడి వాటిని సరిదిద్దైనా సరే తప్పకుండా రైతులకు రెండు లక్షల ఋణమాఫీ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు పదే, పదేపదే సందర్భాల్లో తెలియజేయడం జరిగింది. అయినప్పటికీ కూడా అదేదో చిన్న పథకంలాగా మాట్లాడుతున్నారు. దానిపై పార్లమెంట్‌లోనే చర్చ జరిగింది. మన తెలంగాణ ఎంపీలు పార్లమెంట్‌లో చెప్పడం జరిగింది. రాహుల్‌గాంధీ గారు వరంగల్‌లో రైతు డిక్లరేషన్ అని చెప్పినటువంటి దానిని తెలంగాణ ముఖ్యమంత్రి గారు

రెండు లక్షల ఋణమాఫీని ఆల్‌రడీ చేశారని పార్లమెంట్‌లో చెప్పడం జరిగింది.

దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంతవరకు రైతుల ఋణమాఫీకి రూ.31,000కోట్లు కేటాయించడమనేది జరగలేదు. గత ప్రభుత్వం మనకు ఏడు లక్షల కోట్ల అప్పులు ఇవ్వడం జరిగింది. అయినా సరే, మన ఉప ముఖ్యమంత్రి గారు, గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రివర్గ బృందం రోజుకు 18గంటలు కష్టపడుతున్నారు. ధరణిని అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ అభ్యర్థులు భూ వ్యాపారం చేయడమే తప్ప, పేద ప్రజల గురించి ఎక్కడా కూడా పని చేయలేదు.

వ్యవసాయ రంగానికి 25శాతం కేటాయింపులు చేశాం. దాని అనుబంధ రంగాలకు 15.8శాతం కేటాయింపులు చేయడం జరిగింది. ప్రస్తుత ధరల ప్రకారం 2022-23తో పోల్చినప్పుడు, 2023-24 వ్యవసాయ మరియు అనుబంధ రంగాలతో పోల్చి చూస్తే స్థూల విలువ నాలుగు శాతం వృద్ధి చెందింది. వ్యవసాయ రంగానికి రూ.72,659కోట్లు కేటాయించడం జరిగింది. రాష్ట్ర జనాభాలో 47.3శాతం వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపైన ఆధారపడి ఉన్నందుకు ఆ రంగం యొక్క ఆర్థిక ప్రగతి అత్యంత కీలకం. సర్వీస్ రంగంలో 33శాతం మంది, పారిశ్రామిక రంగంలో 19.7శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారు. అందులో భాగంగానే రైతుబంధు పథకం స్థానే రైతు భరోసా పథకం ద్వారా అర్హులైనటువంటి రైతులకు రెండు పంటలకు ఏటా రూ.15,000/- ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. గత ప్రభుత్వంలో రైతుబంధు పేరిట వారు రూ.5,000/- మాత్రమే ఇస్తుండే వారు. కానీ, ఇప్పుడు ఏడాదికి ఎకరానికి రూ.15,000/-లు ఇవ్వడానికి సర్వం సిద్ధం చేశాం. రైతు భరోసా కింద ఇప్పటికే మేము దగ్గర, దగ్గరగా రూ.8,000కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.

పంట పెట్టుబడులకు, రైతులు వడ్డీవ్యాపారుల బారిన పడకుండా చూసేందుకు రైతు భరోసా కింద ఇప్పటివరకు 69,86,519మంది రైతులకు రూ.7,625కోట్లు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌తోపాటు ఇతర రంగాలకు విద్యుత్ సబ్సిడీ కింద రూ.6,728కోట్లు ఇవ్వడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతులపై బషీర్‌బాగ్‌లో కాల్పులు జరుగగా, అప్పుడు కొంతమంది రైతులు మరణించడం జరిగింది. మీరు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురండీ 2004లో ఉచిత విద్యుత్‌ను అందజేస్తామని అప్పుడు కాంగ్రెస్ పార్టీ తరఫున రైతాంగానికి హామీనివ్వడం జరిగింది. అప్పుడు డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు 'ప్రజా ప్రస్థానం' పేరిట చేవెళ్ల గడ్డ నుండి పాదయాత్ర ప్రారంభించగా అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్నటువంటి జన్నత్ హుస్సేన్ గారు ఉచిత విద్యుత్ ఫైల్ తీసుకురాగా అప్పటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు మొట్టమొదటి సంతకం ఉచిత విద్యుత్ ఫైల్ మీద పెట్టడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ వారు కూడా తీసేయలేనటువంటి పథకాలను తీసుకురావడం జరిగింది. అప్పటి మన ప్రభుత్వ పదేండ్ల కాలమే కాకుండా, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కూడా దానిని కొనసాగించే పరిస్థితిని మనం క్రియేట్ చేశామనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అంటే, 2004 నుండి ఇప్పటి వరకు దాదాపు 21సంవత్సరాలు గడుస్తున్నా కూడా తెలంగాణ రాష్ట్రవ్యాప్తగా ఏ రైతు కూడా వ్యవసాయానికి విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదు. కేవలం సర్వీస్ ఛార్జ్ రూపంలో అప్పుడు రూ.10/- ఉండేది, తరువాత రూ.20/- చేయడం జరిగింది. ఇప్పుడు రూ.30/- చేయడం జరిగింది. ఒకవేళ అప్పటినుండి ఇప్పటివరకు రైతుల నుండి విద్యుత్ చార్జీలు వసూలు చేసి ఉంటే దగ్గర, దగ్గర ఒక్కొక్క రైతు ఇప్పటి వరకు రూ.15లక్షలు విద్యుత్ శాఖకు చెల్లించేటువంటి పరిస్థితి ఉంటుండేది. కానీ, రైతులు అంతపెద్ద అమౌంట్ చెల్లించకుండా చేసినటువంటి ఘనత మన కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్న విషయాన్ని అందరికీ తెలియజేస్తున్నాను.

అదేవిధంగా తెలంగాణలో 24.44లక్షల రైతు కుటుంబాలకు రెండు లక్షల ఋణమాఫీగా రూ.31,000కోట్లు విడుదల చేయడం జరిగింది. ఇందులో లక్షవరకు ఋణాలున్న 11.34లక్షల కుటుంబాలకు

రూ.6,035కోట్లు జూలై 18, 2024న విడుదల చేయడం జరిగింది. ఏ గ్రామానికి వెళ్లినా సరే మన ముఖ్యమంత్రి గారి ఫొటో పెట్టి పాలాభిషేకం చేస్తూ రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. ఎందుకంటే, ఇదేదో అమలు కానీ హామీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అనుకున్నారు. రైతులకు ఇచ్చిన మాట ఖచ్చితంగా నిలబెట్టుకుంటామని మన నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు పెద్దమ్మతల్లి సాక్షిగా చెప్పారు. అధ్యక్షా, ఆరోజు అనుకోకుండా మన జిల్లా నుండే కాంగ్రెస్ పార్టీ ప్రచారం ప్రారంభమయింది. ఆ ప్రచారంలో మీరు, జిల్లా అధ్యక్షుడిగా నేనున్నాను. అప్పుడు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ గారు కూడా ఉన్నారు. అప్పుడు ఆ సభలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గారు ఈ ఆరు గ్యారంటీలకు తొలి సంతకం చేస్తారని నేను చెప్పడం జరిగింది. నేను చెప్పినదాని ప్రకారం తాను అన్ని కూడా అమలు చేస్తున్నారు. తెలంగాణ శాసనసభలో మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు గౌరవ ఎల్.ఏ. మంత్రి వర్యులకు, ఉప ముఖ్యమంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి, మీకు అందరికీ కూడా సర్వదా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అర్హులైన రైతు కూలీలకు రూ.12,000కోట్లు ఇచ్చేందుకు మరియు పంట బీమా పథకాన్ని అమలు చేయడానికి ఈ సంవత్సరం నుండి ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకంలో చేరుటకు నిశ్చయించడం జరిగింది. వరి పంటకు రూ.500/- బోనస్ ఇస్తాము. వాళ్లలాగా వరి వేస్తే ఉరి అనే మాట మేము చెప్పము. మేము ఏదైతే చెప్పామో, దానిని తప్పకుండా నెరవేరుస్తాము. 2024-25 బడ్జెట్ తయారీలో రైతు ఋణమాఫీకి ప్రత్యేక దృష్టి సారించి రూ.26,000కోట్లు కేటాయించడం జరిగింది. తెలంగాణ ప్రజలకు మన ప్రభుత్వం చేసిన వాగ్దానాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్‌లో ఆయా పథకాలకు ఆ కేటాయింపులు చేయడం జరిగింది. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు అందించిన బడ్జెట్ రూ.72,655కోట్లు, ఇది మొత్తం ప్రతిపాదిత వ్యయంలో 25శాతం. ఇది రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల మన ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. జిఎస్‌డిపిలో 15.8శాతం వాటా మరియు 47.3శాతం ప్రజలకు ఉపాధిని కల్పిస్తున్న వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు మన ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రాధాన్యతగా చెప్పవచ్చును.

ముఖ్యమైన వ్యవసాయ రంగాలకు, పథకాలకు కేటాయింపులు - రైతు ఋణ మాఫీకి రూ.26,000 కోట్లు, రైతు భరోసాకు రూ.15,075కోట్లు, వ్యవసాయ కూలీలకు రైతు భరోసా కింద రూ.1200కోట్లు, రైతు బీమాకి రూ.1,589కోట్లు, పంటల బీమాకి రూ.1300కోట్లు, పంటల బోనస్‌కి రూ.1800కోట్లు, విద్యుత్ సబ్సిడీకి రూ.11,500కోట్లు. ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తే, 200 యూనిట్స్ వరకు మరియు రూ.700/- విద్యుత్ బిల్లుల వరకు తెల్ల రేషన్ కార్డు ఉన్నటువంటి పేదవారెవరు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు చెప్పడం జరిగింది.

గతంలో భర్త వ్యవసాయానికి, పిల్లలు ఆడుకునేందుకు వెళ్లినప్పుడు లైన్‌మెన్ వచ్చి కరెంట్ కట్‌చేసి పోతుండేది. అప్పుడు ఇంట్లో ఉన్న తల్లి రోదించేది. మళ్లీ బిల్లు చెల్లించడానికి వెళితే సర్వీస్ చార్జీలు కట్టాలని, దానికి సంబంధించిన పెనాల్టీలు కట్టాలని అడిగేవారు. కాబట్టి, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంతవరకు తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు ఎవరూ కూడా శాశ్వతంగా ఇంటికి విద్యుత్ బిల్లులు కట్టాల్సిన అవసరం లేదన్నట్లుగా మా నాయకుడు రేవంత్‌రెడ్డి గారు ఈ నిర్ణయం తీసుకున్నందుకు సర్వత్రా పేదప్రజలంతా కూడా సంతోషంగా ఉన్నారని తెలియజేస్తున్నాను.

నీటి పారుదల శాఖ ప్రగతి పద్దు కింద రూ.10,829కోట్లు కేటాయించడం జరిగింది. సాగునీరు గురించి మనం గతంలో ఎన్నో పోరాటాలు చేశాం.

12.40 మ. వికారాబాద్‌కి ప్రాణహిత-చేవెళ్ల గోదావరి నీళ్ళు రావాలని మనం ఉద్యమాలు చేస్తే, గత ప్రభుత్వంలో మీమీదా, నామీదా వికారాబాద్‌లో పోలీసులు కేసులు పెట్టారు. ఇప్పటికీ మనం కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం. ఇంకా ఆ

కేసులు పోలేదు. ఈవిధంగా విపక్షాలపైన ఆరోజు అక్రమ కేసులు పెట్టినటువంటి ఘనత బీఆర్ఎస్‌కు సంబంధించిన ఆనాటి ముఖ్యమంత్రి, మంత్రులకు చెల్లింది. మన ప్రాంతానికి, రైతులకు మనం సాగునీరు ఇవ్వాలని ప్రయత్నం చేస్తే, మన మీద కేసులు పెట్టారు. ప్రాణహిత-చేవెళ్ళ జలాలని మన ప్రాంతానికి తీసుకురావాలి. అదేవిధంగా పాలమూరు-రంగారెడ్డి నుంచి కూడా, ఉద్దండపూర్ దగ్గర పనులు ఆగిపోయినాయి. అక్కడి నుండి కూడా తీసుకువచ్చి, పాలమూరు-రంగారెడ్డి కృష్ణా జలాలను కూడా మన ప్రాంతానికి తీసుకురావాలి.

ఈ కృష్ణా, గోదావరి జలాల్ని కొందుర్గు-పరిగి-లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు.., నా మిత్రుడు షాద్‌నగర్ శాసనసభ్యుడు ఇక్కడే ఉన్నాడు. మేము ఎన్నోసార్లు అక్కడికి గతంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిని, భట్టి విక్రమార్క గారిని, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారిని, చాలామంది నాయకులని మా ప్రాంతానికి తీసుకెళ్ళాం. మా ప్రాంతం, చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద రైతులున్న ప్రాంతం. మాకు ఎక్కడా కూడా సాగునీటి వసతి లేదు. అట్లాంటి ప్రాంతంలో మనం ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయాలి. కొందుర్గు-పరిగి-లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేస్తే, మన ప్రాంతానికి మనం రిలయబుల్ వాటర్ సప్లైని చేయగలుగుతాం. ఎందుకంటే, గోదావరి నుంచి మనకు అస్యూర్డ్ వాటర్ ఉంది. మనకు అక్కడి నుండి నీళ్ళు తీసుకునే అవకాశముంది. ఆ గోదావరి నీళ్ళు మనకి రావలసి ఉంది. చందిప్ప దగ్గర పనులాపేశారు. అదికూడా ప్రారంభం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారినీ, మన ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డిగారినీ, నిధులు కేటాయించాలని భట్టి విక్రమార్క గారినీ నేను మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, మనం కూడా ఎన్నోసార్లు ప్రజలకి హామీ ఇచ్చాం. తప్పకుండా మన ప్రాంతానికి గోదావరి నీళ్ళు రావాలి. ఎందుకంటే మనం టెయిల్ ఎండ్‌లో ఉన్నాం. టెయిల్ ఎండ్ అంటే, తోక భాగంలో ఉన్నాం. ఆ రైతులందరూ కూడా వాడుకున్న తరువాత వచ్చే నీళ్ళే మన ప్రాంతానికి రావాలి. కృష్ణాకు కూడా అంతే. శ్రీశైలం నుండి కాలువల ద్వారా వచ్చి మన వికారాబాద్ జిల్లాకి నీళ్ళు వచ్చేసరికి, అక్కడ కూడా మనం టెయిల్ ఎండ్‌లో ఉన్నాం. కానీ, మనకి అస్యూర్డ్ వాటర్ లేదు. అక్కడ ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో disputes ఉన్నాయి. కాబట్టి, డ్రింకింగ్ వాటర్ క్రింద కొన్ని అఫిడవిట్స్‌ని అప్పుడున్న ప్రభుత్వం ఇచ్చింది. కొన్ని సాంకేతిక అవాంతరాలున్నాయి. ల్యాండ్ ఎక్విజిషన్ కూడా చేయకుండానే పనులు ప్రారంభించారు.

అధ్యక్షా, మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు ఇరిగేషన్, హెల్త్, ఎడ్యుకేషన్ అంశాలపైన మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక రివ్యూ ప్రోగ్రామ్ పెట్టారు. మన ముఖ్యమంత్రి గారు ప్రతి పది రోజులకి ఒకసారి ఒక జిల్లాకి పోవాలనీ, అక్కడ క్షేత్రస్థాయిలో అధికారులు ఏ విధంగా పని చేస్తున్నారు, మన పథకాలు ఏవిధంగా అమలవుతున్నాయని, అక్కడున్నటువంటి శాసనసభ్యులతో, అధికారులతో అక్కడే చర్చ చేసి, అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకొని ఏవిధంగా అభివృద్ధిని పరిగెత్తించాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నారు. తప్పకుండా మనం గోదావరి, కృష్ణా జలాలని కొందుర్గు-పరిగి-లక్ష్మీదేవిపల్లి దగ్గర సంగమం చేయాలి, అక్కడ ఈ ప్రాజెక్టుని కట్టాలని నేను మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారినీ, మన ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డిగారినీ, నిధులు కేటాయించాలని భట్టి విక్రమార్క గారినీ కోరుతున్నాను. ఆ ప్రాజెక్టుని కడితేనే మన ప్రాంతానికి నీళ్ళు వస్తాయి.

ఇప్పుడు, భగీరథ డ్రింకింగ్ వాటర్‌ని ఎవ్వరూ త్రాగడం లేదు, కేవలం బట్టలు ఉతికేందుకే వాడుతున్నారు. ఎందుకంటే, ఆ నీళ్ళు త్రాగితే, రోగాలొస్తున్నాయంటున్నారు. అందుకనే, నేనేమి చేశానంటే, కోయిల్‌సాగర్ నుంచి 0.54 టి.ఎం.సి. నీళ్ళు... అప్పుడు ఆదిత్యనాథ్ దాస్‌గారు మనకి ఇరిగేషన్ సెక్రటరీగా ఉండేవారు. ఇప్పుడు వారిని అడ్వైజర్‌గా ముఖ్యమంత్రి గారు అపాయింట్ చేశారు. ఆయన ఇరిగేషన్ సెక్రటరీగా ఉన్నప్పుడు పరిగి నియోజకవర్గానికి రూ.150 కోట్లతో డ్రింకింగ్ వాటర్ గురించి అలొకేషన్ చేయించుకున్నాను. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది. అధ్యక్షా, నేను మీద్వారా కోరేదేమంటే, మాకు డ్రింకింగ్ వాటర్‌ని కోయిల్‌సాగర్ నుండి తీసుకురావాలి, మాకు శ్రీశైలం నుండి వద్దు. ఎందుకంటే, మధ్యలో చెడ్డ నీళ్ళన్నీ కూడా కలిసి, ఆ నీళ్ళు ఇళ్ళలోకి రావడంతో, ఆ నీళ్ళు తాగి ప్రజలందరూ కూడా జ్వరాలు, రోగాల బారిన

పడుతున్నారు కాబట్టి, స్థానికంగా ఉండే వనరుల ద్వారానే మనం తాగునీటి సమస్యను పరిష్కరించుకోవాలంటే మన తెలంగాణ ప్రాంతంలో, జిల్లాల్లో కూడా చిన్న, చిన్న ప్రాజెక్టులు ఒక 2 టి.ఎం.సి.లు, 3 టి.ఎం.సి.ల కెపాసిటీతో ఉన్నవాటిని కట్టుకుంటే, అక్కడి నుంచే మనం మోటార్లు లేకుండా, కరెంటు ఖర్చు లేకుండా త్రాగునీటిని ఇచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి, వెంటనే భూసేకరణ చేసి, బడ్జెట్‌లో నిధులు కేటాయించి కొందుర్గు-పరిగి-లక్ష్మీదేవిపల్లిలను అనుసంధానం చేసేవిధంగా, కృష్ణా-గోదావరి జలాలను సంగమం చేసేవిధంగా నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతూ, మీరు కూడా మన జిల్లా తరఫున మాట్లాడాలని మీకు చేతులెత్తి నమస్కరిస్తూ కోరుతున్నాను.

అదేవిధంగా 6 పథకాలలో ఒకటైన రైతు భరోసా గురించి. రూ.15,075 కోట్లు కేటాయించడం జరిగింది. చేయూత పథకం క్రింద రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ళ గురించి రూ.7740 కోట్లు. గతంలో పరిగి నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 42,000ల ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేయించాం. కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యాక, రెండు గ్రామాల మీద సీ.ఐ.డి. ఎంక్వైరీ పెట్టిండు. బండయెల్కచర్ల, కుల్కచర్ల దగ్గర ఎంక్వైరీ చేయిస్తామని సీ.ఐ.డి.కి ఆర్డరిస్తే, ప్రజలు తిరగబడతారన్న ఉద్దేశంతో మరలా ఆ సీ.ఐ.డి. ఎంక్వైరీని విరమించుకున్నాడు. మనం చేస్తున్నటువంటి పథకాలు, పేదవాళ్ళ స్వంత స్థలంలోపల వాళ్ళకి పెంకుటిళ్ళల్లో, బండల ఇళ్ళల్లో ఉంటే, అది తీసేసి అక్కడనే ఇల్లు కట్టుకునే విధంగా ఎస్సీ, ఎస్టీలైతే రూ.6 లక్షలు, బీసీలు, ఇతరులైతే రూ.5 లక్షలు పెట్టి వాళ్ళు ఇల్లు కట్టుకునేవిధంగా మనం ఇప్పటికే హామీ ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం మన ఎమ్మెల్యేలందరికీ 3500 ఇళ్ళ చొప్పున ఇప్పటికే మంజూరయ్యాయి. మనం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేశాము. ప్రజల దగ్గరే మీటింగులు పెట్టి, ఆ మీటింగుల్లో అత్యంత పేదవాళ్ళకు, సమాజంలో నిలువ నీడ లేని వాళ్ళకు ఇండ్ల స్థలాలు కూడా ఇచ్చి, పక్కా ఇళ్ళ నిర్మాణం చేయించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దశలవారీగా ఇల్లు లేనివారు ఈ రాష్ట్రంలో ఉండని విధంగా ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఇందిరాగాంధీ గారు చెప్పారు, "రోటీ, కుడా, మకాన్", తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట... పేదవారి కనీస అవసరాలైన వీటిని తీర్చిన రోజే ఈ ప్రజాస్వామ్యానికి విలువ ఉంటుందని ఇందిరమ్మ ఎన్నోసార్లు చెప్పేవారు. దాన్ని నిజం చేయడానికే మన ప్రభుత్వం ఈరోజు కట్టుబడి పనిచేస్తోంది. ఈ 6 పథకాల గురించి రూ.47,167 కోట్లు కేటాయించాం. రూ.31 వేలు ఋణమాఫీ గురించి కేటాయించాం. మొత్తం రూ.79,155 కోట్లు ఇప్పటికే ఈ పథకాలన్నింటికీ కేటాయించడం జరిగింది.

రైతులకు రూ.2 లక్షల ఋణమాఫీ అనేది మా ప్రభుత్వం ఇచ్చిన హామీలలో అత్యంత ప్రధానమైనది. ఎంతో సాహసోపేతంగా మా నాయకుడు శ్రీ రాహుల్ గాంధీగారు వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు రూ.2 లక్షల ఋణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఎందుకంటే, రైతులు అప్పులు చేసి పంటలు వేసి, ఆ పంటలు పండక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకున్న చాలా గ్రామాలకు నేను పరామర్శించడానికి పోయాను. చాలా బాధనిపిస్తుంది. చిన్న పిల్లలు, చదువుకోవలసి ఉంటుంది. భార్య దిక్కులేనటువంటి పరిస్థితిలో ఉంటుంది. అలాంటి జీవితం రావొద్దని మా రాహుల్ గాంధీగారు దశ, దిశ, నిర్దేశం చేస్తే, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు, మన ఉప-ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క గారు, రాహుల్ గాంధీగారు ఇచ్చిన మాట అంటే దానిని మనం తప్పకుండా అమలు పరచాలి. ప్రజల్లో గాంధీ కుటుంబంపైన ఒక విశ్వాసం, ఒక నమ్మకం ఉంది. ఎందుకంటే మోతీలాల్ నెహ్రూగారు మన దేశ స్వాతంత్ర్యం కోసం అలహాబాద్‌లో ఉన్నటువంటి స్వంత ఆస్తులను పణంగా పెట్టి, మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి వారు కృషిచేయడం జరిగింది. అదేవిధంగా జవహర్‌లాల్ నెహ్రూగారు 10 సంవత్సరాలు జైలు జీవితం గడపడం జరిగింది. ఈరోజు హరీష్‌రావుగారు రాహుల్ గాంధీగారి గురించి చులకన చేసి మాట్లాడుతున్నారు. ఈ విధంగా వీళ్ళు ఎలా మాట్లాడతారని ఇక్కడున్నటువంటి అందరు శాసనసభ్యులకీ చాలా బాధనిపిస్తోంది. ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారి కేబినెట్‌లో అప్పటికి ఎమ్మెల్యే కూడా కానటువంటి హరీష్ రావుగారు మంత్రి అయ్యిండంటే, అదేవిధంగా సోనియా

గాంధీగారు తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం వల్లనే తాను మళ్ళీ మంత్రి అయ్యిండని మరచిపోవద్దని నేను మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఋణమాఫీకి రూ.31,000 కోట్లు కేటాయించాం. గత ప్రభుత్వం 2014లో రైతులకు లక్ష రూపాయల ఋణమాఫీ చేస్తామని ప్రకటించి, 2014 నుంచి 2018లోపు 4 విడతలుగా చారాణా, చారాణా అని చెప్పి, లాస్ట్ చారాణా ఎగ్గొట్టేశారు. ఎవ్వరికీ కూడా ఇవ్వలేదు. అది కూడా మేమే ఇచ్చాము. డిసెంబర్ 12, 2018 సంవత్సరం నుండి డిసెంబరు 9, 2023 వరకు ఉన్న ఋణాలన్నింటినీ కూడా ఈ పథకం క్రింద వర్తింపజేశాం. ఇంతకు ముందు హరీష్ రావుగారు మాట్లాడినట్లుగా మేము కండిషన్స్ అప్లై చేయలేదు, అన్‌కండిషనల్‌గా లోన్-వైవర్ చేశాం. డిసెంబర్ 12, 2018 నుండి 2019, 2020, 2021, 2022, 2023 డిసెంబర్ 9 వరకు, అంటే మన ప్రభుత్వం ఏర్పడే వరకు ఏ రైతు అయినా సరే, ఏ బ్యాంకు అయినా సరే వ్యవసాయానికి అప్పు తీసుకుంటే, ఆ అప్పుని బేషరతుగా మాఫీ చేయడం జరిగింది. ఇంత మంచి పథకం మన దేశంలో, రాష్ట్రంలో ఎక్కడా కూడా, మన రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రీ కూడా చేయలేదు. గతంలో ఉన్నటువంటి బీఆర్ఎస్ పాలకులు మన రాష్ట్రాన్ని వదిలేసి, పంజాబ్‌కు పోయి, మహారాష్ట్రకు పోయి అక్కడి రైతులకు కొన్ని నిధులిచ్చి వచ్చారు. మన రైతుల పొట్టగొట్టి అక్కడి రైతులకు ఇవ్వడానికి పోతే, మన ప్రాంతంలో ఉన్న పేద ప్రజలు గుణపాఠం చెప్పి, బీఆర్ఎస్ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో సున్నా సీట్లిచ్చారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులుగా పని చేసివారు కనీసం ఇప్పటికైనా విజ్ఞతతో మెలగాలని మీద్వారా కోరుతున్నాను.

12.50 మ. అదే విధంగా, జూలై 18న లక్ష రూపాయల వరకు ఋణం ఉన్న 11.34 లక్షల రైతన్నలకు 6,035 కోట్ల రూపాయల ఋణ మాఫీ మొత్తాన్ని వారి ఖాతాలో ఒకేసారి జమ చేశాం. ఇది జమ అయిపోయింది. చాలా సంతోషంగా ఉంది అధ్యక్షా. ఎవరికైనా రాకుంటే, ఇక్కడున్న ప్రతిపక్ష శాసన సభ్యులకు నేను చెబుతున్నాను, మీరు మాకివ్వండి, ఈ శాసన సభ సమావేశాలు ముగిసేలోపల ఏ రైతుకైనా వారి ఖాతాలో పైసలు పడకపోతే, మా ముఖ్యమంత్రిగారు, మా ఎం.ఎల్.ఎ.ల మీటింగ్‌లో చెప్పారు, మీరు భేషరతుగా కాలర్ ఎగరవేసి రైతుల దగ్గర నుంచి విజ్ఞాపన పత్రాలు తీసుకోండి, ఆయా రైతులకు మనం తప్పకుండా పరిష్కారం చేద్దామన్న మాట మా ఎమ్మెల్యేలందరికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు చెప్పారు. నేను ప్రతిపక్ష శాసన సభ్యులకు చెబుతున్నాను, మీరు తీసుకువచ్చి విజ్ఞాపన పత్రాలు ఇవ్వండి, కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతుల బాధ్యత తీసుకోడానికి మేము సిద్ధంగా ఉన్నాం అధ్యక్షా.

రైతు భరోసా క్రింద ఎకరానికి రూ.15000/- చెల్లించడానికి విధివిధానాలు ఖరారు చేస్తున్నాం. తొందరలోనే ఎకరానికి ఏడాదికి రూ.15000/- చెల్లించే పథకం కూడా ప్రారంభిస్తాం అధ్యక్షా. భూమి లేని రైతులకు రూ.12000/- తప్పకుండా ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో సోనియాగాంధీ గారి నేతృత్వంలో మన్మోహన్ సింగ్‌గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు మన ప్రాంతంలో, చేవెళ్ల గడ్డ ఆలూరు లోపల ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌గారు వచ్చి సబితమ్మ నెత్తి మీద మట్టి పెట్టించడం జరిగింది అధ్యక్షా. అలాంటి అవకాశం ఆరోజు మన ప్రాంతానికే దొరికింది అధ్యక్షా. నా దగ్గర ఆ ఫోటో కూడా ఉంది. ప్రధాన మంత్రిని మన ప్రాంతానికి తీసుకువచ్చి, ఆలూరు లోపల చిన్న గ్రామం కౌకుంట్ల పక్కనే సబితమ్మ ఊరు పక్కనే ఉంటది. ఆ గ్రామానికి ప్రధాన మంత్రిని తీసుకువచ్చి, మనమంత మంచి పథకాన్ని దేశ వ్యాప్తంగా ఉన్న పేద ప్రజలందరికీ కూడా వంద రోజుల పని కల్పించాం అధ్యక్షా. గతంలో పరిస్థితులు ఎట్లా ఉండేవంటే పెద్ద పెద్ద భూస్వాముల దగ్గర పేద వాళ్ళు బాండెడ్ లేబర్‌గా పని చేస్తుండే, ఆ బాండెడ్ లేబర్ విముక్తి గురించి ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో చట్టాలు తీసుకొచ్చినాం. ఈ బాండెడ్ లేబర్ వ్యవస్థ వద్దని, ఆడ కూలీలకు తక్కువ వేతనం ఉంటుండే, మగవారికి ఎక్కువ వేతనం ఉండేది, అందరికీ సమాన వేతనాలుండాలని, ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చి వంద రోజుల పని కల్పించాం. ఎవరికి పని కావాలన్నా గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్ళి ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఒక లేఖ ఇస్తే చాలు, అక్కడ వారికొక పని ఇవ్వడం జరుగుతుంది.

ఎవరైనా ఎస్సీ, ఎస్టీలుంటే వారికి 150 రోజుల వరకు కూడా పని ఇచ్చే విధంగా ఆరోజు స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగింది. కాబట్టి ఈరోజు మేమంతా కూడా శాసన సభ్యులం, మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి పోతుంటాం, అక్కడ కేవలం మనం తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పథకాలు తప్ప ఒక్క పథకం మీద కూడా అక్కడ చర్చ లేదు. అసలా పథకమే లేకుంటే, అసలు మండల ప్రజా పరిషత్‌లో చర్చనే లేదు అధ్యక్షా. మనం తెచ్చిన ఆ పథకం మూలంగా లక్షల, కోట్లాది వంది ఈరోజు వాళ్ళ జీవితాన్ని కొనసాగిస్తున్నారు, లేకపోతే, రోటీ, కపడా ఔర్ మఖాన్ దొరికేది లేని పరిస్థితిలో ఉండేవారు. ఆ విధంగా మనం నిర్ణయం తీసుకున్నాం. తదుపరి ఆ నిధులను బీఆర్ఎస్ పార్టీ వారు స్మశాన వాటికలకు డైవర్షన్ చేశారు. రైతు వేదికలకు డైవర్షన్ చేశారు. పేద వారికి పొట్ట నింపే కార్యక్రమంలో మనముంటే, ఆ పొట్ట నింపనీయకుండా, నిధులను డైవర్ట్ చేసి, అవి వాళ్ళ పథకాల లాగా, వాళ్ళ పేర్లు పెట్టుకొని వాళ్ళు ప్రచారం చేశారు. దీనిని గుర్తించి మన దగ్గరున్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవస్థను రద్దు చేసే ప్రయత్నం చేశారు. ఆరోజు సీతక్క పోరాటం చేసింది. పేద ప్రజలు, మా ఎస్సీలు, బలహీన వర్గుల వారే ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఉన్నారు, మా పేదవారి పొట్ట గొట్టకండని చేతులెత్తి ఆరోజున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌గారిని అడిగింది అధ్యక్షా. సీతక్క ఇలా అడుగుతుండడంతో ఎక్కడ ఎస్సీ, బీసీ బలహీన వర్గాల వారు ప్రభుత్వానికి వ్యతిరేకమవుతారో అని భయపడి ఫీల్డ్ అసిస్టెంట్లను మళ్ళీ తీసుకున్నారు. ఇంకా కొంతమంది అలాగే ఉన్నారు. వాళ్ళని కూడా మనం తీసుకోవాల్సి ఉంది. ఈ విధంగా వ్యవస్థనే రద్దు చేయాలనే ఆలోచనలో వీళ్ళున్నారు.

హార్టీకల్చర్ వ్యవస్థ చూసినట్లయితే, హార్టీ కల్చర్‌కు పెద్దయెత్తున స్ప్రింక్లర్స్ ఇచ్చాం. మామిడి చెట్లు పెంచడానికి ప్రయత్నం చేశాం. కాని, వీళ్ళు వచ్చిన తరువాత హార్టీకల్చర్ విభాగం అనేది రద్దు చేశారు. ఒక రూపాయి కూడా హార్టీకల్చర్ శాఖకు లేకుండా చేశారు. మనం చేసిన కృషినంతా కూడా వీళ్ళు నిష్ప్రయోజనంగా మార్చడం జరిగింది. తెలంగాణలో 12.12 లక్షల ఎకరాల పంటలకు సాగు ద్వారా 53.6 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుంది.

రాష్ట్రంలో అయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు, Oil Palm Area Expansion under National Mission on Edible Oils క్రింద మనం కొనసాగిస్తున్నాం. ఎందుకంటే, ఒక ఆయిల్ పామ్ చెట్టు పెడితే అది 40-45 ఏళ్ళు ఉంటుంది. మనకు మూడేండ్ల నుంచి ఆదాయం రావడం ప్రారంభమవుతుంది. ఏ పశువులు కూడా ఈ ఆయిల్ పామ్ చెట్ల ఆకులను తినవు. దొంగల బారిన పడి ఎవరు ఎత్తుకుపోవడం కూడా ఉండదు. మనం extract చేసిన అయిల్‌ని పరిశ్రమలకు పంపిస్తే, వాళ్ళు దాన్ని వంట చేసుకోవడానికి ఉపయోగపడుతుంది అధ్యక్షా. దీని మూలంగా ఏడు సంవత్సరాల తరువాత ఒక ఎకరా ఆయిల్ పామ్ వేస్తే లక్ష రూపాయల ఆదాయం వస్తుంది. ఇది మూడు సంవత్సరాల నుండే ప్రారంభమవుతుంది, దీనిని మనం ప్రోత్సహించవలసిన అవసరముంటుంది. ఎందుకంటే, రైతులకు ప్రతి సంవత్సరం 40-45 ఏండ్ల వరకు లక్ష రూపాయల ఆదాయం ఏడు సంవత్సరాలకు వస్తుందని తెలియజేస్తున్నాను.

NMEO-OP పథకం క్రింద ఆయిల్ పామ్ సాగు రైతులకు అవసరమైన సహాయాన్ని కూడా ప్రభుత్వం కొనసాగిస్తుంది. 2024 - 2025లో రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాలకు ఆయిల్ పామ్ సాగు చేసే విధంగా లక్ష్యాన్ని పెట్టుకున్నాం. ఇప్పటికే 77,857 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరుగగా 23,131 ఎకరాలకు అనుమతులు ఇవ్వడం జరిగింది.

పశుసంవర్థక రంగంలో కొన్ని వందల కోట్ల రూపాయల అవినీతి జరిగి గొర్రెలివ్వకనే గొర్రెలిచ్చినట్లుగా రాసుకున్నది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. పాడి పశువుల పెంపకం గ్రామీణ జీవనానికి ఎంతో ఆర్థికపుష్టినిస్తుంది. పాలు, మాంసం, గుడ్లు ప్రజా జీవనానికి పోషణనందించడం తోబాటు అదనపు ఆదాయం వస్తుంది. పాల ఉత్పత్తి రంగంలో 62 శాతం చిన్న, సన్నకారు మరియు భూమి లేని నిరుపేదలదే. వారు రాష్ట్రంలో పశు సంపదలో 70 శాతం వాటా పొంది ఉన్నారు. ఈ రంగంలో రాష్ట్రం 326.39 లక్షల పశు సంపదతో దేశంలో ఎనిమిదవ స్థానంలో ఉంది.

పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధికి 29,816 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మహాత్మా గాంధీగారు ప్రజాస్వామ్యం యొక్క ఆత్మ గ్రామాలలోనే ఉంటుందని చెప్పేవారు. దాన్ని నిజం చేయడానికే మనం ఈ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు 29,816 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

గత ప్రభుత్వం ఎన్నో కోట్ల వ్యయంతో మిషన్ భగీరథను చేపట్టింది. విధాన నిర్ణయాల అమలులో చోటు చేసుకున్న లోపాల వల్ల పైప్ లైన్లలో, స్టోరేజ్ ట్యాంకులలో, పంపింగ్‌లలో అనేక సమస్యలు తలెత్తాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అక్రమాల వల్ల ఇప్పటికీ చాలా గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత త్రాగునీటి సౌకర్యం లేదు అధ్యక్షా.

(బెల్)

స్వయం సహాయక సంఘాలకు 50.41 కోట్లు అధ్యక్షా. ఒకప్పుడు దేశంలో అగ్రగామిగా నిలిచిన మహిళా స్వయం సహాయక సంఘాలు కొన్నేళ్ళుగా గత ప్రభుత్వం అలసత్వంతో నిధుల లేమితో కుంటుపడ్డాయి. పేద, మధ్య తరగతి మహిళా అభ్యున్నతికి, ఆర్థికస్వావలంబనకు సహాయక సంఘాలు ఎంతో ఊతమిస్తాయి. మన ముఖ్యమంత్రిగారి ఆదేశం ఏమిటంటే ఒక లక్ష మంది మహిళలు, మహిళా సంఘాల సభ్యురాళ్ళతో పరేడ్ గ్రౌండ్ లోపల సమావేశం పెట్టడం జరిగింది. ఆ సమావేశంలో ఒక మహిళా సంఘంలో పది మంది సభ్యురాల్లుంటే, వాళ్ళకు పది లక్షల రూపాయలు వడ్డీ లేని ఋణమిస్తాం అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ కూడా మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణమివ్వలేదు అధ్యక్షా. మనం ఇప్పుడు 63 లక్షలున్నటువంటి మహిళా సంఘ సభ్యుల నుండి కోటి మంది మహిళలు పెరిగే విధంగా కృషిచేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు మీటింగ్‌లో చెప్పడం జరిగింది. ఆరోజు మీరు కూడా ఉన్నారు. ఎప్పుడైనా అకారణంగా భర్త లేదా భార్య చనిపోయినా పది లక్షల రూపాయల వరకు ఆ కుటుంబంలో పిల్లలు రోడ్డున పడకుండా, భార్య అనాథగా మారకుండా పది లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ చేసినాం. అదే విధంగా, అప్పులేదైనా తీసుకొని చెల్లించకుంటే, మనమే ఆ అప్పు కూడా రెండు లక్షల వరకు ప్రభుత్వం చెల్లించే విధంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళా సంఘాల మీటింగ్లు పెట్టి చెక్కులు పంపిణీ చేస్తుంటిమి అధ్యక్షా. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క చెక్కు కూడా పంపిణీ చేయలేదు. నా దగ్గర చాలా ఫోటోలున్నాయి, గతంలో సబితా ఇంద్రా రెడ్డిగారు, నేను కలిసి ఎంతో మందికి చెక్కులు పంచినాం, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వడ్డీ లేని ఋణమే ఇవ్వలేదు.

(అంతరాయం)

ఈ విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలను కించపరిచింది. అందుగురించే ముఖ్యమంత్రిగారు మహిళలంటే మహాలక్ష్మీ లాంటి వారు, వాళ్ళు సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అమ్మ ఆదర్శ పాఠశాల అని ప్రతి పాఠశాలలో రెండు లక్షల నుండి 35 లక్షల వరకు చిన్న, పెద్ద అన్ని పాఠశాలలను గుర్తించి అక్కడ మౌలిక వసతులు పొందుపరచాలి, రన్నింగ్ వాటర్ ఉందా లేదా, టాయిలెట్స్ ఉన్నాయా, లేవా, అదనపు తరగతులున్నవా లేవా అన్నీ చూసి మహిళలే నిర్మాణం చేసే విధంగా చేస్తున్నారు. ఎందుకంటే, ప్రతి మహిళ తన కొడుకు, బిడ్డ డాక్టరు కావాలి, ఇంజనీరు అవ్వాలి అని కలలు కంటారని ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చినాం.

1.00 మ. మా ముఖ్యమంత్రిగారు మొన్న జె.ఎన్.టి.యులో ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యంతో మీటింగు పెట్టి గత ప్రభుత్వం మూడు సంవత్సరాల నుంచి ఫీజు రీయింబర్సుమెంటు ఇవ్వలేదు, మేము ఏ సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్సుమెంటును అదే సంవత్సరానికి ఇస్తామని స్పష్టంగా వారితో చెప్పారు. మీరు నిరుద్యోగ యువకులను తయారుచేసే కర్మాగారాలుగా మారకండి, మీరు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను చేయండి, మేము స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తామని గౌరవ ముఖ్యమంతి గారు వారికి దశ దిశ నిర్మాణం చేశారు.

విద్యావ్యవస్థను మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో ఆకునూరు మురళి, హరగోపాల్ లాంటి మేధావులను పిలిచి డి.ఎస్.సి.ని కండక్టు చేయడం జరిగింది. తొందరలోనే ఒక

30,000 మంది ఉపాధ్యాయులను తయారు చేస్తాము. ఇప్పటికే 30,000 ఉద్యోగాలు మనం ఇచ్చాము. గత శాసన సభ సమావేశాల సమయంలో ఎం.ఎల్.ఏ.లందరితో కలిసి లాల్ బహదూర్ స్టేడియంలో ఒక వేదిక పెట్టి మా నియోజకవర్గంలో ఉద్యోగాలు వచ్చే వాళ్లకు ముఖ్యమంత్రిగారు మాద్వారానే ఉద్యోగ నియామక పత్రాలు ఇప్పించారు. అధ్యక్షా నేను 2014వ సంవత్సరంలో ఎం.ఎల్.ఏగా ఉన్నప్పుడు జాబ్ క్యాంలెడరు ప్రకటించండని అడిగాను. లక్షాఏడువేల ఉద్యోగాలున్నాయని చెప్పారు, మీరు ఎప్పటికల్లా వాటిని భర్తీ చేస్తారు, ఏ తేదీకల్లా భర్తీ చేస్తారు? ఏ ఏ ఉద్యోగాలు భర్తీ చేస్తారో జాబ్ క్యాలెండరును ప్రకటించమంటే ఆరోజు అధికారంలో ఉన్న మంత్రులు అస్సలు మాట్లాడలేదు. ఈరోజు చెప్తున్నాం అధ్యక్షా. ఈ శాసన సభా సమావేశాల్లోనే, ఈ వారం రోజుల్లోనే మేము జాబ్ క్యాలెండరు ప్రకటిస్తున్నాం. నిరుద్యోగ యువకులకు ఎప్పుడు ఉద్యోగమిస్తాం? ఏ ఉద్యోగమిస్తాం, ఏ తేదీకల్లా అపాయింట్‌మెంట్ ఇస్తామన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తాం. దానికి ప్రతిపక్ష శాసన సభ్యులను కూడా పిలుస్తాం. వారి చేతుల నుంచి కూడా వారి నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువకులకు త్వరితగతిన ఉద్యోగాలిప్పించే విధంగా కృషిచేస్తున్నాం. బీఆర్ఎస్ వాళ్ళు అది జీర్ణించుకోలేక దాన్ని పోస్ట్‌పోన్ చేయాలని, ఆలస్యం చేయాలని, వారికొచ్చిన చెడ్డపేరు మనకు రావాలని వారు వెనకుండి ఆందోళనను ప్రోత్సహిస్తున్నారు. మనం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఈ ఉద్యోగాలను నిర్ణీత కాలవ్యవధిలో కొనసాగించి వారికి ఉద్యోగాలిస్తాము. సోనియాగాంధీగారు తెలంగాణ ఇచ్చేటపుడే నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాలకోసం తెలంగాణ ఇస్తామని చెప్పడం జరిగింది. తప్పకుండా నియామకాలు నిర్ణీత కాలవ్యవధి లోపల చేస్తామని తెలియజేస్తున్నాము.

హైదరాబాదు నగర అభివృద్ధి – హైదరాబాదు చుట్టుముట్టు అధ్యక్షా డి.ఆర్.డి.ఎల్, బి.హెచ్.ఇ.ఎల్, బి.డి.ఎల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, ఐ.డి.పి.ఎల్ ఇవన్నీ కూడా గతంలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏర్పాటు చేశాము. ఆ కంపెనీలు ఏర్పాటు చేయడం మూలంగానే రెడ్డీ ల్యాబ్స్‌కానీ, స్టాండర్డ్ ఆర్గానిక్స్ కానీ, అరబిందో ఫార్మసీ కానీ ఎన్నో పెద్ద పెద్ద సంస్థలన్నీ కూడా మన ప్రాంతానికి వచ్చాయంటే గత కాంగ్రెసు ప్రభుత్వం యొక్క దార్శనికత వల్లే అధ్యక్షా.

ఇప్పుడున్నటువంటి అవుటర్ రింగ్ రోడ్డు అధ్యక్షా, జవహర్‌లాల్ నెహ్రూ అవుటర్ రింగ్ రోడ్డు అధ్యక్షా దాని పేరు. మీరు బోర్డు చూస్తే కనిపిస్తుంది. అది కాంగ్రెసు ప్రభుత్వంలో హైదరాబాదు చుట్టూ ఒక మణిహారంలా మనం తయారుచేశాము. అదేవిధంగా అంతర్జాతీయ విమానాశ్రయము, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం. శంకుస్థాపన రోజు సోనియాగాంధీగారు మనమంతా ఆరోజు అక్కడ ఉన్నాము. దేశంలోనే నెం.1 విమానాశ్రయంగా కాంగ్రెసు ప్రభుత్వంలో దాన్ని ఏర్పాటు చేశాము.

సంగారెడ్డి దగ్గర ఐఐటి- హైదరాబాదు ఏర్పాటు చేశాము. ఆరోజు కూడా సోనియాగాంధీగారు శంకుస్థాపన చేయడానికి వస్తే మనందరం ఆరోజు అక్కడ సంగారెడ్డి దగ్గర ఉన్నాము. ఇక్కడ ఉన్న బిజెపి నాయకులను అడుగుతున్నాను. తెలంగాణ ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులను బిజెపికి ఇచ్చింది. ఇద్దరు కేంద్ర మంత్రులున్నారు. మనకొక ఐఐఎం తీసుకురావాలి, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ తీసుకురావాలి, మన రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడానికి కేంద్రం నుంచి మనకు రావాల్సిన వాటా నిధులు తీసుకురావాల్సిన బాధ్యత బిజెపి సభ్యులపైన కూడా ఉంది అధ్యక్షా. కానీ వారెక్కడా కూడా దాని గురించి మాట్లాడటం లేదు. మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వ్యతిరేకం కాదు. పోలవరం ప్రాజెక్టు మన ఏ.పి రీఆర్గనైజేషన్ యాక్టు ప్రకారం ఇచ్చినటువంటి యాక్టు లోనే పొందుపరిచాము. కానీ పదేళ్లు మోదీ ప్రభుత్వం అధికారంలో ఉండి ఆ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేదు. ఇప్పుడు చేయడానికి వారు సహకరిస్తున్నారు, పూర్తి చేయమని అడుగుతున్నాం కానీ మనకు కూడా ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు కూడా జాతీయ హోదా కావాలని మేము కాంగ్రెసు పార్టీ పక్షాన యుపిఏ మిత్ర పక్షాలన్నీ కూడా పార్లమెంటులో ధర్నాలు చేస్తున్నాయి. రాహుల్ గాంధీగారు, సోనియా గాంధీ గారు, శరద్‌పవార్ గారు అందరూ కలిసి ఏమైతే యుపిఏ మిత్ర పక్షాల రాష్ట్రాలు ఉన్నాయో,

ముఖ్యమంత్రులున్నారో వాళ్లకు నిధులివ్వకుండా మోసం చేస్తున్న విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకురావాలని గడ్డం వంశీ, కిరణ్ కుమార్ రెడ్డి వీళ్లందరూ కూడా పార్లమెంటులో గొంతెత్తి తెలంగాణా ప్రయోజనాలని కాపాడాలని అడుగుతున్నారు.

కేసీఆర్ అధికారంలో ఉన్నపుడు ఏమి చేశారు అధ్యక్షా. ఒకసారి మోదీగారు హైదరాబాదు వచ్చినపుడు ప్రక్క రాష్ట్రాల వాళ్ళు అడిగినట్లు మేము వేలకోట్ల నిధులు కావాలని అడగము, మీ చల్లని చూపు మాపైన ఉంటే చాలు, మా రాష్ట్రం గురించి మేము నిధులు అడగము అని చెప్పారు. అంటే మన రాష్ట్రాన్ని పణంగా పెట్టి ఆయన వ్యక్తిగతంగా లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తున్నారా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే మన ప్రాంతానికి ఎలాంటి నిధులు ఇవ్వలేదు, ఎలాంటి ప్రాజెక్టులు కూడా ఇవ్వలేదు, ఆయన ఓపెన్‌గా పబ్లిక్ డొమైన్‌లో, పబ్లిక్ మీటింగ్‌లో ఒక ముఖ్యమంత్రిగా ఉండి మన రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి మాట్లాడితే మన పార్లమెంటు సభ్యులు, మన కాంగ్రెసుపార్టీ పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో పోరాటం చేస్తున్నారు. దానికి రాహుల్ గాంధీగారు సోనియా గాంధీ గారు మద్దతు తెలుపుతున్నారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం బీఆర్ఎస్, బీజెపి పార్లమెంటు సభ్యులు కూడా పోరాటం చేయాలని నేను కోరుతున్నాను. మీరందరూ కలిసి రావాలి. మా ముఖ్యమంత్రిగారు తీర్మానం చేశారు. నీతిఆయోగ్ మీటింగ్‌ని బాయ్‌కాట్ చేస్తామని స్పష్టంగా తెలియజేశారు. దానికి మనమందరం కూడా కలిసి మన తెలంగాణకు జరిగిన అన్యాయం గురించి కేంద్రంతో కొట్లాడాల్సిన అవసరముందన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, ఇంతటి ఘన చరిత్ర కలిగిన నగరంలో పారిశుధ్యం, మురుగునీటి, త్రాగునీటి వ్యవస్థలు గత పదేళ్ళుగా అత్యంత నిర్లక్ష్యానికి గురయ్యాయి. మితిమీరిన కాలుష్యంతో మూసీ, హుస్సేన్‌సాగర్‌లు విషతుల్యమయ్యాయి. మురికి నీటి కాలువలు నిర్వహణ లోపంతో, ఆక్రమణలతో చినుకు పడితే నగరం జలమయమై ప్రజాజీవితం అస్తవ్యస్థం అయ్యే పరిస్థితి దాపురించింది. దూరదృష్టిలేని ప్రణాళికలు, అక్రమ నిర్మాణాలపైన దృష్టిసారించకపోవడంతో నగరంలో అభివృద్ధి కుంటుపడింది.

కేవలం కొన్ని ఫ్లైఓవర్లు నిర్మించి దాన్ని అభివృద్ధిగా భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. హైదరాబాదులో భూముల వేలం ద్వారా వేల కోట్ల రూపాయలు సమకూరినా, అవి మాత్రం నగర అభివృద్ధికి ఉపయోగపడలేదు. అందుగురించే మేము హైడ్రా అనే ఆర్గనైజేషన్‌ను క్రియేట్ చేశాము. ఈ హైడ్రా ఆర్గనైజేషన్ ద్వారా ఒక ప్రణాళికా బద్ధంగా హైదరాబాదు నగరం అభివృద్ధి చెందే విధంగా మేము రుజువు చేస్తాము అధ్యక్షా.

మూసీ నది ఫ్రంట్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాగైతే లండన్‌లో ఉన్న థేమ్స్ నదిలో చెడు నీటిని తీసేసి, దానిలో బోటింగ్ జరిగే విధంగా, నిరుద్యోగ యువకులకు ఉపాధి లభించే విధంగా చేశారో అలా ఒక మంచి ఎకలాజికల్ లైఫ్‌ని నగర వాసులకు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రిగారు స్వయంగా అక్కడికి వెళ్ళి ఆ ప్రాజెక్టులను చూసి, అవి ఇక్కడ కూడా అమలుచేయడానికి మూసీ రివర్ ఫ్రంట్ అథారిటీని ఏర్పాటుచేయడం జరిగింది. దీనిపై సర్వదా హైదరాబాదు నగరంలోని ప్రజలు హర్షం ప్రకటిస్తున్నారు.

హైదరాబాదు మెట్రో లైను ఎక్స్‌టెన్షన్ - మియాపూర్ నుంచి పటాన్ చెరు వరకు, అక్కడ నుంచి విమానాశ్రయం వరకు మెట్రోలైన్ ఎక్స్‌టెన్షన్ చేయడానికి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం సంతోషదాయకం.

రీజనల్ రింగ్ రోడ్డు కొరకు రూ.1520 కోట్లు పెట్టారు. ఈ రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం హైదరాబాదు నగరానికే మరో మణిహారం. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ రింగ్‌రోడ్డు చేశాము, ఇప్పుడు ఇదొక మణిహారంలా మన ముందుకు రాబోతోంది. ఈ ఓఆర్ఆర్‌ను హైదరాబాదు నగరం చుట్టూ ఉన్న పలు ప్రాంతాలకు అనుసంధానం చేయడానికి హైదరాబాదు నగరానికి ఉత్తర ప్రాంతంలో 158.06 కిలోమీటర్లు పొడవుతో సంగారెడ్డి, తూప్రాన్, గజ్వేల్, చౌటుప్పల్ వరకు, అదేవిధంగా దక్షిణ ప్రాంతంలో తొమ్మిది కిలోమీటర్లు పొడవుతో చౌటుప్పల్, షాద్‌నగర్, సంగారెడ్డి రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించడానికి వీలుగా అప్‌డేట్ చేయాలని మన కాంగ్రెస్

ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ఈ రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి బిజెపి ఎంపిలు కూడా కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని కూడా మీద్వారా నేను కోరుతున్నాను.

స్త్రీ శిశు సంక్షేమం కొరకు రూ. 2,736 కోట్లు కేటాయించారు. బాలబాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందించడంతోపాటూ విద్యను కూడా అందించాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీస్కూల్స్‌గా మార్చాలని నిర్ణయించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి వాటికి ఆ పాఠశాలల నిర్వహణను అప్పగిస్తాము. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్యం, మరమ్మత్తుల నిర్వహణ మహిళా సంఘాల ద్వారా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరిగి మంచి నాణ్యమైన విద్యను పేద ప్రజలకు అందించే అవకాశం దొరుకుతుంది. షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమం కొరకు రూ.50,156 కోట్లు కేటాయించారు. సమాజంలో అట్టడుగు వర్గాల వారంటే షెడ్యూల్డ్ కులాలు, తెగల వాళ్ళే అధ్యక్షా. మహాత్మాగాంధీ నమ్మిన పై సిద్ధాంతాన్ని అనుసరిస్తూ షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి సమాన అవకాశాలు కల్పించే దిశగా మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

1.10 మ. ఇప్పటికే మా ప్రభుత్వం ఆదివాసీల కొరకు కొమురం భీం కార్పొరేషన్, లంబాడాల కోసం సంత్ సేవాలాల్ కార్పొరేషన్, ఎరుకల వారి కొరకు ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసింది అధ్యక్షా. అదే విధంగా షెడ్యూల్డ్ కులాలైన మాల, మాదిగల కొరకు రెండు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటుచేసింది. పై కార్పొరేషన్ల ద్వారా అన్ని వర్గాల ప్రజలకుసంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. మైనారిటీ సంక్షేమం గురించి రూ.3003 కోట్లు కేటాయించి, మైనారిటీ వర్గాల హక్కులను పరిరక్షణ చేసి, వారు సమగ్ర అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తున్నది మా ప్రభుత్వం. మైనారిటీల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టింది. బీసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో పాటు మైనారిటీ విద్యార్థులకు 2024–25లో యుపిఎస్సీ పరీక్షల కొరకు ఉచిత సివిల్ సర్వీసెస్‌కి శిక్షణ ఇవ్వడమే కాకుండా, ఎవరైతే మెయిన్స్‌కు సెలక్ట్ అయినారో ఆ పేద విద్యార్థులకు ఒక లక్ష రూపాయలు వాళ్ళకు బహుమానంగా ఇవ్వాలని మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు నిర్ణయం చేసినందుకు చాలామంది పేరెంట్స్ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు అధ్యక్షా.

బీసీ సంక్షేమం కొరకు రూ.9,200 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రభుత్వం కొత్తగా ముదిరాజ్, యాదవులు, కురుమ, మున్నూరు కాపు, పద్మశాలి, పెరిక, లింగాయత్, మేర గంగపుత్ర కులాలకు 8 కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది అధ్యక్షా. వీటికి ఛైర్మన్లుగా ఆయా వర్గాలకు సంబంధించినవారిని నియమించడం జరిగింది. అదే విధంగా ఆర్థికంగా వెనుకబడిన కులాలు, ఈబీసి సంక్షేమం కోసం ఒక వెల్ఫేర్ బోర్డును కూడా ఏర్పాటుచేసింది. ఈ కార్పొరేషన్లు మరియు బోర్డులు వెనుకబడిన తరగతుల అభివృద్ధికి తోడ్పడతాయి. వైద్య, ఆరోగ్య రంగానికి రూ.11,468 కోట్లు కేటాయించడం జరిగింది. మా ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగంలో బలోపేతం చేసే దిశగా, అందులో పనిచేసే ఉద్యోగులందరికీ ధైర్యం కల్పించే విధంగా వారి వేతన బకాయిలను విడుదల చేశాము. మునుముందు కూడా వారికి ప్రతి నెలా సకాలంలో జీతాలు అందించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి నెలా 15, 20 వ తారీఖుల్లో జీతాలు చెల్లించేవారు. రేవంత్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత పాలనను గాడిలో పెట్టి, ఫస్ట్ రోజే జీతాలు ఇచ్చే విధంగా చేశారు. నేను ఎప్పుడు మున్సిపల్ మీటింగుకి వెళ్లినా, మండల్ ప్రజాపరిషత్ మీటింగుకి వెళ్లినా అడుగుతుండేవాడిని. మీకు జీతమెప్పుడు వస్తుందని అడిగితే వారు ఫస్ట్‌కి వస్తున్నదని చెబుతున్నారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడు వచ్చేదని అడిగేవాడిని అధ్యక్షా. వాళ్లు చెప్పేవాళ్లు 15, 20వ తారీఖులకి వచ్చేది, ఇప్పుడు మాత్రం మాకు ఫస్ట్‌కే వస్తున్నదని ఎక్కడికి వెళ్లినా ప్రభుత్వ ఉద్యోగులు చెబుతున్నారు. అదే విధంగా అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు మరియు నర్సింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు.. వాటి నిర్మాణాన్ని పూర్తి చేస్తాము. కొత్త మెడికల్ కాలేజీలకు కావలసిన బోధన, బోధనేతర సిబ్బందిని మంజూరు

చేస్తాం. మా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే 6956 మంది నర్సుల నియామకం చేయడం జరిగింది. విద్యుత్తు రంగానికి రూ.16,410 కోట్లు ప్రతిపాదించుకున్నాము. శరవేగంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ట్రాన్స్‌మిషన్ నష్టాలను తగ్గించి, నెట్‌వర్క్ బలోపేతం చేయడంలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 11 కొత్త ఎక్స్‌ట్రా హై టెన్షన్ సబ్ స్టేషన్ల నిర్మాణం మరియు ఎక్స్‌ట్రా హై వోల్టేజ్ 31 కె.వి. పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు కోసం రూ.3017 కోట్ల పెట్టుబడులతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది అధ్యక్షా.

అడవులు పర్యావరణం కొరకు రూ.1064 కోట్లు కేటాయించుకున్నాము. రాష్ట్రంలో అటవీ పరిరక్షణ అభివృద్ధికి దోహదపడే విధంగా ఎకో–టూరిజమ్‌ను పెంపొందించాలని నిర్ణయించడం జరిగింది. మొన్ననే జూపల్లి కృష్ణారావుగారు మా మహబూబ్‌నగర్‌కు చెందిన శాసన సభ్యులందరినీ నల్లమల అడవులకు తీసుకువెళ్లి ఏ విధంగా అక్కడ టూరిజంను ప్రోత్సహించాలి అనే దాని గురించి మొత్తం ప్రణాళికలను తయారుచేశామనే విషయాన్ని తమకు తెలియజేస్తున్నాను. అలాగే ఒరిస్సా, కర్ణాటక ఇతర రాష్ట్రాలు కూడా పర్యటించి, వారి నుండి కూడా నివేదికను తీసుకుని కొత్తగా ఇకో టూరిజం పాలసీని రూపొందిస్తున్నామని తెలియజేస్తున్నాను.

పరిశ్రమలు మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి రూ.3,589 కోట్లు కేటాయించుకున్నాము అధ్యక్షా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడుదారులను ఆకర్షించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు మరియు శ్రీధర్‌బాబుగారు దావోస్ నగరానికి వెళ్లి, స్విట్జర్లాండ్‌కి వెళ్లి, గతంలో ఎప్పుడూ రాని విధంగా మన తెలంగాణకు రూ.40 వేల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చారు. అక్కడ ఉన్న పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులను, ఇక్కడ ఉన్న అవకాశాలను క్షుణ్ణంగా వివరించి రూ.40 వేల కోట్ల రూపాయలను తీసుకువచ్చే ప్రక్రియను ప్రారంభించారు. ఇప్పుడు అసెంబ్లీ సమావేశాలు ముగిసాక, అమెరికాకు, కొరియాకు వెళ్లి, అక్కడ ఉన్న పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపి, మన రాష్ట్రంలోపల పరిశ్రమలు ఏర్పాటుచేసి, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించి మన రాష్ట్రాన్ని ఆర్థికంగా సంపన్నంగా తయారుచేసి, ఏ విధంగా నిధులు సమకూర్చాలి, ఏ విధంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అనే విషయంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డిగారు మరియు ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టివిక్రమార్కగారు కృషిచేస్తున్న విషయానికి ఇది ఒక నిదర్శనమని తెలియజేసుకుంటున్నాను.

అలాగే Skills University of Telangana.. ఈ విశ్వవిద్యాలయంలో వివిధ పరిశ్రమలకు సంబంధించిన నైపుణ్యాలను నేర్పించే వివిధ సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ కోర్సులకు సంబంధించి శిక్షణ ఇస్తారు. దీని మూలంగా చాలామంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు లభించే విధంగా జరుగుతుంది. ఇటీవల వికారాబాద్‌లో మనం జాబ్ ఫేయిర్ కండక్ట్ చేశాము. అందులో మీతో పాటు నేను కూడా ఉన్నాను. అక్కడ ఉన్న అధికారులు, పారిశ్రామికవేత్తలు ఏమంటున్నారంటే మాకు కావలసినటువంటి నాలెడ్జ్, టాలెంటు, స్కిల్స్ ఉన్నటువంటి వాళ్లు మాకు దొరకడం లేదు. మా దగ్గర ఉద్యోగాలున్నాయి. సరైన అభ్యర్థులు రావడం లేదంటున్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటుచేయాలి, పిల్లలకు నైపుణ్యాలు నేర్పించాలి, తద్వారా పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారుచేయాలనే ప్రయత్నంలో స్కిల్స్ యూనివర్శిటీ పెడుతున్నందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

నిజాం షుగర్ గురించి అధ్యక్షా. మేము వెనకటికి శివారెడ్డిపల్లి–పరిగిలో చెరకు పండించేవాళ్లం. చెరుకు ఫ్యాక్టరీ మా దగ్గర పూడూరులో ఉండేది. అది బందయిపోయింది. చెరుకు పండించడం కూడా బంద్ చేశాము. మీ దగ్గర తోరుమామిడి నుండి కూడా చాలామంది రైతులు ఫోన్ చేస్తుంటారు. సంగారెడ్డి పోతురెడ్డిపల్లి గణేష్ షుగర్స్‌కి మనం పంపించేవారం. గత ప్రభుత్వంలో నిజాం షుగర్స్ తెరుస్తామని చెప్పారు కాని ఆ పని చేయలేదు. మన గౌరవ ముఖ్యమంత్రిగారు నిజాం షుగర్ ఫ్యాక్టరీని, మనం ఎన్నికలో

చెప్పినట్లుగా పునరుద్ధరణకు జనవరి 2024లో ఒక కమిటిని వేశాము. ఆ కమిటీ నివేదిక రాగానే తెలంగాణ ప్రజల యొక్క స్వప్నం ఫలిస్తుంది, తప్పకుండా నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తాము అధ్యక్షా. అదే విధంగా చాలా ప్రాజెక్టులు పూర్తి చేయకుండా సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారు. దీని పైన కూడా జ్యుడిషియల్ కమిషన్ వేయడం జరిగింది. ఘోష్‌కమిటీ పని ప్రారంభించింది. National Dam Safety Authority of India అధికారులు కూడా వచ్చి ఒక నివేదికను సమర్పించారు. అన్ని నివేదికలు వచ్చిన తరువాత తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఏ ప్రాజెక్టులైతే త్వరితగతిన పూర్తవుతాయో, తక్కువ డబ్బుతో ఎక్కువ భూములకు నీళ్లిచ్చే విధంగా ఏ ప్రాజెక్టులైతే ఉన్నాయో వాటికి ప్రాధాన్యత ఇస్తూ వాటిని పూర్తి చేయడం జరుగుతుంది. మన ప్రాంతంలో కొందుర్గు దగ్గర లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కూడా, అవసరమైన చోట భూసేకరణ కూడా పూర్తి చేసి, వాటిని కూడా స్కోప్ ఆఫ్ వర్క్‌లో పెట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

విద్యారంగానికి రూ.21,292 కోట్లు కేటాయించుకున్నాము. నాణ్యమైన విద్య అత్యున్నతమైన భవిష్యత్తుకి పునాది అన్నారు. A good education is foundation for better future. రాష్ట్ర విద్యారంగాన్ని మరింత పటిష్టపరచి, బలోపేతం చేసే దిశగా మన ప్రభుత్వ పాఠశాలలను మరియు కళాశాలలను అభివృద్ధి చేసి, విద్యా ప్రమాణాలను పెంచే విధంగా ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు.ఎస్సి, ఎస్టి, బీసి, మైనారిటీ విద్యార్థులందరూ కూడా ఒకే ప్రాంగణం లోపల విద్యను అభ్యసించడానికి పక్కపక్కన పాఠశాలలను ఏర్పాటుచేసి, వారి కొరకు క్రీడా మైదానాలు కూడా పెట్టి, నాలెడ్జితోపాటు స్పోర్ట్స్‌మెన్‌గా తయారుచేసే విధంగా నిర్ణయం తీసుకుని, ఆల్‌రెడీ పనులు కూడా ప్రారంభించామనే విషయాన్ని తెలియజేస్తున్నాను. 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫై చేశాము అధ్యక్షా. దానికి సంబంధించిన పరీక్షలు జూలై 18న ప్రారంభమై, ఇంకా కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వం విశ్వ విద్యాలయాలకు స్వయం ప్రతిపత్తిని కాలరాసింది అధ్యక్షా. కాని మనం సెర్చ్ కమిటీలు వేశాము. తొందరలోనే వైస్ ఛాన్సలర్లను అపాయింట్ చేస్తున్నాము.

అదే విధంగా శాంతి భద్రతల కొరకు రూ.9,564 కోట్లను కేటాయించుకున్నాము. ప్రజలు ప్రశాంతంగా జీవించడానికి, రాష్ట్ర అభివృద్ధికి శాంతి భద్రతలు అత్యవసరం అధ్యక్షా. అభద్రత వాతావరణంలో పెట్టుబడులు రావు. నేరాలను ఛేదించేందుకు, ఆధునిక నేర పరిశోధన విషయంలో పోలీసులకు శిక్షణ ఇస్తున్నాము. సైబర్ నేరాల ఫిర్యాదులను నమోదు చేయడానికి ఇంతకుముందు నాలుగు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్లు మాత్రమే ఉండేవి. మన ప్రభుత్వం వీటి సంఖ్యను పెంచే విధంగా నిర్ణయం తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను. టోల్ ఫ్రీ నెంబర్లు కూడా పెట్టి, మనం పెద్ద ఎత్తున ఈ సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము. తెలంగాణ మాదక ద్రవ్యాల నిరోధక చట్టం- టి.జి.నాబ్ ను బలోపేతం చేసి, ఈ బ్యూరోకి తగిన సౌకర్యాలు కల్పించాము. ఇటీవల ఈ బ్యూరో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల ముఠా కార్యక్రమాల గుట్టును రట్టు చేసింది అధ్యక్షా. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో, విద్యా సంస్థల పరిధిలో పోలీసులు తనిఖీలు జరుపుతున్నారు. గత ప్రభుత్వంలో సినిమా యాక్టర్లను, తదితర ప్రముఖులను ఏదో అరెస్టు చేసినట్లుగా నోటీసులిచ్చి, వదిలేసేవారు. మన ముఖ్యమంత్రిగారు మాత్రం అధ్యక్షా, ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తులో ఈ డ్రగ్స్ అనేది లేకుండా, నిర్ణయాలు తీసుకుంటున్నారు.

రోడ్లు, భవనాల కొరకు రూ.5,790 కోట్లను కేటాయించుకున్నాము. ఆధునిక ప్రపంచంలో రహదారులే ఆర్థిక అభివృద్ధికి జీవనాడులు అధ్యక్షా. అందుకే తెలంగాణలో సమగ్ర రహదారుల గురించి పాలసీ నిర్ణయం తీసుకున్నాము. దీనిలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ నుండి మండల కేంద్రానికి తారు రోడ్డు వేయడం జరుగుతుంది.

1.20 మ. మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి రెండులైన్ల రహదారి నిర్మాణం చేస్తాము. జిల్లా కేంద్రం నుండి రాజధానికి అనుసంధానంగా హైవేల నిర్మాణం జరుగుతోంది అధ్యక్షా. గత పది సంవత్సరాల నుండి అప్పా జంక్షన్ నుండి

మన వికారాబాద్ జిల్లాకు వెళ్లాలంటే గతంలో ఉపరితల రవాణా శాఖ మంత్రిగా ఉన్న ఆస్కార్ ఫెర్నాండేజ్ గారికి నాలుగు లైన్ల రహదారి వేయాలని నేను విజ్ఞాపన చేయడం జరిగింది. మన్నెగూడెం నుండి బీజాపూర్‌కు సంబంధించిన పనులు అయిపోయాయి కానీ, అప్పా జంక్షన్ నుండి మన్నెగూడెం వరకు ఉన్న పనులు ఇప్పటి వరకు కాలేదు. మన ముఖ్యమంత్రిగారి నివాసంలోని మీటింగ్‌లో నేషనల్ హైవే అధికారులకు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించినప్పుడు నేను కూడా అక్కడ ఉండడం జరిగింది అధ్యక్షా. అప్పా జంక్షన్ నుండి మన్నెగూడెం పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలియజేస్తున్నాను.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2023-24 సంవత్సరానికి 3.2 శాతం అభివృద్ధి చెందగా , అదే కాలానికి భారతదేశ ఆర్థిక రంగం 7.6 శాతం , తెలంగాణ 7.4 శాతం అభివృద్ధి చెందింది. అంతేకాకుండా తెలంగాణ జాతీయ స్థూల ఉత్పత్తిని ప్రస్తుత ధరల ప్రకారం లెక్కించగా రూ.14 లక్షల 63 వేల 963 కోట్లు ఉండగా, గత సంవత్సరంతో పోలిస్తే 11.9 శాతం, జాతీయ స్థాయిలో 9.1 శాతం వృద్ధి రేటు నమోదైంది. 2023-24 సంవత్సరానికి ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3 లక్షల 47 వేల 229, జాతీయ తలసరి ఆదాయం రూ. 1 లక్షా 83వేల 236గా ఉన్నాయి. దీనితో పోలిస్తే అధ్యక్షా, తెలంగాణ తలసరి ఆదాయం రూ. 1 లక్షా 64 వేల 063లు ఎక్కువగా ఉంది అధ్యక్షా.

2023-2024 సంవత్సరంలో తెలంగాణ స్థూల విలువలో గ్రాస్ వాల్యూ సేవా రంగంలో 65.7 శాతం, పారిశ్రామిక రంగం ద్వారా 18.5 శాతం, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం నిర్ణయం తీసుకోవడం జరిగింది. వరి పంట వేస్తే ఉరి వేసుకునే పరిస్థితులొస్తాయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పగా మనం చాలాసార్లు వినడం జరిగింది. ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నివాసం దగ్గర, ప్రధాన మంత్రి కార్యాలయం దగ్గర ధర్నా చేస్తామని వాళ్లు చాలా సార్లు ప్రకటన చేయడం జరిగింది. నేను అనుకోకుండా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఉన్నాను. వీళ్లు ఇక్కడ నుండి వెళ్లి ఏం చేశారంటే తెలంగాణ భవన్‌లో టెంట్లు వేసుకొని అక్కడ భోజనాలను ప్రిపేర్ చేయించుకొని కేవలం రెండు గంటలు.....అంటే మన ఇంటి దగ్గర, మన వాకిట్లో ధర్నా చేసినట్లు చేశారు. వీళ్లు ప్రధానమంత్రి దగ్గరకు వెళ్లలేదు, వారికి మెమోరాండమ్ ఇవ్వలేదు, తూతూ మంత్రంగా చేసి వచ్చారు. కానీ మన ముఖ్యమంత్రిగారు రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని చెప్పారు. కేసీఆర్ గారు ఒక ముఖ్యమంత్రిగా ఉండి రైతన్నలను తప్పు దోవ పట్టిస్తున్నారు, ఆయన వ్యవసాయ క్షేత్రంలోనే వరి పంటను పండించుకొని సీడ్ కంపెనీలకు విత్తనాలను తయారు చేసి సప్లై చేస్తున్నాడు, మరి సన్నకారు, చిన్నకారు రైతులు ఏం కావాలని చెప్పి మనందరరం పండించిన పంటలు ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లి ముఖ్యమంత్రి ఫామ్‌హౌజ్ దగ్గరే వేద్దామని రైతులకు భరోసా ఇచ్చి మీరు వరి పంట పండించండి నేను మీకు అండగా ఉంటానని ఆరోజు పిసిసి అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డిగారు భరోసా ఇచ్చిన విషయాన్ని ఎవ్వరూ కూడా మరచిపోరు అధ్యక్షా.

అదే విధంగా గతంలో కేంద్ర ప్రభుత్వం నోట్ల రద్దును తీసుకొచ్చినప్పుడు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ గారు ఏం చెప్పారంటే నోట్ల రద్దు పథకం చాలా మంచిదని, ఈ విషయంలో మీరు ఎవ్వరూ మాట్లాడవద్దని, దీనిని వెంటనే మనం తీర్మానం చేసి పంపించాలని శాసన సభలో మాట్లాడారు. అయితే మన తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో అన్యాయం జరిగిందని చెప్పి మీ అందరి ఆలోచనతో చర్చించి తీర్మానం చేద్దామని ప్రజాస్వామ్య బద్ధంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు కృషి చేయడం జరిగింది. మన ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందంటే ......,

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

డా. టి. రామ్మోహన్ రెడ్డి:- అన్ని ప్రాంతాలకు, అన్ని రంగాలలోని అనుబంధ పరిశ్రమలకు నిధులను కేటాయించి అభివృద్ధి చెందే విధంగా కృషి చేశారు కాబట్టే, ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. ఇప్పటికైనా సరే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కోరుతున్నదేమంటే ప్రభుత్వానికి సహకరించాలని, అంతేగానీ, ప్రభుత్వాన్ని పడగొడతాం, పడగొడతాం అంటే తొడగొట్టడానికి మేము సిద్ధంగా ఉన్నామని, ఏ విషయంలో వెనుకకు పోయేది లేదని, మీరు ఆ మాటను

విరమించుకుంటేనే మేము మీతో ఏ విధంగా ఉండాలో ఆలోచిస్తామని చెబుతున్నాం. గతంలో మా శాసన సభ్యులను ఏ విధంగా చేర్పించుకున్నారు? ఇంతకుముందు హరీష్ రావుగారు 6 మంది అని అన్నారు. పంచపాండవులు కౌరవులను ఏ విధంగానైతే ఓడించారో ఆ విధంగా రేవంత్ గారి నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను ఓడించి మహాభారతంలో పాండవులు గెలిచిన రీతిలో మీ పైన విజయం సాధించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చామని, పేద ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను, ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ నాయకత్వంలో రేవంత్ రెడ్డిగారు కట్టుబడి ఉండి అన్నింటిని నెరవేరుస్తామని, మీరు కొద్దిగా ఓపికతో ఉండాలి. దాదాపు ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారు. గతంలో మీ మేనిఫెస్టోలో ఏం చెప్పారు....,

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

డా. టి. రామ్మోహన్ రెడ్డి:- ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా తెస్తామన్నారు. మరి తెచ్చారా? లక్ష ఎకరాలకు సాగు నీరు ఇస్తామన్నారు, ఇచ్చారా? కనీసం మన జిల్లాకు ఇచ్చారా? మనం ఒక్కసారి ఆలోచన చేయాల్సి ఉంది. వాళ్లు కూడా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు, ఇచ్చారా? వాళ్లు ఏడు లక్షల కోట్లు అప్పులు చేశారు. వారు చేసిన అప్పులకు మిత్తి కట్టడం కోసం మనం మళ్లీ అప్పులు తీసుకొచ్చి చెల్లిస్తున్న పరిస్థితుల్లో ఉంటే, వాటిని రేపు ఇస్తారా, ఎల్లుండి ఇస్తారా అని పదే పదే ప్రకటనలు చేస్తే సభ్య సమాజం సిగ్గుతో తల దించుకుంటుంది అధ్యక్షా. కనీసం మీరు ఒక ఏడాదన్నా ఓపిక పట్టండి. ఒక ఏడాది ప్రభుత్వానికి అవకాశం ఇస్తే ఏ విధంగా పాలన చేస్తామో చూడండని మీ ద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- శ్రీమతి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ...

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు పరిగి శాసన సభ్యులు భట్టిగారు చెప్పాల్సిన సమాధానం మొత్తం చెప్పారు. ఒక్క విషయాన్ని మీ దృష్టికి తీసుకురాదలుచుకుంటున్నాను అధ్యక్షా. రామ్మోహన్ రెడ్డిగారు వికారాబాద్ జిల్లా ఏర్పాటుతో నష్టం జరిగినట్లు మాట్లాడారు. మీరు ఆ ప్రాంతానికి చెందినవారు. ప్రతి వ్యక్తి గుండె వికారాబాద్ జిల్లా ఏర్పాటు కావాలని 30 సంవత్సరాల నుండి పోరాటాలు చేయగా కేసీఆర్‌గారు చేశారు. ఇప్పుడు వికారాబాద్ జిల్లా వల్ల నష్టం జరిగిందని గౌరవ శాసన సభ్యులు మాట్లాడారు. వెనకాల తాండూరు ఎమ్మెల్యే గారు కూర్చున్నారు. ఈరోజు ఆ జిల్లా వచ్చింది. బషీరాబాద్, తాండూరు మారుమూల ప్రాంతాల నుండి హైదరాబాదుకు వచ్చి రంగారెడ్డి కలెక్టరేట్‌లో వినతి పత్రాలు ఇవ్వాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు వికారాబాదుకు వెళ్లి ఏ విధంగా పరిష్కరించుకుంటున్నారనేది మీ దృష్టికి తీసుకొస్తున్నాను. వికారాబాద్ జిల్లా ఏర్పాటు వలన జోన్ల విధానంలో ఇబ్బందులు ఏర్పడతాయని గ్రహించి ఆరోజు కేసీఆర్‌గారు వికారాబాద్‌ను హైదరాబాద్ జోన్‌లో కలపడం జరిగింది. మీరు దానికి ఒప్పుకున్నందుకు సంతోషం. వికారాబాద్ జిల్లా ఏర్పాటు వల్లనే జిల్లాకొక కోర్టు, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలు వచ్చాయి. ఈ జిల్లా ఉండడం వల్లనే బ్రిడ్జి కోసం వెంటనే దాదాపు రూ. 100 కోట్లను శాంక్షన్ చేయడం జరిగింది. కలెక్టరేట్ కూడా వచ్చింది. ఈరోజు రంగారెడ్డి జిల్లాలో కలపాలన్నట్టు మాట్లాడారు. మీ అభిప్రాయం కూడా అదేనా అని గౌరవ స్పీకర్ గారిని అడుగుతున్నాను. ఎందుకంటే వికారాబాద్ జిల్లాను కూడా రంగారెడ్డిలో......,

SRI D.SRIDHAR BABU:- Speaker is for all over the State. How can we question him?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- రామ్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ, మన ప్రాంతం మన ప్రాంతం అని మాట్లాడారు కాబట్టి, వారి అభిప్రాయం కూడా మీ అభిప్రాయమా అని అడుగుతున్నాను. గౌరవ రామ్మోహన్ రెడ్డి గారు వికారాబాద్ ప్రజలను కలిపి మాట్లాడారు కాబట్టి, దయచేసి దానికి మా ఇన్‌ఛార్జ్ మంత్రిగారు చెప్పాలి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మా గౌరవ శాసన సభ్యులు ఏం చెప్పారంటే రంగారెడ్డి జిల్లాకు సంబంధించి బ్రాడ్‌గా తీసుకుంటే రాష్ట్రానికి సంబంధించిన జిల్లాల ఏర్పాటు కూడా శాస్త్రీయబద్ధంగా జరగలేదనే ప్రధానంగా చెప్పడం జరిగింది. రెండవది - స్పీకర్‌గారికి వచ్చినప్పుడు స్పీకర్ గారు మొత్తం గౌరవ శాసన సభ్యులకు సంబంధించి వారి అభిప్రాయాన్ని చెప్పడం జరిగింది. I request the Hon'ble Member, (Smt.P.Sabitha Indra Reddy) who is also a Senior Member and who was also a Minister for a long time, don't include the Chair and don't try to pull Speaker garu. స్పీకర్‌గారిని మన డిస్కషన్‌లోకి పుల్ చేయవద్దని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- పాయల్ శంకర్ గారు ఒక్క నిమిషం ఆగండి. రామ్మోహన్ గారు మీరు మాట్లాడండి.

డా. టి. రామ్మోహన్ రెడ్డి:- ఒక శాస్త్రీయ పద్ధతిలో ఒక జుడీషియల్ కమిషన్‌ను వేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. 14 వేల మంది జనాభాకు ఒక మండలం ఉంది. దానికి ఒక MRO, MDO, ఒక పోలీస్ స్టేషన్ ఉండాలి అధ్యక్షా. జుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసి తారతమ్యాలు లేకుండా ఒక 40, 50 వేల మందికి ఒక మండలం ఉండేలా చేసి ఒక ఏడు నియోజకవర్గాలను లేదా ఒక పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేయాలని నా కోరిక. దానికి జుడీషియల్ కమిషన్‌ను వేసి అందరి ప్రతిపక్ష సభ్యులతో చర్చించి, అభిప్రాయాలను తీసుకొని, శాసనసభలో చర్చ పెట్టి అందరికీ అమోదయోగ్యం అయ్యేలా చేయాలని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- పాయల్ శంకర్ గారు..

1.30 మ.

(ఈ సందర్భంగా పాయల్ శంకర్ గారికి మాట్లాడేందుకు మైక్ ఇవ్వగా, శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి గారు ఒక్కసారి మైకు ఇవ్వాలని కోరడం జరిగింది.)

కుదరదు. ప్లీజ్, సబ్జెక్ట్ డీవియేషన్ అవుతుంది.

శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి:- ప్లీజ్ అధ్యక్షా. ఒక్కసారి అవకాశమివ్వండి. ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతూ, రుణమాఫీపై చాలా అవాస్తవాలు మాట్లాడటం జరిగింది. ఒక్క నిమిషం అధ్యక్షా. నా నియోజకవర్గానికి సంబంధించి నేను అడుగుతాను. ఎందుకంటే, వారు మాట్లాడుతూ ఏమన్నారంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు మమ్మల్ని అందరినీ పిలిచి చెప్పడం జరిగింది. రుణమాఫీ కాని వాళ్ల దగ్గర అప్లికేషన్స్ తీసుకోండి అని చెప్పారు. ఒక పాలసీ డెసిషన్ తీసుకున్న తరువాత ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాల్సిన అవసరం ఉంది. ఎమ్మెల్యేలకు అప్లికేషన్ ఇవ్వాల్సిన అవసరం లేదు. నేను తమ ద్వారా అడుగుతున్నాను. ఎందుకంటే, క్రాప్‌లోన్ ప్రభుత్వం మాఫీ చేస్తామని అన్న తరువాత ఈ రోజు రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వెళ్ళి, వాళ్ళ పొలాన్ని అమ్ముకుందామంటే కూడా అమ్ముకునే పరిస్థితి లేదు. అమ్మవలసినదంతా క్రాప్ లోన్ ఉంది కాబట్టి, మీకు మేము రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వమని చెప్తున్నారు. కాబట్టి ఈ అంశాన్ని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. లక్ష రూపాయలలోపు ఉన్న వారందరికీ రుణమాఫీ చేస్తామన్నారు. కానీ, మాఫీ కాలేదు. ఇప్పుడు హరీష్ రావు గారు కోట్ చేయడం జరిగింది. ఒక సొసైటీలో 240 మంది లక్ష రూపాయలలోపు రుణం తీసుకున్న రైతులుంటే, కేవలం 140 మందికి మాత్రమే మాఫీ అయ్యింది. ఇంకొక సొసైటీలో దాదాపు 600 చిల్లర ఉంటే, కేవలం 400 మందికి మాత్రమే మాఫీ అయ్యింది. ఎందుకు రుణమాఫీ కాలేదని అధికారులు చెప్పలేకపోతున్నారు. ఈ అంశం తమ ద్వారా వారి దృష్టికి తీసుకొస్తున్నాను. అదేవిధంగా కొన్ని కారణాల వల్ల అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. పరంపోగులు, ధరణి అప్లికేషన్ల వంటివి పెండింగ్‌లో ఉండటం వల్ల వారికి కూడా రుణమాఫీ కాలేదు. అవాస్తవమైన మాటలు మీరు సభలో చెప్పి తప్పుదోవ పట్టించకూడదు. రైతుల రుణమాఫీ కోసం పాలభిషేకం చేశారని చెప్తున్నారు. పాలభిషేకాలు ఎక్కడ జరిగినాయి? కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకాలు జరిగిన తరువాత రైతు సంబరాల్లో ఒక్క రైతు కూడా లేదన్న విషయాన్ని నేను స్పష్టంగా చెబుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబు:- అధ్యక్షా, ఈ రోజు గౌరవ శాసన సభ్యురాలు రైతు రుణమాఫీపై మాట్లాడారు. మేము రైతు రుణమాఫీ మొదలు పెట్టి ఒక వారం రోజులు కూడా కాలేదు. ఆ వారం రోజులకు సంబంధించి ఎక్కడైనా నేను ఏం చెబుతున్నామంటే, అర్హత కలిగిన రైతు సోదరుడికి, మీరు చెప్పిన ప్రతి అంశాన్ని నోట్ చేసుకొని వారికి న్యాయం చేసే ఒక కార్యాచరణ తీసుకుంటాము. అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌కి కూడా ఈ రోజు మా వ్యవసాయ శాఖా మంత్రి గారు తుమ్మల నాగేశ్వర రావు గారు స్పష్టంగా ఆదేశాలివ్వడం జరిగింది. we will take it in a positive way అందుకోసమే we just started. ఈ వ్యవసాయ రుణాలకు సంబంధించి మీరు చెప్పిన అంశాలు, ఇంతకు ముందు పెద్దలు హరీష్ రావు గారు చెప్పిన అంశాలను కూడా తప్పకుండా పాజిటివ్ వేలో తీసుకుంటాము. మా అల్టిమేట్ ఆబ్జెక్టివ్ ఏమిటంటే, అర్హత గల ప్రతి రైతు సోదరుడికి రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలి. ప్రక్రియ మొదలైంది, మీరిచ్చే మంచి సూచనలను కూడా తీసుకుంటాము. ఇందాక మా శాసన సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ అని చెప్పింది. అసలు రైతులందరూ కాంగ్రెస్ పార్టీలో ఉంటే, రైతులందరూ పాలాభిషేకం చేస్తారు కదా. మా రైతులందరూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఈ రోజు ప్రతి రైతు ముందుకొచ్చి కాంగ్రెస్ పార్టీ అనకుంటే టిఆర్ఎస్ అంటారా?

(ఈ సందర్భంగా పాయల్ శంకర్ గారికి మాట్లాడేందుకు మైక్ ఇవ్వగా, శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి గారు మళ్లీ ఒక్కసారి మైకు ఇవ్వాలని కోరగా పెద్దలు హరీష్‌రావు గారు కూడా ఆమెకు మరొకసారి అవకాశమివ్వాలని కోరడం జరిగింది.)

శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. ఇంకొక విషయం ఏమిటంటే శ్రీధర్ బాబు గారు చెప్పినట్లుగా అప్లికేషన్లు తీసుకోమంటే నేను కోట్ చేసి చెప్పడం జరిగింది. ఒక సొసైటీలో 240 మెంబర్స్ ఉంటే 140 మెంబర్స్‌కే అయ్యింది. అంటే, ఇంకా 100 వంది అప్లికేషన్స్ పెట్టుకోవాలంటే ఏ విధంగా సాధ్యమవుతుంది? రైతులకు మేము ఎక్కడికి వెళ్ళి అప్లికేషన్లు పెట్టుకోవాలనేది తెలియదు కాబట్టి, మీరొక పాలసీ డెసిషన్ తీసుకొండి. ఆఫీసెస్ నుండి మీరు తెప్పించుకోండి. ఎవరికైతే రుణమాఫీ కాలేదో వాళ్ళతో తెప్పించుకొని చేసుకోండి. ఇందాక పెద్దలు హరీష్‌రావు గారు మాట్లాడినట్లుగా, 2023 డిసెంబర్ 9 తేదీ వరకే వీళ్లు ఇంట్రస్ట్ ఇస్తున్నారు. ఇంట్రస్ట్‌తో సహా మాఫీ చేస్తామని అన్నారు. కానీ, తరువాత డిసెంబర్ నుంచి ఈ జూలై రుణ మాఫీ అయ్యే వరకు కూడా ఇంట్రస్ట్ కడితేనే రుణమాఫీ చేస్తామన్నారు. అది బ్యాంకర్స్ స్పష్టంగా చెబుతున్నారు కాబట్టి, ప్రభుత్వం నుండి ఒక డైరెక్షన్ ఇవ్వాల్సింది తమ ద్వారా కోరుతున్నాను. అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- రిప్లైలో డెప్యూటీ సిఎం గారు ప్రతి అంశాన్ని తప్పకుండా మీకు చెప్తారు.

శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్):- అధ్యక్షా, మొదటిసారిగా శాసన సభకు ఎన్నికైన నాకు 2024-25 పూర్తి స్థాయి బడ్జెట్‌పై చర్చకు అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. నన్ను శాసన సభకు పంపించినటువంటి నా ఆదిలాబాద్ ప్రజలకు తమ ద్వారా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దశాబ్ద కాలంపాటు ఒక పార్టీ ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన తరువాత ఆ రాజకీయ పార్టీ చేసిన కొన్ని తప్పుల కారణంగా ఈ రోజు రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. గత ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, ఆశలను వమ్ము చేసినందుకే ఆ పార్టీని ఓడగొట్టారు. తెలంగాణ ప్రజలు ఇక్కడున్న వారిని అక్కడ కూర్చోబెట్టారు. అక్కడున్న వారిని ఇక్కడ కూర్చోబెట్టారు. సభా నాయకులైన ముఖ్యమంత్రి గారు ఎన్నికల సమయంలో వారిచ్చిన వాగ్దానాలు ముఖ్యమంత్రి అయిన తరువాత సభా నాయకులకు ఉన్నటువంటి ముఖ్యమంత్రి గారి ఆత్మత ఆలోచన విధానం చూస్తే ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేరుస్తారని, నెరవేర్చాలని నా తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గతంలో పరిపాలించిన గత ప్రభుత్వ బీఆర్ఎస్ అహంకార నియంతృత్వ పాలనతో విసుగుచెందిన ప్రజలు

మీరిచ్చిన వాగ్దానాలను నమ్మి ఈ రాష్ట్రంలో మీకు అధికారం ఇచ్చారు. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే, పైన పటారం లోన లొటారం అన్నట్లు ఉన్నది. మొత్తం అంకెల గారడి తప్పితే, ఎక్కడా కూడా వాస్తవాలను చెప్పేటువంటి ప్రయత్నం చేయలేదు. గ్యారంటీల పేరుతో గద్దెనెక్కిన ప్రభుత్వం బడ్జెట్‌లో మాత్రం రాష్ట్రప్రజలకు ఎక్కడా కూడా గ్యారంటీ ఇచ్చేటువంటి పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రూ.2,91,159 కోట్లు అంకెలు విన్న తరువాత వినడానికి చాలా వినసొంపుగా ఉన్నది. రాష్ట్రంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామనే విధంగా ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి గారు చెప్పే ప్రయత్నం చేశారు. నిజంగా ఈ రాష్ట్రం ఇంత ఆర్థిక పరిపుష్టితో ఉంటే గవర్నమెంట్ ఎంప్లాయిస్, రిటైర్డ్ ఎంప్లాయిస్ తమ జీవితాంతం కష్టపడి వివిధ రూపాల్లో ప్రభుత్వ ఖజానాలో దాచుకున్న డబ్బు కోసం రెండు సంవత్సరాలుగా ట్రెజరీల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండేది కాదు. నయా పైసా కూడా వారి ఖాతాల్లో చేరడం లేదు. ఒక్కసారి గ్రామీణ పరిస్థితి చూస్తే ఈ రోజు గ్రామ పంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి.

1.40 మ. గ్రామ పంచాయితీలలో బ్లీచింగ్ పౌడర్‌కు కూడా డబ్బులు లేవు. మున్సిపాలిటీల్లో బుగ్గలు పెట్టడానికి పైసలు లేవు. గ్రామ పంచాయితీ ట్రాక్టర్లకు డీజిల్ లేదు. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవు. కానీ ఆర్థిక మంత్రి గారు అవేవి ఈ రాష్ట్రానికి సంబంధం లేనట్లు ఈ అంశాలన్నీ జోడించకుండా కేవలం అందమైన పెద్దపెద్ద పదాలతో, అంకెలతో బడ్జెట్ తయారు చేసినట్లు అనిపిస్తుంది. అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడానికి కంటే ఒక రోజు ముందు కేంద్ర బడ్జెట్ మీద శాసన సభలో చర్చ జరిగింది. దానిని ఒకసారి చర్చ అని, మరొకసారి తీర్మానం అని, ఇంకొక సారి నిరసన అని ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని, నరేంద్ర మోదీ గారిని, భారతీయ జనతా పార్టీని ఈ రాష్ట్రం నుంచి కేంద్రంలో ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులను అనరాని మాటలన్న తీరు చూస్తే కొంత బాధ కలిగింది. అధ్యక్షా, కొందరు సభ్యులు మాట్లాడుతూ అసలు రాష్ట్రాలు లేకుంటే కేంద్రమెక్కడిదని, రాష్ట్రాలే కేంద్రానికి ఆదాయాలు సమకూరుస్తున్నాయి కదా, మేము అడిగింది ఇవ్వకుంటే మీ సంగతి చూస్తామనే విధంగా మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ మంత్రులు ఈ రాష్ట్రంలో ఎట్లా తిరుగుతారని ఒకరంటే, ఇంకొకరు రకరకాల మాటలు మాట్లాడి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం పేరు ఉచ్చరించలేదని, అందువల్ల తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని రాష్ట్ర ప్రజలకు అపోహ కలిగించే విధంగా ప్రభుత్వంలోని పెద్దలు కొందరు మాట్లాడే ప్రయత్నం చేశారు. మరి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏఏ జిల్లాల పేర్లు ఉచ్చరించారో గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పాలి. మొన్న ప్రభుత్వ పెద్దలు ఈ సభలో మాట్లాడినట్లు గానీ ఆయా జిల్లాల ప్రజలు బడ్జెట్‌లో మా జిల్లాల పేర్లు తీసుకోలేదని, మా జిల్లాకు నిధులు కేటాయించలేదని, మా జిల్లాను అశ్రద్ధకు గురి చేశారని జిల్లాలో ప్రజలు ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేస్తే జిల్లాలు లేనిది రాష్ట్రం లేదని, రాష్ట్రానికి ఆదాయం జిల్లాల నుంచే వస్తున్నదని మీరు మాట్లాడినట్లుగానే జిల్లాలో ఉన్న ప్రజలు మాట్లాడలేరా అని ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఒకసారి గమనించాలి. అందుకే ప్రభుత్వం అధికారికంగా మాట్లాడే మాటల్లో కొంత జాగ్రత్తగా, హుందాతనంగా మాట్లాడితే బాగుంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ దేశ ప్రజలంతా ఎన్నుకున్న ప్రభుత్వం ఢిల్లీలో ఉన్నది. రాష్ట్రప్రజలంతా కలిసి ఎన్నుకున్న ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్నది. ప్రభుత్వం ఏర్పడక ముందు మాత్రమే వారు ఒక రాజకీయ పార్టీ ప్రతినిధులు. ఢిల్లీలో ఉన్నా, హైదరాబాద్‌లో ఉన్నా అది ప్రభుత్వంగా మారిన తరువాత ప్రజలందరి ప్రభుత్వమే కానీ పార్టీలకు సంబంధించిన ప్రభుత్వం కాదు. కానీ, ఈరోజు ఉన్న పరిస్థితి చూస్తే ఏ రకంగా కేంద్ర ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం చేశారో మొన్న తీర్మానంలో చూశాము. అధ్యక్షా, నేనెక్కడా కూడా....

శ్రీ ఆది శ్రీనివాస్:- అధ్యక్షా, ఇక్కడ రాష్ట్ర బడ్జెట్ పైన చర్చ జరుగుతున్నది. రాష్ట్రబడ్జెట్‌లోని అంశాల పైన వారు మాట్లాడితే బాగుంటుందనేది నా సూచన. ఆ రోజు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన తీసుకురాలేదనే అంశం, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఆ రాష్ట్రాన్ని

ఉటంకిస్తూ నిధులిచ్చారు, ఈ రాష్ట్రాన్ని అదే పునర్విభజన చట్టంలో బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ కానీ, ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ వంటి రావాల్సిన వాటి గురించి ఆ రోజు చర్చ జరిపినప్పుడు భారతీయ జనతా పార్టీ చర్చలో పాల్గొన్నది. వాళ్ళ యొక్క అభిప్రాయాలు చెప్పారు. వాళ్ళు వాకౌట్ చేసుకుంటూ వెళ్ళిపోయారు. ఆ రోజు ప్రధాన మంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ గారు తల్లిని చంపి బిడ్డను వేరు చేశారనే పదాన్ని వాడినటువంటి పరిస్థితి. తెలంగాణ గురించి భారతీయ జనతా పార్టీకి మాట్లాడే హక్కు లేదు. పార్లమెంట్ తలుపులు మూసి తెలంగాణ ఇచ్చారన్నప్పుడు..., ఆ అంశాలను వారు మాట్లాడితే మేము కూడా మాట్లాడవలసి వస్తుంది. ఈ రోజు రాష్ట్ర బడ్జెట్ పై చర్చ జరుగుతున్నది కాబట్టి ఆనాడు మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయం పైన, ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టంలో మనకు ఇవ్వలేదనే దాని మీద చర్చను ప్రారంభింప చేసి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకొని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచే కార్యక్రమం చేశారు. వారు ఇక్కడ జిల్లాల వారి ఉన్నదని అంటున్నారు. అ అంశం వేరు. నేను గౌరవ సభ్యులను ఒక విషయం కోరుతున్నాను. ఆ రోజు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పైన మీరు చర్చించారు, మీ యొక్క సలహాలు, సూచనలు ఇచ్చారు, మీరు నిరసన వ్యక్తం చేసి వాకౌట్ చేశారు. మీరు వాకౌట్ చేసిన తరువాత గౌరవ సభ్యులు కొంత సేపు సభలో ఉన్నట్లు గుర్తు. రాష్ట్ర బడ్జెట్ పైన మీ యొక్క సలహాలు, సూచనలు ఇస్తే ప్రభుత్వం తీసుకుంటుంది. దానికి అనుగుణంగా మేము ముందుకు పోవడానికి సిద్ధంగా ఉంటాం. బడ్జెట్‌లో పెట్టిన అంకెలు చూసిన తరువాత వారొక మాటన్నారు. ఈ రోజు ఈ బడ్జెట్ ప్రజల్లోకి వెళ్ళిపోయింది. వాస్తవానికి దగ్గరగా బడ్జెట్ పెట్టి అన్ని రంగాలకు ఈ బడ్జెట్‌లో పేద, బడుగు, బలహీన ప్రజల అభ్యున్నతి కోసం రైతును రాజు చేయడం కోసం పెట్టిన బడ్జెట్ ఒక వైపు ఉంటే...,

శ్రీ పాయల్ శంకర్ (మైక్ లేకుండా):- రన్నింగ్ కామెంటరీ ఇస్తున్నారు.

శ్రీ ఆది శ్రీనివాస్:- రన్నింగ్ కామెంటరీ వేరు. మేము కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా మాట్లాడాము. ఆనాడు వారు మాట్లాడారు, వాకౌట్ చేశారు. ఈ రోజు అది సందర్భం కాదు కదా అని నేను చెప్పదలచుకున్నాను.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నేను ఎక్కడా కూడా తీవ్ర పదజాలంతో గానీ, ఒకరిని కించ పరిచే విధంగా గానీ ఈ సభలో మాట్లాడే ప్రయత్నం చేయను. కొత్తగా వచ్చినటువంటి సభ్యునికి కొంత మధ్యలో అవాంతరం కల్పించకుండా అవకాశమిస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు చెప్పదలచుకున్నాను. అధ్యక్షా, ఒక ఫెడరల్ స్ఫూర్తితో ఇచ్చిపుచ్చుకునే మర్యాదలతో న్యాయంగా రావాల్సిన హక్కులను సాధించుకోవచ్చు. అధ్యక్షా, పదే పదే కేంద్రం ఏమిచ్చింది, కేంద్రం ఏమిచ్చింది అని ఎగతాళి చేస్తున్నారు. ఎంత అన్యాయం అధ్యక్షా. ప్రభుత్వ ఖర్చుతో గాడిదగుడ్డు హోర్డింగులు పెట్టిస్తారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని మీరు హైదరాబాద్ నగరంలో మీరు ఏవిధంగానైతే ఒక నిరసన కార్యక్రమం చేపట్టి కేంద్ర ప్రభుత్వాన్ని అవమానపరిచే విధంగా జరిగిందో, అదే విధంగా రేపు రాష్ట్ర బడ్జెట్‌లో పలు జిల్లాలకు కేటాయింపులు లేవని ఆ జిల్లాల్లో ఆ రకంగా చేస్తే ఈ ప్రభుత్వానికి ఏమైనా మర్యాద ఉంటుందా అధ్యక్షా? అధ్యక్షా, ఈ ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వంతో గత ప్రభుత్వం తీరే ఘర్షణ వాతావరణం ఏర్పాటు చేసుకొని రాష్ట్రానికి అన్యాయం చేసే విధంగా ప్రయత్నం చేస్తుందని మేము అనుకోలేదు.

ముఖ్యమంత్రి గారి ప్రమాణ స్వీకారం తరువాత చాలా గొప్ప మాట మాట్లాడారు. ఆ మాటలు విన్న నేను సంతోషపడ్డాను. మాకు రాజకీయ భేషజాలు లేవనీ, కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటామని, రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం తీసుకుంటూ ముందుకు వెళ్తామని చెప్పారు. ఆ మాటలు విన్న తరువాత చాలా సంతోషమనిపించింది. అధ్యక్ష, గౌరవ ముఖ్యమంత్రి గారికి గత ప్రభుత్వం వ్యవహారం వల్ల రాష్ట్రానికి ఏ రకమైన నష్టం జరిగిందో కొంత క్లారిటీ ఉన్నది. రాష్ట్రానికి సంబంధించిన ముప్పై, నలభై సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న వాటికి

కేంద్రం ఏరకంగా ఈ రాష్ట్రానికి సహకారమందిస్తున్నదో ఒకటి రెండు ఉదాహరణలు చెప్పే ప్రయత్నం మాత్రమే చేస్తాను. ఈ నలభై, యాభై సంవత్సరాల నుంచి రక్షణ శాఖకు సంబంధించిన భూముల విషయం పెండింగ్‌లో ఉన్నది. గత ప్రభుత్వాలు అనేక రకాలుగా ప్రయత్నాలు చేశారు, కానీ ఎక్కడ కూడా ఆ విషయాన్నీ సాధించుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్ళి ప్రధాన మంత్రి గారిని కలిశాక కేవలం చెప్పిన మూడు రోజుల్లోనే రక్షణ శాఖకు సంబంధించిన భూములు తెలంగాణ రాష్ట్రానికి అప్పగించారంటే కేంద్రం ఏ రకంగా సహకరించడానికి ముందుకు వచ్చిందో మీరు అర్థం చేసుకోవాలి.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రమాణ స్వీకారం తరువాత, ఈ రాష్ట్రంలో గౌరవ ప్రధాన మంత్రి గారి మొట్టమొదటి అధికారిక కార్యక్రమం నా ఆదిలాబాద్ జిల్లాలో, నా ఆదిలాబాద్ నియోజకవర్గంలో జరిగింది. ఆ రోజు వేదిక మీద నేను, గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ కేంద్రమంత్రి కిషన్ రెడ్డిగారు ఉన్నారు. ప్రధానమంత్రి గారు గొప్పగా మాట్లాడిన మాటలు నేను పక్కకు ఉండి విన్నాను. ఓపెన్ మనస్సుతో ఆయన మాట్లాడిన మాటలు, ముఖ్యమంత్రి గారు కూడా అన్నప్పుడు

سی ایم صاحب! ہم تمھارے ساتھ ہیں، تلنگانہ کے لئے جو چاہئے، وہ ہم کرنے کے لئے تیار ہیں۔

అని అన్నారు. ఆ మాటలు విన్న తరువాత ముఖ్యమంత్రి గారు తన స్పీచ్‌లో అన్నారు. పెద్దన్న పాత్ర వహించి మాకు అన్ని రకాలుగా సహకరించి మా రాష్ట్ర అభివృద్ధికి నిధులివ్వాలని ముఖ్యమంత్రి గారు కోరారు. ఇంత మంచి వాతావరణం ఉన్న సందర్భంలో మొన్న సభలో చేసిన ఆ తీర్మానం వల్ల కొంత బాధ అనిపించింది. నేను స్వయంగా నా ఆదిలాబాద్‌కు సంబంధించిన అతి ముఖ్యమైన సమస్యల మీద, అది ఆదిలాబాద్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ కావచ్చు, కొరాట–చనాక ప్రాజెక్ట్‌కు సంబంధించిన నిధులు కావచ్చు, భూసేకరణకు సంబంధించిన నిధులు, కుట్టి ప్రాజెక్టు మంజూరు కొరకు, సాత్నాల ప్రాజెక్టు నిధులు కొరకు, కడెం ఆధునీకీకరణ కొరకు, ముప్పై సంవత్సరాలుగా మూత పడిన ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ కొరకు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు కొరకు నేను మంత్రులను మరియు ముఖ్యమంత్రి గారిని కూడా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారి గొప్పతనం సభా ముఖంగా నేను చెప్పదలచుకున్నాను. నేను ఎన్నిసార్లు ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్ళినా సానుకూలంగా మర్యాదగా నేను చెప్పిన ప్రతి మాటను వినే ప్రయత్నం చేశారు. ఈ పదం నేను ఎందుకు ఉపయోగిస్తున్నానంటే మంచి జరిగినప్పుడు మంచే మాట్లాడాలి. గత ప్రభుత్వంలో గత ముఖ్యమంత్రి గారిని కలవాలంటే మంత్రులకు కూడా అవకాశం లేదని మాట్లాడుతుండేవారు. ఎమ్మెల్యేలకు కూడా అవకాశం లేదని మాట్లాడుతుండేవారు. కేవలం మేము ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదు, ప్రభుత్వం తరపున ఏమైనా మంచి చేస్తే, ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు కొన్ని మంచి గుణాలుంటే దాని మంచిని మంచిగానే చెప్పే ప్రయత్నం చేస్తాము.

1.50 మ. నేను ముఖ్యమంత్రి గారికి, మంత్రులకు అర్జీలు ఇచ్చాను. అంత మాత్రాన ఈ తెలంగాణ బడ్జెట్‌లో నేను ఇచ్చిన అర్జీలన్నింటికి ఏమైనా నిధులు బడ్జెట్‌లో కేటాయించారా? కేటాయించలేదు కాబట్టి నేను నా ఇష్టం ఉన్నట్లు ముఖ్యమంత్రి గారు బాగా లేరని, ముఖ్యమంత్రిగారు మొత్తం అన్యాయం చేశారని, ముఖ్యమంత్రి గారు ఇట్లున్నారనే విధంగా ఆ రకమైన భాషను ఉపయోగిస్తే నా జిల్లా ప్రజలకు, నా నియోజకవర్గ ప్రజలకు ఏమైనా న్యాయం జరుగుతుందా అని ఒకసారి ఆలోచించాలి.

గడిచిన పదేండ్లలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి దాదాపు పది లక్షల కోట్ల రూపాయలు ఇచ్చింది. ఈ సంగతి ప్రస్తుత ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి కూడా తెలుసు. కానీ భారతీయ జనతాపార్టీ మీద నిందలు వేస్తే ఏమైనా లాభం జరుగుతుందేమోనని గత ప్రభుత్వం ఆలోచించింది. గత ప్రభుత్వానికి ఏం లాభం జరిగింది? భారతీయ జనతా పార్టీని నిందించడం, నరేంద్రమోడీ గారిని నిందించడం వల్ల గతంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి లాభం ఏం జరిగిందంటే, లాభం ఏం జరగలేదు కాన ఏమి జరిగిందో వాళ్లకు తెలుసు.

ప్రజలు ఏ రకంగా వాళ్లను శిక్షించారో తెలుసు. ఆ బాటలోనే మీరెందుకు ప్రయాణం చేస్తారని సగౌరవంగా మీ ద్వారా ప్రభుత్వానికి చెప్పదల్చుకున్నాను.

గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లు చూస్తే.. నేను గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను కొంత చదివే ప్రయత్నం చేశాను. పెద్ద తేడాలు ఏమీ లేవు. వాళ్ల బడ్జెట్‌కి, వీళ్ల బడ్జెట్‌కి తేడాలేమీ లేవు. వాళ్లు చేసింది ఏమంటే, గత ప్రభుత్వంలో ఈ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన..... ఎక్సైజ్ మీద ఉన్న ఆదాయాన్ని సుమారు రూ.7 వేల కోట్ల పైచిలుకు పెంచుకునే ప్రయత్నం చేశారు. మరోపక్క ఆర్థిక మంత్రిగారు ఒక విషయం చెప్పారు. అంతకు ముందు కూడా కాంగ్రెస్ పెద్దలు మాట్లాడుతుండేవారు. ఈ రాష్ట్రంలో ఉన్న భూములన్నీ అమ్మేశారు. భవిష్యత్తునంతా అంధకారం చేస్తున్నామని అన్నారు. భూములమ్మి వాళ్లు ఆరు వేల కోట్ల రూపాయలు జమ చేస్తే వీళ్లేమో పది వేల కోట్ల రూపాయలు జమచేస్తామంటున్నారు. అవి ఏ విధంగా అమ్ముతారో తెలియదు. జిల్లాలవి అమ్ముతారో, రాష్ట్రాన్ని అమ్ముతారో ఎవరికి అమ్ముతారనే విషయంపై క్లారిటీ లేదు. పద్నాలుగు వేల కోట్ల రూపాయలు అదనంగా సేకరిస్తామని మళ్లీ మరొక పద్దు పెట్టారు. ఎక్కడి నుంచి సేకరిస్తారని అడుగుతున్నాను. . ఈ శాసనసభలో ప్రవేశపెట్టే ప్రతి పద్దు మీద ఒక క్లారిటీ ఉండాలి. అది రూ.500కోట్లు, రూ. 200 కోట్లు కాదు, సుమారు 14, 15వేల కోట్ల రూపాయలను ఏ రకంగా సేకరిస్తారనేది శాసనసభ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంటుంది.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ఇచ్చింది. ఇతర హామీల విషయంలో బడ్జెట్‌లో ఏ రకంగా కేటాయింపులు ఉన్నాయో బడ్జెట్ పుస్తకం చదివిన సభ్యులందరికి కూడా అర్థమయింది. రైతులందరికి పంట రుణాల మాఫీ అన్నారు. ఈ వార్తవిన్న ప్రతి మనిషిఏ రాజకీయ పార్టీ రైతు అయినా సరే సంతోషపడ్డాడు. ఎన్నికల్లో వాగ్దానం చేశారు. అందుకు 31వేల కోట్ల రూపాయల నిధులు కావాలన్నారు. మీకు ఈ లెక్కఎలా వచ్చిందో మాకు తెలియడం లేదు. మాకున్న సమాచారం మేరకు తెలంగాణ రాష్ట్రంలో 64లక్షల 90వేల మంది రైతులు 79వేల కోట్ల రూపాయల షార్ట్‌టర్మ్ క్రాప్ లోన్స్ తీసుకున్నారు. అసలు మీరు అర్హులను ఏ ప్రాతిపదికన నిర్ణయించారో 31వేల కోట్ల రూపాయలు అనేది ఎందుకు వచ్చిందో ఎక్కడా చెప్పే ప్రయత్నం చేయలేదు. మీరిచ్చిన 11లక్షల మంది రైతులకు ఆరు వేల కోట్ల రూపాయలు ఏ ప్రాతిపదికన మాఫీ చేశారో దాంట్లో కూడా గందరగోళం ఉన్నది. మిగతా రుణాలు ఎప్పుడు మాఫీ చేస్తారో చెప్పరు. దానికి కూడా నిర్దిష్టమైన సమయం పెట్టాల్సిన అవసరం ఉన్నది.

పెద్దలు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఎన్నికల సమయంలో ఒక మాట అన్నారు. ఈ మాట రైతులందర్ని ఆకర్షించింది. ఆ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కూడా కొంత హడావుడి చేసింది. రుణ మాఫీ చేస్తాం, రుణమాఫీ చేస్తాం అని అంటే ఆ స్టేట్‌మెంట్ విన్న కాంగ్రెస్ పార్టీ కూడా కొంత గందరగోళానికి గురై ఒక మాట ఏమన్నారంటే, గౌరవ ఈనాటి ముఖ్యమంత్రిగారు ఆ రోజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఏమన్నారంటే ..కేసీఆర్‌గారు రుణమాఫీ చేసినా, రైతులారా మీరు వెంటనే బ్యాంకులకు వెళ్లండి, రెండు లక్షల రూపాయలు తీసుకోండి, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మాఫీ చేసే బాధ్యత మాది అని అన్నారు. రైతులు కూడా ఆశపడ్డారు. ఇప్పుడున్న ప్రభుత్వం కొంత రుణాన్ని మాఫీ చేస్తే వెంటనే లోన్ తెచ్చుకుంటే వచ్చే ప్రభుత్వం కూడా రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తుంది కదా అనే ఒక ఆశతో రైతులంతా అప్పులు తెచ్చుకున్నారు. అప్పుడు అప్పులు తెచ్చుకున్న రైతులు ఇప్పుడు ఏమంటున్నారంటే, మీరే చెప్పారు కదా, మేము రుణాలు తెచ్చుకున్నాము కదా, దాన్ని కూడా మాఫీ చేయండని అంటే అందుకు ప్రభుత్వం నుంచి సరైన క్లారిటీ లేదు. ఈ విషయంలో కూడా గందరగోళమైన పరిస్థితి ఉన్నది.

రైతు భరోసా.. తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికి పెట్టుబడి సహాయం క్రింద అధికారంలోకి వస్తే రైతు భరోసా పేరుతో ఎకరానికి 15వేల రూపాయలు చొప్పున ఇస్తామని చెప్పారు. ఆశపడిన రైతులు గంపగుత్తగా ఓట్లు వేశారు. ఆరు గ్యారెంటీలలో మీరు ప్రకటించారు. తెలంగాణలో సాగవుతున్న భూమి కోటి ముప్పైలక్షలని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి.

భూమికి పెట్టుబడి సహాయం వస్తుందని ఆశించాము. సుమారుగా మొత్తం 20వేల కోట్ల రూపాయలు రైతు భరోసా అమలుకు కావాలి. ప్రభుత్వం పెట్టిన పద్దులను చూసినా బడ్జెట్‌లో ఉన్న సహకారం చూసినా ఆ రైతు భరోసా అందరికి అమలయ్యే పరిస్థితి లేదు. ఇంకా గొప్పగా ఒక మాట చెప్పారు. ఎందుకంటే వాస్తవంగా బాధలల్లో ఉండే వారికే భరోసా ఇచ్చే ప్రయత్నం మీరు చేశారు. కౌలు రైతులకు కూడా 15వేల రూపాయలు ఇస్తామని చెప్పారు. బడ్జెట్‌లో మాత్రం కౌలు రైతుల గురించి ఊసే లేదు. గత ప్రభుత్వం గుట్టలకు ప్లాట్లకు రైతుబంధు ఇచ్చిందని చెప్పారు అది వాస్తవమే, గత ప్రభుత్వం చేసిన తప్పులు చాలా ఉన్నాయి. వాళ్లు తప్పులు చేశారనే కదా మీకు అధికారం ఇచ్చారు. మీరు కూడా ఇంకా వాళ్ల బాటలో, వాళ్లు చెప్పినట్లే అసత్యాలు చెప్పే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారు? కౌలు రైతుల గురించి కనీసం బడ్జెట్‌లో ఎందుకు మాట్లాడలేదో ఈ శాసనసభ నుంచి రాష్ట్ర ప్రజలకు సమాధానం వెళ్లాలి.

రైతు కూలీల పరిస్థితి .. తెలంగాణ రాష్ట్రంలో నాకున్న సమాచారం మేరకు 54లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. కోటి పదకొండు లక్షల మంది దీనిపై ఆధారపడుతున్నారు. ఇవన్నీ ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఇందులో ఎవ్వరు రైతు కూలీలో ఏరకంగా గుర్తిస్తారో అసలు బడ్జెట్‌లో రైతు కూలీల గురించి ఎందుకు ప్రస్తావన లేదు. ఇది రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పడం కాదా అని ఒక్కసారి ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఆలోచించాలి.

ఈ రాష్ట్రంలో ప్రధానమైన హామీ ఆరు గ్యారెంటీలలో వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పారు. రైతుకు ఏ మాట చెప్పినా భరోసాతో నమ్ముతాడు. అతి త్వరగా ఈ రాష్ట్రంలో నమ్మేది రైతే. ఏ పార్టీ వచ్చి ఏ మాట ఇచ్చినా నా బాధ దూరమవుతుందేమో, నా కష్టం దూరమవుతుందేమోనని ఒక ఆశతో రైతు నమ్ముతాడు. ఆరోజు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏమంటే, ఈ రాష్ట్రంలో ఉన్న వడ్లకు మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు క్వింటాలుకు బోనస్ ఇస్తామని అన్నారు. వడ్లకే కాదు ఏ పంటలు పండించినా సహకారం ఇస్తామని చెప్పారు, అది ఇవ్వాల్సిందే, ఆరోజు మాట్లాడిన మాట కూడా చాలా మంచి మాట. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన మాట తప్పకూడదు. ఆ హామీ తప్పుడు హామీ కాదు. దాన్ని అమలు చేస్తేనే బాగుంటుంది. ఈ మాటలు విన్న తర్వాత రైతులంతా ఏమనుకున్నారంటే దేవుడే భూమి మీదకు దిగివచ్చాడేమో మా బాధలన్నీ తొలగిపోతాయని గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర రైతులంతా మద్ధతు ఇచ్చారు. కానీ ఇప్పుడేమంటున్నారంటే మేము కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెబుతున్నారు. ఆరోజు ఓట్ల కొరకు సన్న వడ్లు పండించేవాళ్లే మాకు ఓట్లు వేయాలి. దొడ్డు వడ్లు పండించే వాళ్లు మాత్రం ఓట్లు వేయవద్దనే ఒక మాట అంటే సరిపోతుండేది కదా. ఆరోజు రాష్ట్రంలో పండే వడ్లన్నింటికి మేము 500 రూపాయల బోనస్ ఇస్తామని అన్నారు. మేము అర్థం చేసుకోగలుగుతాము. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోవచ్చు. మీకు ఇవ్వాలనే ఆలోచన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి మీకు మద్దతు ఇవ్వకపోవచ్చు. దానికి ఇంకా ఏదైనా ఆలోచన, మార్గం ఉంటే ఈ సభ ద్వారా ఆలోచిస్తే.....

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అన్నా, నేను ఎవ్వరినీ ఏమీ అనడం లేదు. మీరు మాట్లాడిన మంచి మాటలనే చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు గొప్పగా చేస్తే గొప్పగా చెబుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ :- అధ్యక్షా, ఇప్పటివరకు శంకరన్నగారు చాలా విషయాలు చెప్పారు. పది సంవత్సరాల కాలంలో ఎన్నో వస్తువులకు ధరలు పెరిగాయి. గత పది సంవత్సరాల క్రితం ఇచ్చిన రెండు వందల రూపాయల పెన్షనే వృద్ధులకు మరియు ఇతరులకు ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం రిలీజ్ చేస్తున్నది. ఎక్కడా కూడా పెంచలేదు. అదే విధంగా 2019 మేనిఫెస్టోలో 60 సంవత్సరాలు నిండిన రైతులందరికి కూడా పెన్షన్లు ఇస్తామని చెప్పారు. ఆ ఎన్నికలల్లో గెలిచారు. మళ్లీ అక్షింతలు ఇస్తే చాలనుకున్నారో ఏమో అక్షింతలు పంచారు, అది ఏమైందేమో ఎనిమిది సీట్లు ఇచ్చారు. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మీరు ఏమి ఇవ్వలేదని ప్రశ్నిస్తూ మీరు తెలంగాణ బిడ్డగా ఇక్కడ గొంతు విప్పమంటే, మీరు ఎంత సేపు కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడం కరెక్టు కాదు.

2.00 మ. ముఖ్యంగా కేంద్రం నుండి మన రాష్ట్రానికి రావాల్సిన వాటా ఎప్పుడు వస్తుందో అని ఎదురు చూస్తున్నాం. తొందరగా రావాలని ఆశిస్తున్నాం. ఆ విషయం మాట్లాడకుండా మమ్మల్ని పదే, పదే నిందిస్తున్నారు. అదే కాకుండా గ్రామ పంచాయతీలకు డిసెంబర్ నుండి రూ.378కోట్లు విడుదల చేయడం జరిగింది. కాబట్టి, మీరు కేంద్రంలో ఉన్నారు. నల్ల చట్టాల లాంటి చట్టాలు తీసుకురాకుండా, రైతులను ముంచకుండా రైతులు పండించే పంటకు మద్దతు ధర చట్టాన్ని తీసుకురండి, విభజన చట్టంలో మనకు రావాల్సిన నిధులను తీసుకురావాలి. ఒక పక్షాన ఇచ్చారు, మన పక్షానికి కూడా ఇవ్వాలనే మనం తీర్మానం చేయడం జరుగుతోంది. కాబట్టి, బీజెపి సభ్యులు ఈ పక్షాన ఉండి మాట్లాడాలని మా సోదరుడిని కోరుతున్నాను.

శ్రీ పాయల్ శంకర్ :- అధ్యక్షా, ప్రభుత్వం ఏదైనా మంచి చేస్తే మంచి చేసిందనే మాట్లాడుతున్నాను. నేను ఎవరినీ కించపరచే విధంగా కూడా మాట్లాడను. కొత్తగా వచ్చిన సభ్యుడిని కాబట్టి, కొంత సహకరించాలని మరొక్కసారి మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఏమిచ్చిందీ? ఏమిచ్చిందీ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఎటు పోయిందని మా అక్క మాట్లాడింది. Rail Manufacturing Unit(RMU) అనేది అక్కడ ప్రారంభమయింది. అసలు ఒకటి అర్థం కావడం లేదు. Rail Manufacturing Unit(RMU)లో రైల్వే కోచ్‌లు తయారు చేస్తారు. మిగతా రైలు ఇంజన్లు తయారు చేస్తారు. విడి భాగాలు తయారు చేస్తారు. ఇవన్నీ తయారు చేసే ఆర్ఎంయు ప్లాంట్ వచ్చిందంటే లేదు, లేదు మాకు గిదెందుకు, మీరు కోచ్ ఫ్యాక్టరీ అన్నారు కదా. అంటే, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోచ్‌లే తయారు చేయాలని లేదు Rail Manufacturing Unit(RMU)లో, కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఏపి రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో పెట్టిన దాని ప్రకారం అక్కడ ఆర్ఎంయు యూనిట్ ప్రారంభించింది. అందులో అన్ని ఉత్పత్తులు అవుతాయి.

అలాగే మరోటి ట్రైబల్ యూనివర్సిటీ. అందులో కూడా సీతక్క గారు పార్టిసిపేట్ చేశారు. అక్కడ తాత్కాలిక క్యాంపస్‌ను కూడా మొన్న ప్రారంభోత్సవం చేశారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం 150 ఎకరాల భూమి ఇవ్వాల్సి ఉంది. ఆ మాట ఎక్కడా చెప్పరు. రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలు మాత్రం ఒక్కటి కూడా చెప్పరు. అక్కా మీరు 150 ఎకరాలు వెంటనే ఇచ్చే ప్రయత్నం చేయండి. ఈ రాష్ట్ర ప్రయోజనాల కొరకు ఎక్కడా ఏ అవసరమున్నా, ఎక్కడనుండి ఏ రూపాయి రావాల్సి ఉన్నా తప్పకుండా పూర్తిగా మనమంతా కలసి పనిచేద్దాం.

అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇంకొక గొప్ప ఆశ రేకెత్తించింది. అన్ని పంటలకు బీమా పథకంలో ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని చెప్పారు. నిజంగా ఇది చాలా మంచి పథకమే. ముఖ్యమంత్రి గారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రైతు తన ప్రీమియం కట్టుకోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నాడు. ఎందుకంటే, ఈ ఫసల్ బీమా గురించి కొంత పోరాటం చేసిన వ్యక్తిగా తెలియజేస్తున్నాను. ఒక పక్క ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తామంటుంది. కానీ, మరొక పక్క జూలై మాసం పూర్తయి, ఆగష్టు మాసంలో మనం అడుగుపెట్టబోతున్నాం. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతుల తరపున ప్రీమియం కడతామని చెబుతున్నది. కేంద్ర ప్రభుత్వం పెట్టినటువంటి ఆ గొప్ప పథకంలో భాగస్వామ్యం అవుతామని చెబుతున్నారు. కానీ, ఎలా అమలు చేస్తారు? టెండర్స్ ఎప్పుడు పిలుస్తారు? ఎవరినీ పిలుస్తారు? ఏ, ఏ పంటలకు ప్రీమియం కడతారో ప్రభుత్వం వద్ద ఇప్పటివరకు క్లారిటీ లేదు.

అదేవిధంగా దయచేసి ఉపాధి హామీ పథకం గురించి సభ్యులందరూ ఆలోచించాలి. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానించాలి. లేదంటే, రైతులు చాలా ఇబ్బందులు పడతారు. రైతు కూలీలు దొరకడం లేదు. రైతుల బాధ వర్ణనాతీతంగా ఉంది. కాబట్టి, శాసనసభ వేదిక ద్వారా దీనిమీద చర్చ జరిపి ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి. మొన్న జరిగినటువంటి ఒక సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ఒక విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పింది. ఏమనంటే, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి స్వేచ్ఛనిస్తాం, మీరు ఏరకంగా డిజైన్ చేయగలుగుతారో, రాష్ట్ర ప్రభుత్వం ఏరకంగా ప్లాన్ చేసుకుంటుందో దానికి ఆయా రాష్ట్రాలకు స్వేచ్ఛనిస్తామని స్పష్టం చేయడం జరిగింది. ఇక్కడి

ప్రభుత్వం దానికి సిద్ధంగా ఉంటే, ఆయొక్క పథకం ద్వారా రైతులకు మంచి జరిగే అవకాశం ఉన్నది. ఫసల్ బీమాలో చెప్పినటువంటి ఆ విషయాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేస్తే బాగుంటుంది. ఇప్పటికే అందులో వాతావరణ ఆధారిత వల్ల అతివృష్టిని, అనావృష్టిని, తేమ శాతాన్ని లెక్కిస్తారు. ఇవన్నీ లెక్కిస్తేనే ఫసల్ బీమాలో పరిహారం వస్తుంది. ఇప్పటికే రెండు నెలలు గడచిపోయింది. మూడవ నెల మొదలయింది. గతంలో ఒక సీజన్ పోయింది, ఈ సీజన్ కూడా పోయింది. అంటే మీకిచ్చినటువంటి అధికారంలో ఒక సంవత్సరం రైతులకు చేసే లాభాన్ని ప్రభుత్వం కోల్పోయింది. ఇకనైనా సరే వెంటనే ఒక ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేసి ఏ రకంగా టెండర్స్ పెడతారు? ఏ, ఏ పంటలకు అమలు చేస్తారు. అనే విషయాల్లో ప్రభుత్వం విధివిధానాలను ఖరారు చేస్తే రైతులకు కొంత న్యాయం చేసినవారిమి అవుతాము. ఎందుకు ఈరకంగా ఫసల్ బీమా మీద నేను మాట్లాడుతున్నాను అంటే, గత ప్రభుత్వం ఫసల్ బీమాలో భాగస్వామ్యం అయింది. భాగస్వామ్యం అయిందని రైతులు కూడా తమ ప్రీమియాన్ని కట్టుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తన ప్రీమియాన్ని విడుదల చేసింది. కానీ ఇక్కడి గత ప్రభుత్వం ఫసల్ బీమా వాటా విడుదల చేయని కారణంగా, నేను ఆదిలాబాద్ జిల్లా నుండి అనేకమంది రైతులను కనీసం పదిసార్లు అసెంబ్లీ ముట్టడికి తీసుకువచ్చాను. సచివాలయాన్ని ముట్టడి చేశాం. చివరికి ప్రగతిభవన్ కూడా ముట్టడి చేయడం జరిగింది. ఇక్కడ ముట్టడి, ధర్నా చేసిన కారణంగా హైదరాబాద్‌లో నామీద ఏడునుండి ఎనిమిది కేసులు పెట్టారు. రైతుల మీద కూడా కేసులు పెట్టారు. కానీ, నేను ఆ పోరాటం ఆపకుండా చివరికీ రైతులందరి తరపున హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. దాంతో వెంటనే రాష్ట్ర ప్రభుత్వ వాటాను చెల్లించాలని గౌరవ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది. 25 నుండి 30 మంది రైతులు చనిపోయిన తరువాత ఆరోజు ఉన్నటువంటి ప్రభుత్వం రాష్ట్ర వాటా చెల్లించింది. కానీ, రాష్ట్రప్రభుత్వం తప్పిదం వల్ల రైతులకు పరిహారం రావడానికి మూడున్నర, నాలుగు సంవత్సరాలు ఆలస్యమైంది. కాబట్టి, ఆరకంగా కావద్దని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

వడ్డీలేని పంట రుణాలు ఇస్తామన్నారు. నిజంగా కూడా ఇవ్వాలి అధ్యక్షా. రైతుల బాధ ఇంతా-అంతా కాదు. ఇచ్చినటువంటి మాటని, చెప్పినటువంటి ప్రతి ఒక్క హామీని అమలు చేసేటువంటి ప్రయత్నం చేయాలి. అది కూడా మూడు లక్షల రూపాయల వరకు ఇస్తామని చెప్పారు. ఈ రాష్ట్రంలో 77లక్షల మంది రైతులు అప్పులు తీసుకున్నారు. అంత మందికి వడ్డీలేని రుణాలు ఇవ్వాలంటే, దాదాపు రూ.5,000కోట్లు కావాలి. వాటికి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా పెట్టలేదు. ఎక్కడినుండి ఇస్తారు వాటిని. కనీసం అనుకున్న ఒక మాటను మనం అమలు చేయాలంటే, బడ్జెట్‌లో ఏదైనా ప్రొవిజన్ పెట్టుకోవాలి. రెండు వందలో, మూడు వందలో తక్కువగా ఉన్నాయంటే, వాటిని ఏదో రకంగా అడ్జస్ట్ చేసుకుంటారేమో. ఐదైదు వేల కోట్లకు, పది, పది వేలకు పద్దులే లేకుంటే రేపు ఏ రకంగా ఇంప్లిమెంట్ చేయగలుగుతారో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. బోనస్ విషయానికి వస్తే - క్వింటాలుకు రూ.500/- ప్రభుత్వం కేటాయించింది చూసినట్లయితే అది ఎక్కడా కూడా సరిపోదు. తెలంగాణ రాష్ట్రంలో రెండు కోట్ల టన్నుల వడ్లు పండుతాయని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. రెండు కోట్ల టన్నులంటే దాదాపు 20కోట్ల క్వింటాళ్ల టన్నులు. క్వింటాలుకు రూ.500/- అనుకున్నా, దాదాపు రూ.10,000కోట్లు కావాలి. మిగిలినవి పత్తి, జొన్నా, మక్కజొన్నలు ఉన్నాయి. వీటన్నింటికి చూసుకున్నా అదనంగా ఐదు నుండి ఆరు వేల కోట్లు తక్కువ, తక్కువన్నా వాటికి కావాలి. వీటికి కూడా బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదు.

అదేవిధంగా 46లక్షల మంది ఆసరా పింఛన్‌దారులు ఉన్నారు. వారందరికీ పింఛన్లు పెంచి ఇవ్వాలంటే. నాకైతే ఎందుకో ప్రభుత్వాన్ని ఒక మాట అనాలనిపిస్తుంది. ఎంత ఆలస్యం చేస్తే ప్రభుత్వానికి అంత ఇబ్బంది అవుతుంది. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి శాసనసభ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయండి. ఈ రకంగా ఉంటే, ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు తీర్చలేరు. అది సాధ్యమయ్యే పని కాదు. 1995-96 సంవత్సరాల్లో ఆరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు ఇదే

శాసనసభలో జరిగినటువంటి చర్చను నేను టివిల్లో విన్నాను. ఆరోజు కూడా నెల, నెల జీతాలిచ్చే పరిస్థితి లేకుండే. ఈరోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంత ఘోరంగా ఉన్న తరువాత ఈ హామీలన్నీ అమలు సాధ్యం కావు. అందుకే ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తున్నాను. రాజకీయ కోణంలో, ఎన్నికల వాతావరణంలో ఆవేశంలో హామీలు ఇచ్చి ఉండవచ్చు. కానీ, ఈ ఆర్థిక పరిస్థితి చూస్తే రాష్ట్రంలో ఉన్నటువంటి ఈ రాబడి చూస్తే ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలంటే సంవత్సరానికి తొమ్మిది లక్షల కోట్ల బడ్జెట్ ఉంటే తప్ప సాధ్యమయ్యేటువంటి పరిస్థితి లేదు.

2.10 మ. నిరుద్యోగులు - అధ్యక్షా, గత ప్రభుత్వ తప్పిదాలని పదే పదే కాంగ్రెస్ పార్టీ ఎత్తిచూపినప్పుడు నిరుద్యోగులంతా కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులయ్యారు. అధికారంలోకివచ్చిన వెంటనే మెగా డీఎస్సీని ప్రకటిస్తూ, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ఆరు నెలల్లో భర్తీ చేస్తామన్నారు. ఎనిమిది నెలలయ్యింది.

అధ్యక్షా, ఇంకొక విషయం చెప్పదలచుకున్నాను. మీరిచ్చేటటువంటి ప్రభుత్వ ఉద్యోగాల సంగతి దేవుడెరుగు. రాజకీయం ప్రసంగాల కొరకు మాట్లాడీ, మాట్లాడీ... కానీ ఆ విషయం లాభం లేదనిపిస్తున్నది. జిల్లాలలో చదువుకున్నటువంటి యువతకు ఉపాధి లేక, ఉద్యోగ అవకాశాలు లేక... ఆ జిల్లాలలో వాళ్ళు బ్రతకడానికి ఏ రకమైనటువంటి ప్రణాళిక వేస్తారో, ఏ రకంగా భరోసా ఇస్తారో ప్రభుత్వం నుండి సమాధానం రావాలి. మిగతా మేనిఫెస్టో అంతా చెబితే ఇంకొక గంట పట్టేటట్టున్నది. మేనిఫెస్టో అంతా చెప్పేదానికన్నా, నేను కొన్ని విషయాలే చెప్పే ప్రయత్నం చేస్తాను.

అధ్యక్షా, గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమున్నప్పుడు, ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆయా జిల్లాల్లో వేలాదిమందికి మార్జిన్ మనీ సబ్సిడీలతో ఋణాలు దొరికే అవకాశముండేది. బీసీలకు బీసీ కార్పొరేషన్ ద్వారా ఎవరైనా నిరుద్యోగి, చదువుకున్నటువంటి వారు ఉపాధి అవకాశాల కొరకు దరఖాస్తు పెడితే సబ్సిడీ మార్జిన్ మనీ దొరుకుతుండె. అదేవిధంగా గిరిజనులకు ఐ.టి.డి.ఏ. ద్వారా సబ్సిడీ మార్జిన్ మనీ వస్తుండేది. ఏం పాపం చేసుకున్నామో, ఏమో తెలియదు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీ కార్పొరేషన్‌లో చిల్లిగవ్వ లేదు. ఎస్సీ కార్పొరేషన్‌లో ఏమీ లేదు. ఐ.టి.డి.ఏ.లకు డబ్బులు వస్తలేవు. మరి ఈరోజు యువత అంతా అడుగుతున్నారు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమున్నప్పుడు కార్పొరేషన్‌లు బాగుండె కదా! తెలంగాణ వచ్చిన తరువాత ఈ కార్పొరేషన్లకు ఎందుకు చిల్లిగవ్వ కూడా వస్తలేదని మన యువత అంతా అడుగుతున్నారు కాబట్టి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ యొక్క కార్పొరేషన్లకు మార్జిన్ మనీ ఇచ్చేవిధంగా, సబ్సిడీ ఇచ్చే విధంగా ఆ కార్పొరేషన్లకు నిధులివ్వాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఫీజు రీయింబర్స్‌మెంట్ - అధ్యక్షా, ఈ ప్రభుత్వంలోని పెద్దలు జాగ్రత్తగా ఈ మాట వినాలి. నేనేదో ప్రభుత్వాన్ని విమర్శించాలని ఈ మాట మాట్లాడడం లేదు. ఏమన్నా అంటే, మీరు గత ప్రభుత్వం చేసిన పాపం అంటున్నారు. మరి ఈరోజు మీరు అధికారంలో ఉన్నారు కదా! గతంలో జరిగినటువంటి తప్పులను సరిదిద్దే బాధ్యత మీదే కదా! ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుందని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులందరికీ సీట్లిచ్చారు, చదివించారు. డిగ్రీలు పూర్తయిన తరువాత మాకు ప్రైవేటులో ఉద్యోగ అవకాశమున్నది, లేదా పైచదువులకు విదేశాలకు వెళ్తామని అంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం ఇవ్వలేదు కాబట్టి, మీ సర్టిఫికేట్లు ఇవ్వమని కాలేజీ యాజమాన్యం విద్యార్థులతో అంటున్నది. ఈరోజు విద్యార్థులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం ఇవ్వకపోతే మాకేం సంబంధమని విద్యార్థులంటే, ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోతే మేమెట్లా ఇవ్వాలని కాలేజీ యాజమాన్యాలు అంటున్నాయి. కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వని కారణంగా పైచదువులకు విదేశాలకు వెళ్ళవలసిన వాళ్ళు వెళ్ళలేనటువంటి పరిస్థితుల్లో ఉన్నారు. కాబట్టి, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఏమి చేయదలచుకున్నారో తెలపాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు కాలేజీల తరుపు నుంచి కూడా ఒక మాట వస్తున్నది. ఇది వేల కోట్లు పేరుకుపోయింది కాబట్టి, one

time settlement కు ఏమైనా వస్తే ముందుకు రండి అని ప్రభుత్వం నుంచి ఒక మాట మాట్లాడుతున్నారంట. ఈ one time settlement మాట విన్న తరువాత కాలేజీ వాళ్ళు ఇంకా కరాఖండీగా వాళ్ళ దగ్గరున్న సర్టిఫికేట్లను పైనున్నటువంటి బీరువాలలో పెట్టేశారు. ప్రభుత్వం మాకు ఇస్తే గానీ, విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వమనే పరిస్థితి ఉన్నది. కాలేజీలకు చెల్లించవలసిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ల మీద ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. దానికి సంబంధించిన అంశాన్ని బడ్జెట్‌లో జోడిస్తే బాగుంటుందని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, బాసర ట్రిపుల్ ఐటి తరహాలో ఈ రాష్ట్రంలో నాలుగు ట్రిపుల్ ఐటిలు తీసుకువస్తామని చెప్పారు. తీసుకురావాలి. ఈ ప్రపంచంతో పోటీ పడాలంటే, విద్యా వ్యవస్థ గొప్పగా ఉంటేనే సాధ్యమవుతుంది కాబట్టి, ఈ నాలుగు ట్రిపుల్ ఐటిల గురించి కూడా బడ్జెట్‌లో ప్రస్తావిస్తే బాగుంటుండేది.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఒక లెక్క ప్రకారం 92 లక్షల మంది మహిళా సోదరీమణులున్నారు. ఒక్కో సోదరీమణికి నెలకు 2500 రూపాయలు చెల్లిస్తే, అందుకు ప్రతీ నెల రూ.2300 కోట్లు కావాలి, ఒక సంవత్సరానికి రూ.27,600 కోట్లు కావాలి. దాని ప్రస్తావన ఈ బడ్జెట్‌లో లేదు.

అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైనటువంటి సమస్య. ఇది మానవతా దృక్పథంతో ప్రభుత్వం ఆలోచించవలసి ఉన్నటువంటి సమస్య. ఇప్పటికే కొన్ని స్వచ్ఛంద సంస్థల సర్వేల ఆధారంగా వచ్చినటువంటి లెక్కల ప్రకారం, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మద్యం తాగడంవల్ల మరణించేవారి సంఖ్య తెలంగాణ రాష్ట్రంలోనే అధికంగా ఉంది. అధ్యక్షా, ప్రభుత్వ ఆలోచన చూస్తే, ఆదాయం కొరకు ప్రభుత్వమే రాష్ట్రంలో మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మించే ఆలోచన కనిపిస్తోంది. ఎందుకంటే, గత ప్రభుత్వం ఏ రకంగానైతే మద్యం ఆదాయం మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడిపిందో, ఈ ప్రభుత్వం కూడా మద్యం ఆదాయాన్నే ఆధారంగా చేసుకుని ప్రభుత్వాన్ని నడిపించాలని అనుకుంటున్నది. బెల్ట్ షాపులు గతంలో ఊరికి ఒకటి ఉంటుండె. మనమే ఈ బెల్ట్‌షాపులేంటని అన్నాం. మరి ఈరోజు ప్రభుత్వం ఇంకా తన ఆదాయాన్ని పెంచుకోవాలనంటే, ఊరికొక బెల్ట్ షాపు కాదు కదా, ఊరికి 5 బెల్ట్ షాపులు పెడితేనే సాధ్యమయ్యేటటువంటి పరిస్థితి కనిపిస్తోంది. మరి అదేవిధంగా, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం భారత దేశంలోనే తెలంగాణ ప్రజలను తాగుబోతులుగా తయారు చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులుగా మీరు ఆరోజు మాట్లాడారు. అది వాస్తవమే. మీరు మాట్లాడిన మాటలో తప్పేమీ లేదు. మీరు మాట్లాడిన మాట వాస్తవమే. గతంలో తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా చేసుండవచ్చు. కానీ, ఈరోజు మీరు పోటీ పడుతున్నటువంటి తీరు చూస్తే, ఈ దేశాన్ని దాటేంత నెంబరు తీసుకోవాలని ఎక్కడ ఆలోచిస్తున్నారా అని అనుమానం కలిగే విధంగా ఈ బడ్జెట్ అంకెలున్నాయి.

తాగి తాగి అతి పిన్న వయస్సులో చనిపోయినటువంటి యువకులు - అధ్యక్షా, చిన్న వయస్సులో పెళ్ళై, మద్యానికి బానిసలై, తాగి తాగి వారు చనిపోయిన తరువాత, వారి భార్య వితంతువుగా మారి, వితంతు పింఛనుకు అర్హురాలిగా మారే అవకాశం కనిపిస్తోంది. అధ్యక్షా, ప్రభుత్వం ఎన్ని లక్షలిచ్చినా ఆ కుటుంబానికి ఉన్నటువంటి బాధను మనం తొలగించలేము. ఈరకంగా ప్రజల ఆరోగ్యాన్ని మనం చెడగొడుతూ, దాని ద్వారా వచ్చే వేల కోట్ల ఆదాయంతో మనం ప్రజలకు ఏం మంచి చేయగలుగుతాం? మీకు ఏదైనా ఇబ్బంది ఉంటే ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఆసుపత్రి ఖర్చులను 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచుతామని చెప్తారు. ఒకపక్క ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఆసుపత్రి ఖర్చులను పెంచుతామని చెప్తూ, ఇంకోపక్క నీ ఆరోగ్యాన్ని రోజుకింతని చెడగొట్టుకో అనంటే, ఇది ప్రభుత్వం యొక్క ద్వంద్వ నీతి అవుతుంది కాబట్టి, ఆ విషయంలో కొంత ఆలోచించాలి.

అదేవిధంగా, ఆరోగ్యశ్రీ గురించి. కార్పొరేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ బిల్లులు వస్తలేవని పేషెంట్లను తీసుకోవడం లేదు. మరోపక్క ప్రభుత్వం 5 నుండి 10 లక్షలు చేస్తామని చెప్పింది. కానీ, ప్రభుత్వం చెప్పిన ప్రకారం ఆరోగ్యశ్రీలో 10 లక్షల రూపాయల విలువైన లబ్ధి

తీసుకుంటున్న పేషెంట్లు ఎక్కడా కనిపించడం లేదు. అధ్యక్షా, ఒకపక్క ఆరోగ్యశ్రీ లబ్ధిని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచినప్పటికీ, మరొకపక్క అదనంగా 160 రోగాలను ఆరోగ్యశ్రీ కింద చేర్చినప్పటికీ కూడా ఈరోజు లక్షల మంది సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు ఎందుకు చూస్తున్నారు? అదేవిధంగా ఎల్.ఓ.సి.ల కొరకు ఎందుకు తిరుగుతున్నారు? ఇంత గొప్పగా 5 నుండి 10 లక్షల రూపాయలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తే, అదేవిధంగా 160 రోగాలను దానిలో ఇన్క్లూడ్ చేస్తే, ఇంకా ఈ సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు ఎందుకు ఇవ్వవలసి వస్తోంది? ఎందుకు ఇంకా నిమ్స్‌కు ఎల్.ఓ.సి.లు ఇవ్వవలసి వస్తోంది? దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

యువ వికాసం - అధ్యక్షా, యువ వికాసం పేరుతో మీరు ఇస్తానన్న దాని గురించి నేను మాట్లాడను. ఎన్ని మాట్లాడినా ఇవి ఇంతకు ముందు చెప్పినట్లు రూ.9 లక్షల కోట్లకు తక్కువైతలేదు. చదివిన కొద్దీ ఇంకా లక్ష కోట్లు పెరుగుతాయని అనిపిస్తున్నది. కానీ, రెగ్యులర్‌గా జరిగేటువంటి ప్రాసెస్ ఈ రాష్ట్రంలో ఆగిపోయింది. అది తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతనే అయ్యింది. మీరు ప్రభుత్వ ఉద్యోగాలను ఎర వేసి, పార్టీలుగా ఉన్నప్పుడు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మాట్లాడతారు, కానీ ప్రభుత్వంగా మారిన తరువాత ఆ ఉద్యోగాల గురించి మాట్లాడరు. అది సాధ్యం కాదు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితులని చూస్తే, ఈ ప్రభుత్వమే కాదు, రేపు ఏ ప్రభుత్వం వచ్చినా ఇచ్చినటువంటి హామీలని అమలు చేయడం సాధ్యం కాదు. అందుకే, నేను నిష్పక్షపాతంగా ఒక మాట చెప్పదలచుకున్నాను. పార్టీలుగా మారినప్పుడు, పార్టీలుగా మాట్లాడినప్పుడు, ప్రభుత్వంగా ఏర్పడిన తరువాత వాటిని అమలు చేసే పరిస్థితి లేదు కాబట్టి, దాని మీద సుదీర్ఘంగా శాసనసభలో చర్చ జరగాలి. ఆ హామీల గురించి మళ్ళీ మాట్లాడేటువంటి పరిస్థితి రావద్దు.

అధ్యక్షా, ఈరోజు చదువుకున్నటువంటి యువకులు ఏ చిన్న వ్యాపారం చేయాలనుకున్నా.., ఉదాహరణకు గతంలో ఒక ఎస్సీ యువకుడు రూ.2 లక్షలో, రూ.5 లక్షలో లోన్ పెట్టుకుంటే, అతనికి ప్రభుత్వం నుండి 35%-45% సబ్సిడీ వస్తుండేది. కానీ, పది సంవత్సరాల నుండి ఎస్సీ కార్పొరేషన్లు మూతపడ్డాయి. బీసీ కార్పొరేషన్లు మూతపడ్డాయి. ఐ.టి.డి.ఎ.లు మూతపడ్డాయి. సిబ్బంది తప్పితే, ప్రభుత్వం నుండి నయాపైసా సాయం లేదు. కాబట్టి, యువతకు కనీసం ఆ రకంగా సహాయం చేయాలని ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, కాంగ్రెస్ మేనిఫెస్టోలో విద్యారంగానికున్న ప్రస్తుత వాటా 6 శాతాన్ని 15 శాతానికి పెంచుతామన్నారు. నిజంగా పెంచాలి. విద్య లేకుంటే, ఈ ప్రపంచంతో పోటీ పడలేము. కానీ, ఈ బడ్జెట్‌లో మీరు చేసిన కేటాయింపులు సరిపోవు. మీరు ఇచ్చిన శాతం ప్రకారం చూసుకుంటే, కనీసం రూ.44 వేల కోట్లు కావాలి. కానీ, దానిలో మీరు పెట్టింది అరకొరగా ఉంది. అది ఎటూ కాదు.

2.20 మ. ఫీజు రెగ్యులేటరీ కమిటీలను నియమిస్తామన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పినారు. చిన్న స్కూళ్ళని ఇబ్బంది పెడుతున్నారు. కార్పొరేట్ స్కూళ్ళు తమ ఇష్టానుసారంగా ఏ రకంగా ముక్కు పిండి ఫీజులు వసూలు చేయాలో ఆ రకంగా వసూలు చేస్తున్నారు. అన్ని ఫీజులు కట్టి పేదలు ఆ స్కూళ్ళలో చదివించే పరిస్థితి లేదు. అందుకే ఆ కార్పొరేట్ స్కూళ్ళ మీద కూడా ఒక దృష్టిసారించాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా. ఈరోజు విశ్వవిద్యాలయాలలో వైస్ ఛాన్సలర్లు లేరు. ఆ పోస్టుల నియామకాలు ఎప్పుడు జరుగుతాయో చెప్పాలి. నేను మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసి ఒక విజ్ఞాపన పత్రం ఇచ్చినప్పుడు సెర్చ్ కమిటీ వేసినాం, తొందరలోనే పూర్తవుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలైంది. ఇంకా సెర్చ్ కమిటీ పేరుతో కాలయాపన చేస్తే సహజంగా ఒత్తిళ్ళు ఉంటాయి, కానీ ఆ ఒత్తిళ్ళను అధిగమించి మీరు వెంటనే ఆ నియామకాలు చేపట్టాలని, మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

పదే పదే కేంద్రం గురించి మాట్లాడేటప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఈ రాష్ట్రంలో జరిగే అభివృద్ధి మీద,

కేంద్ర ప్రభుత్వ పథకాల మీద, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల మీద కూడా దృష్టిపెట్టి చర్చ చేయాలి. నా వెనుకబడినటువంటి ఆదిలాబాద్ జిల్లా కేంద్రం విషయానికొస్తే, 150 కోట్లతో ప్రధాన మంత్రి స్వస్థ్య సురక్షా యోజనా (PMSSY) 2014–2015లో స్వయాన నేను ప్రధాన మంత్రిగారి దగ్గరకు వెళ్ళి ఆసుపత్రికి మంజూరు తీసుకువచ్చాను. ఆరోజు ప్రారంభమైనటువంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి 130 కోట్లు కేంద్ర ప్రభుత్వం వాటా, రాష్ట్ర ప్రభుత్వం వాటా 20 కోట్ల రూపాయలు ఇచ్చారు. ఆరోజున్నటువంటి ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు విడుదల చేయడానికి కనీసం నాలుగైదు సంవత్సరాలు ఆలస్యం చేసింది. దాని కారణంగా 130 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినప్పటికీ, రాష్ట్రప్రభుత్వం వాటా విడుదల చేయని కారణంగా వెనుకబడినటువంటి ఆదిలాబాద్ జిల్లాలో నిర్మితమయ్యే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి దాకా డాక్టర్లను నియమిస్తలేరు. ఎలా అవుతుంది అధ్యక్షా? 150 కోట్ల రూపాయలు ఇచ్చినప్పటికీ, కనీసం ఇక్కడికెల్లి డాక్టర్లను ఇవ్వకుంటే, అక్కడున్నటువంటి ప్రజలకు ఏ రకంగా చికిత్స దొరుకుతుంది, ఏ రకంగా జిల్లా ప్రజలకు మంచి జరుగుతుంది? అందుకే మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను, ఆదిలాబాద్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అక్కడ పేదలకు ఎంత గొప్ప అవకాశాలున్నాయంటే, యశోదా, కిమ్స్‌లో ఎక్కడా కూడా అటువంటి పరికరాలు లేవు. దేశ, విదేశాల నుంచి పరికరాలు వచ్చినాయి, కార్పొరేట్ బిల్డింగ్ కన్నా గొప్పగా ఉన్నది. గౌరవ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారికి మా జిల్లా గురించి కొంత ప్రేముంటది, సీతక్క పాపం బాగా కష్టపడుతున్నది కానీ ఆర్థిక పరిస్థితి బాగులేనందుకో ఏమో అక్క కూడా కొంచెం ఎక్కువ మాట్లాడే ప్రయత్నం చేస్తలేదు. పేదల బాధ తెలిసిన అక్క, మీరు ఇన్‌చార్జ్ మంత్రిగా వచ్చిన తరువాత బాధలన్నీ తొలగిపోతాయని ఆదిలాబాల్ జిల్లా ప్రజలు అనుకున్నారు. మీరు స్వయాన చూస్తున్నారు, ఏ గిరిజనులైతే రోగాన బారిన పడి వందల, వేల మంది చనిపోయారో, సోనియా గాంధీగారే గతంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సమైక్యంగా ఉన్నప్పుడు ఆదిలాబాద్ జిల్లాకు వచ్చి, అక్కడి విషయాన్నంతా స్టడీ చేశారు. కావాలంటే, మీరు తయారు చేసుకున్న పుస్తకం ఒకటి నా దగ్గరున్నది, దానిని మీకిచ్చే ప్రయత్నం చేస్తాను. వెంటనే ఈ శాసన సభ సమావేశాలు ముగిసే లోపు మీరు ముఖ్యమంత్రిగారితో మాట్లాడుతారా, ఆరోగ్య శాఖామంత్రిగారితో మాట్లాడుతారా? మాట్లాడి అక్కడున్నటువంటి డాక్టర్లను నియమించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:– శంకర్‌గారూ, దాదాపు 50 మినిట్స్ దాటింది. తొందరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పాయల్ శంకర్:– అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ఇచ్చారు. గత ప్రభుత్వాలను కూడా నేను తప్పుపడుతున్నాను. ఎందుకు తప్పుపడుతున్నాననే మాట అంటున్నానంటే మెడికల్ కాలేజీలిచ్చేటప్పుడు రాజకీయాంశంగా మేమిన్ని కాలేజీలిచ్చినామని గొప్పలు చెప్పే బదులు.. నేనెందుకీ మాట మాట్లాడుతున్నానంటే ఏ ప్రభుత్వమైనా సరే ఒక ఇన్‌స్టిట్యూషన్ మంజూరు చేసేటప్పుడు దానికి తగ్గ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నదా? లేదా? ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సరిపడ డబ్బులున్నవా లేవా అనేది కొంత ఆలోచన చేయాలి. ఎన్నికల సమయంలో హడావిడిగా ఒక సంఖ్య చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించకున్నా, మీ లెక్కెంత, మీ మిషాద్ ఎంత, మేమే ఇచ్చుకుంటాం అనే విధంగా ప్రయత్నం చేశారు. కానీ మీకు కూడా ఆరోజున్నటువంటి ఆర్థిక పరిస్థితి కానీ, ఆరోజున్నటువంటి ఇబ్బందులు కానీ, మీకు తెలుసు కదా? ఈరోజు మెడికల్ కాలేజీ మంజూరిచ్చిను, గతంలో వారు మంజూరిచ్చిన తరువాత, ఈ కొత్త ప్రభుత్వమేమీ తక్కువేమి చేస్తలేదు. వీళ్ళేమి చేస్తున్నారంటే ఉన్న మెడికల్ కాలేజీల నుంచి సిబ్బందిని తీసి కొత్తగా ఉన్నటువంటి మెడికల్ కాలేజీలకు స్టాఫ్ రీ–అలాట్ చేస్తున్నారు. మా ఆదిలాబాదులో అక్కడ్నుంచి ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్లను, డి.ఎల్.ను మిగతా అందరినీ తీసివేయడం వల్ల మా మెడికల్ కాలేజీకి గుర్తింపు పోయేటటువంటి ప్రమాదం కనిపిస్తా ఉన్నది. నేనెందుకంటున్నానంటే, గతంలో వాళ్ళు మంజూరిచ్చిను, కొత్తగా రిక్రూట్‌మెంట్ లేదు, ఆ కాలేజీ నడుస్తలేదు, ఈ కాలేజీ నడుస్తలేదు, డాక్టర్లకు మనం నాణ్యమైనటువంటి వైద్య విద్యను

ఎక్కడికెళ్ళి అందించగలుగుతామో ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించాలి.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- తొందరగా ముగించండి శంకర్‌గారు, ప్లీజ్...

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, రాష్ట్రంలో సర్పంచులు, ఎంపిటీసీలు, జెడ్‌పీటీసీల పదవీ కాలం ముగిసింది. ఇది బడ్జెటుకు సంబంధించిన మాట. ఇది రాజకీయాలు ఎట్లున్నా, ఏమున్నా ఎన్నికలైతేనే కేంద్రం నుంచి నిధులొస్తాయనేది జగమెరిగినటువంటి సత్యం. కేంద్రం పెట్టిన అక్కడి నియమ నిబంధనలు మనందరికీ తెలుసు. సాధ్యమైనంత తొందరగా ఎన్నికలు జరపాలి. అదే విధంగా ఆ ఎన్నికలు జరిగే వరకు ప్రభుత్వం నుంచి నిధులు స్పెషల్ ఆఫీసర్లను పెట్టిన్రు కదా, ఆ నిధులు తొందరగా ఇచ్చే ప్రయత్నం చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా. ఈ సమాజంలో గత ప్రభుత్వం గానీ, ఈ ప్రభుత్వం గానీ, బీసీలను ఏ రకంగా మోసం చేశారంటే, మోసం చేయడానికి బీసీలే దొరుకుతారా అని మాకు అనుమానం వస్తా ఉన్నది.

ఆ రోజు కాంగ్రెస్ పార్టీ కూడా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేసినప్పుడు బీసీలకు, ఎంబీసీలకు న్యాయం చేస్తాం, గత టీఆర్ఎస్ పార్టీ బీసీలను, ఎంబీసీలను మోసం చేసింది కనుక మేము అధికారంలోకి వచ్చి ఉంటే న్యాయం చేస్తామన్నారు. బీసీలు కూడా కాంగ్రెస్ పార్టీని నమ్మారు. ఎంబీసీలకు ప్రత్యేకంగా ఒక మినిస్ట్రీ ఏర్పాటు చేస్తామని చెప్పిన్రు. గతంలో ఎంబీసీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి గొప్పగా ఆదుకుంటామని గత ప్రభుత్వం చెప్పింది. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం వాళ్ళు కార్పొరేషన్ అన్నారు కదా, మేమైతే ఏకంగా ఎంబీసీలకు ఒక మంత్రిత్వ శాఖని ఏర్పాటు చేస్తామన్నారు కానీ దాని మీద చర్యల్లేవు కాబట్టి, ఆ రకంగా ప్రభుత్వం ఆలోచించాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకొక్క విషయం. ఎక్కడైనా ఎన్ని రోజులు అధ్యక్షా? కార్పొరేషన్లు తయారు చేయడం. నయా పైసా ఇవ్వకుండా కార్పొరేషన్లు ఇవ్వడం వల్ల ఏం లాభం ఉంటుంది? గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది? బీసీలకు ఆత్మగౌరవ భవనాలని ఇచ్చింది. ఆత్మగౌరవ భవనాల ద్వారా...

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ఒక్క నిమిషమండి. ఎల్.ఎ.మినిస్టర్ గారు మాట్లాడుతారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- గౌరవ శాసన సభ్యులు మొదటిగా వ్యవసాయానికి సంబంధించి N.R.E.G.S. అనుసంధానం గురించి మాట్లాడారు. గత ప్రభుత్వం సందర్భంలో కూడా ఈ రాష్ట్రప్రభుత్వం నుంచి మేము వచ్చిన తరువాత కూడా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాము. స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయం N.R.E.G.S. తోని అనుసంధానం చేయలేమని చెప్పింది, రిజెక్ట్ చేయడం జరిగింది. వారి శక్తియుక్తులతో ఈరోజు సభా ముఖంగా వారికున్న పార్లమెంటు సభ్యులు, వారికున్న శాసన సభ్యులందరూ వారు తప్పకుండా ఈ అనుసంధానం చేయిస్తామంటే మాకేమీ ఇబ్బంది లేదు. తప్పకుండా మరొకసారి ఆ ప్రతిపాదనలు పంపించడం జరుగుతుంది.

రెండవది - బలహీన వర్గాలకి సంబంధించిన సంక్షేమం గురించి మాట్లాడారు. తప్పకుండా, మీరిచ్చే మంచి సూచనలను ఈరోజు మా నాయకులు రాహుల్ గాంధీగారు మొత్తం యావత్ దేశానికి బీసీ గణంకాలకు సంబంధించి ఒక ఆలోచననిచ్చారు. కులగణన జరగాలి, ఆ కులగణన ద్వారా బడ్జెట్ కేటాయింపులతోబాటు వారికీరోజు రాష్ట్ర జనాభాలో ఉన్న సంఖ్య మేరకు బడ్జెట్‌ను కూడా కేటాయింపు చేయాలనే ఆలోచన మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈరోజు సెన్సెస్ చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకొని ముందుకు పోతున్నాం.

కార్పొరేషన్ల ఏర్పాటు విషయానికి వస్తే, మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా బలహీన వర్గాలకు సంబంధించిన కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. అనేక సందర్భాలల్లో కూడా చెబుతున్నాం. కేవలం కార్పొరేషన్లు నామమాత్రంగా కాకుండా పరిపుష్టిగా వారికి నిధులిచ్చే విధంగా ఆ వ్యవస్థను బలపరిచే విధంగా మా ఆలోచనలు ముందుకు పోతాయని సభా ముఖంగా తెలియజేస్తున్నాను. సభ్యులు ఏడు నెలలు, ఎనిమిది నెలల నుంచి అని అంటున్నారు. మొదటి మూడు నెలల తరువాత పార్లమెంటు ఎన్నికలొచ్చాయి. మనందరికీ తెలుసు అన్ని పార్టీలకు సంబంధించిన వారు కూడా దానిలో వివిధ పార్టీల

ద్వారా పాల్గొన్నారు. రెండున్నర నెలలు పూర్తి స్థాయిలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నేతృత్వంలో ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఇచ్చింది ఐదు నెలలు. ఐదు నెలల కాలంలో అద్భుతాలు సృష్టించాలని, ఎందుకు సృష్టించలేదని ప్రశ్నించేకంటే ముందు ప్రాక్టికల్‌గా what is possible అనేది ఆలోచన చేయండి. What needs to be done. ఈ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకొని మేము కూడా చెబుతా ఉన్నాం. బలహీన వర్గాలకు తప్పకుండా నిధులివ్వాలని మీరు చెప్పారు. మీరు ఈరోజు బీసీ సంక్షేమానికి సంబంధించిన పద్దును పూర్తిగా చూసినట్లయితే అన్ని కార్పొరేషన్లకు సంబంధించి నిధులు కేటాయింపు చేయడం జరిగింది. ఆ స్పష్టతతో మేము ముందుకు పోతున్నాం. ఆ విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాం.

2.30 మ. **శ్రీ పాయల్ శంకర్:**–అధ్యక్షా, లోక కళ్యాణం కొరకు, హిందూ ధర్మ రక్షణ కొరకు నిరంతరం తపించే వాళ్లు బ్రాహ్మణులు, బ్రాహ్మణ పరిషత్. గతంలో ఆ పరిషత్‌కు కేటాయించింది 100 కోట్ల రూపాయలైతే ఈసారి దాన్ని రూ.50 కోట్లకు తగ్గించారు. ఈరోజు పూజారుల పరిస్థితి చూస్తే, బ్రాహ్మణ పరిషత్‌కు కేటాయించిన నిధులను 100 కోట్ల నుంచి రూ.50 కోట్లకు తగ్గించడం సరైనటువంటిది కాదు. దాన్ని రూ.100 కోట్ల నుంచి రూ.200 కోట్లకు పెంచాలిగాని, రూ.50 కోట్లకు తగ్గించడం సరైనది కాదు. దాన్ని సవరించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా రూ.3000 కోట్లు మైనారిటీ సంక్షేమానికి కేటాయించారు. సంతోషం. కేటాయించండి. మరి మెజారిటీ వున్న హిందువుల గురించి కూడా ఆలోచించాలి కదా? హిందువులకి కూడా కేటాయించామని చెప్పాలి కదా. ఈ రాష్ట్రంలో 80 శాతం ఉన్న హిందువులకు, దేవాలయాలకు రూ.12 కోట్లేనా అధ్యక్షా కేటాయించేది? రూ.3000 కోట్లు మైనారిటీ సంక్షేమానికి కేటాయించినపుడు ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో మెజారిటీ ఉన్నటువంటి హిందువుల గురించి కూడా ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలి కదా? హిందువులు కూడా ఓట్లు వేశారు కదా, హిందువులు కూడా ఓట్లు వేస్తేనే మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కదా!

శ్రీ డి. శ్రీధర్ బాబు:– సార్, సభను ప్రక్కదోవ పట్టిస్తున్నారు. మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన రూ.3000 కోట్లను తీసుకొచ్చి దేవాదాయ శాఖకు కేటాయించిన రూ.12 కోట్లకు లింకు పెడుతున్నారు. రూ.3000 కోట్లను రూ.12 కోట్లతో కంపేర్ చేస్తున్నారు. మిగతా అన్ని సంక్షేమ పథకాలకు సంబంధించి ఈరోజు జనాభా ఏవిధంగా ఉందో దానికంటే మెరుగైన రీతిలో సంక్షేమం, అభివృద్ధిలో హిందువులని కూడా పాత్రధారులని చేస్తాం. మేమంతా సెక్యులరిజాన్ని నమ్ముతాం. ఈ రాష్ట్ర జనాభా సంఖ్య, ఎవరి పాత్ర ఎంతవరకుందో అంతకంటే పైపెచ్చు వారి సంక్షేమం గురించి హిందువుల సంక్షేమం, హిందువుల అభివృద్ధి మా లక్ష్యంగా ముందుకు వెళ్ళడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. దయచేసి ఈ సభా వేదికను ప్రక్కదారి పట్టియ్యకుండా, ఎందుకంటే వారు రూ.12 కోట్లు అన్నారు, ఇంకో ప్రక్క రూ.3000 కోట్లని చెపుతున్నారు. నేను ఈరోజు గౌరవ సభ్యులకు చెప్పేది ఏంటంటే, వారికి తెలుసు, మొదటిసారి సభ్యులుగా శాసన సభకు ఎన్నికైనా వారు చాలా వివరంగా చదువుకుంటారని, సభను ప్రక్కదారి పట్టియ్యొద్దని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ పాయల్ శంకర్:– అధ్యక్షా, నేను ఈ మాట ఎందుకు అన్నానంటే, ప్రభుత్వం గొప్పగా ఆలోచిస్తున్నదేమో. మైనారిటీల సంక్షేమాన్ని నేను తప్పు పట్టను. మైనారిటీల సంక్షేమానికి ఇవ్వాల్సిందే, ఇవ్వండి. దానితోపాటూ మిగతా విషయాలమీద కూడా దృష్టి పెట్టాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, సిజిఎఫ్ (కామన్ గుడ్ ఫండ్)లో గుళ్ళు, గోపురాలకు ప్రభుత్వమే మంజూరు ఇచ్చింది. గుళ్ళు, గోపురాలు కట్టుకున్నోళ్ళకు ఇప్పటిదాకా రూపాయి లేక మూడు సంవత్సరాలైంది. వాళ్ళు తిరుగుతున్నారు. సిజిఎఫ్ ద్వారా మంజూరు ఇచ్చిన ఆ గుళ్ళు, గోపురాలకు ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేయాలని నేను మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒక ముఖ్యమైన విషయం అధ్యక్షా. గత ప్రభుత్వం మాఊరు–మా బడి అన్నది. ప్రభుత్వాలు పేర్లు మార్చినారు.

ప్రభుత్వాలేమైనా కావచ్చు కానీ ఆ ప్రభుత్వం మాఊరు-మాబడి కార్యక్రమం క్రింద కొన్ని పనులను ఇచ్చింది. సర్పంచులు, చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఆ పనులు చేసుకుని, వాటికి బిల్లులు రాక సంవత్సరం రెండు సంవత్సరాల నుంచి తిరుగుతున్నారు. వారికి రూపాయి వస్తలేదు. మీరు కొంత మిగతా భేషజాలకు పోకుండా మా ఊరు- మా బడికి సంబంధించిన పద్దులను.. రాజకీయాలల్లో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన రకరకాల వ్యవహారాలు జరుగుతున్నాయి. కానీ కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లు కూడా ఇబ్బందులు పడ్డారు. పనులు చేసి, బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రభుత్వం కొంత మానవత దృక్పథంతో ఆలోచించి వాటికి నిధులు విడుదల చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, నేను మీ ప్రభుత్వం చేసే మంచి పనులను కూడా ఎంత మంచిగా చెప్పానో మీరు విన్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులను చెప్తున్నాం, ప్రభుత్వం తరఫున ఉన్న లోపాలను కూడా ఎత్తి చూపే ప్రయత్నం చేశాం. నేను కేవలం రాజకీయంగా మాట్లాడి మిమ్మల్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం నేను చేయలేదు.

కేంద్రప్రభుత్వం మీద మీరు మాట్లాడిన మాటల జోలికి నేను పోను. కానీ రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఎఫ్.ఆర్.బి.ఎంకు దాటి మరి ఎట్లా సాధిస్తారో తెలియదు, మీరు పెట్టిన బడ్జెట్‌లో ఎఫ్.ఆర్.బి.ఎం సపోర్టు చేయకున్నా కానీ పెట్టుకున్నారు. రూ.10 వేల కోట్ల భూములది అట్లాగే పెట్టుకున్నారు, ఎక్సైజ్ మీద ఆదాయాన్ని అట్లాగే పెంచుకున్నారు. మరి ఇన్ని విషయాల మీద మీరు సభకు క్లారిటీ ఇవ్వకుండా, ఈ రాష్ట్రప్రభుత్వంలో రాష్ట్రప్రజలకు ఈ సభనే జవాబుదారి. ఈ సభద్వారానే ఒకసమాచారం వెళ్ళాలి. గత ప్రభుత్వానికి కొంత అవకాశాలు ఉండే. ఎఫ్.ఆర్.బి.ఎంకు దాటే అవకాశం ఉన్నప్పుడల్లా కార్పొరేషన్లను ముందుకు పెట్టారు, అప్పులు తీసుకొచ్చారు. కానీ ఈరోజు ఆ పరిస్థితి లేదు. చాలా స్పష్టంగా ఈ రాష్ట్రంలో ఉండే ప్రతి అప్పు అది రాష్ట్రప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఏ కార్పోరేషన్ ఐనా సరే మీరు జామీను ఇచ్చినా ఇవ్వకపోయినా కొన్ని సందర్భాలల్లో కొంత వెసులుబాటు ఉండేది. మేము జామీను ఇవ్వలేదు, మేము గ్యారెంటీ ఇవ్వలేదు కాబట్టి మాకు సంబంధంలేదు అంటున్నారు. కానీ ఈరోజు ఆర్.బి.ఐ గైడ్‌లైన్స్ చాలా సీరియస్‌గా మారిపోయాయి. ఈ రాష్ట్రంలో ఉండే ప్రతీ అప్పు ఎఫ్.ఆర్.బి.ఎంకు లోబడే ఉంటదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మరి అటువంటప్పుడు ఈ బడ్జెట్‌లో ప్రవేశ పెట్టిన పద్దులకు సంబంధించి 10 వేల కోట్లు, 15 వేల కోట్లు తేడా ఉంటే దీన్ని ఏ రకంగా మీరు సాధిస్తారు? మీరిచ్చిన హామీలేమో లక్షల కోట్లకు సమానమైనవి. పెట్టుకున్న పద్దులు వందల కోట్లు. ఎక్కడా కూడా మీరిచ్చినటువంటి హామీలకు కానీ పెట్టుకున్నటువంటి పద్దులకు కానీ సరిపోతలేదు కాబట్టి, ఈ బడ్జెట్‌ను మరొక్కసారి సవరించుకునే అవకాశం ఉంది. ప్రజలకు ఉన్న విషయాలను, వాస్తవాలను చెప్పే ప్రయత్నం చేయండి. ఎక్కువ రోజులు గొప్పలకు పోలేము. ఎనిమిది నెలలైతే గడిచింది. ఇంకో నాలుగు, నాలుగున్నర సంవత్సరాల తరువాత మళ్ళీ ఎన్నికలొస్తాయి. వాస్తవాలు ఎప్పటికైనా ప్రజలకు చెప్పాల్సి వస్తది. మరి అంతకన్నా ముందే వాస్తవాలు చెప్పే ప్రయత్నాలు చేయండి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్పే ప్రయత్నం చేయండి. ఉన్న పరిస్థితిని చెప్పే ప్రయత్నం చేయండి. ఏ రాజకీయ నాయకుడికైనా, ఏ ముఖ్యమంత్రిగారికైనా లక్షల కోట్ల పనులు ప్రజలకు చేయాలని ఉంటుంది. కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్పే ప్రయత్నం కూడా చేయండి. ప్రజలేమీ తప్పు పట్టరు. మీరు హామీలను ఇచ్చి తప్పుకునే ప్రయత్నం చేస్తే ప్రజల నుంచి నిరసన వస్తుంది. అధ్యక్షా, చివరగా బాధనిపిస్తున్న ఒక్క విషయం ఏంటంటే ..

శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్:- గౌరవ సభ్యులు బీజెపి తరఫున మాట్లాడినటువంటి మాటలు రాష్ట్ర విభజన ద్వారా మనకు రావాల్సినవి ఎప్పుడు తీసుకురాగలుగుతారు, తీసుకురాగలుగుతారా? తీసుకురాలేరా అనే విషయాన్ని చెప్పకుండా మొత్తం పాఠ్యాంశం చదివినట్లు చదువుతున్నారు వారు. వారికి మనవి చేసేది ఏమిటంటే అవకాశం మీకిచ్చారు. మీరు కేంద్ర ప్రభుత్వం తరఫున ఉన్న పార్టీ సభ్యునిగా మాట్లాడుతున్నారు కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వానికి మనకు

విభజన చట్టం ద్వారా మనకు రావాల్సిన వాటి విషయంలో ఇన్ని రోజులూ.. మీ కేంద్ర మంత్రులు ఇద్దరున్నారు. మీ బీజెపి నుంచి ఎనిమిది మంది గౌరవ పార్లమెంటు సభ్యులున్నారు. వారు రాష్ట్రానికి ఏ విధంగా మేలుచేస్తారనే విషయాన్ని చెప్పండి. చెప్పిన తరువాత మా రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గానీ, మా గౌరవ ఉపముఖ్యమంతి గానీ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు మేము కట్టుబడి ఉంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ రాష్ట్రానికి ఏ మేలు జరిగినా మేము కూడా సంతోష పడతాము కదా. అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి గొప్పగా సహాయం చేయడానికి ముందుకు వచ్చే ఒకటి రెండు పథకాల గురించి నేను చెప్పే ప్రయత్నం చేస్తాను.

2.40 మ. అధ్యక్షా, చివరగా ఒక విషయం చెప్పదలుచుకున్నాను. ఆదిలాబాద్ జిల్లాలో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం చేసిన ఒక తప్పు కారణంగా మాకు కొంత అన్యాయం జరిగింది. మన రాష్ట్రానికి మంచి జరిగే అంశం గురించి నేను ప్రస్తావిస్తున్నాను అధ్యక్షా. రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు నిర్మాణం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తున్నది. మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఒక్క ఎయిర్‌పోర్టు ఉన్నది. ఈ ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు ఏర్పాటుచేసుకోవడానికి అవకాశం ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి రూపాయి ఖర్చు లేకుండా, మనకు ఎయిర్‌పోర్టు వస్తుంది కాబట్టి దానికి పూర్తిగా సహకరించమని రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ విషయాల మీద ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందిస్తుందని మేము ఆశిస్తున్నాము. ఆదిలాబాద్ జిల్లాలో ఒక సిమెంటు ఫ్యాక్టరీ 30 సంవత్సరాలుగా మూతపడి ఉన్నది. దానిని కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రప్రభుత్వానికి అప్పగించడానికి సిద్ధంగా ఉంది.రాష్ట్రప్రభుత్వం ముందుకు వస్తే ఈ ఆదిలాబాద్ జిల్లాలో కనీసం ఐదు వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తుంది, అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి కూడా సంవత్సరానికి ఒక ఏడు, ఎనిమిది వందల కోట్ల ఆదాయం సమకూరుతుంది. మా జిల్లా ప్రజలకు ఐదు వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తుంది కాబట్టి, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మనస్ఫూర్తిగా సహకరించాలని మీ ద్వారా కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను సార్.

SRI AKBAR UDDIN OWAISI (CHANDRAYANGUTTA):- Hon'ble Panel Speaker Sir, I take the opportunity to participate in the discussion on the first full-fledged Budget of the Congress Government. Sir, before going into the details of the Budget,

میں یہ ضرور کہنا چاہوں گا کہ وقت تیزی سے جا رہا ہے اور نئی حکومت کی تشکیل کے سات مہینے ہو چکے ہیں، لیکن یہ بھی ایک حقیقت ہے کہ اسمبلی الیکشن کے فوراً بعد پارلیمنٹ الیکشن آیا اور ساری سیاسی جماعتیں اس الیکشن میں مصروف ہو گئیں۔ اس بات سے بھی کوئی انکار نہیں کر سکتا کہ ایک نئی حکومت کو سنبھلنے، سمجھنے اور فیصلے لینے وقت بھی دیا جانا ضروری ہے۔ وعدے تو کئے گئے تھے کہ سو دن میں گیارنٹیز کو پورا کیا جائے گا، لیکن پارلیمنٹ کے الیکشنس ہو کر ایک مہینہ ہی ہوا ہے۔ تو میں اپنی جانب سے اور اپنی پارٹی کی جانب سے یہ ضرور کہنا چاہوں گا کہ ہم حکومت کو تنقید کا نشانہ بنائے بغیر یہ سمجھتے ہیں کہ اس کو وقت دینا ضروری ہے۔ آپ نے عوام سے جو وعدے کئے ان وعدوں کو پورا کرنے کے لئے ہم آپ کو کچھ وقت ضرور دیں گے۔ اور وقت ہی فیصلہ کرے گا، اور وقت کے ساتھ فیصلہ عوام کے ہاتھ میں ہوتا ہے۔ چاہے کوئی بھی اقتدار میں رہے، میں کسی کی طرفداری یا کسی کی مخالفت میں یہاں کھڑا ہوا نہیں ہوں۔ چاہے بی آر ایس ہو یا بی آر ایس سے پہلے آندھرا پردیش میں کانگریس یا پھر تلگو دیشم تھی، ہر حکومت کی کوشش یہی رہتی ہے کہ کام ہوں اور اچھے کام ہوں۔ کوئی اچھے کام بھی کرتا ہے تو کوئی خراب اور برے کام بھی کرتا ہے لیکن آخر میں فیصلہ عوام دیتی ہے اور عوام فیصلہ کرتی ہے کہ کس کو حکمرانی کا حق دیا جانا چاہئے۔ کام بی آر ایس نے بھی کیا، میں ہریش راؤ صاحب کی تقریر سن رہا تھا۔ انہوں نے کئی کامیابیوں کو بیان کیا جو ان کی اور ان کی پارٹی کی جانب سے ہوئے، لیکن عوام نے فیصلہ دیا کہ کانگریس کو موقع دیا جائے گا، وہ حکومت کرے گی اور عوام کی خدمت کرے گی۔ تو آج میں اپنی تقریر کو جاری رکھتے ہوئے ہمارے فینانس منسٹر، بھٹی وکرمارکا صاحب کو مبارکباد دیتا ہوں کہ انہوں نے اپنا پہلا بجٹ پیش کیا۔ میں یہ بھی ضرور کہوں گا کہ 107 صفحوں کا ایک marathon بجٹ انہوں نے پیش کیا۔

I would also like to remind, recall and say that Sri Bhatti Vikramarka Mallu has been a Member of the House since 2009. He has served as a Chief Whip. He has also served as the Hon'ble Deputy Speaker in the United Andhra Pradesh and also served as a Congress Floor Leader in the Telangana Legislative Assembly for the last 5 years. He is a man of wide experience. He has tried to prepare the Telangana State Budget to the best of his ability.

I may say that he has lot of insight into the financial situation of the Telangana Government since the formation of the State as he has participated in the Debates in this House earlier under the leadership of Sri K.Jana Reddy saheb

and later as the Floor Leader of the Congress Party. Now, he says that even after 10 years of the formation of Telangana State, Telangana has not progressed as expected. He says that the previous Government had failed on all fronts and the development of the State and the welfare of the people suffered a lot and the State was pushed into the debt trap. He points out that it was a huge challenge for the new Congress Government to manage the State which was in financial shambles. When I say this, I would also like to say that the financial situation of the State was not hidden. It was very open. In every Budget Session we used to debate on that and on every Appropriation Bill we used to have a discussion and a healthy discussion. I still remember and recall that I was in the House when Sri K. Jana Reddy saheb was the Leader of the Opposition. At that time, I remember him that he used the sentence saying that the State is in a Financial Emergency. So, I do not understand the same. Today, when I was coming to attend the Assembly Session, I was hearing Sri T. Harish Rao's speech and I was also hearing the reply of the Finance Minister saheb saying in Telugu vernacular and if I have to translate it,

اس کا مطلب یہ ہے کہ آپ نے تو ایسا حال کر دیا کہ تنخواہ دینے کو پیسے نہیں ہیں۔ تو سوال یہ پیدا ہوتا ہے کہ کیا یہ situation آپ کو معلوم نہیں تھا۔ آپ کو دکھائی نہیں دے رہا تھا؟ یا کتابوں میں لکھا ہوا نہیں تھا؟ تھا، یہ financial situation ہے اور ان کی یہ ناکامی ہے، اسی لئے تو عوام نے آپ کو ووٹ دیا، اسی لئے تو آپ کو وہاں حکومت میں بٹھایا۔ اس financial situation کو دیکھتے ہوئے۔۔۔

Seeing the financial situation you have promised to the people of the State that we will do this, we will do that and we will give you this. Whatsoever and howsoever the financial status, it is the responsibility of the Government to fulfil the promises made to the people and I am sure that the Congress Government will try its level best and fulfil all the promises made by the Government. This is why I said that I believe in giving time to the Government. Sir, when we see the financial status and the narrative of Sri Bhatti Vikramarkha Mallu saheb, the Hon'ble Finance Minister, where he said that the State is in a debt trap, I would like to say one thing that when I was reading the Budget Speech, if I am wrong, I may be corrected, the State GSDP rose from Rs.4,51,580 crores in the year 2013-14, in the first year of the formation of the State of Telangana to Rs.14,63,960 crores in the 2023-24 current prices. Sir, going further ahead.

2.50 మ. I am repeating, Rs.4,51,580 crore, first year of formation of Telangana, to Rs.14,63,960 crore in the year 2023-24 current prices. Sir, going further ahead, similarly the per capita income of the State rose from Rs. 1,12,162 crore in 2013-14 to Rs. 3,47,299 crore in the year 2023-24 . If i am wrong I may be corrected. Sir, if the State's economy was badly run and the State's finances were mismanaged, then how do you explain the progress of Telangana in the last 10 years? How do you explain it? Sir, I am not coming for the rescue of the B.R.S. Party, no, not at all. I am bringing these figures and giving this message to the investors who are interested to come to our State that our State is progressing and our State's health is very good. Yes, you can come and invest. But if we are going just for political gains, targets and say that the State is in a very bad state and the State is in a very bad financial state, then how the investors would be coming? Sir, when I say this, I am so saddened. I had seen a picture in which I saw that Hon'ble Chief Minister saheb was handing over the budget bag to Bhatti saheb in the presence of other Ministers. I am sure that Hon'ble Chief Minister saheb also might be part of the preparation of the budget. But I am so surprised, when I spoke about the foreign investment and the investors coming, Hon'ble Chief Minister, Mr. Revanth Reddy saheb, I think on one or two occasions, my learned friend and my colleague, Mr. Sridhar Babu saheb was also there with him. He had gone to Davos and we had broken all the records. Rs. 40,232 crores of investment had come to Telangana. Am I right or wrong? If I am wrong Hon'ble Minister saheb can rise, interrupt me and stop me from this. Sir, to my surprise and to the surprise of the House, not a single line has been mentioned in the budget.

ارے، آپ کا achievement ہے صاحب یہ۔

When I said that I am willing to give you the time, a new Government requires time to settle down to take decisions, but in no given

time you sign an agreement and you get an investment of Rs. 40,000 crore and that Rs. 40,000 crore does not have a place in the budget. Don't you think this is height of ignorance? Don't you think this needs to be corrected? I am saddened. I have been hearing the Congress, I have been hearing the Finance Minister and I have been hearing so many Ministers rebutting and countering, but unfortunately not a single Member from the Congress rose and said that Sir, this is our achievement in such a short time.

SRI D. SRIDHAR BABU:- Sir, I would like to bring to the notice of the Hon'ble Member that in the month of February, when we had Vote on Account Session we mentioned this aspect and we mentioned the achievement of the State. We were very clear and we thought that this is a broad-based outlook we have presented on behalf of the Government here and in fact the additional sentence would have made an impact that would have rightly been taken. But we have already reflected in our earlier presentation of the budget in February. I would like to bring to the kind notice of the Member.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Panel Speaker Sir, I thank the Hon'ble Learned Minister for Legislative Affairs for replying to me. But Sir, I have a doubt. He said that it was mentioned, but it should have mentioned here also.

تو میں یہ جاننا چاہ رہا ہوں، میرے دل میں خیال آرہا ہے، ہوسکتا ہے کہ دیگر لوگوں کے دل میں بھی یہ خیال ہوگا کہ وہ 40,000 کروڑ کا investment صحیح نہیں تھا، اس لئے اس مرتبہ correction کرکے نہیں لکھا گیا۔ کیا ایسا تو نہیں ہے؟ وہ بھی سچ تھا اور میں جو بول رہا ہوں وہ بھی سچ ہے۔ یہ آپ کا ایک achievement ہے جس کو آپ بھول گئے اور میں اس کو آپ کے سامنے لا رہا ہوں۔ آپ اس کو تنقید کی نظر سے نہ دیکھیں بلکہ اس کو تعمیر کی نظر سے دیکھیں۔

Rs.40,000 crore investment, this is your achievement in a short time, It has broken all the records. Sir, this should have had a place in the Budget. I know that it was mentioned in the Vote-on-Account but many things were mentioned in the Vote-on-Account which have been repeated again in this Budget also. This is a mistake which has been done. So, let us admit this mistake and say that yes, we have forgotten, we will correct and make sure that when the Hon'ble Finance Minister gives the reply he will mention this. If the State's economy was badly run or mismanaged then these answers need to be given. Secondly, Bhatti saheb complains that the previous Government was inflating the figures and presenting unrealistic budget which surely missed the targets. This also appears to be somewhat self-contradictory. As the first full-fledged budget presented by him also contains unrealistic targets for the receipts, grants allocations and outlays. So the full budget was presented almost five months after the vote-on-account budget was tabled in the House. The CAG provisional accounts for the year 2023-24 financial year indicate that the State's total receipts were Rs. 2,18,715 crore and the total expenditure was Rs. 2,11,854 crore. Hon'ble Panel Speaker Sir, Bhatti saheb has quoted revised estimate for the year 2023-24 while presenting the 2024-25 full budget. Sir, I may recall that the Union Finance Minister, Mrs. Nirmala Sitaraman has presented full-fledged Union budget this month while quoting the provisional account for the year 2023-24 financial year. However, Bhatti saheb quotes the revised estimate of Rs. 2,26,095 crore and expenditure of Rs. 2,31,017 crore for the financial year 2023-24 which ends on 31st of March. Sir, if I am wrong I may be corrected. Sir, if we look at the budget estimate of 2024-25 the total receipts are estimated at Rs. 2,90,815 crore and the total expenditure is expected to be Rs. 2,91,059 crore. The budget estimates for the year 2024-25 do not represent a big jump over the revised estimate of the year 2023-24 but they are in fact much higher compared to the actual accounts for the year 2023-24. The only comparative figures in the revised estimate for the year 2023-24 as per the Finance Minister saheb and the account for the year 2023-24 as per the CAG relates to the fiscal deficit or the total borrowings which are cited as Rs. 49,373 crore by Bhatti saheb and Rs. 49,589 crore by the CAG.

بھٹی صاحب ایک بولتے ہیں اور سی اے جی ایک بولتا ہے۔

Sir, I may point out that the previous Government has borrowed Rs. 38,151 crore during April-November 2023 and in the remaining four months of the last financial year from December 2023 to March 2024 the Congress Government has borrowed Rs.11,438 crore. If I am wrong I may be corrected. Now between April and July, 2024 in the current financial year, the borrowings have reached to Rs.23,680 crore. Incidentally the Finance Minister says that since coming to power ...

3.00 సా. the Congress Government raised Rs. 35,118 Crores in the last 8 months.

یہاں ایک figure ہے، اور وہ کچھ اور بولتے ہیں۔

Hon'ble Panel Speaker Sir, there are many inconsistencies and discrepancies in the facts and figures that have crept into the 50 page Budget Speech of the Hon'ble Finance Minister saheb. Sir, the receipts of the State Government in 2024-25 have been grossly overestimated. Under revenue receipts, the Hon'ble Finance Minister saheb has shown the State's share in Central Taxes as Rs. 26,216 Crores and Central Grants-in-Aid as Rs. 21,636 Crores i.e total Central transfers of Rs. 47,852 Crores.

Hon'ble Panel Speaker Sir, however in the Financial Year 2023-24, the State has received only 23,216 Crores as share of Central Taxes and Rs. 9,730 Crores as Grant- in Aid totaling to Rs. 32,946 Crores. Sir, we do not know what is the basis of the Hon'ble Finance Minister saheb's enthusiasm and expecting Rs. 21,636 Crores as Grant-in-Aid in the current year. Here he seems to be so enthusiastic and a day before we had a discussion, a debate and also a resolution stating that we are not getting our due share. There we discuss and here we show so much of enthusiasm.

تو مجھے سمجھ میں نہیں آرہا ہے کہ یہ کیسا gap ہے۔

And if we see, what has been collected last year,

اگر آپ دیکھتے ہیں کہ جو کمی آرہی ہے اور جو deficit آرہا ہے، اس کو کیسے پورا کریں گے،

I may be wrong Sir but

اس gap کو کیسے پورا کریں گے اور اس کو کیسے لائیں گے، پتہ نہیں۔ شائد دیا ہی لانے والے ہیں جیسے پرانے شہر میں برقی بلز کی وصولی کا کام ادانی کو دے رہے ہیں!

I might be wrong, please do not feel offended. But I am thinking…

میں سمجھ رہا ہوں کہ شائد وہ collection بھی ادانی وصول کرکے دیں گے۔

I do not know, I hope I am wrong. Similarly, the Hon'ble Finance Minister saheb has quoted ambitious targets for State owned revenue targets for the year 2024-25 including Rs. 18,229 Crores from Stamps and Registrations, Rs. 25,617 Crores from State Excise, Rs. 33,449 Crores from Value Added Tax, Rs.8,478 Crores from Motor Vehicle Tax, Rs. 715 Crores from electricity dues etc. totaling to Rs. 86,518 Crores. In the Financial Year 2023-24, the State has realized receipts of Rs. 72,503 Crores from all these State taxes and the State has to realize Rs. 14,015 Crores from these taxes in the year 2024-25. Hon'ble Finance Minister Sri Bhatti Vikramarka saheb has projected Non Tax revenues of Rs. 35,208 Crores in the Financial Year 2024-25 as against the actual Non Tax receipts of Rs. 23,819 Crores in the Financial Year 2023-24. The State has to realize additional Rs. 11,389 Crores in the current year and here is the catch Sir. Hon'ble Finance Minister has targeted to realise Rs. 25,000 Crores from auction and sale of Government lands and plots in 2024-25 as against the receipt of Rs. 7,000 Crores in the year 2023-24. How can the Government achieve the ambitious target of realizing an additional Rs. 16,678 Crores from auction and sale of Government lands and plots in the current year especially when the real estate market is facing a downslide? I hope that Sir, again I might be wrong. I was listening to Sri Harish Rao saheb. He was saying Rs. 10,000 Crores. No Sir, it is not Rs, 10,000 Crores. It is Rs. 16,678 Crores.

حکومت کو جو امید ہے کہ وہ زمین بیچ کر پیسے لے آئی گی، وہ تقریباً 16,670 کروڑ روپے ہیں۔

I don't know how they are going to do it. Similarly ambitious targets are fixed for allocations and outlays for different sectors while the figures cited in the Budget Speech and Budget Documents do not match at all.

Hon'ble Panel Speaker Sir, I have always been debating and saying that the figures should match but not a single figure is matching. Sir, it is not like others. Me and my team sit for more than 18-20 hours after the budget is presented and we go into each and every detail. We study and we see, and I am really surprised,

صاحب! ایک figure بجٹ کی تقریر میں رہتا، ایک اندر کتابوں میں رہتا، ایک Economic Survey میں رہتا اور ایک منسٹر صاحب بولتے ہیں۔

So, I really do not know which figures should we take seriously or which figures should we follow.

پھر بعد میں ہم سی اے جی میں جا کر دیکھتے ہیں تو وہاں ایک الگ figure رہتا۔

The projected total expenditure in the current Financial Year is Rs. 2,91,059 Crores as against the actual expenditure of Rs. 2,11,854 Crores in the Financial year 2023-24. Hon'ble Finance Minister saheb has planned an additional expenditure of Rs. 79,205 Crores in 2024-25 compared to 2023-24 and we do not know how far this can be achieved. Time will give the answer to this and I am willing to give the time because we have to give the time.

کوئی بھی ایک دم تو نہیں کر سکتا ہے۔ اس کو وقت دینا چاہئے۔

Hon'ble Panel Speaker Sir, the BRS Government had presented a budget with projected total expenditure of Rs. 2,90,296 Crores in the year 2023-24 but the actual expenditure was only Rs. 2,11,854 Crores indicating a shortfall of Rs. 78,442 Crores. These are the figures. These are not my figures. These are figures which are there. Looking at these facts and figures, it is obvious that the Finance Ministers follow in each others' footsteps by setting an ambitious target.

Figures کو اونچا بتا دیتے ہیں اور ان کو high کر دیتے ہیں۔۔۔

to suit the Government of the day. It is nothing new. When BRS was there, they also used to do the same thing. The Congress Government is also doing the same thing and I am also doing the same thing of criticizing the then Government and today's Government and pointing out what is wrong and I am going to continue that. I am very consistent in my stand. People have also been very consistent in sending us, always, at the same position. One might come here (in the Treasury Benches), one might go there (in the Opposition Benches), but we are always here (at the same place).

SRI D. SRIDHAR BABU:- Akbaruddin Owaisi Saheb, are you not aspiring to come here in the Treasury Benches?

SRI AKBARUDDIN OWAISI:- No Sir. I am happy where I am Sir, Thank you.

Hon'ble Panel Speaker Sir, going to the State Public Debt, in the Budget Speech, the Hon'ble Finance Minister saheb blames the previous Government for pushing the State into a debt trap and cites the rise in the State's debt from Rs. 75,577 crores at the time of State's formation in June 2014 to Rs. 6,71,751 Crores by the end of Financial Year 2023-24. Sir, here I would like to point out, however, the Budget Document includes the Budget in brief and Statement of Fiscal Policy under FRBM Act shows the State's outstanding Public Debt. FRBM is showing Public Debt as Rs. 4,01,845 Crores at the end of 31st March 2024. Apparently, the Hon'ble Finance Minister saheb adds the outstanding of the State's Public Sector Undertakings and Government Guarantees with the State's own debt to inflate the total debt figure.

3.10 సా. Sir, how can this be possible Sir?

یہ چیز غلط ہے۔

This is wrong, absolutely wrong Sir. This is tantamount of following the footsteps of the BJP led Central Government Sir.

ہم بی جے پی کی حکومت پر تنقید کرتے ہیں کہ وہ لوگ ایسا کر رہے ہیں، لیکن ہم خود بھی ویسا ہی کر رہے ہیں۔

We are also doing the same thing, and at the same time we want to criticize the Government of India and then say that we are in a debt trap. Sir, the Government which has been seeking to restrict the Telangana State borrowings under FRBM Act by clubbing the state's borrowing and the loans raised by the State public undertakings, we cannot follow the same yardstick of the Central Government while calculating the state debt. Sir, this is very important. We need to understand this Sir. Moreover a major complaint of the Congress Member while in the opposition was that, which I am witness to it Sir, was that the BRS Government was not showing transparency in the State's finances and it was hiding facts and figures about the actual state of affairs of the State's finances. Sir, but now the present regime also seems to be following the same footsteps of the earlier Government. The fiscal policy statement under FRBM has to give all the details as required under the APFRBM Act and the rules framed thereunder adopted by the Telangana Government also. These include a series of forms including F1, F2, F3, D1, D2, D3, D4, D5, D6, D7, D8, D9 and D10. However, in the statement of fiscal policy tabled by the present Finance Minister and his BRS predecessor, full details are not provided in F1, F2 and F3 statement as per rules and norms Sir. Why are you not providing it? Why you are hiding this? Sir, let it be transparent, let everyone know, at least let the legislators know. I hope that this is being taken a note of and you are noting it down. This is very important Sir. However Sir, in the statement of fiscal table F1, F2 and F3 statement as per the rules and norms there are 10 statements. Hon'ble Speaker Sir, going further ahead there are 10 statements in D category Sir, D1 and D10 but in the Telangana Government's statement of fiscal policy, only D1, D2, D3 and D6 statements are provided while the remaining 6 statements are missing, thereby omitting crucial fiscal data such as D4. Do you know Sir what is D4? The D4 is the guarantees given by the Government, D5 is outstanding risk, outstanding weighted guarantees, D7 is statement of assets, D8 is Tax Revenues raised but not realized, D9 is statement of liability of major works and unpaid bills on works and supplies and D10 is the statement of No. of employees in the Government, State Public Sector and aided institutions and expenditure on salaries and pensions. Sir, these are the details which needs to be provided. Why are'not you providing these details? Why you are not tabling it? What is there to hide? Why are you hiding it Sir? Through you Hon'ble Speaker Sir, me and my party would request Bhatti saheb to table a revised statement of fiscal policy in the House before the Appropriation Bills, is introduced and furnish all the required details as per FRBM Act and rules including D4, D5, D6, D7, D8, D9 and D10 statements Sir. Hon'ble Speaker Sir, in the absence of D10 statement of fiscal policy tabled in the House we have to go the Appendix of the Budget Estimate, Volume 8 relating to employees' strength of the Government Sir.

اتنی مشکل ہوئی صاحب، دو گھنٹے تو صرف یہی دیکھنے میں چلے گئے اس لئے کہ وہ اس میں نہیں تھا۔

When I was going through the same we had to manually tabulate the employees strength details of 191 Government Departments and wings. So, the total strength of the government employees as per our tabulation, me and my team Sir, comes to 4,88,614 excluding the employees of Urban and Local Bodies, Market Committees, Universities, public sector undertakings and aided educational institutions, work charges, wages, contract and outsourcing employees. However, Finance Minister saheb says that there are 3,69,000 government employees and 2.87 lakh pensioners from March 2024 onwards. Sir, when I was going through all the details, I found it to be 4,88,614. Now I really fail to understand, shall I go with this number or the number mentioned by the Finance Minister saheb? How did he come to that? I need a clarification on that Sir. Sir, about 8,000 government employees are retiring this year from the services in the

5.20 సా. మైనారిటీస్‌ని దళితులులాగా ట్రీట్ చేయవలసిన అవసరముంది. గ్రామాలలో దళితులెంత ఇబ్బంది పడుతున్నారో, ఇక్కడ పట్టణాలలో మైనారిటీస్ ఆ విధంగా దళితుల లాగా ఇబ్బందిపడుతున్నారు. వారికి ఈ మూడు వేల కోట్లు అనేది కాకుండా, వారికి ప్రత్యేకమైన స్కీం పెట్టి వారిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా, పేద, అగ్రకులాల వారెవరున్నా సరే, బ్రాహ్మణులు గానీ, వైశ్య, కమ్మైనా, రెడ్డైనా అందులో ఉన్నటువంటి పేదవాళ్ళని పైకి తీసుకురావడానికి మీ ద్వారా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇది బడ్జెట్ సెషన్ కాబట్టి అన్ని వర్గాలకి న్యాయం చేసే విధంగా కొంత డబ్బు ద్వారా, కొంత డబ్బు లేకుండా కూడా సహాయం చేయవచ్చు, ఆ విధంగా ప్లాన్ చేయవలసిందిగా సూచన చేస్తున్నాను.

అదే పద్ధతుల్లో ఆనాడు చంద్రబాబు నాయుడుగారి హయాంలో మహిళల సాధికారత కోసం తీసుకువచ్చిన డ్వాక్రా చాలా ఉపయోగపడింది. ఇవాళ వడ్డీ లేని ఋణాలన్నారు. దానిని అమలు చేసి, తద్వారా మహిళలు యాక్టీవ్‌గా, సాధికారత వైపు వెళ్ళే విధంగా కృషి చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని

కోరుతున్నాను అధ్యక్షా. అదే విధంగా, నాయిబ్రాహ్మణులు, వడ్డెర, విశ్వబ్రాహ్మణులు, వికలాంగులు, ఆటో కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత రంగం కార్మికులు వారికి ఒక కార్పొరేషన్ కావాలని రెప్రెజెంటేషన్ ఇచ్చారు. దానిని చూడాలని కోరుతున్నాను. వికలాంగులకు సంబంధించి ఈమధ్య ఒక ఐ.ఏ.ఎస్. అధికారిణి వాళ్ళకి రిజర్వేషన్ అవసరం లేదని అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం జరిగింది. వాళ్ళందరూ కూడా నా దగ్గరకు వచ్చారు, అందులో కూడా వికలాంగుల ప్రొఫెసర్స్ వచ్చారు. అటువంటివి జరుగకుండా, ఎస్సీ, ఎస్టీలకు ఎలా రక్షణ ఉన్నదో, అలా వికలాంగులకు కూడా ఒక రక్షణ ఉంటే బాగుంటుందని చెప్పడం జరిగింది.

అలాగే విద్యకు సంబంధించి అనేక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. మీకు తెలుసు పదవ తరగతి చదివే పిల్లవాడిని కదిలించినా, అతని దగ్గరకు వెళ్ళి రాయమని అడిగినా తెలుగు కూడా తప్పులు లేకుండా రాసే పరిస్థితి లేదు. ఎందుకు ఈ సిస్టంలో లోపం వస్తోంది? ప్రభుత్వం ఇంకా పెట్టవలసినంత పెట్టలేదు. దానికి మేమైతే 20 శాతం అడుగుతున్నాం, మీరైతే ఏడు శాతం ఇచ్చారు. ప్రైవేట్ స్కూల్స్‌కంటే అన్ని సౌకర్యాలున్న స్కూల్స్ లాగే ఉన్నాయి. కానీ, ఎందుకు పిల్లలకు చదువు రావట్లేదు? అక్షరాలు కూడా ఎందుకు రాయలేకపోతున్నారు? అనేది ఆలోచన చేయాలి, దాన్ని సరిదిద్దాలి. కొన్ని జిల్లాలలో ఉచిత విద్యనిస్తున్నారు. అమెరికా లాంటి most developed countries లో కూడా ఉచిత విద్యనిస్తున్నారు. ఆ విధంగా విద్య, వైద్యం రెండూ కూడా ఖచ్చితంగా ఉచితంగా ఇవ్వాలి. Qualityతో కూడిన విద్య, valuesతో కూడిన విద్యనందించాలి. అందుకే, నా valuable suggestion ఏమిటంటే, ప్రతి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలకు సంబంధించి ఎందుకు వెనుకబడుతున్నారనేది pursue చేయాలి. అందుకోసం జిల్లాకొక IAS అధికారిని నియమించాలి. DEOలు ఎట్లైనా ఉంటారు.

వైద్య రంగానికి కూడా IAS అధికారిని వేయాల్సిన అవసరముందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా. అదే విధంగా, వైద్యానికి సంబంధించి నిమ్స్, గాంధీ, ఉస్మానియా, ఫీవర్ హాస్పిటల్ వంటి పెద్ద established hospitals ఉన్నాయి. Patients ఆ ఆసుపత్రులవైపు పోవడం లేదు. కేవలం కార్పొరేట్‌వైపు ఎందుకు పోతున్నారనేది అర్థం చేసుకొని చర్యలు చేపట్టాలి. చాలా మంది నిమ్స్ వంటి చోట ప్రభుత్వం ఇవ్వాల్సిన బిల్లులు కూడా చెల్లించట్లేదని చెబుతున్నారు. అక్కడ ఫ్యాకల్టీ కూడా సరిగా ఉండడం లేదని చెబుతున్నారు. ఈ ఇబ్బందులున్నందువలన ప్రభుత్వ ఆసుపత్రులు మరింత strengthen చేయాలి. ఆ క్రమంలో ప్రాథమిక ఆసుపత్రులు, ప్రాంతీయ, జిల్లా, కార్పొరేట్ నాలుగు దిశలుగా దానిని ఏర్పాటు చేసి దానిని పెంచవలసిన అవసరముంది అధ్యక్షా. అదే విధంగా, England, America, Canada, Sweden లాంటి దేశాలలో పూర్తిగా వైద్యం ఉచితం చేస్తున్నారు. ఆ విధంగా ఉచిత వైద్యాన్నందించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆరోగ్య శ్రీ పథకం క్రింద పది లక్షల రూపాయలు చేసినప్పటికీ కూడా అన్ని ఆసుపత్రులు దానిని అంగీకరించడం లేదు. ఒక ఎల్.ఓ.సి.ని నిమ్స్‌లో మాత్రం ఇస్తున్నారు. ఈ ఆరోగ్యశ్రీ కూడా పది లక్షల రూపాయలు దాటిన తరువాత క్యాన్సర్ వంటి పెద్ద జబ్బులు వస్తే ఎల్.ఓ.సి. ఇచ్చినా రోగులు బ్రతికే పరిస్థితి కనపడట్లేదు. అందుకని ఇన్సూరెన్స్‌ను ఉపయోగించి, దానికి saturation point పెద్ద జబ్బులు వస్తే పేదవారందరికీ ఎంత ఖర్చైనా సరే ప్రభుత్వం భరించే లాగా మీ ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

ఇక ప్రధానమైన అంశం ఇరిగేషన్. మనం ఈ మధ్య ఇరిగేషన్ అంటే ఏ.టి.ఎం. అని చూస్తున్నాం. అధికార్లు, రాజకీయ నాయకులు ఎవరైనా గానీ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏ.టి.ఎం.లని ఒక ముద్ర పడిపోయింది. అందులో ఇవాళ కల్వకుర్తి, నెట్టెంపాడు అని వచ్చాయి. 1985లో మొదలుబెట్టి ఇప్పటి వరకు జూరాల వంటి ప్రాజెక్టులు పూర్తి కాలేదంటే, దానిలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తోంది. దాదాపు కొంత మేరకయ్యాయి కానీ పూర్తిగా అవ్వలేదు. అదే పద్ధతుల్లో 2005లో రాజశేఖర్ రెడ్డిగారు వచ్చిన తరువాత జలయజ్ఞం

పేరుతో మొదలు పెట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులు ఇప్పుడు 20 ఏండ్లవుతున్నా పూర్తి కాలేదంటే ఎంత అన్యాయం, ఎంత అవినీతి జరిగిందో, ఎంత డబ్బుల వ్యయం పెరిగిందో మీరు ఆలోచన చేయాల్సిన అవసరముందని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా. అవి ఆనాడు వందల కోట్ల నుండి వేల కోట్లు, వేల కోట్ల నుండి నేడు లక్షల కోట్ల రూపాయలకు చేరింది. కానీ, భూమి మాత్రం అదే. కాకపోతే, స్థిరీకరణ పేరుతో సాగు పెరుగుతున్నట్లుగా చూపుతున్నారు. స్థిరీకరణ లేదు, ఏమీ లేదు, మొత్తం అదే భూమి, కానీ డబ్బులు మాత్రం మేస్తారు. ఉదాహరణకి, రాజీవ్ దుమ్ముగూడెం, ఇందిరా దుమ్ముగూడెం ఉంది. మా జిల్లాలో ఆనాడు రూ.1600 కోట్ల పేరుతో, 3200 కోట్ల రూపాయలకు నాలుగు లక్షల ఎకరాలు, ఈనాడది రూ.18 వేల కోట్లకయింది. ఆనాడు 3200 కోట్లు, ఈనాడు రూ.18 వేల కోట్లవుతుంది. ఇంకా పది వేల కోట్ల రూపాయలు అవసరం ఉందని చెబుతున్నారు. ఇది సీతారాం ప్రాజెక్టుగా పేరు మారింది.

అలాగే, ప్రాణహిత ఇప్పుడు కాళేశ్వం అని పేరు మారింది. ఆనాడు రాజశేఖర్ రెడ్డిగారి కాలంలో రూ.8500 కోట్లు దానికి అంచనా వ్యయం. దాని సాగు విస్తరణ అంచనా 16 లక్షల 40 వేలు. ఇప్పుడు కాళేశ్వరం వ్యయం లక్షకోట్లు, వ్యవసాయ విస్తీర్ణం 18 లక్షల ఎకరాలంటున్నారు. మొత్తమంతా అదే భూమి కానీ నైసర్గిక స్వరూపం మారింది, ఆయకట్టు మారింది కానీ సంఖ్య అదే. అది వేల కోట్ల రూపాయల నుంచి లక్షకోట్లయింది. 2014 వరకు మొత్తానికి రూ.54,234 కోట్ల వ్యయం అయి, 51 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించారు. 2014-2024 మధ్య కాలంలో 1 లక్ష 81 వేల 68 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 15 లక్షల 81 వేల ఎకరాలకు మాత్రమే నీరందటం జరిగింది. ఈ నీటి ప్రాజెక్టులెంత దుర్వినియోగమవుతున్నాయో, ఎన్ని కుంభకోణాలకు పాల్పడుతున్నారో అనడానికిది నిదర్శనం అధ్యక్షా. అందులో అతి పెద్ద కుంభకోణం ఏదైనా ఉన్నదంటే, అది కాళేశ్వరం అధ్యక్షా. ఈ కాళేశ్వరంకి సంబంధించి మనం పునరాలోచన చేయవలసిన పరిస్థితి వస్తుందనేది నా అభిప్రాయం. ఇవాళ అటూ, ఇటూ ముఖ్య సభ్యులు సభలో లేరు. అయినా కూడా రికార్డు అవుతుంది కాబట్టి నా విజ్ఞప్తి ఏమిటంటే, ఈ కాళేశ్వరం అనేది ఆరోజు తుమ్మడిహట్టి, వాయిన్‌గంగా, పెన్‌గంగా, వార్ధా వాటి సంగమం తరువాత నీటి లభ్యత లేదనే ఒక భూటకపు సాకు చూపెట్టి, రీ-ఇంజనీరింగ్, రీ-డిజైన్ పేరుతో మేడిగడ్డ, అదే కాళేశ్వరంగా మార్చడం జరిగింది. అక్కడ ప్రాణహిత దగ్గర, తుమ్మడిహట్టికి దగ్గర ఎత్తు పెంచడానికి మహారాష్ట్ర వాళ్ళు అంగీకరించ లేదని చెప్పారు. ఎత్తు పెంచడానికి అంగీకరించకపోయినా 148 అడుగులైనా సరే నిరంతరం మూడు టి.ఎం.సి.లు నీళ్ళు వస్తానే ఉంటాయని చెప్పి నివేదికలు చెబుతున్నాయి. అది 75 శాతం డిపెండబులిటీ. అందులో భాగంగా ఆదిలాబాదులో ఎలాగో నిర్మించాలి, అక్కడది నిర్మించుకోవల్సిన అవసరం వచ్చింది. కాళేశ్వరం ఉండాలా, లేదా అనేది నేను కొంత చెప్పిన తరువాత ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి. జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ విచారణ వేశారు. మూడు బ్యారేజిలను మాత్రమే విచారణ పరిధిలోకి చేర్చారు. అవి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ. ఆ మూడు బ్యారేజీలు కాదు, లిఫ్ట్ నిర్మాణంలో పెద్ద కుంభకోణాలు చాలా జరిగాయి. మెగా ఎలక్టోరల్ బాండ్ రూపంలో కుంభకోణాలు చాలా జరిగాయి. మెగా స్థాయిలో ముడుపులు జరిపాయి. ఇవన్నీ చేర్చకుండా కేవలం ఆ మూడు బ్యారేజీల వరకే విచారణ చేయటం వలన అవినీతి బయటకు రాదు అనేది మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను అధ్యక్షా.

5.30 సా. కాళేశ్వరం ప్రాజెక్టు ఉండాలా వద్దా అని చాలా మంది ఈ మధ్య చర్చ పెట్టారు. కాళేశ్వరం వద్దు అంటే అమ్మో అంత పెద్ద ప్రాజెక్టు, లక్ష కోట్లు విలువైన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా రద్దు చేస్తారని అందరి గుండెల్లో రాయిపడ్డట్టు అవుతుంది.

ఇక్కడ అర్థం చేసుకోవాల్సింది ఏంటంటే, కాళేశ్వరం వద్దు అంటే అది కేవలం మూడు బ్యారేజీలు రద్దు మాత్రమే. ఎందుకంటే ఆ మూడు బ్యారేజీలకు రూ.18 నుంచి 20 కోట్లు ఖర్చు అవుతుంది. మేడిగడ్డ నుంచైనా, కాళేశ్వరం నుంచైనా, ప్రాణహిత నుంచైనా ప్రాజెక్టు కట్టాలనుకుంటే నీరు ఎల్లంపల్లికి మాత్రమే రావాలి. కాళేశ్వరానికి అనుబంధంగా ఉన్న

మల్లన్నసాగర్ కానీ మిగిలినవన్నీ యథాతథంగా ఉంటాయి. ఈరోజు కాళేశ్వరం వల్ల ఎన్ని ఇబ్బందులు వస్తున్నాయో మీకు రెండు ముక్కల్లో చెపుతాను. తోటి మిత్రులు కూడా అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది అధ్యక్షా.

ప్రాణహిత, కాళేశ్వరం ప్రాజెక్టులు.. ఈ రెండిటి మధ్య వైవిధ్యం. ప్రాణహిత ప్రాజెక్టుకి 3375 మెగావాట్లు విద్యుత్ అవసరం ఉంటుంది. కాళేశ్వరానికి 8459 మెగావాట్ల విద్యుత్ అవసరముంటుంది. ప్రాణహితకి విద్యుత్ చార్జీలు రూ.2,294 కోట్లు, కాళేశ్వరానికి రూ.10,374 కోట్లు విద్యుత్ చార్జీలు అవుతాయి. నిర్వహణ ఖర్చు ప్రాణహితకి రూ.1000 కోట్లు మాత్రమే అవుతుంది. కాళేశ్వరానికి రూ.10,647 కోట్లు ఖర్చు అవుతుంది. ముంపు – ప్రాణహితకి 1250 ఎకరాలు ఉంటే కాళేశ్వరానికి ఆ ప్రాంత్రంలో 4000 ఎకరాలు ముంపు ఉంటుంది. ఎకరా ఖర్చు ప్రాణహితకి రూ.1000 లేకపోతే కొద్దిగా అటూ ఇటూ అయితే కాళేశ్వరానికి రూ.46,364లు ఖర్చు పడుతుంది. ఈ స్థితిలో ఈ కాళేశ్వరం ప్రాజెక్టుని ఒక పెద్ద ఏనుగులా భావించవలసిన అవసరమొస్తోంది. పోతే ఆ మూడు బ్యారేజీలే పోతాయి. కానీ ఇప్పుడు వాటిని నిర్మించాలంటే మళ్ళీ 15 నుంచి 18 వేల కోట్ల రూపాయలు అవుతాయి అంటున్నారు. అందువల్ల ప్రభుత్వం దీనిపై జాగ్రత్తగా ఆలోచన చేయవలసిన అవసరముంది..

చివరగా అధ్యక్షా, ఎక్కువ టైం తీసుకోను. బడ్జెట్ ప్రారంభంలో భట్టి గారు చెప్పారు –కోటి రతనాల వీణ తెలంగాణ – ఈరోజు రతనాలు కొద్దిమంది పాలయ్యాయి, రాళ్ళు, మట్టి మరమనుషుల పాలు, మట్టి మనుషుల పాలయ్యాయి. శ్రమ ఒకరిది, దోపిడి మరొకరిది. సంపద ఇంకొకరిది. తిండి దొరక్క డొక్కలెండిన పేదవాడు ఒకవైపు, తిన్నది అరగక బొజ్జలు పెంచే బడాబాబులు ఇంకొక వైపు. ఈ తెలంగాణ కాదు మనం కోరుకున్నది. ప్రతి ఒక్కరి తెలంగాణ కావాలి. శ్రమ దోపిడీ అంతం కావాలి. పేదవాడి కళ్ళలో ఆనందం చూడాలి. పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలి అంటే కూడు, గుడ్డ, నీడ, విద్య, వైద్యం ఇవి ఉంటేనే పేదవాడి కళ్ళల్లో ఆనందం ఉంటుంది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం అటువంటి ఆలోచన చేయలేదని నేను భావిస్తున్నాను. అది ఎలాగో నేను చెప్తాను.

అందుకే శ్రీశ్రీ అన్నారు. 'లేదు సుఖం లేదు సుఖం. బ్రతుకు వృధా చదువు వృధా. మనమంతా బానిసలం, గానుగలం, పీనుగలం. వెనక దగా, ముందు దగా. మనదీ ఒక బ్రతుకేనా కుక్కల వలె, మనదీ ఒక బ్రతుకేనా సందుల్లో పందుల వలె!' ఇది శ్రీశ్రీ గారు చెప్పారు.

ఆ మధ్య రంగరాజన్ కమిటీ, సురేష్ టెండూల్కర్ కమిటీలు చెప్పిన దానికి అనుగుణంగా ప్లానింగ్ బోర్డు ఒక మాట చెప్పింది. భారతదేశంలో పేదరికం లేదు, కేవలం రెండు, మూడు శాతమే పేదరికం ఉంది. పేదవాళ్ళు ఎవ్వరూ లేరు అని చెప్పారు. మాకు ఆశ్చర్యంగా ఉంది. పేదవాళ్ళు ఎవరూ లేరని ప్లానింగ్ బోర్డే చెపుతుంది. వారి లెక్క ఏంటంటే పట్టణాలలో ఒక వ్యక్తికి రోజుకి 33 రూపాయలు పైన ఒక్క రూపాయి సంపాదించినా సరే ఆయన ధనవంతుడట. రోజుకు 33 రూపాయలలోపు ఉన్నవాడే పేదవాడట. ఈరోజు అందరికీ 33 రూపాయలు వస్తున్నాయి కాబట్టి వాడు ధనవంతుడు. అదేవిధంగా గ్రామాలలో రోజుకి 27 రూపాయలు వస్తే, అంటే 28 రూపాయలు వచ్చినా వాడు ధనవంతుడు. ఇదీ లెక్క అధ్యక్షా. ఇటువంటి పేదరికపు లెక్కలు చెప్పి పేదవాడి కడుపుకొట్టేటువంటి వీళ్లందరినీ ఆ ఒరవడిలో, ఆ బురిడీ పడకుండా ఈ ప్రజాపాలన గురించి చెప్పే కాంగ్రెసు ప్రభుత్వం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

అందులో భాగంగానే అసంఘటిత రంగం. ఈ రంగానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇ.పి.ఎఫ్ పొందుతున్న.. ఒకటే పేజీ ఉంది టక టక చదివేస్తాను అధ్యక్షా. మధ్యలో డిస్టర్బ్ చేయకండి ప్లీజ్. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇ.పి.ఎఫ్ పొందుతున్న ఉద్యోగులు ఒకకోటి ఏడు లక్షల మంది ఉన్నారు. అందులో జి.ఒ.నెం.21,22,23,24,25, ఈ జి.ఒ.నెంబర్లని గెజిట్‌లోకి చేరిస్తే వారి కనీస వేతనం రూ.30,000/– వస్తుంది. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ జి.ఓలను జారీ చేసింది కానీ దాన్ని గెజిట్‌లోకి చేర్చలేకపోయింది. వాటిని గెజిట్‌లోకి చేర్చమని రేవంత్‌రెడ్డిగారు

కూడా లెటరు రాశారు. ఆ విధంగా చేస్తే ఒక కోటి ఏడు లక్షల మందికి తక్షణ లాభం జరుగుతుంది. అదే విధంగా 2000 సంవత్సరం 2005 సంవత్సరంలో వారి విడిప పాయింట్లను తగ్గించడం వల్ల అంతకుముందు ఉన్నటువంటి కనీస వేతనం కూడా తగ్గిపోయి ఈరోజు వారికి వచ్చే జీతం రూ. 9,000, 10,000, 11,000, 12,000/-. ఇది వాళ్ళ జీతం. ఇలాంటి వాళ్ళు ఒక కోటి ఏడు లక్షల మందున్నారు.

ఫైనాన్సు నేరుగా ఇచ్చే అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్లు నాలుగున్నర లక్షల మంది ఉన్నారు. అదేవిధంగా ఆటోవాళ్ళు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు ఇలా చూస్తే దాదాపు రెండు కోట్ల మంది అంటే సగం మంది ఈ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో ఉంటే ఈ బడ్జెట్‌లో అసంఘటిత రంగానికి ఏమీ శ్రద్ధ పెట్టలేదని నాకు బాధగా ఉంది. దాన్ని ఎలా సరి చేస్తారో ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇందాక నేను చెప్పినట్టు దాదాపు నాలుగులక్షల అరవై వేల మంది ప్రభుత్వం దగ్గర ప్రభుత్వం లిస్టులో ఉన్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు అధ్యక్షా.

అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులు దాదాపు 66,367 మంది ఉన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు లక్షా పధ్నాలుగువేల మంది ఉన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు 61,571 మంది ఉన్నారు. మధ్యాహ్న భోజనం వండేవాళ్ళు 54,201 మంది వున్నారు, వారికిచ్చేది నెలకి మూడువేలే అధ్యక్షా. జి.హెచ్.ఎం.సి., నగరపాలిక, మునిసిపాలిటీలలో 71,000 మంది వర్కర్లు ఉన్నారు, వారికి నెలకి ఇచ్చేది కేవలం రూ.12,000 మాత్రమే, వి.ఓ.ఏ.లు 15,983 మంది ఉన్నారు, వారికిచ్చేది రూ.5,000 మాత్రమే. ఫుల్ టైం, పార్ట్ టైం ఎన్.ఎం.ఆర్ పేరుతో ఉన్నటువంటి వాళ్ళు ఉన్నారు. వారికిచ్చేది రూ.8,000/- రూ.9,000/- మాత్రమే.

మిషన్ భగీరథలో దాదాపు 15,000 మంది వర్కర్లు ఉన్నారు, వారికిచ్చేది రూ.9000/-. ఎ.ఎన్.ఎం-2, జి.ఎన్.ఎం వీళ్ళందరూ దాదాపు 17,000 మందికి పైన ఉన్నారు. ఎ.ఎన్.ఎం-2 లకైతే అతితక్కువ జీతం రూ.10 నుంచి 11 వేలు మాత్రమే. ఆశా వర్కర్లు 28,009 మంది ఉన్నారు, వారికి జీతం నెలకు రూ.9,750/- ఇస్తున్నారు. వైద్యవిధాన ఆసుపత్రుల్లో పనిచేసే 15,000 మంది అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాలలో ఉన్నారు. గ్రామ పంచాయతీలలో 53,185 మంది ఉన్నారు. వారికి ఇస్తున జీతం కేవలం రూ.9,000/- మాత్రమే. ఆటోవర్కర్లు దాదాపు పది నుంచి పదకొండు లక్షల మంది ఉన్నారు.

జొమాటో, గిగ్ వర్కర్స్ లక్షలాదిమంది ఉన్నారు. మోటారు ఫీల్డ్, క్యాబ్‌లలో పనిచేసేవాళ్ళు కొన్ని లక్షల మంది ఉన్నారు. భవన నిర్మాణ కార్మికులు 26 లక్షల మంది ఉన్నారు. హమాలీలు 15 లక్షల మంది ఉన్నారు. ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్లలో స్వీపర్లు నాలుగువేల మంది ఉన్నారు. యూనివర్సిటీలలో కాంట్రాక్టు, పార్ట్‌టైం, గెస్ట్ టైం స్కేల్ వీళ్ళందరూ పేరు పేరు విడివిడిగా ఉంటాయి, కానీ చెప్పేది ఒకటే చదువు, వాళ్ళు చదువుకుంది కూడా ఒకటే. అంటే విడివిడి పేర్లతో వాళ్ళ కడుపు కొట్టే విధంగా పేర్లు మార్చి ఒకరిని అవుట్ సోర్సింగ్ అంటున్నారు, ఒకరిని కాంట్రాక్టు అంటున్నారు. వారిని పర్మినెంటు చేయకుండా తప్పించుకునే విధంగా ప్రభుత్వాలే మోసం చేస్తూ ఉండటం వల్ల వారికి అన్యాయం జరుగుతుంది.

హోంగార్డులు - వారు చనిపోయినా సరే వారి కుటుంబాలకి ఏ ఆర్థిక సహాయం లభించదు. వారికి హెల్త్ కార్డులు లేవు. హోంగార్డులు దాదాపు 17,122 మంది ఉన్నారు. అదే విధంగా పోలీసుల పిల్లలు. 46 జి.ఓ ద్వారా వారికి న్యాయం చేయాలని వారి ఈ మధ్యే పెద్ద ఆందోళన చేశారు. వారికిన్యాయం చేయాలి. అదేవిధంగా పోలీసు శాఖలో ప్రస్తుతం రెండు జోన్లు ఉన్నాయి, ఇంతకు ముందు ఒకటే జోన్ ఉండేది, ఇప్పుడు మల్టీ జోన్ సిస్టం పెట్టారు. వరంగల్ జోన్‌లో దాదాపు 20,30 మంది డి.ఎస్.పిలకి ఇంకా ఇతర పోలీసులకి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. అలాగే జి.ఓ.నెం.22ని సరిచేసి, ఆ జి.ఓని మా సింగరేణి వర్కర్లకు అప్లై చేస్తే దాదాపు 30,000 మంది సింగరేణి కార్మికులకు ఆ జి.ఓ ప్రకారం జీతం పెరుగుతుంది.

5.40 సా. అధ్యక్షా, జెన్‌కోలో ఆర్జిజన్స్ పేరుతో 21వేల మంది వెట్టి చేస్తున్నారు. వాళ్లని రెగ్యులరైజ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుంది. ఆర్టీసి వాళ్లను తక్షణం ప్రభుత్వంలో విలీనం చేయాలి, అదే విధంగా వారికి ట్రేడ్ యూనియన్ హక్కులు ఇవ్వవలసి ఉంటుంది.

ముఖ్యంగా జర్నలిస్టులకి సంబంధించి వాళ్ల అన్యాయమైన జీవితం గడుపుతున్నారు. వారిది మినిమం గ్యారెంటీ లేని జీవితం. ఎవరూ రూపాయి ఇచ్చే పరిస్థితి లేదు. ఆ విధంగా వారికి ఇల్లు లేదు, మెడికల్ ఫెసిలిటీస్ లేవు. మినిమం వేజ్ లేదు. అసలు వేతనం లేదు. అందువల్ల జర్నలిస్టులకి సంబంధించి వాళ్లకి ఒక పాలసీ పెట్టాలి, వాళ్ల బ్రతుకుతెరువు చూడాల్సినటువంటి అవసరం ఉంది అధ్యక్షా.

అదే విధంగా గ్రానైట్ రంగంలో ఒక పాతిక, ముప్పై కోట్ల రూపాయలిస్తే సరిపోతుంది. పదివేల మంది కార్మికులు ఈ గ్రానైట్ రంగంలో ఖమ్మం జిల్లాలో బతుకుతున్నారు. వాళ్లనెవరూ పట్టించుకోవట్లేదు. అగ్రిగోల్డ్, సహారా వంటి పెద్ద కుంభకోణాలు జరిగాయి. కొన్ని వేల మందిని మోసం చేశారు. ఈ రెండు సంస్థలు కొన్ని వేల ఎకరాలు కొన్నారు. వీటి పైన విచారణ చేసి, బాధితులకి తక్షణమే న్యాయం చెయ్యాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే టూరిజం రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తామన్నారు. ఆ రకంగా చేయవద్దని నేను మీ ద్వారా కోరుతున్నాను. ఈ విధంగా పేదవాళ్లు, ఇంకా చాలామంది ఉన్నారు అధ్యక్షా. టైమ్ లిమిట్‌తో నేను....

శ్రీ టి.హరీష్‌రావు:- అధ్యక్షా, వారికి ఇంకో గంట సమయం ఇవ్వండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- మీకు అంత బాధేంటి? మీ కడుపంతా సాంబశివరావు ఎందుకు మాట్లాడుతున్నాడా అని ఉంది. నేను మాట్లాడుతున్నప్పుడే హరీష్‌రావు గారికి అన్నీ అడ్డం వస్తున్నాయి. నేను అసలు నా నోరు ఇంకా విప్పనే లేదు. నేను చాలా మర్యాదగా, మిత్ర ధర్మం పాటిస్తున్నా. పాత మిత్రులను కూడా పాటిస్తున్నా. నా ఒరిజినాలిటీ మీకింకా తెలవదు. నా ఒరిజినాలిటీ మొదలుపెడితే అప్పుడేంటో తెలుస్తుంది.

మిస్టర్ స్పీకర్:- సాంబశివరావు గారూ, త్వరగా కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- అధ్యక్షా, ఆఖరుగా దాశరథిగారి పోయెమ్ ఒక దానిని ఉదహరించి, ముగిస్తాను. 'భూగోళం పుట్టుక కోసం కూలిన సురగోళాలెన్నో, ఈ మానవ రూపం కోసం జరిగిన పరిణామాలెన్నో, ఒక రాజును గెలిపించడంలో ఒరిగిన నరకంఠాలెన్నో.. శ్రమ జీవుల పచ్చి నెత్తురులు త్రాగిన ధనవంతు లెందరో, అన్నార్తులు, అనాథలుండని ఆ నవ యుగమదెంత దూరమో, కరువంటూ కాటకమంటూ కనిపించని కాలాలెపుడో..' ఇదంతా పేదవాళ్ల గురించి రాసిన పద్యం.. 'అణగారిన అగ్నిపర్వతం కని పెంచిన లావాఎంతో, ఆకలితో చచ్చే పేదల శోకంలో కోపమెంతో, ధనవంతుల దుర్మార్గాలకు దగ్ధమైన బతుకులెన్నో..' ఇది అందరూ గుండెల్లో పెట్టుకుని.., మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను, అది ఏ ప్రభుత్వమైనా సరే. కోట్ల మంది పేదవాళ్లున్నారు. వాళ్ల శ్రమను దోపిడి చేస్తున్నారు. వాళ్ల రక్తాన్ని పీలుస్తున్నారు. సెక్రటేరియట్‌లోనే ఎంతోమంది బాధితులున్నారు. వాళ్లు ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్నారు. వాళ్లు ఒకటే కోరిక కోరారు. ఎందుకంటే ఇటువంటి పేదవాళ్లంతా నా ద్వారానే అడుగుతున్నారు. మరేం చేస్తాం? జనరల్‌గా మాట్లాడుదామనుకున్నాను. కాని పేదవాళ్ల గురించి చెప్పాలి కదా.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఆరు గ్యారెంటీలు.. ఏజెన్సీ విధానం రద్దుచేసి, కార్పొరేషన్ ద్వారా వారికి పే స్కేల్ ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పిస్తూ, ఆరోగ్య భద్రత ఇస్తూ, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. ప్రతి సంవత్సరం, ప్రతి ఉద్యోగికి ఇంక్రిమెంటు కల్పించాలి. ప్రతి గవర్నమెంటు నోటిఫికేషన్‌లో వెయిటేజ్ మార్కులివ్వాలి. ఉద్యోగ సర్వీసులో మరణించినా లేదా రిటైర్‌మెంట్ అయినా వారి కుటుంబ సభ్యులకు రూ.పది లక్షలు ఇవ్వాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సెలవులు 30 వరకు పెంచాలి.

మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు మంజూరు చేయాలి. ఇవి చాలా సామాన్యమైన కోరికలు. మన చుట్టూ ఉన్న పిల్లలు నా ద్వారా మీకు, మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయమన్నారు అధ్యక్షా. థాంక్స్ అధ్యక్షా.

శ్రీ నేనావత్ బాలూ నాయక్ (దేవరకొండ):– ధన్యవాదాలు అధ్యక్షా. ప్రభుత్వం ఇప్పటికే సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది కాబట్టి, నేను ఎక్కువ సమయం తీసుకోను. ఉదయం ఒక్కరే సభ్యులు మాట్లాడారు. మా అధికార పక్షం నుండి నేను రెండవ వాణ్ణి. అందరం హరీష్‌న్న కంటే తక్కువనే మాట్లాడాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా ఒక వాస్తవికమైన బడ్జెట్‌లో ప్రసంగించేటటువంటి అవకాశం నాకు కల్పించినందుకు ముందుగా మీకు నా ధన్యవాదాలు.

ఈ రాష్ట్రానికి రైతు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే రైతుకి ఏ విధమైనటువంటి మేలు జరుగుతుందో ఈ బడ్జెట్ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ఈరోజు ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ ఒక సూచిక అని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను. ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి అని మరొక్కసారి నిరూపించబడిందని కూడా నేను తెలియజేసుకుంటున్నాను.

ఎందుకంటే గతంలో ప్రభుత్వాలు చూశాం మనం. ఆనాడు 2009 నుండి 2014 వరకు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు శ్రీమతి సోనియా గాంధీగారు మాటిస్తే, ఆనాడు ఏకకాలంలో, ఒకటే సారి లక్ష రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిది. మళ్లీ తిరిగి పది సంవత్సరాల తరువాత ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం, భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా రైతుకి ఇంత పెద్ద ఎత్తున అండగా నిలబడిన ప్రభుత్వం ఎక్కడా లేదు అధ్యక్షా. మొట్టమొదటి ప్రభుత్వం రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకి ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిది, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మీకు ఒక విషయం చెబుతాను అధ్యక్షా. గత ప్రభుత్వాలు ఆనాడు కూడా రుణ మాఫీలు చేస్తామని చెప్పి 2014 నుండి 2018 వరకు రెండు పర్యాయాలు ఈ రాష్ట్రంలో అధికారంలో ఉండి, ఈ రాష్ట్ర రైతాంగానికి రుణ మాఫీ చేస్తామని ఆఖరిగా 2018లో ఎన్నికలకు ముందు రుణ మాఫీ ప్రక్రియను మొదలుపెట్టి అసలుకి వడ్డీ మాఫీ చెల్లిస్తే, అది కూడా నాలుగు దఫాలుగా చెల్లిస్తే ఆ నాలుగు దఫాలలో వంరి అసలు అట్లే మిగిలిపోయింది, అసలుకి వడ్డీ ఇంకా పెరుగుతూ పోయి, ఒక్కొక్క రైతు లక్షలాది రూపాయలు బ్యాంకులో రుణ మాఫీ కాకుండా, అప్పుల పాలు చేసింది ఆనాటి ప్రభుత్వం అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అందుకనే కాంగ్రెస్ పార్టీ మా నాయకుడు రాహుల్ గాంధీ గారు వరంగల్ డిక్లరేషన్ ద్వారా ఈ రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏక మొత్తంలో రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పాము. ఇప్పటికే ఒకటేసారి లక్ష రూపాయల రుణ మాఫీ చేశాము. రాబోయే ఆగస్టు నెల నాటికి రెండు లక్షల రుణ మాఫీ పూర్తి చేసే ప్రభుత్వం భారత దేశంలో ఏకైక ప్రభుత్వం రేవంత్‌రెడ్డి గారి ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని చెప్పి మనవి చేసుకుంటున్నాను. ఇలా రుణ మాఫీ ఒక్కటే కాదు. రైతు భరోసా అనే కార్యక్రమం ద్వారా అధ్యక్షా ఆ నాడు రైతు బంధు అనే కార్యక్రమాన్ని ఆనాటి ప్రభుత్వం తీసుకువచ్చింది. రైతు బంధు కార్యక్రమం నిజమైన రైతులతో పాటుగానే, వ్యాపార వర్గాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, అప్పటికే వెంచెర్లు చేసిన వ్యాపార వర్గాలకు, అదే విధంగా గుట్టలకు, శ్రీశైలం హైవేలాంటి రోడ్లకు, నాగార్జున సాగర్ రోడ్లకు కూడా ఆ నాడు రైతు బంధు అనే పథకం ద్వారా ఈ రాష్ట్ర ఖజానాను సుమారుగా రూ.26 వేల కోట్లను దుర్వినియోగపరచింది ఆనాటి ప్రభుత్వమని చెప్పి, ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

5.50 సా. అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఒక మాట ఇవ్వడం జరిగింది. రైతు భరోసా అనే కార్యక్రమాన్ని వ్యవసాయం చేసే నిజమైన రైతులకు ఎకరానికి సంవత్సరంలోని రెండు పంటలకు కలిపి రూ. 15 వేలు ఇచ్చే కార్యక్రమాన్ని తప్పకుండా ఈ

ప్రభుత్వం రేపు చేపట్టబోతున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. జాబ్ కార్డ్సు ఉన్న రైతు కూలీలందరికీ సంవత్సరానికి రూ. 12 వేలు ఇవ్వాలని ఇంతకు ముందు మిత్రులు మాట్లాడినారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎవరైతే సెంటు భూమి లేనటువంటి నిరుపేదలైన రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేలను ఈ ప్రభుత్వం ఇచ్చి తీరుతుందని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాను. రైతాంగం ఏదన్నా పంటలు వేసిన తరువాత అతివృష్టిగానీ, అనావృష్టిగానీ సంభవించినప్పుడు పంట నష్టానికి గత ప్రభుత్వాలు మేలు చేసే విషయంలో వారికి కనీసం క్రాప్ డ్యామేజీ గానీ, ఇన్స్యూరెన్స్ గానీ వచ్చే విధంగా వ్యవహరించలేదు. అందుకని ఈనాటి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం ద్వారా రాష్ట్రప్రభుత్వంలోని ఏ రైతాంగానికి అయినా అతివృష్టిగానీ, అనావృష్టిగానీ సంభవించి పంటకి నష్టం వస్తే, చెల్లించాల్సిన ప్రీమియమ్‌ను కూడా ఈ ప్రభుత్వమే భరించి రైతుకు అండగా నిలుస్తున్న రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వమని మరొక్కసారి మనవి చేస్తున్నాను.

ఆనాడు వరి వేస్తే ఉరి అన్నారు. ఎవరైతే సన్న వడ్లు వేసిన రైతులు ఉన్నారో, వారందరికీ బోనస్ ఇస్తామని ఆనాడు మాట ఇచ్చిన ప్రకారం ఈనాడు రూ.500 బోనస్ ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ధరణీ అనే ఒక పోర్టల్‌ను తీసుకొచ్చి నిజమైన పేద రైతులకు భూమి హక్కు కోల్పోయే విధంగా, వేలాది కుటుంబాలు రోడ్లపైన తహశీల్దారుల, కలెక్టర్ల చుట్టూ తిరగడానికి కారణమైనది ఆనాటి ప్రభుత్వం అని తెలియజేసుకుంటున్నాను. ఈ ధరణీ వల్ల ఆనాడు ఎకరం భూమి ఉన్నటువంటి వారు భూమి హక్కును కోల్పోయిన తరువాత ఆడపిల్లల పెండ్లీలకు, మరోక కారణం వల్లనైనా భూమిని అమ్ముకుందామన్నా, ఆనాడు హక్కు లేకుండా చేసింది గత ప్రభుత్వం. చిన్న, సన్నకారు నిజమైన రైతులు హక్కులు కోల్పోయేలా చేసి ఆ యొక్క భూముల్లో చొరబడి, పెద్ద పెద్దవారు ఎవరైతే బినాములుగా ఉండి, ఈ రాష్ట్రంలో భూమి హక్కు కోల్పోయిన పేదవారికి నష్టం చేసింది ఆనాటి ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. పేదవారిని భూమికి దూరం చేశారు, పెద్దవారికి లాభం చేసింది ఈ ధరణీ పోర్టల్ అని మరొక్కసారి మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా ఎన్నికల ముందు హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని మొదలు పెట్టలేదని అంటున్నారు. ఆరు గ్యారంటీల అమలులో ఎన్నికల కోడ్ అయిపోయి మూడు నెలలు గడిచి ఇప్పుడిప్పుడే ప్రభుత్వం కుదురుకుంటున్న సమయంలో మొదటి గ్యారంటీ ఆర్టీసీ బస్సులో మహిళా సోదరీమణులకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ పథకం ద్వారా ఇప్పటికే మహిళలు 68 వేల కోట్ల సార్లు ఆ సౌకర్యాన్ని వినియోగించుకోవడమే కాకుండా దాదాపు రూ. 2351 కోట్లు మహిళలకు ఆదా అవడమే కాకుండా ఆనాడు ఆర్టీసీని దివాలా తీయించి అనేక మంది ఆర్టీసీ కార్మికుల చావుకు కారణమైనది ఆనాటి ప్రభుత్వం. కానీ ఈనాటి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇటు ఆర్టీసీని, అటు మహిళామణుల కార్యక్రమాలను బ్యాలెన్స్ చేసుకొని ఆర్టీసీకి సుమారుగా రూ.2 వేల కోట్లు పై చిలుకు చెల్లించి లాభాల బాటలో ఆర్టీసీని పయనింపజేస్తుంది.

అదే విధంగా ఎన్నికల సమయంలో గ్రామాలలో తిరిగినప్పుడు మహిళా సోదరీమణులను అడిగితే ఒక్క గ్యాస్ సిలిండర్ ధర రూ. 1200/- ,రూ. 1150/- అన్నారు. తుక్కుగూడ సభలో సోనియమ్మగారు మాట ఇచ్చిన ప్రకారం ప్రతి మహిళా సోదరీమణికి ఈరోజు రూ.500/- లకే గ్యాస్ సిలిండర్ పంపిణీని ఇప్పటికే మొదలుపెట్టడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఈ పథకం ద్వారా దాదాపు 39,57,637 కుటుంబాల వారికి పంపిణీ చేసే కార్యక్రమాన్ని మొదలు పెట్టిందన్న విషయాన్ని మనవి చేసుకుంటున్నాను అధ్యక్షా. దీని ద్వారా రాబోయే రోజుల్లో లబ్ధి పొందని వారికి సుమారుగా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు బ్రహ్మాండంగా కేటాయించారని తెలుపుతున్నాను. ముఖ్యంగా ఈ పథకం ద్వారా 39,57,637 కుటుంబాల వారు లాభం పొందడమే కాకుండా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తామని చెప్పాము.

గృహానికి వాడేటువంటి విద్యుత్తు 200 యూనిట్ల లోపు ఉంటే వారందరికీ ఉచిత విద్యుత్తు అందించే కార్యక్రమం ద్వారా ఇప్పటికే ఈ రాష్ట్రంలో 46 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్తును ఈ ప్రభుత్వం అందిస్తుందని మనవి చేస్తున్నాను. 46 లక్షల కుటుంబాలతోపాటుగా....., ఇంతకు ముందు ఎవరో ఒకసలహా అడిగారు. నేను వింటున్నాను. ఈ పథకం వర్తించని వారు ఎవరైనా ఉంటే, వారు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గానీ, మునిసిపాలిటీ కార్యాలయంలో గానీ దరఖాస్తులు చేసి కరెంటు బిల్లు, ఆధార్‌కార్డు రెండింటిని అందజేస్తే వెంటనే అమలయ్యేట్లు విద్యుత్తు శాఖ వారు చూస్తున్నారు. ఈ విషయంలో కూడా ఈ ప్రభుత్వం సరైన విధంగా ముందుకు వెళుతుందని చెప్పి తమరికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

2004–2014 వరకు తమరు కూడా గతంలో ఆ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. తమరికి కూడా తెలుసు. ఆనాడు ఈ రాష్ట్రంలో ఉన్న గృహం లేని ప్రతి పేద వారికి, బలహీన వర్గాలకు ఒక్క ఇల్లు అయినా ఇవ్వాలనే ఆలోచనతో కులం, మతం జాతితో సంబంధం లేకుండా ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వాలనే పథకాన్ని చేపట్టిందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. కానీ, గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో అందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్ళు కట్టిస్తానని బ్రహ్మాండంగా మాటల గారడీతో చెప్పారు. ఈ అగ్గిపెట్టెలలాంటి ఇందిరమ్మ ఇళ్ళలో బిడ్డ వస్తే ఎక్కడ పడుకుంటది, అల్లుడు వస్తే ఎక్కడ పడుకుంటారు, కొడుకు కోడలు ఎక్కడ పడుకుంటారు? నీ కోడిని ఎక్కడ కడతావు? నీ మేక పిల్లను ఎక్కడ కట్టేస్తావనే హామీలతో మాటలు చెప్పి, ఈ పది సంవత్సరాల్లో పేదవారికి ఒక డబుల్ బెడ్‌రూం ఇళ్లను కూడా కట్టించలేదు. అక్కడో వంద, అక్కడో వెయ్యి తప్ప, ఎక్కడా కూడా డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇవ్వలేదు అధ్యక్షా. కానీ, ఈనాడు రేవంత్ రెడ్డి గారు అధికారంలో రాగానే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేదవాళ్ళకు ఇందిరమ్మ ఇళ్ళ పథకం ద్వారా రూ.5లక్షల చొప్పున, ఈ రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలని ఒక్కొక్క నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ళను ఇప్పటికే కేటాయించడం జరిగిందని మనవిచేస్తున్నాను. దానితో పాటుగా ఎస్సీ, ఎస్టీలకు రూ.6లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలనే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపడుతుంది. అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి మా పేద వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలన్ని కూడా ఋణపడి ఉంటాయని తెలియజేస్తున్నాను.

6.00 సా.

పెళ్ళైన పిల్లలకు ఇల్లు లేక ఆరు బయట పడుకునే దౌర్భాగ్యం గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. ఆనాడు ఎస్సీ, ఎస్టీల సంక్షేమ అభివృద్ధికి ఈ రోజు రైతులకు ఏ విధంగా రూ.72వేల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారో, అదేవిధంగా చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఎస్సీలకు రూ.33 వేల కోట్లు, ఎస్టీలకు రూ.17 వేల కోట్లు అంటే సంవత్సరంలో సుమారుగా రూ.50 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించబడింది. అధ్యక్షా, నేను కూడా ఆశ్చర్యపోతున్నాను. గతంలో మీతోపాటుగా శాసనసభ్యునిగా చేశాను. ఇప్పుడు కూడా పది సంవత్సరాల నుండి చూస్తున్నాను. ఒక్కసంవత్సరానికి ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎస్సీ, ఎస్టీలకు వస్తాయనే వాస్తవం ఈనాడు ఈ ప్రభుత్వం ద్వారా మాకు తెలిసింది. నిజంగా పది సంవత్సరాల్లో మీరు వాటిని ఖర్చు పెట్టి ఉంటే, మా ఎస్సీ, ఎస్టీల యొక్క అభివృద్ధి ఎంత బాగుండేదోనని ఈ సందర్భంగా గత ప్రభుత్వానికి తమ ద్వారా అడుగుతున్నాను. అందుకే ఈనాడు ఈ ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి గారికి ఎస్సీ, ఎస్టీలకు కేటాయించినటువంటి...., మీకు తెలుసు అధ్యక్షా. ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమే ఎస్సీ, ఎస్టీలకు సబ్‌ప్లాన్ తీసుకొచ్చింది. ఆ ఎస్సీ, ఎస్టీల సబ్‌ప్లాన్‌ను గత ప్రభుత్వం తుంగలో తొక్కి బయటికి పడేసింది. అంటే మాకు వచ్చే నిధులు ఏవైతే ఉన్నాయో వాటన్నింటిని దుర్వినియోగం చేయడానికే ఆనాటి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సబ్‌ప్లాన్‌ను ప్రక్కకు పడేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందుకే ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు కేటయించిన రూ.50వేల కోట్లు ఒకవేళ ఖర్చు కాకపోతే వచ్చేటువంటి బడ్జెట్‌లో కూడా క్యారిఫార్వర్డ్ కావడానికి కూడా అవకాశం కల్పించింది ఈ ప్రభుత్వం. అందుకే గౌరవ

ముఖ్యమంత్రి గారికి మరియు ఆర్థిక శాఖా మంత్రి గారికి తమ ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అదే విధంగా మైనారిటీలకు సంబంధించి వాస్తవంగా చెప్పాలంటే, మైనారిటీలు ఎస్సీ, ఎస్టీ దళితులతో పాటుగా మైనారిటీల పరిస్థితి కూడా అదే విధమైన పరిస్థితి ఉండేది. ఎందుకంటే చిన్న చిన్న ఇండ్లు పిల్లలు పెరగగానే రోడ్ల మీదకు వచ్చి పండ్ల బండ్లు పెట్టుకొని బ్రతికేటువంటి దీనమైన పరిస్థితిలో, ఆర్థికంగా బాగా చితికిపోయినవారిలో మైనారిటీలు కూడా ఒక భాగమని ఈ సందర్భంగా తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను. అందుకే మైనారిటీ సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ.3వేల కోట్లు కేటాయించడమనేది ఈ రాష్ట్రంలో నిజంగా మైనారిటీ సోదరులందరు కూడా రేవంత్ రెడ్డిగారికి రుణపడి ఉంటారని మరొక్కసారి ఈ సందర్భంగా తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

ముఖ్యంగా బలహీన వర్గాలకు సంబంధించి ఇంతకు ముందు చాలా మంది సభ్యులు మాట్లాడుతూ, సోదరుడు శంకర్ గారు కూడా మాట్లాడారు. బీసీలకు సంబంధించి గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ అని, అన్ని కార్పొరేషన్లు ఉండేవి. కానీ, ఈ రాష్ట్రంలో మేము ఏం పాపం చేసుకున్నాము. తెలంగాణ రావడానికి ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల వారందరు కూడా రోడ్ల మీదకు వచ్చి పోరాటం చేశాము. కాని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పది సంవత్సరాల్లో మా కార్పొరేషన్లు అన్ని మూసి వేశారు. ఒక్క కార్పొరేషన్ కూడా లేదు. కార్పొరేషన్ లేకపోగా, దాని ద్వారా ఒక్క లోను కూడా ఇచ్చింది లేదు. కాని, ఆ కార్పొరేషన్‌ను గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని కార్పొరేషన్ల ద్వారా అన్ని వర్గాలకు మేలు జరిగేటువంటి కార్పొరేషన్లు ఉండేవి. కానీ, గత పది సంవత్సరాల కాలంలో వాటిని తీసేసిన తరువాత మళ్ళీ తిరిగి ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని కార్పొరేషన్లను పునరుద్ధరించి, బలోపేతం చేసి ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల వారందరికీ కూడా కార్పొరేషన్ ద్వారా న్యాయం చేకూరే విధంగా దాన్ని తీసుకొచ్చినందుకు అన్ని వర్గాల తరఫున గౌరవ ముఖ్యమంత్రిగారికి చప్పట్లు కొడుతూ, మేమంతా ధన్యవాదాలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఆరోగ్య శ్రీ పథకం.. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద వారికి పెద్ద జబ్బు వస్తే, వారు కార్పొరేట్ ఆసుపత్రికి పోలేక ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకొని, కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందకపోతే ప్రాణాలు పోయే పరిస్థితి ఉండేది. ప్రాణం కోల్పోతే ఆ కుటుంబం అంతా దిక్కులేని వారిలాగా రోడ్లు మీదకు వచ్చే పరిస్థితి ఉండేది. కానీ, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంను తీసుకొస్తే ప్రతి పేదవాడు కార్పొరేట్ ఆసుపత్రిలో ఒక ఆరోగ్యశ్రీ కార్డు తీసుకొని యశోద హాస్పిటల్‌కు, అపోలో హాస్పిటల్‌కు ఉన్నత వర్గాల వారు ఏ విధంగా వెళతారో ప్రతి పేద వారు కూడా వెళ్ళే వారు. కానీ, గత ప్రభుత్వం అధికారంలో వచ్చిన పది సంవత్సరాల కాలంలో ఈ ఆరోగ్యశ్రీ పథకంను కాస్తా అనారోగ్యశ్రీగా మార్చేసి ఆసుపత్రిలో కట్టవలసిన డబ్బులు చెల్లించలేకపోయారు. పేద వారికి కార్పొరేట్ ఆసుపత్రిలో గత ప్రభుత్వం వైద్యం చేయించింది. అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేద వారికి వైద్యం అందాలి, ప్రతి పేదవాడు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలనే గొప్ప ఆలోచనతో రూ.5లక్షలు ఉన్నటువంటి పరిమితిని ఈనాడు రూ.10 లక్షలకు పెంచి కార్పొరేట్ ఆసుపత్రి వైపు పేదవాడు వెళ్ళే విధంగా చేసింది ఈ ప్రభుత్వమని తెలుపుతున్నాను.

అదేవిధంగా ఇరిగేషన్‌కు సంబంధించి చాలా మంది పెద్దలు ఉదయం నుండి మాట్లాడుతున్నారు. ఈ సభలో చాలాసార్లు చర్చలు కూడా జరిగాయి. 'నీళ్ళు, నిధులు, నియామకాలు' నీటి కోసమే తెలంగాణ ఉద్యమం వచ్చింది. కానీ, ఈ మూడింటిని తెలంగాణ ప్రభుత్వం విస్మరించింది. ఈనాడు ఆ నీటి కోసం మా దేవరకొండ వంటి ప్రాంతం వెనకబడిన నల్గొండ జిల్లా వంటి ప్రాంతంలో ఉన్న దక్షిణ తెలంగాణలో ఉన్నటువంటి మా ప్రాంతంలో ఎస్ఎల్‌బిసి గానీ, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ గానీ అనేకమైన ప్రాజెక్టులను మూలకు పడేసి కనీసం పది సంవత్సరాల్లో ఒక తట్టెడు మట్టిపోయకుండా

ఎడారి చేసింది గత ప్రభుత్వం అందుకే ఈనాడు కట్టినటువంటి ప్రాజెక్టులు ఒక రకంగా కొట్టుకొని పోయేటువంటి పరిస్థితి ఉంది. కానీ, మా వంటి కరువు జిల్లాకు ప్రాజెక్టులు నిర్మించలేని పరిస్థితి ఉంది. అటువంటి దౌర్భాగ్యమైన పరిస్థితిలో గత ప్రభుత్వం ఇరిగేషన్ శాఖను తయారు చేసింది. కానీ ఈ ప్రభుత్వం బడ్జెట్‌లో రాబోయే సంవత్సర కాలంలో ఆరు ప్రాజెక్టులను పూర్తి చేసి మరో 12 ప్రాజెక్టులను వచ్చే ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేసే విధంగా ప్లాన్ చేసిందని చెప్పి తమరి ద్వారా సభ్యులందరికీ తెలుపుతున్నాను.

చివరగా, చాలా మంది నిరుద్యోగయువకులు ఆనాడు అనేక మంది ప్రాణాలను బలిచ్చి తెలంగాణ రాష్ట్రంను సాధించుకోవడం జరిగింది. సాధించుకున్న తెలంగాణలో ఇప్పటి వరకు ఉద్యోగాల కోసం పది సంవత్సరాలు పోరాడి పోరాడి అలసిపోయిన సందర్భంలో, ఎక్కడో ఒక చుక్క కనపడ్డట్టు ఈ రాష్ట్రంలో ఒకనాయకుడు కావాలి, మా అందరికీ నిండుగా నిలబడాలనే ఆలోచనతో ఈ రాష్ట్రంలో మరి అందరికీ న్యాయం చేయాలనే ప్రభుత్వం పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి గారు అయితేనే ఈ నిరుద్యోగ యువతకు అండగా నిలబడతారనే ఆలోచనతో వారి నాయకత్వాన్ని బలపరిచారు. వారి నాయకత్వంలో 65 స్థానాలు ఇచ్చి, ఈనాడు కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఇప్పటికే 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది. ఇంకో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాము. అంటే ఈ 8 మాసాల్లోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసినటువంటి ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

నా వంటి వారు చదువుకునే రోజులో 7 కిలోమీటర్లు వెళ్ళి చదువుకునేవాళ్ళు. అక్కడ అప్పర్ ప్రైమరీ పాఠశాల మాత్రమే ఉండేది. కానీ, గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2004–2014 వరకు అధికారంలో ఉన్నప్పుడు మా తండాలకు, గూడేలన్నింటికి ఒక సింగిల్ టీచర్ స్కూల్ ఉండాలని ఆనాటి ప్రభుత్వం గిరిజనులకు పాఠశాలలను నియమించడం జరిగింది. కానీ, మా దురదృష్టం ఏమిటో కాని, వారు వచ్చిన తరువాత గిరిజనులమైన మేము ఏం పాపం చేశామో తెలియదు కాని, మా చదువులను దూరం చేయాలనే కుట్రతో ఆనాటి ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో తండాల్లో, గూడేలలో ఉన్న సింగిల్ టీచర్ పాఠశాలలన్నింటినీ మూయించారు.

6.10 సా. అధ్యక్షా, పది సంవత్సరాల్లో ఒక్క సింగిల్ టీచర్ పాఠశాల కూడా లేదు. అందుకే ఈ రాష్ట్రంలో ఉన్న, ప్రతి తండాలో ఉన్న గ్రామ పంచాయతీకి , గూడెం ఉన్న గ్రామ పంచాయితీకి ప్రభుత్వ పాఠశాల ఉండాలి, ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడు ఉండాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు మళ్ళీ మాకు చదువును దగ్గరకు తెస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదొక్కటే కాదు, ఎవరూ ఊహించని విధంగా అన్ని కులాలు, జాతులు, మతాల పిల్లలందరూ కూడా ఒక్కటే దగ్గర చదువుకోవాలి, ఉన్నత స్థాయికి ఎదగాలనే గొప్ప ఆలోచనతో ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నారు. అందుకు ముఖ్యమంత్రి గారికి మేమందరం కూడా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. ఈ విధంగా ఈ రాష్ట్రంలో ఉన్న వర్గాలు, చదువుకోలేనటువంటి వర్గాల తరఫున మా ఎస్సీ, ఎస్టీ శాసన సభ్యులు ముఖ్యంగా ఇక్కడ ఉన్న వాళ్ళందరం కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేసుకుంటున్నాము. ఎందుకంటే, మంచి నీళ్ళు లేని, రోడ్డు లేని, తండాలకు, గూడేలకు నిన్న వారొక ప్రకటన చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గిరిజనలందరూ కూడా మరి నిజంగా ఎంతో సంతోషంతో బయట హర్షిస్తున్నారు. ఎందుకంటే, ఇప్పటికీ రోడ్లు లేని ప్రతి తండాకు, ప్రతి గ్రామ పంచాయితీకి రోడ్డు ఇస్తామన్నారు. అదే విధంగా, అక్కడ నుంచి మండలాలకు రోడ్డు ఇస్తామన్నారు. మరి అదే విధంగా నీళ్ళు లేని గూడెలకు మంచి నీళ్ళు ఇస్తామన్నారు. నిజంగా ఆఖరికి ముఖ్యమైనది నీళ్ళ మిషన్ భగీరథకు నేనే సాక్ష్యం అధ్యక్షా. నా నియోజకవర్గంలో ..

శ్రీ టి.హరీష్ రావు:- మీరు బడ్జెట్ మీద మాట్లాడుతున్నారా?

శ్రీ నేనావత్ బాలూ నాయక్:- అన్నా, మీరు చాలా సేపు మాట్లాడారు. మేము ఇంకా తక్కువనే మాట్లాడుతున్నాము. నేను బడ్జెట్ మీదనే మాట్లాడుతున్నాను. మిషన్ భగీరథలో ప్రతి తండాకు నీళ్ళు ఇచ్చామని చెప్పారు అధ్యక్ష. నా వెంట వస్తే కంబాలపల్లి పోగెలా గుట్టకు వెళ్దాము. లేదా నా నియోజకవర్గంలోని పైన ఉన్న ప్రాంతాలకు వెళ్దాము. ఎక్కడైనా మీరు మిషన్ భగీరథ కార్యక్రమం క్రింద మంచి నీళ్ళు ఇచ్చారేమో చూద్దామని చెబుతున్నాను. అందుకనే ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు సర్వే చేయించి మళ్ళీ తిరిగి ఆ తండాలకు మంచి నీళ్ళు, రోడ్లు, స్కూల్ ఇచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసినందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఆఖరిగా, హరీష్ రావు గారు పొద్దున రైతు యొక్క రుణమాఫీ గురించి మాట్లాడారు. నిజంగా నేను వారం, పది రోజులు నుండి ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లో, మండల గ్రామాల్లో ఈ సంబురాల్లో పాల్గొన్నాను. ప్రత్యేకంగా మన ప్రోగ్రామ్స్ జరుగుతుంటే పనుల సీజన్‌లో రైతులు రావడం కష్టం. కానీ రుణమాఫీ ప్రకటన వచ్చిన తరువాత మేము ఎవరమూ వెళ్ళి ఎవరిని అలర్ట్ చేయలేదు. కానీ రైతులే నాట్లు వేసిన అక్కచెల్లెళ్ళు పొలాల్లో సంబురాలు చేసుకున్నారు. గూడెల్లో ఉన్న వాళ్ళు గూడెల్లో పండుగలు చేసుకున్నారు. రైతులు రోడ్ల మీదకి వచ్చి సంబురాలు చేసుకున్న కార్యక్రమం ఈ రోజు గౌరవ సభ్యులకు కనబడలేదా. ఆ ప్రభుత్వానికి ఎలాగు అప్పుడు లేదు. కానీ ఈ ప్రభుత్వం ఈ రోజు 2లక్షల రూపాయలు రుణమాఫీ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర రైతాంగం అంతా కూడా సంబురాలు ప్రతి ఇంటిలో, ప్రతి గూడెంలో ప్రతి పొలంలో చేసుకునే భాగ్యం రైతాంగానికి ఈ ప్రభుత్వంలో కలిగిందని చెప్పి మరొకసారి తమరి ద్వారా తెలియజేసుకుంటూ, నాకు ఇంత మంచి వాస్తవికమైన బడ్జెట్‌లో, ఈ రాష్ట్రంలో మేలైన బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంలో నాకు అవకాశం కల్పించిన మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:-

వాయిదా ప్రతిపాదనలు

1. డా. పాల్వాయి హరీష్‌బాబు మరియు శ్రీ రామ్ రావు పవార్ గార్లు .. తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి మరియు హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన అత్యాచారాలు, లైంగికదాడులపై చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనని తిరస్కరించడమైనది.

2. శ్రీ కూనంనేని సాంబశివ రావు గారు.. చేనేత కార్మికులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని మరియు చేయూతనందించాలని కోరుకుంటూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనని తిరస్కరించడమైనది.

MR.SPEAKER:- Now, the House is adjourned for tea break for Fifteen Minutes

(The House then adjourned for tea break for Fifteen Minutes at 6.14. P.M.)

6.50 సా.

(After tea break, The House reassembled at 6.50 P.M.)

(Hon'ble Speaker in the Chair)

మిస్టర్ స్పీకర్:- బడ్జెటుపై సాధారణ చర్చ ముగిసినది. గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని 2024-25 సంవత్సరపు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)పై జరిగిన సాధారణ చర్చకు జవాబు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, 2024-2025 సంవత్సరపు బడ్జెట్‌పై జరిగిన జనరల్ డిస్కషన్‌లో గౌరవ సభ్యులు చాలా మంది, వారి, వారి ఆలోచనలను, సూచనలను, చాలా స్పష్టంగా చాలా లోతుగా సభ ముందుంచారు. వారిలో హరీష్‌రావుగారు, రామ్మోహన్

రెడ్డి గారు, పాయల్ శంకర్ గారు, కూనంనేని సాంబశివరావు గారు, బాలూ నాయక్‌గారు, అక్బరుద్దీన్ గారు, వారి, వారి పార్టీల తరపున ఈ రాష్ట్రప్రభుత్వం ప్రజల ఆశలు ఆకాంక్షల మేరకు వారి గుండె చప్పుళ్ళను అర్థం చేసుకొని అత్యంత ప్రగతిశీల భావాలతో పీపుల్స్ బడ్జెట్‌గా ప్రవేశపెట్టి అన్ని వర్గాలకు పనికొచ్చే ఈ బడ్జెటుపైన వారి, వారి అభిప్రాయాలను వ్యక్త పరిచారు.

ఈ బడ్జెట్‌లో అంకెల గారడీ అసలు లేదు, భ్రమలు అంతకన్నా లేవు. ఉన్నది ఉన్నట్టుగా ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసం ఇందిరమ్మ రాజ్యం, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నా తోటి కేబినెట్ సహచరులందరూ కలిసి ఈ బడ్జెట్‌ను ఆమోదించి రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము ఏ వాగ్దానాలయితే చేశామో, వారి జీవితాలు ఏవిధంగా బాగుపడాలని ఆశించామో, ఆ ఆశల మేరకు ఈరోజు ఈ బడ్జెట్‌ను ఆ వర్గాలందరి అభ్యున్నతి కోసం ఏరి, కోరి జాగ్రత్తగా సభముందు పెట్టడం జరిగింది. పీపుల్స్ బడ్జెట్‌ను అత్యంత సామాన్యులకు సైతం అర్థం అయ్యే విధంగా సరళమైన భాషలో, స్పష్టంగా సభలో వారి ముందుంచాం.

హరీష్‌రావు గారు చాలా సంవత్సరాలు ఈ సభలో సీనియర్ నాయకుడిగా ఉన్నారు, ఆర్థిక శాఖామంత్రిగా పనిచేశారు, వారికి లెక్కలు తెలుసు, ప్రజల ఆశలు కోరికలు కూడా తెలుసు. ఇంత బాగా ప్రజల బాగు గురించి ఆలోచించి పెట్టినటువంటి బడ్జెట్‌పైన బాగుంది, బాగా చేశారు, ప్రజల కోసం మీ కాంగ్రెస్ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు, మీ కేబినేట్ అందరూ కలిసి ప్రజల కోసం లోతుగా ఆలోచన చేసి చేశారు ఇంకా అయిదు సంవత్సరాలు సమయం ఉంది, ఇంకా బాగా చేయండి, ఒకవేళ బాగా లేకపోతే మేము ఇంకా చెబుతాము అని ఏమైనా చెబుతారనుకున్నాము. కానీ అటువంటిదేదీ లేకపోగా వారు స్పీచ్ ఇవ్వడానికి లేచిన దగ్గర నుండి కూర్చునే వరకు ఒకటే దాడి మా కాంగ్రెస్ పార్టీ పాలన వచ్చి పది సంవత్సరాలైనట్టూ.. ఆ పది సంవత్సరాలలో హామీ ఇచ్చిన పనులు మేము ఏమీ చేయనట్టూ..., మాపైన దాడి మొదలు పెట్టారు. మీ బిఆర్ఎస్ ప్రభుత్వం అంతిమంగా చివరగా పదేండ్లలో ఎన్నో చేస్తామని చెప్పి ఏమీ చేయకుండా పోయారు. మేము వచ్చి ఎనిమిది నెలలు మాత్రమే అయ్యింది. అందులో మూడు నుంచి నాలుగు నెలలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కే పోయింది. అంటే కేవలం మూడు నుండి నాలుగు నెలలు మాత్రమే వర్కింగ్ డేస్‌గా చెప్పవచ్చు. ఈ నాలుగు నెలలు కూడా కేవలం ప్రజల కోసమే ఆలోచన చేస్తూ అనేక పథకాలు అమలు చేసుకుంటూ వచ్చాము. వాటిలో మాట్లాడుతూ ఇది చాలా అన్‌రియలిస్టిక్‌గా ఈ బడ్జెట్ ఉన్నది, అసలు పొంతన ఎక్కడ ఉందని అన్నారు. అధ్యక్షా, ఏం అన్‌రియలిస్టిక్‌గా ఉంది? మేము ఏం చేశాము, ఈ రాష్ట్రంలో ఉన్న రైతన్నల గురించి ఆలోచన చేసిందే మా పార్టీ. ప్రత్యేక తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్ల కోసం వ్యవసాయ రంగం బాగుపడాలని, రైతుల బాధలను తీర్చాలని లోతుగా అధ్యయనం చేసి, దానికోసం రూ.72,659 కోట్లు పెట్టాము, దీంట్లో తప్పేముంది? ఈ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న హైదరాబాద్ నగరాభివృద్ధి కోసం, దానితోబాటు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ కలిపి 15,594 కోట్ల రూపాయలను పెట్టి హైదరాబాదులో క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కోసం నభూతో నభవిష్యత్ అన్నట్లుగా పదివేల కోట్ల రూపాయలను హైదరాబాదు నగరాభివృద్ధికోసం పెట్టాము. అదేవిధంగా ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కు సంబంధించి.. ఇందిరమ్మ రాజ్యమంటే ఎస్.సి, ఎస్.టిలు. వారు ఇందిరమ్మను ఆరాధ్య దైవంగా భావిస్తారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం తీసుకువచ్చి ఆ చట్టం ద్వారా ధామాషా ప్రకారం వచ్చే నిధులతో ఏం చేయవచ్చనే విషయం కూడా మరిచిపోయే పరిస్థితి తీసుకువచ్చారు. మొట్టమొదటిసారి ఈ చట్టం అంటే ఏంటి ఈ చట్టం ద్వారా ఎస్.సి, ఎస్.టిలకు దామాషా ప్రకారం ఎంత నిధులు వస్తాయో మొట్టమొదటి సారి ఈ రోజున చేసి చూపిస్తున్నాము.

ఎస్.సి సబ్ ప్లాన్‌కు సంబంధించి 33వేల124కోట్ల రూపాయలను ప్రతిపాదించాం. ఎస్.టి సబ్‌ప్లాన్‌కి సంబంధించి 17 వేల 56 కోట్ల రూపాయలను

ప్రతిపాదించాము. అసలు గత ప్రభుత్వం పదేండ్లుగా ప్రతిపాదించి ఉంటే ఈ రాష్ట్రంలో ఉన్న ఎస్.సి, ఎస్.టిల జీవితాలు ఎప్పుడో మారిపోయి ఉండేవి. పదేండ్లు వృథాగా వారికి రావల్సిన వాటినన్నింటిని పక్కదోవ పట్టించారు. ఇంక బి.సి వెల్ఫేర్ విషయానికొస్తే 10వేల 28కోట్ల రూపాయలను, మైనారిటీలకు సంబంధించి 3002కోట్ల రూపాయలు, ఈ రాష్ట్రమే ఎస్.సి,ఎస్.టి, బి.సి, మైనారిటీలతో కూడిన రాష్ట్రం సామాజిక తెలంగాణ రావాలని తెలంగాణ ఉద్యమం కోసం రోడ్ల మీదకు వచ్చి ఉద్యమించినటువంటి ఈ రాష్ట్ర ప్రజల కోసం మొట్టమొదటి సారి పెద్దఎత్తున నిధులు కేటాయించి మన సభ ముందు పెడితే అభినందిస్తారనుకున్నాము కానీ అలా జరగలేదు. వారితోపాటు ఈ జనాభాలో సగ భాగమున్న మహిళల కోసం ఒకసారి ఆలోచన చేయండి. ఇందిరా క్రాంతి అనే పథకాన్ని ప్రవేశ పెట్టి ఆనాడు మొదలు పెట్టిన స్కీంను గాలికి వదిలేసి వడ్డీ లేదు పావలా వడ్డీకూడ లేదు. ఏ రుణాలు లేకుండా అన్ని పక్కన పెడితే మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రి గారు సమావేశం పెట్టి, ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలందరిని మహాలక్ష్ములుగా మనం గౌరవిస్తున్నాము.

7.00 రా. ఈ రాష్ట్రంలో సగ భాగం ఉన్నటువంటి మహిళలందరినీ కనీసం కోటి మందినైనా కోటీశ్వరులుగా చేయాలి, దానికి కావాల్సినట్లుగా బడ్జెట్‌లో ప్రణాళికలు తయారు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చెబితే సంవత్సరానికి రూ.20,000కోట్లు వడ్డీలేని రుణాలుగా ఇచ్చేవిధంగా ఇందులో పొందుపరచాం. అంటే ఐదు సంవత్సరాల్లో మా లక్ష్యం లక్షకోట్ల రూపాయలని మహిళలకు ఇప్పించాలని. లక్షకోట్ల రూపాయలని మహిళలకు ఇప్పించి అందుకు సంబంధించిన వడ్డీ అంతా కూడా ప్రభుత్వమే కట్టేటట్లుగా ఉండాలని ఆలోచించాం. ఆ రుణాలు ఇచ్చిన తరువాత కూడా ఏమీ వ్యవస్థ లేకుండా ఉంటే ఇబ్బంది పడతారనే ఆలోచనతో ప్రతి శాసనసభ నియోజకవర్గంలో Micro and Small Industrial Parksను కూడా పెట్టాలనే ఆలోచన చేస్తూ ప్రభుత్వం ముందుకు పోతుంది. కోట్ల రూపాయలు విలువ చేసేటువంటి మాదాపూర్ లాంటి ప్రాంతంలో శిల్పారామం పక్కన దాదాపు మూడున్నర ఎకరాల్లో ముందు నమూనాగా ఒక సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సెంటర్‌లో మహిళలు తయారు చేసినటువంటి ఉత్పత్తులను తీసుకువచ్చి మార్కెటింగ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేశాం. అటువంటిది ప్రతి జిల్లాలో చేయాలని ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది.

అధ్యక్షా, మనం రాష్ట్రం తెచ్చుకుంది యువతీ, యువకుల ఉద్యోగాల కోసం కూడా. మేము వచ్చి ఎన్ని నెలలు అవుతుందో ఆలోచన చేయాలని కోరుతున్నాను. మేము వచ్చి దాదాపు ఎనిమిది మాసాలు అవుతుంది. ఎనిమిది నెలల్లో మూడున్నర నాలుగు నెలలు ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్‌కే పోయింది. అందులో మిగతాది మూడున్నర నాలుగు నెలలు. అంటే, కేవలం ఈ నాలుగు నెలల వర్కింగ్ మంత్స్‌లో ఇప్పటికే 32,410 ఉద్యోగాల్ని నియామక పత్రాలతో సహా ఇచ్చేశాం. మరో 35,000 ఉద్యోగాలకి పోటీ పరీక్షలు నిర్వహించాం, అవి కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి. కేవలం నాలుగు నెలల్లో 60 నుండి 65వేల ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం ఆలోచన చేసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ని పూర్తిగా ప్రక్షాళన చేసి జాబ్ క్యాలండర్‌ను తయారు చేసి గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ పరీక్షలన్నింటికీ ఇప్పటికే డేట్స్‌తోసహా ఇప్పటికే ప్రకటించాం. ఇంకా వివిధ శాఖల్లో ఉన్నటువంటి ఖాళీలను చూసి ప్రత్యేకంగా జాబ్ క్యాలండర్‌లో ఇవ్వాలని ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతుంది.

రైతులకు మేము రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తూ ఉంటే, మేము లక్ష రూపాయలే చేయలేకపోయాం, వాళ్లు ఓట్ల కోసం రెండు లక్షలు చెబుతున్నారు నమ్మబాకండి అని వారు ప్రజలకు చెప్పారు. ఇంకా నవ్వి గేలి చేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మాట అంటే మాట మీద నిలబడుతుందని మమ్మల్ని రైతులు నమ్మారు. అది కూడా సాక్షాత్తు రాహుల్‌గాంధీ గారు ఇక్కడికి వచ్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో వీళ్లు చేస్తారనే మామీద నమ్మకంతో మాకు ఓట్లు వేసి ఇక్కడ కూర్చోబెట్టారు. ఎవరో ప్రతిపక్షాలు

ప్రశ్నిస్తారనో, లేకపోతే ఇంకొకరు ఇబ్బంది పెడతారనో కాదు. మేము ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం, రైతన్నలను కాపాడటం కోసం. అసాధ్యం అనుకున్న దానిని సాధ్యం చేసి చూపించాల్సిందే అని, ఆగష్టు 15కల్లా మేము రెండు లక్షల రూపాయలను రుణమాఫీ చేస్తామని మన ముఖ్యమంత్రి గారు ఒక సభలో ఛాలెంజ్ చేసి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రైతులకు ఇవ్వాల్సిందేనని అంటే, ఈరోజు రూ.31,000కోట్లతో ఒకటేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొని ముందుకు పోతోంది. మనవాళ్ల కోసం, మన రైతుల కోసం చేస్తున్నాము. దీనిని ఆదరించి అభినందించాల్సింది పోయి అది లేదు, ఇది లేదని అంటున్నారు వారు.

ఈ రాష్ట్రంలో రైతు కూలీలు కూడా ఉన్నారు. భూమి లేని నిరుపేదల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదని అంటే, మేము ఆలోచన చేశాం. భూమి ఉన్న రైతులతోపాటు భూమి లేని నిరుపేద ప్రజలకు కూడా సంవత్సరానికి రూ.12,000/- ప్రతి సంవత్సరం ఇవ్వాలని నిర్ణయం చేశాం. ఈ సంవత్సరం నుండే ఇస్తామని బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. ఇది ఒక విప్లవాత్మకమైన నిర్ణయంగా నేను భావిస్తున్నాను.

అట్లాగే, ఇరిగేషన్‌పైన, ఎనర్జీకి సంబంధించి కూడా మాట్లాడుతూ, ఏముందీ అంతా మేము వచ్చిన తరువాతనే చేశామని అన్నారు. అధ్యక్షా, వారు వచ్చిన తరువాత ఏమి చేశారో, మేము వచ్చిన తరువాత ఏమి చేస్తున్నామో నేను తెలియజేస్తాను. మేము స్పష్టమైనటువంటి ఎనర్జీ పాలసీతో వస్తున్నాము. ఇంతకుముందు మీరు సభలో, బయట కూడా వినే ఉంటారు. మేము వచ్చింది ఏదో ఐదు సంవత్సరాలు ఆషామాషీగా గడిపేసి పోవడానికి కాదు. రాబోయే పది సంవత్సరాలు నడుపుతాము, ఇంకో పది సంవత్సరాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే నడుపుతుంది. ఈ రాష్ట్రప్రయోజనాల కోసం 2029-30 ఆ తరువాత 2035 వరకు కూడా ఈ రాష్ట్రానికి ఎంత పవర్ అవసరమో దానికి కావాల్సిన ప్రణాళికలను ముందు చూపుతో, దూరదృష్టితో తయారు చేసి పెట్టాం.

అధ్యక్షా, ఈరోజు పరిశ్రమలు అన్నీ ఒకపక్క పోతున్నాయి. టెక్నాలజీ అంతా ఒక పక్క పోతోంది. విశ్వవిద్యాలయాల్లో చెప్పే చదువంతా ఎటో పోతోంది. అక్కడ సెలబస్ అంతా వేరే రకంగా ఉంటుంది. అసలు పరిశ్రమలకి, విశ్వవిద్యాలయాలకి లింక్ లేకుండా పోయేటువంటి విధానం వల్ల చాలామంది యువతీ/యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారనే ఆలోచనతో ఒక విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారి Public Private Partnership(PPP)తో ఒక Skill Universityని ప్రారంభించాలనే ఆలోచన చేసి, దానికి ఒక రూపకల్పన చేసి, క్యాబినెట్‌లో పాస్ చేసి ప్రభుత్వం ముందుకు పోతోంది. ఇది ఒక అద్భుతమైనటువంటి కార్యక్రమం. అట్లాగే, ఎప్పుడో ప్రారంభించినటువంటి ఐటిఐలు వ్యూతపడి, బూజుపట్టినట్లుగా ఉన్నాయని, ఆ బూజు దులిపి వాటిని Advanced Technology Centersగా మార్చాలనే ఆలోచనతో TATA వారితో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 60 నుండి 65 ఐటిఐలను Advance Technology Centersగా మార్చబోతున్నాం. అవన్నీ కూడా అద్భుతమైనటువంటి స్కిల్స్‌ని డెవలప్ చేసేటువంటి సెంటర్స్‌గా మారబోతున్నాయి.

మరో ఆలోచన ఏమిటంటే, దేశం అంతా కూడా తెలంగాణకు వచ్చి తెలంగాణ మోడల్‌గా ఆలోచన చేసేటువంటి అంశం. అధ్యక్షా, అవి Integrated Residential Schools. అధ్యక్షా, మనందరం గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ సెంటర్స్‌ని, ఆయాలని, అక్కడున్నటువంటి టీచర్స్‌ని, అక్కడి పాఠశాలలు సరిగ్గా లేవని గమనిస్తుంటాం. వాటన్నింటినీ ప్రక్షాళన చేయడం కోసం ఇప్పటికే మనబడి అనేటువంటి కార్యక్రమం తీసుకొని పెద్దఎత్తున ముందుకు పోతున్న తరుణంలో అక్కడ ఉన్నటువంటి టీచర్లు, పిల్లల రేషియోను చూసిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు మా క్యాబినెట్ ఒక ఆలోచన చేసింది. ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ సమాజాన్ని, విద్యార్థులను తయారు చేయాలనే ఆలోచనతో అంగన్‌వాడి సెంటర్స్‌లో మూడవ తరగతి వరకు

పాఠశాలలు నడిపే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఆ తదుపరి నాలుగవ తరగతి నుండి ప్రతి బిడ్డా Integrated Residential Schoolsకి వచ్చేటట్లుగా, అది కూడా ప్రపంచంతో పోటీపడే అద్భుతమైన ఇంగ్లీష్ మీడియం సిలబస్‌తో కనీసం 20 నుండి 25 ఎకరాల ప్రాంగణంలో ఈ Integrated Residential Schools నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. మా ఈ కల పూర్తి అవ్వాలని, ఆ కల పూర్తయి ఈ తెలంగాణ రాష్ట్రం ఈ దేశానికే తలమానికంగా, మోడల్‌గా అన్ని రాష్ట్రాలు అవలంభించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. దీనిని మిత్రులందరూ తప్పనిసరిగా అభినందిస్తారని ఆలోచిస్తున్నాను.

దానితోపాటు అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్స్.. మేము ఇప్పుడే చెప్పాం. పబ్లిక్‌సర్వీస్ కమిషన్ నుండి, లేదంటే ఇతరత్రా ఇనిస్టిట్యూషన్స్ నుండి రిక్రూట్‌మెంట్ పెద్దఎత్తున జరుగుతోంది. ఈ జరిగే రిక్రూట్‌మెంట్స్ కొరకు అనేక ప్రాంతాల నుండి నిరుద్యోగులు పెద్దఎత్తున హైదరాబాద్ వచ్చి ఆ అశోక్‌నగర్‌లోనో, సంజీవ్‌రెడ్డి నగర్‌లోనో, ఇతరత్రా ప్రాంతాల్లోనో అరకొర గదులు దొరికీ, దొరకక అక్కడ ఉండి సరైన తిండి తిప్పలు లేక ఇబ్బందులు పడే యువతను దృష్టిలో పెట్టుకొని ఈ పోటీ పరీక్షలకు హాజరయ్యేటువంటి అందరి కోసం ప్రతి శాసనసభ నియోజకవర్గంలో Ambedkar Knowledge Centersని పెట్టబోతున్నాము. ఇప్పుడు వస్తున్న కొత్త టెక్నాలజీని వాడుకొని ఈ రాష్ట్రంలోనే కాకుండా ఈ దేశంలోని best of the best lecturersని తీసుకొని వచ్చి, వారి ద్వారా విద్యార్థులందరూ హైదరాబాద్ నుండేవారి, వారి నియోజకవర్గంలోని Ambedkar Knowledge Centersలో కూర్చొని ఆన్‌లైన్‌లో లైవ్‌లో పాఠాలు వినేవిధంగా కోచింగ్ సెంటర్స్‌ని తయారు చేస్తున్నాము. ఈ ప్రభుత్వం ఉద్యోగాల ప్రకటనలు ఇచ్చి, ఉద్యోగాలు భర్తీ చేయడమే కాకుండా ఉద్యోగాల కొరకు ప్రిపేరయ్యే నిరుద్యోగులు కోచింగ్ తీసుకొనేందుకు కావాల్సిన ఏర్పాటు చేసేటువంటి వ్యవస్థను తయారు చేయాలనే ఆలోచనతో ముందుకుపోతున్నాము.

7.10 రా. వాటితోపాటు 6 గ్యారెంటీలు. అధ్యక్షా, 6 గ్యారెంటీల గురించి వారు మాట్లాడుతూ, మీరు 6 గ్యారెంటీలలో ఏమి చేశారని అంటున్నారు. అధ్యక్షా, నాలుగు నెలలు కాలేదు. నేను చాలా స్పష్టంగా చెప్తున్నాను. మీరు ఇచ్చిన గ్యారెంటీలేంటి? మీరు చేసిందేంది?

శ్రీ కె. తారక రామారావు (మైకు లేకుండా):- వంద రోజులని ఎవరు చెప్పారు?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- నేను చెప్తున్నాను, వంద రోజులా, ఐదొందల రోజులా, ఐదు సంవత్సరాలా, పది సంవత్సరాలా? మా వెంకట్ రెడ్డిగారు ఇందాక బాగా చెప్పారు.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):- ఆవు కథ... ఎన్ని రోజులు చెప్తారు ఈ ఆవు కథ?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ఏవండీ, మీరేమి చెప్పారు? మీ పార్టీ... ఒక దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామన్నారు. పదేళ్ళు పాలన చేశారు. చేశారా?.. చేశారా?

(లేదు, లేదు అంటూ ట్రెజరీ బెంచెస్ నుండి అనసాగారు)

భూమి లేని నిరుపేద ప్రజలకి మూడెకరాల భూమి ఇస్తామన్నారు. ఇచ్చారా?.. ఇచ్చారా?

(లేదు, లేదు అంటూ ట్రెజరీ బెంచెస్ నుండి అనసాగారు)

ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నారు. ఇచ్చారా?.. ఇచ్చారా?

(లేదు, లేదు అంటూ ట్రెజరీ బెంచెస్ నుండి అనసాగారు)

ప్రతి శాసనసభ నియోజకవర్గంలో, ప్రతి మండలంలో మూడింటికి తగ్గకుండా ఎల్.కె.జి. నుండి పి.జి. వరకు బాలికలకు, బాలురకు సపరేట్‌గా ఉండేట్లుగా రెసిడెన్షియల్ స్కూళ్ళు కడతామన్నారు. కట్టారా?.. కట్టారా?

(లేదు, లేదు అంటూ ట్రెజరీ బెంచెస్ నుండి అనసాగారు)

ఎన్ని అధ్యక్షా, అనేకం చెప్పారు. పదేళ్ళయినా గానీ, చేయకుండా ఉండడంతో జనం పంపించేశారు.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):- మిమ్మల్నీ గ్యారెంటీగా పంపుతారు, be prepared.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మేము అధ్యక్షా, రాగానే, శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేశామో, లేదో, ఒక్క నిమిషం లేటయినా నష్టం జరుగుతుంది, మనం ఐదేళ్ళు సంపూర్ణంగా పనిచేయాలని, మేము బయటకి పోతే అరగంట, గంట లేటవుతుందని, మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు బస్సులనే శాసనసభ ప్రాంగణానికి పిలిపించాం. ఇక్కడి నుండి నేరుగా అక్కడికి వెళ్ళి అరగంట, గంట లోపల్నే, ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటే కాదు, రాజీవ్ ఆరోగ్యశ్రీకి సంబంధించి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచే కార్యక్రమాన్ని కూడా ఇక్కడ ప్రమాణస్వీకారం చేసిన క్షణాల్లోనే చేసినటువంటి ప్రభుత్వం అధ్యక్షా ఇది.

ఆరు గ్యారెంటీల గురించి మీరు చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతి గ్యారెంటీని ఎట్లా చేయాలని అనుక్షణం తపిస్తున్న కేబినెట్ అధ్యక్షా, ఇది. ఈరోజు పోయి చూడండి... సెక్రటేరియట్‌లో ఛాంబర్స్ చూడండి. ఈరోజు రాష్ట్రంలో పని చేసే ప్రతి మంత్రి సచివాలయంలోని వారి వారి కార్యాలయాలకి వెళ్ళి ఉదయం నుండి సాయంత్రం వరకు నిత్యం రివ్యూలు చేసుకుంటూ, ఇచ్చిన హామీలకు సంబంధించి వారి శాఖలో ఏరకంగా చేయాలని అనుక్షణం తపిస్తూ, పని చేస్తున్నటువంటి కేబినెట్ అధ్యక్షా, ఇది.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):- ఎవరు కట్టిన్రు?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మీ లాగా.., ఆ సెక్రటేరియట్ ఎక్కడుందో ఎవ్వరికీ తెలీదు. మంత్రులు ఎక్కడ కూర్చొనేవారో ఎవ్వరికీ తెలీదు. ఒకరు రవీంద్రభారతిలో కూర్చొనేవారు, ఇంకొకళ్ళు ఇంకెక్కడో కూర్చొనే వారు. కార్యదర్శులు ఎక్కడుండేవారో ఎవ్వరికీ తెలిసేది కాదు. పదేళ్ళు అధ్యక్షా, అసలేం జరిగింది. ఒక రివ్యూ ఉందా? ఒక కార్యక్రమముందా? మా ప్రభుత్వంలో మా కేబినెట్ మంత్రులు పది గంటల కంటే ముందే సచివాలయానికి పోతున్నారు. రాత్రి పది, పదకొండు గంటల వరకు పనిచేస్తున్నారు. నిత్యం రివ్యూలతో, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉరకలు పెట్టిస్తూ, పనిచేస్తూ ముందుకు పోబట్టే మేము ఈరోజు ఈ కార్యక్రమాలను చేయగలుగుతున్నాం.

గ్యాస్ సిలిండర్లు - అధ్యక్షా, గ్యాస్ సిలిండర్ల విషయంలో ఒకసారి కాదు, నాలుగైదు సార్లు ఢిల్లీదాకా పోయి, ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులతో కూడా మాట్లాడి, మేము అడ్వాన్సుగా డబ్బులు అందులో వేసి, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టి ముందుకు పోతున్నాం.

అలాగే, 200 యూనిట్ల ఉచిత కరెంటు - మార్చి నెల 1వ తారీఖు నుండి 200 యూనిట్ల ఉచిత కరెంటు... అధ్యక్షా, మేము వచ్చింది డిసెంబర్‌లో.., మార్చి నెల 1వ తారీఖు నుంచే ఉచిత కరెంటు ఇస్తున్నాం.

ఇందిరమ్మ ఇళ్ళు - మీరు పదేళ్ళుండి కట్టలేదు. మేము ఎన్నికల కోడ్ కంటే ముందే ప్రతి శాసనసభ నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ళు కట్టాలని ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకుని ఆదేశాలివ్వడం కూడా జరిగింది. ఈలోపల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రావడంతో కొంత సమయం, ఈ మూడు నెలలు..., ఇప్పుడు మళ్ళీ ఈ శాసన సభ సమావేశాలు కాగానే, ప్రతి శాసన సభ నియోజకవర్గంలో.., ఇక్కడున్నటువంటి సభ్యులందరికీ చెప్తున్నాను. మీ మీ శాసనసభ నియోజకవర్గాలలో అత్యంత పేదవాళ్ళు, ఎవరైతే ఇళ్ళు లేకుండా ఉన్నారో, ఆ లిస్టుని మీరు తయారు చేసి సంబంధిత ఇన్‌ఛార్జ్ మంత్రిగారికి ఇవ్వండి. తప్పనిసరిగా ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఇల్లు లేకుండా ఉండకుండా ఉండాలనేదే మా ప్రభుత్వం యొక్క ఆశ, ఆలోచన, లక్ష్యం కూడా. అది ఎంత ఖర్చయినా ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టించి ఇస్తాం. ఇందులో ఎటువంటి పొరపాటు ఉండదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, రైతు భరోసా - రైతు భరోసాకు వీళ్ళు డబ్బులీయరు, ఎన్నికల కోడ్‌ని అడ్డం పెట్టి ఆపేస్తారు, అది

చేస్తారు, ఇది చేస్తారన్నారు. అధ్యక్షా, ఎన్నికల కోడ్ వచ్చినా కూడా, అది రాకముందే మన రైతులకి పెట్టుబడి డబ్బులివ్వాలని చెప్పి, వెంట వెంటనే అనేక ఇబ్బందులున్నా కూడా రైతుబంధు డబ్బులేశాం. రైతు భరోసా గురించి ఏరకంగా చేయాలో ఆలోచన చేస్తున్నాం. ఆ రైతు బంధు డబ్బులు వేసిన తరువాత, 5 సంవత్సరాలలో... గుట్టలు, రోడ్లువేసినవాళ్ళకి, అసలు వ్యవసాయం చేయనటువంటి వాళ్ళకి, ప్లాటింగ్ చేసినవాళ్ళకి, ఇల్లు కట్టుకున్నోళ్ళకి, రియల్ ఎస్టేట్ చేసుకున్నోళ్ళకి వేలకోట్లు పంచిపెట్టారు. అధ్యక్షా, అది ప్రజల సొమ్ము. అది ప్రజల డబ్బు. మనం పంచేది ప్రజల డబ్బు కాబట్టి, ప్రజలను అడిగి, నిజమైనటువంటి లబ్ధిదారులకి, రైతులకి ఇవ్వాలనే ఆలోచనతో మేము ఒక కేబినెట్ సబ్-కమిటీ వేస్తే, మనం కాదు నిర్ణయం చేయాల్సింది, ప్రజల దగ్గరకు వెళ్దాం, రైతులని అడుగుదాం, అందరినీ అడిగి, వారందరి అభిప్రాయాలను క్రోడీకరించి అంతిమంగా ఇదే శాసనసభలో ఇక్కడ పెట్టి, అందరి అభిప్రాయాలు తీసుకుని, దాని ప్రకారం విధివిధానాలు తయారుచేసి, ప్రతి పైసా అర్థవంతంగా ఖర్చుపెట్టాలనే ఆలోచనతో ముందుకు పోతున్నాం. నూటికి నూరుపాళ్ళు రైతు భరోసాని కూడా అమలు చేస్తాం. మీరేమైనా అనుకుంటున్నారేమో మేము చేయలేమని... నో, మేము అది కూడా అమలు చేస్తాం.

అధ్యక్షా, అలాగే మీకు ఆదాయం యాడొస్తదంటున్నారు. ఆదాయమేడొస్తదంటే, నేను లెక్కలు చెప్తాను. అధ్యక్షా, ముందుగా వీళ్ళ బడ్జెట్ గురించి చెప్పి, మాకు ఆదాయం ఎట్లొస్తదో కూడా నేను లెక్కలు చెప్తాను. 2014 నుంచి 2023-24 వరకు వీళ్ళు బడ్జెట్ పెట్టారు. మేము ఎంత రియలిస్టిక్‌గా ఉన్నామో, ఒక్కసారి మీ ద్వారా సభకీ, అందరికీ తెలియాలి. 2014-15లో లక్ష 638 కోట్ల రూపాయలతో వీళ్ళు బడ్జెట్ పెడితే, వీళ్ళు ఖర్చు పెట్టింది కేవలం 61.9% మాత్రమే. అంటే, రూ.62,306 కోట్లు మాత్రమే. మరి వీళ్ళు ఇంత పెద్ద బడ్జెట్ ఎందుకు పెట్టారు అధ్యక్షా? సరే, అది మొదటిది, ఆ తరువాత చివరి 5 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం వీరి budget estimatesకీ, actual expenditureకీ minimum 20% to 25% gap పెట్టుకుంటూ వెళ్ళారు. ఇక చివరి ఎన్నికల సందర్భంలో... 2023-24 ఎన్నికలకైతే, దాదాపు 3 లక్షల కోట్ల రూపాయలతో బడ్జెట్ పెట్టారు. నేను అప్పుడే చెప్పాను, అయ్యా దాదాపు రూ.70 వేల కోట్ల దాకా గ్యాప్ ఉంటుంది, ఎందుకు పెడుతున్నారని చెప్పాను. అయినా, లేదు లేదు వస్తాయండీ, మేము పెట్టేసి చేస్తాం అన్నారు. మమ్మల్ని అవహేళన చేస్తూ మాట్లాడారు. వాస్తవంగా ఇప్పుడు లెక్కలు తీస్తే అట్లాగే వచ్చింది. ఇది రికార్డు. దీనిలో ఎక్కడా కూడా నేను అబద్ధాలు చెప్పేందుకు లేదు. 2022-23 లో రూ.2,56,859 కోట్లు పెడితే, మీ actual expenditure కేవలం 2 లక్షల 4 వేల కోట్ల రూపాయలు మాత్రమే. మీరు 2023-24లో రూ.2,90,396 కోట్లు పెట్టి, ఖర్చు పెట్టింది మాత్రం 2 లక్షల 31 వేల కోట్ల రూపాయలే.

అధ్యక్షా, వారు 2 లక్షల 90 వేల కోట్ల రూపాయలతో బడ్జెట్ పెడితే, మేము వారిలాగా అడ్డగోలుగా, ఊహాజనితంగా పెంచుకుని పెట్టేస్తే, మేము కూడా 20 శాతమో 25 శాతమో గాలికి పెట్టుంటే, మేము ఈరోజు దాదాపు మూడు, మూడున్నర లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌ను పెట్టవలసి వచ్చేది. వీళ్ళలా పెట్టుంటే, మూడున్నర లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌ను మేము పెట్టాలి కానీ, మేము పెట్టలేదే. మేము పెట్టిందెంత? కేవలం 2 లక్షల 91 వేల కోట్ల రూపాయలు మాత్రమే. అంటే మీరు పెట్టిన దానికంటే మేము కేవలం ఒక్క వెయ్యి కోట్ల రూపాయలు మాత్రమే పెంచాం. వీళ్ళు 2 లక్షల 90 వేల కోట్ల రూపాయలతో బడ్జెట్ పెడితే, దానికి మేము 20-25 శాతం పెంచి బడ్జెట్ పెట్టాలనుకుంటే, మేము దాదాపు మూడున్నర లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌ను పెట్టాలి కానీ, మేము పెట్టలేదు. రియలిస్టిక్‌గా ఉండాలనే ఆలోచనతో కేవలం 2 లక్షల 91 వేల కోట్ల రూపాయలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం. అంటే, కేవలం ఒక వెయ్యి కోట్లు మాత్రమే పెంచి పెట్టాం. అధ్యక్షా, వాస్తవంగా మేము పెంచింది రూ.1000 కోట్లు కూడా కాదు, రూ.763 కోట్లు మాత్రమే.

7.20 రా. అధ్యక్షా, ఓటాన్ అకౌంట్‌కి, దీనికి అంత తేడా ఎందుకుందని సభ్యులడిగారు. ఓటాన్ అకౌంట్ ఫిబ్రవరిలో పెట్టాం. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి, ఆ మూడు నెలలో వచ్చే ఆదాయన్ని మేమప్పుడు కొత్తగా వచ్చాం, ఎన్నికల సంవత్సరం అది, ఆ తరువాత పార్లమెంటు ఎన్నికలుండేవి, వచ్చే ట్యాక్సెస్ రెవెన్యూ ఎంత వరకు వస్తా ఉండేనో అప్పుడున్నటువంటి అంచనాల ప్రకారం పెట్టాం. ఇప్పుడు మనం జూలై దాకా వచ్చాం. అంచనాలొచ్చినాయి. వచ్చే రాబడి అన్నీ చూశాం. ఆ రూ.75కోట్ల నుంచి కూడా మనం రియలిస్టిక్‌గా ఉండాలనే ఆలోచనతో 2 లక్షల 91 వేల కోట్ల రూపాయలకే పరిమితమై పెట్టాం. మేమేమి గాలికి పెట్టలేదు. ఈ 2 లక్షల 91 వేల కోట్ల రూపాయలలోనే మేము చెప్పినవన్నింటినీ అందులో పొందుపరిచాం.

అట్లాగే అధ్యక్షా, ఎక్సైజ్ శాఖ గురించి కూడా సభ్యులు మాట్లాడారు. దాని గురించి ఎక్కువ లోతుల్లోకి నేను పోవడం లేదు. ఒక్కటే మాట చెప్పి ఎక్సైజ్ గురించి ముగిస్తాను. ఈరోజు ఎక్సైజ్‌లో ఆదాయం విపరీతంగా పెరిగి 39 వేల కోట్ల రూపాయలు 2023-2024లో పెడితే, మేము 2024-2025కి 42 వేల 50 కోట్ల రూపాయలుగా చూపించాం. అంటే, ఎంత అధికం అధ్యక్షా? కేవలం ఐదు శాతం మాత్రమే. ఇట్ల ఎలా చూపిస్తున్నారన్నారు. మేము అప్లికేషన్లు అమ్ముకుంటే మాకింత డబ్బొచ్చింది, మీకెక్కడ నుంచి వస్తుందని సభ్యులు అడిగారు. మీరలా ఎట్లా అమ్ముకుంటారు అధ్యక్షా? దానికొక పద్ధతి ఉండాలి కదా? ఈ సంవత్సరం ఆక్షన్‌కు పోవాల్సిన మీరు ఒక సంవత్సరం కంటే ముందే ఆక్షన్‌కు పోయి అప్లికేషన్లు అమ్ముకొని, జనం దగ్గర నుండి అడ్డగోలుగా లాగేసుకునే కార్యక్రమం చేశారు. అయినాగానీ దాని గురించి మేమేమీ అనలేదు, మాట్లాడలేదు. దాని గురించి మాట్లాడి, గుర్తు చేసి, దాని గురించి చెప్పించుకుంటున్నారు. మేము ఈ 5 శాతం ఎట్లా పెరుగుతుందో కూడా చెబుతాం. మీరు 20, 25 శాతం పెంచుకుంటూ పోయారు. మేము పెంచింది 5 శాతమే. ఆ ఐదు శాతం కూడా ఎలా వస్తుందంటే, హైదరాబాదు నగరంలో మీరు చూసే ఉంటారు, 'టానిక్' అని పెద్ద షాప్ కనిపిస్తుంది. ఏంటిది ఇంత పెద్ద ఫైవ్ స్టార్ హోటల్ లాగా ఉందని అధికార్లను అడిగితే, ఎక్సైజ్ షాప్స్ ఇంతగా ఉంటాయా అనుకుంటే, లేదు సార్ ఎక్సైజ్ ఆక్షన్ షాప్‌కు దీనికి సంబంధం లేదు, దీనికొక స్పెషల్ జి.ఒ. ఉంది, దీనికి రకరకాల రాయితీలున్నాయి. వాళ్ళెప్పుడు కావాలంటే అప్పుడు ఎక్కడి నుంచైనా ఇంపోర్ట్ చేసుకోవచ్చు, ఏది కావాలంటే అది చేసుకోవచ్చు, వ్యాట్‌లో కూడా దీనికి చాలా తేడా ఉంటుంది. దీనిమీద అసలు వచ్చేదేమీ కూడా పెద్దగా ఉండదని అధికారులు చెప్పారు. రాష్ట్ర ఖజానాకు రావలసిన ఆదాయానికి గండి కొడుతూ, ఇటువంటి 'టానిక్' లాంటివి అనేకం హైదరాబాదుకు ఇవ్వడం వల్ల రాష్ట్రఖజానాకు నష్టం జరిగింది. అటువంటి వాటిని మేము కట్టడి చేస్తాం. ప్రతి పైసా రాష్ట్ర ఖజానాకు వచ్చేట్లు చేస్తాం. ఆ ఆదాయం మాకు చాలు.

(ట్రెజరీ బెంచ్ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మేము ప్రజలకు, వ్యక్తిగతమైన కుటుంబాలకి ఏవీ పోనివ్వమని చెప్పడం కొరకే నేనీ విషయాలు చెబుతున్నాను. అధ్యక్షా, మీరు ...

(బీఆర్ఎస్ సభ్యుల నుండి 'అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్', 'they are misleading the House' అంటూ అంతరాయం)

I am not yielding. అధ్యక్షా, బడ్జెట్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదు.

Centrally Sponsored Schemesలో మీరింతగనం పెట్టేశారు అని సభ్యులు అన్నారు. 2023-2024లో 41 వేల 250 కోట్ల రూపాయలు పెట్టాము, మీరు మాత్రం రూ.21 వేల కోట్లు పెట్టారు అని అడిగారు. 41 వేల కోట్లు పెట్టినదేదో తక్కువన్నట్లు, రూ.41 వేల కోట్లకంటే రూ.21 వేల కోట్లు ఎక్కువన్నట్లుగా అట్ల ఎలా పెట్టారని సభ్యులు అడుగుతున్నారు. అధ్యక్షా, నాకు తెలుసు మీకు రూ.41 వేల కోట్లు పెట్టినప్పుడు నేను చాలా స్పష్టంగా అక్కడుండి చెప్పాను, Centrally Sponsored Schemesలో మీకు

maximum on an average 8 వేల కోట్ల నుంచి 10,12 వేల కోట్ల కంటే ఎక్కువ రావట్లేదు, పెట్టొద్దని కూడా నేను చెప్పాను. మాకిప్పటికి కూడా ఆ అవగాహన ఉంది. అయినా గానీ మేము ఆలోచన చేసి పెట్టాం. మీకు మాకున్న తేడా అదే. సభ్యులు ఇంకొక మాట కూడా అన్నారు. నిన్నేమో ఇక్కడే సభలో తీర్మానం చేశారు, అసలు Government of India నుంచి ఏమి రావట్లేదు, ఇందులో నేమో రూ.21 వేల కోట్లు చూపించారని అడిగారు. అధ్యక్షా, రెండు వేరు వేరు అంశాలు. మేము చూపిచ్చిందేమిటి, మీరు మాట్లాడేది ఏంది, తీర్మానం చేసింది ఏంది? అందరికీ తెలుసు ఇక్కడ తీర్మానం చేసింది, A.P.Reorganisation Bill లో తెలంగాణ రాష్ట్రానికి ఆనాడు హక్కుగా అందులో పొందుపరచినటువంటి అంశాలు మనకివ్వకుండా కేంద్ర బడ్జెట్‌లో పెట్టలేదు కాబట్టి వాటిని రప్పించుకోవడం కోసం మనం తీర్మానం చేశాం. Centrally Sponsored Grants-in-aid కోసం కాదు అది పెట్టింది. అది వదిలేసి, తీర్మానం చేశారు, మళ్ళీ ఎలా పెట్టుకుంటారని అడుగుతున్నారు. అది వేరు, ఇది వేరు అధ్యక్షా.

ఈసారి Centrally Sponsored Schemesకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.5.5లక్షల కోట్లతో బడ్జెట్‌లో పెట్టారు. సాధారణంగా మన జనాభా ధామాష ప్రకారం మన తెలంగాణ రాష్ట్రానికి 3 శాతం ఉంది. ఈ నిష్పత్తి ప్రకారం, కనీసం 15 వేల కోట్ల రూపాయలొస్తుంది. మిగతా ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లన్నీ కలుపుకొని, మేము పెట్టుకున్న రూ.21 వేల కోట్ల అంచనాలకు దగ్గరగా వస్తున్నాయి, వస్తాయన్న నమ్మకం కూడా మాకుంది. ఎందుకంటే, మీలాగా పదేళ్ళు Centrally Sponsored Schemes కి మీకిస్తే, ఆ డబ్బులు డైవర్ట్ చేసి ఇవ్వకపోయేసరికి వాళ్ళు కొన్ని ఆపేశారు. ఇంకా కొన్ని పథకాలకి రాష్ట్ర వాటా మీరు ఇవ్వకపోతే, అవి బంద్ చేశారు. మీ పదేళ్ళ పాలనలో డబ్బులను డైవర్ట్ చేయడం వల్ల మరియు రాష్ట్ర వాటా ఇవ్వకపోవడం వల్ల డబ్బులు తగ్గినాయి. కానీ, మేము చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారి క్యాబినెట్‌లో చెప్పాం, ఈసారి ఎట్టి పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని, ప్రతి గ్రాంట్‌ని ఎంత ఖర్చైనా మనం స్టేట్ షేర్‌ని ఇద్దాం, వాటన్నింటినీ తీసుకుందాం, అదంతా రాష్ట్రంలో ఖర్చుపెడదామన్నాం. అందుకే మా క్యాబినెట్ ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. మేము స్టేట్ షేర్ కడతాం, డబ్బులు తీసుకొని వస్తాం. అందుకే అంత ధైర్యంగా రూ.21 వేల కోట్లు పెట్టాం. దీనికి సంబంధించి మేమందరం కేంద్రానికి వెళ్ళి అనేక సార్లు Centrally Sponsored Schemesకు సంబంధించి నిధులు తెచ్చుకునే కార్యక్రమంలో కొంత విజయాన్ని కూడా సాధించాం, కొన్ని నిధులు కూడా పొందగలిగాం. భవిష్యత్తులో కూడా ఇంకా తీసుకుంటాం. కాబట్టి, మీకు Centrally Sponsored Schemes గురించి ఏమి ఆలోచన ఉండాల్సిన అవసరం లేదు.

హరీష్‌రావుగారు ఇంకొక మాట కూడా చెప్పారు.

('పాయింట్ ఆఫ్ ఆర్డర్' అంటూ పలువురు బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

బడ్జెట్ సమావేశంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదు అధ్యక్షా. సరాసరి ఆదాయం చాలా పెద్దయెత్తున పెరిగింది. మా పెట్టుబడుల వల్లనే హైదరాబాదు అంతా వెలిగిపోతోంది. గణనీయంగా రాష్ట్రం గానీ, నగరం కానీ అభివృద్ధి చెందాలంటే మనం పెట్టిన పెట్టుబడులు ఒక ఐదు, పది సంవత్సరాల తరువాత వాటి రిజల్ట్స్ కనిపిస్తాయి. 2014 నుండి విభజన జరిగిన తరువాత హైదరాబాదు నగరంలో నేటి వరకూ పదేళ్ళలో చూడటానికి ఏదైనా ఒక్కటైనా మీరు కట్టారా అంటే నగరమంతా వెతికి చూస్తే కూడా ఏమి కనపడదు అధ్యక్షా. అంతా ఇన్విజిబులే.

(అంతరాయం)

ఈ పదేళ్ళు హైదరాబాదు రాష్ట్రం ఎదగటానికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కారణం అధ్యక్షా. నగరాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ అనేక రకమైన ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకురావడం జరిగింది. ఉదాహరణకు ECIL, NFC,

CCMB, NGRI, DRDO, HCL, MIDHANI, BDL, ODR, IIIT, RIMS, DRDO, DRDL, BDL,

('ఆవు కథ' అంటూ పలువురు బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

ఆవు కథ కాదు ఉన్నది చెబుతున్నాను మీకు. BHEL, HCL, FCIL, CPRI, IDPL, CCMB, HCU, IICT, ICRISAT, EFLU, NPA, NICET చివరికి హైదరాబాదు చుట్టూ ORR, International Air Port, హైదరాబాదుకు సంబంధించిన మెట్రో రైల్, అంతేకాకుండా, ఇవన్నీ వచ్చిన తరువాత ఇందులో పని చేసే వారు నివసించడం కోసం affordable housing LIG, HIG, MIG అని పెట్టాం. బర్కత్‌పుర నుండి మొదలుపెడితే, వెంగళ్రావ్ నగర్, సంజీవ రెడ్డి నగర్ గానీ, కూకట్‌పల్లి biggest Asia colony, వనస్థలిపురం వంటివి కట్టడం వల్ల హైదరాబాదు ఎదిగింది. దానితోబాటు ఈ నగరంలో ఇంత జనాభా పెరుగుతా ఉంటే, వచ్చే సంస్థలుండటం కోసం కావలసిన విధంగా పవర్ సెక్టారుకు సంబంధించి ఐల్యాండ్స్ వేశారు. ఒక్క నిముషం కూడా కరెంటు పోకుండా ఉండటానికి కావలసిన విధంగా ఆనాటి ప్రభుత్వాలు ఏర్పాట్లు చేశాయి.

7.30 రా. ఈ నగరానికి ఇంత జనాభా పెరుగుతా ఉంటే వచ్చే సంస్థలు వెనక్కిపోకుండా అవి పనిచేయడానికి కావలసిన విధంగా ఒక్క నిమిషం కూడా కరెంటు పోకుండా ఏర్పాటు చేసింది ఆనాటి ప్రభుత్వం. వచ్చినవాళ్ళందరికీ కావలసింది ఏంటి, ఇళ్ళు కావాలి, ఇళ్ళు కట్టించాం, రోడ్లు కావాలి రోడ్లు వేశారు తరువాత కావలసింది త్రాగటానికి నీళ్ళు.,

అధ్యక్షా త్రాగటానికి హైదరాబాదుకు త్రాగడానికి నీళ్ళు ఎవరు తీసుకొచ్చారు. కృష్ణా నదినుంచి తీసుకొచ్చినటువంటి ఏస్టేజ్ అయినా కాంగ్రెసు ప్రభుత్వం తీసుకొచ్చిందే. గోదావరి నది నుంచి కట్టిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్ళు కాంగ్రెసు ప్రభుత్వం తీసుకొచ్చిందే. మంజీరా నీళ్ళను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే. చివరికి అప్పుడు మా ఎం.ఎ.యు.డి మంత్రిగారు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా పైపులైన్లు వేసి మేము నీళ్ళు తీసుకొస్తే, విభజన తరువాత మీరు అక్కడికి వెళ్ళి మేము కట్టినటువంటి శ్రీపాద ఎల్లంపల్లి నుంచి వేసిన పైపులైను నుంచి నల్లాలో వచ్చిన నీళ్ళను చల్లుకుని ఇదిగో ఇవి మేమే తీసుకొచ్చామని చెప్పారు. ఎట్లా ఉంటది అధ్యక్షా. ఎట్లా ఉంటదధ్యక్షా.

(పాలమూరు-రంగారెడ్డి గురించి చెప్పండి అంటూ సభ్యులు శ్రీ హరీష్‌రావు కోరారు)

నేను అది కూడా చెప్తా. నేను సీతారామ ప్రాజెక్టుది కూడా చెప్తా. హైదాబాదు నీళ్ళకోసమని పైపులైన్లు పెడితే, గజ్వేల్ కోసమని అక్కడ నుంచి కూడా బొక్క పెట్టి నీళ్ళు తీసుకుపోయారు.

హైదాబాదు అభివృద్ధి చెందటానికి కావలసిన పరిశ్రమలు, ఐటి సెక్టారుకు కావలసిన హైటెక్ సిటీ ఆరోజుల్లో రాజీవ్‌గాంధీగారు I cannot afford to miss the computer revolution అని భారతదేశం గురించి చాలా స్పష్టంగా చెప్పారు. India missed the Industrial revolution, we cannot afford to miss the computer revolution అని ఆనాడు ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు చాలా స్పష్టంగా అన్నారు. ఇక్కడ కావలసిన కంప్యూటర్స్ మెయింటెనెన్స్‌కు సిఎంసి తీసుకువచ్చి, హైదాబాదులో సెంట్రల్ యూనివర్సిటీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్‌ని కూడా పెట్టి ఆనాడు ఎన్. జనార్ధన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు హైటెక్ సిటీకి శంకుస్థాపన చేసి, అప్పటినుంచి ఈ నగరాన్ని అలా అలా అభివృద్ధి చేసుకుంటూ పోతావుంటే మేము 2014 సంవత్సరం తరువాత వచ్చి ఇదంతా అనుభవిస్తూ ఇదంతా నేనే చేశాను, నేనే చేశాను అంటే ఎట్లా అధ్యక్షా, ఎట్లా!

మీరుకూడా కొన్ని చెప్పారు. అధ్యక్షా, నీళ్ళు కూడా అధికారంలోకి రాగనే కొన్ని చెప్పారు. మేము అధికారంలోకి రాగానే సుందర జలాశయాలలా ఉండే మంచినీటిని కొబ్బరినీళ్ళలా ఉండే విధంగా ఆ ట్యాంక్‌బండ్‌ని మారుస్తామన్నారు. అది చేశారా అధ్యక్షా. చేయలేదుగా. మీరు చెప్పింది ఏదీ చేయలేదు.

హైద్రాబాదును మేము ఈ మాత్రం అభివృద్ధి చెంది ఎకో సిస్టం తయారైంది కాబట్టే ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఉండేటువంటి అనేక సంస్థలు ఇక్కడకు వస్తున్నాయి. ఇందాక మిత్రులు అక్బరుద్దీన్‌గారు చెప్పినట్లు, మా ముఖ్యమంత్రిగారు, శ్రీధర్‌బాబుగారు దావోస్ నగరానికి వెళితే దాదాపు రూ 45 వేల నుంచి 48 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో మేము హైద్రాబాదులో పెట్టుబడులు పెడతామని అక్కడ సంస్థలతో ఎంఓయులు చేసుకున్నారు. ఆనాడు ఆ ప్రభుత్వాలు వేసిన పునాదులతో ఇక్కడ ఒక ఎకో సిస్టం తయారైంది కాబట్టే వారందరూ ఇక్కడకు రావడానికి ఆటోమోడ్‌లో మేము పెట్టేశాం, అభివృద్ధి చెందుతావుంది.

ఇప్పుడు మళ్ళీ ఈ పదేళ్ళు మీరు హైద్రాబాదు మీద రూపాయి ఖర్చు పెట్టలేదు. ఆనాడు మావాళ్ళు హైద్రాబాదు నగరం మీద దూరదృష్టిపెట్టి అభివృద్ధి చేయడం వల్ల సర్వీసు సెక్టారు నుంచి ఇంతపెద్ద ఎత్తున 65 శాతం జిడిపికి రాబడి వస్తుందో, మళ్ళీ మేము దూరదృష్టితో ఈ హైద్రాబాదు నగరాన్ని అభివృద్ధి చేస్తేనే భవిష్యత్తు తరాలకి, ఈ రాష్ట్ర ఆదాయానికి మేలు జరుగుతుందనే ఆలోచనతో పదివేల కోట్ల రూపాయలు హైద్రాబాదు నగరం అభివృద్ధి చేయడానికి పెట్టాము. ఇదీ ముందుచూపంటే. మీరు చేయలేదు కదా, రూపాయి ఖర్చు పెట్టలేదు కదా!

అధ్యక్షా, వీరు చేయకపోగా ఇంకొక గొప్ప పని కూడా చేశారు. ఏంది వీళ్ళు చేసిన గొప్పపని అంటే .. చాలా ఆశ్చర్యం. కాంగ్రెస్ వాళ్ళందరూ కట్టించి ఆస్తులిస్తే హైద్రాబాదుకి మణిహారంగా ఉన్న ఒ.ఆర్.ఆర్ (అవుటర్ రింగ్ రోడ్డు).. అటువంటివి కట్టియ్యకపోగా ఉన్నదాన్ని 30 సంవత్సరాలకు ఎవరికో అమ్మేశారు అధ్యక్షా. ఇంతకంటే అన్యాయం ఏముంది. ఛాన్స్ దొరికితే హైటెక్‌సిటీని కూడా అమ్మేసేవాళ్ళు.

ఎవరైనా వచ్చే పన్నులను, ప్రతి సంవత్సరం వచ్చే పన్నులను వసూలు చేసుకుని ఆ సంవత్సరం బడ్జెట్ పెట్టి రాష్ట్రప్రజల అవసరాలను తీర్చుకుంటారు. 30 సంవత్సరాలు వచ్చే పన్నుని అంటే టోల్‌గేట్ ద్వారా వచ్చే పన్నుని ముందే ఆక్షన్‌కిచ్చుకుని అమ్మేసుకుని పోతారా అధ్యక్షా? ఒకవేళ మేము కూడా ఈ రాష్ట్రంలో వసూలయ్యే పన్నులను 30 సంవత్సరాలకు ఎవరైనా ఒక పెద్ద కాంట్రాక్టరుని పిలుచుకుని వసూలుచేసుకోయ్యా, ఆ డబ్బులన్నీ ఇప్పుడు మాకు కట్టేసెయ్యని ఆ లక్షల, వేల కోట్లు మేము తీసుకుని మేము వెళ్ళిపోతే బాగుంటుందా అధ్యక్షా, అర్థముందా దీనికి? అట్లా వుంది వీళ్ళు చేసింది. ఓఆర్ఆర్‌ని అట్లా చేశారు.

(దాన్ని క్యాన్సిల్ చేయండంటూ బీఆర్ఎస్ సభ్యులన్నారు.)

చేస్తాం. చేస్తామధ్యక్షా, అవసరమొచ్చిన రోజు ఏదైనా చేస్తాం. రాష్ట్రప్రయోజనాల కొరకు దేనికైనా సిద్ధపడి ఉన్నాం. చేస్తాం కూడా , దానిలో మాకు రెండో ఆలోచనే లేదు. మీరేమీ ఆలోచన చేయాల్సిన అవసరం లేదు. తీసుకొస్తాం, మాకేమీ మొహమాటం లేదు, 100 శాతం తీసుకుని వస్తాం.

ఆరోగ్యశ్రీ గురించి మాట్లాడారు. మీరు ఆరోగ్యశ్రీ పథకానికి ఏమిచేశారు, బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారు అన్నారు. అధ్యక్షా మేము తగ్గించామా? 2014 - 2015 సంవత్సరంలో మీరు కేటాయించింది రూ.324 కోట్లు, ఖర్చు పెట్టింది రూ.194 కోట్లు. అంటే వంద తొంభైనాలుగు. నాట్ ఈవెన్ 200 క్రోర్స్. 60 శాతం. పెట్టిందేమో రూ.324 కోట్లు, ఖర్చు పెట్టింది రూ.194 కోట్లు 60 శాతం కూడా ఖర్చు పెట్టలేదు. 2016-2017 సంవత్సరంలో రూ.464 కోట్లు కేటాయించారు, రూ.386 కోట్లు విడుదల చేశారు. చివరికి ఆ సంవత్సరాలన్నీ చెప్పుకుంటూ పోతే మీకు టైం వేస్టు అవుతుంది. నేను గత నాలుగైదు సంవత్సరాల నుంచి చెపుతాను.

2020-21 సంవత్సరంలో రూ.974 కోట్లు కేటాయించి, వీళ్ళు ఆరోగ్యశ్రీ కోసం ఖర్చు పెట్టింది రూ.423 కోట్లు మాత్రమే. అంటే నాట్ ఈవెన్ 43 పర్సెంట్. అధ్యక్షా, 2021-22 సంవత్సరం 974 కోట్లు కేటాయించారు, రూ.487 కోట్లు విడుదల చేసి ఖర్చు పెట్టారు. అంటే 50 శాతం. ఆ సంవత్సరానికి మీరు ఖర్చు పెట్టింది రూ.487

కోట్లు మాత్రమే. 2022-23 సంవత్సరం రూ.981 కోట్లు కేటాయించారు, రూ. 821 కోట్లు ఖర్చు పెట్టారు. ఇక 2023-24 సంవత్సరానికి రూ.1101 కోట్లు కేటాయించారు, మేమేదో చాలా పెట్టాము, మీరు తగ్గించారు అంటున్నారు కదా రూ.1101 కోట్లు కేటాయించి అధ్యక్షా, వీళ్ళు ఖర్చు పెట్టింది ఎంత రూ.559 కోట్లు మాత్రమే. కేవలం రూ.559 కోట్లు మాత్రమే. నాట్ ఈవెన్ 50 పర్సెంట్. మేము చాలా ధైర్యంగా, ఈరోజు అవన్నీ చూసే మేము ఆలోచన చేసి 2024-25 సంవత్సరానికి మా ఆరోగ్య శాఖ అధికారులు ఏవిధంగా లెక్కలు వేసుకుని ఇచ్చారో ఒక్క రూపాయి కూడా దానిలో తగ్గించకుండా రూ.1065 కోట్లు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి కేటాయించాము అధ్యక్షా. దీనిలో మీలాగా కోతకూడా పెట్టం. మీలాగా 50 శాతం ఖర్చు చేసి వదిలేస్తాం అని అనుకోవద్దు.

ఆరోగ్యశ్రీలో అందరి ఆరోగ్యాలు బాగుండాలి, పెద్ద ఖర్చు పడకూడదు, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. అవసరమైతే ఒక్క రూపాయి కూడా తగ్గించకుండా మేము ఖర్చు పెడతాము. ఇందులో మొహమాటమేమీ లేదు.

ఇదొక్కటే కాదు, మీరు ఏమి చేశారు. పోనీ ఈ 50 శాతమైనా ఖర్చుపెట్టిన దానికి బిల్స్ ఏమైనా రిలీజ్ చేసి వెళ్ళారా, లేదే. ఆ బకాయిలు కూడా మాకిచ్చే వెళ్ళారు. రూ.600 కోట్లు మాకు బకాయిలు ఇచ్చి వెళ్ళారు. ఆ బకాయిలు కూడా మేము అధికారంలోకి వచ్చాక రిలీజ్ చేశాము. ఆ బకాయిలు విడుదల చేస్తూ మళ్ళీ రూ.1065 కోట్లు ఆరోగ్యశ్రీ పథకానికి కేటాయించాము. రాజీవ్ ఆరోగ్యశ్రీ గురించి మీరు మాట్లాడితే జనం నవ్వుతారు. దయచేసి దానిగురించి మాట్లాడమాకండి. ఎందుకంటే ఇది ప్రజలు, పేదలకు సంబంధించిన సబ్జెక్టు. దయచేసి మీరు మాట్లాడకండి.

పెన్షన్లు - పెన్షన్లను రెండు నెలలు, మూడు నెలలు పెండింగు పెట్టి ఉంచారు. ఇప్పుడు కూడా ఇవ్వలేదంటున్నారు. మేము పెండింగు పెట్టామా, మీరు పెండింగు పెట్టారా? చెపుతాను. మా సీతక్క గారు ఇందాక చెప్పారు. ఎవరు పెండింగు పెట్టారో లెక్కలతో సహా మా సీతక్క గారు ఇందాక చెప్పారు. మీరు సరిగా పెన్షన్లు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు కాబట్టే మీకీ సమస్య. అయినా కానీ మళ్ళీ మీరిక్కడికి వచ్చి అదే చెపుతున్నారు. 2014 సంవత్సరం నుంచి 2023 సంవత్సరం నవంబరు నెల వరకు మధ్యలో మీరు రెండు నెలలు పెన్షను ఎగ్గొట్టేశారు. ఆ రికార్డులలోనుంచే ఎగ్గొట్టేశారు. ఇవ్వలేదు వీళ్ళు. రెండు నెలలు వీళ్ళు పెన్షన్లు ఇవ్వలేదు.

7.40 రా. అధ్యక్షా, మేము డిసెంబర్ 2023 నుండి ఇప్పటివరకు పెన్షన్స్‌కి సంబంధించి ప్రతి నెల, ప్రతి నెలా, ఏ ఒక్క నెల కూడా ఇంకో నెలకు ఓవర్‌లాప్ కాకుండా ఇచ్చుకుంటూ వచ్చాము. ఏ ఒక్క నెల కూడా పెండింగ్ పెట్టలేదు మేము.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ టి.హరీష్‌రావు.. మే, జూన్ పెండింగ్ అన్నారు)

అది మీ పెండింగ్ అయి ఉంటుంది. అధ్యక్షా, నేను లెక్క కరెక్టుగా చెప్తావున్నాను. డిసెంబర్ 2023 నాడు రూ. 911 కోట్లు, జనవరి 2024 లో రూ.710 కోట్లు, ఫిబ్రవరి 2024 లో రూ.1,209 కోట్లు, మార్చి 2024లో రూ.906 కోట్లు, ఏప్రిల్ లో రూ.1,052 కోట్లు, మే నెలలో రూ.1,001 కోటి, జూన్ 2024 నెలలో రూ. 999 కోట్లు రిలీజ్ చేశాం. చివరికి ఈ జూలై నెలది కూడా రిలీజ్ చేశాం. ఒక్క రూపాయి కూడా పెండింగ్ లేదు. జూలై నెలది కూడా రిలీజ్ చేశాము. మీ లాగ నెలల తరబడి పెండింగ్ పెట్టి, అసంపూర్తిగా వదిలేసి అవ్వా అయిపోయింది, వదిలేసెయ్.. అనే పరిస్థితిలో మేము లేము. అందరినీ జాగ్రత్తగా కాపాడుతాము, హండ్రెడ్‌పర్సెంట్ ఇస్తాము, ఏ ఇబ్బంది లేదు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు గ్రాంట్ ఇన్ ఎయిడ్ తో పాటు, ట్యాక్స్ రెవెన్యూ గురించి కూడా ఎట్లా సంపాదిస్తారని అడిగారు. రూ.35 వేల కోట్లు ఎట్లా వస్తది అన్నారు. రాబడి ఎలా వస్తది అంటే, ఉదాహరణకి రాష్ట్రంలో మేమేం పన్నులు వేయం. మీరనుకుంటున్నారేమో, మేము పన్నులేసి, ప్రజల

మీద భారం వేస్తే మళ్లీ వాళ్లు మావైపుకి వస్తారేమోనని ఆశపడుతున్నారేమో. పన్నులు ఏమీ వేయం, ఆ ఆశ పెట్టుకోబాకండి, ఇది ప్రజల ప్రభుత్వం, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వం ఇది. కాకపోతే మేము మీలాగా గాలికి వదిలేయము, పరిపాలనను. హండ్రెడ్ పర్సెంట్, ప్రతి మంత్రి, ముఖ్యమంత్రితో సహా, ప్రతి వారం, ప్రతి నెల, అవసరమైతే ప్రతి రోజూ ఆ శాఖలను రివ్యూ చేస్తూనే ఉంటారు, కావలసినంత రెవెన్యూని రాబడుతూనే ఉంటారు. అలా ఇప్పటివరకు రాబట్టారు. ఇది ఉదాహరణకు చెబుతున్నా అధ్యక్షా. వినండి. కేవలం మూడు నెలల్లోనే, ఉదాహరణకి పౌర సరఫరాల శాఖలో పెండింగ్ ఉన్నటువంటి రూ.500 కోట్ల రూపాయలను రెవెన్యూ రికవరి యాక్ట్ క్రింద వసూలు చేస్తున్నాము.

(అంతరాయం)

మీరు అడిగినవి ఏదీ వదిలిపెట్టను. అన్నిటి గురించి చెబుతాను. ఎఫ్‌సిఐ నుండి చాలాకాలం పెండింగ్‌లో ఉన్న రూ.3561 కోట్ల బకాయిలను కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చుకున్నది. ఇది మా విజయం. రెవెన్యూ ఎట్లా తెచ్చుకోవాలో నిత్యం ఆలోచన చేసుకుని, ముందుకుపోతా ఉన్నాము. మీరేం కంగారు పడాల్సిన అవసరం లేదు. చాలా స్పష్టంగా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటున్నాము. అలాగే మీరు భూములు గురించి చెప్పారు. ఎల్ఆర్ఎస్ గురించి ప్రస్తావించారు. 25 లక్షల దరఖాస్తులు పెండింగ్ పెట్టారు మీరు. మీరు ఏం చేశారని అడుగుతున్నాను. పాపం పేదవాళ్లు, మధ్యతరగతి కుటుంబాల వాళ్లు తెలిసో తెలియకో ప్లాట్లు కొనుక్కుని, ఆ ప్లాట్లు రిజిస్ట్రేషన్ కాక, నానా యాతన పడి, బిడ్డ పెళ్లిచేయడానికో, కొడుకు చదువు కోసమో ఆ భూమి అమ్ముకుందామనుకుంటే అవకాశం లేక, మీరు దాన్ని పట్టించుకోకుండా, అప్లికేషన్ల మీద ఫీజులు తీసుకున్నారు. డబ్బులైతే వాడుకున్నారు. వాళ్లకు మాత్రం ఏం చెయ్యలేదు.

ఇప్పుడు మేము ఎల్ఆర్ఎస్‌కి సంబంధించి ఈ ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయంతో ముందుకు పోతుంది. విపరీతంగా రిజిస్ట్రేషన్స్ పెరుగుతాయి. నిన్నటి నుండి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కాని, కన్‌స్ట్రక్షన్ రంగం కాని, పెద్ద ఎత్తున ఒక పండగ వాతావరణం లాగా చేస్తున్నారు. హైదరాబాద్‌కి రూ.10వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాము. ఏం కంగారు పడకండి. రెవెన్యూస్ ఎట్లా రియలైజ్ చేయాలో చేస్తాం, అద్భుతంగా చేస్తాం. హరీశ్‌రావు గారు పొద్దాక డబ్బులు రావేమో, అది రాదేమో, ఇది రాదేమో అని చెబుతున్నారు. అన్ని రకాలుగా మేము చెప్పిన ప్రతిదాన్ని చేస్తాము. ఇంకో మాట కూడా అన్నారు. ఏదో మార్టిన్ లూథర్ కింగ్ గారి గురించి కూడా ఉటంకించారు. Each betrayal starts from trust అని. మీరా చెప్పగలిగేది ఆ మాట? మీరు చెప్పొచ్చా అసలు ఆ మాట? మార్టిన్ లూథర్ కింగ్ గురించి మీరు మాట్లాడొచ్చా అసలు? అది మాట్లాడితే జనం నవ్వుకుంటారు అధ్యక్షా. Betrayal గురించి మీరు మాట్లాడితే ఎట్లా? బిట్రేయల్ అంటే మీరు అడగండి, రాష్ట్రంలో ఎవరినైనా. బిట్రేయల్ అంటే బీఆర్ఎస్ అంటారు. ట్రస్ట్ అనంగనే కాంగ్రెస్ అంటారు. అది గదా. మీరు మాట్లాడితే ఎట్లా? మేము మాట్లాడాల్సింది మీరు మాట్లాడితే ఎట్లా? అది తప్పు. మీరు అనవసరంగా మార్టిన్ లూథర్ కింగ్ గురించి ఇక్కడ మాట్లాడి, ఆయన్ను అవమానపరచ బాకండి.

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఇంకో మాట కూడా చెబుతున్నాను. అపోజిషన్‌కి సంబంధించిన పెద్దలందరూ బాగా మాట్లాడాలని, మీరు మాకు బాగా చెప్పాలని, మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలని, ఈ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం గట్టిగా ఉండాలని చాలా బలంగా నమ్మే పార్టీ, ప్రభుత్వం మాది. మీరు ఎంత ఆగ్రహించినా, మీరు ఎంత తప్పుడు సమాచారం మామీద వేసినా, బురద చల్లాలని ప్రయత్నం చేసినా మాకు కోపం రాదు, ఆవేశం కూడా రాదు. మేం స్పష్టంగా, ప్రజల అవసరాల కోసం అన్నీ వింటాం, సంయమనంతో ఉంటాం, ఆలోచన చేస్తాం, ఒకవేళ మీరు చెప్పిం దాంట్లో రైట్ ఉంటే దాన్ని కూడా మేం అవసరమైతే ఇంట్రాస్పెక్ట్ చేసుకోవడానికి కూడా సిద్ధంగా

ఉన్నాం. మాకు కోపమే రాదు, రానే రాదు. స్పష్టంగా మేమందరం ఒక కమిట్‌మెంట్‌తో ఉన్నాం. ఎవరు ఏం అనుకున్నా సరే, ఎన్ని తిట్లు తిట్టినా సరే, ఎన్ని ఇబ్బందులు పెట్టినా, అంతిమంగా ఈ రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం కాబట్టి, ఈ రాష్ట్ర ప్రజలే మాకు నిత్యం కళ్లల్లో కనబడతారు, వాళ్లకోసమే మేము చేసుకుంటూ పోతా ఉన్నాం. కాబట్టి మేము ప్రతిపక్షాన్ని స్వాగతిస్తున్నాము. చెప్పండి. ఎన్ని చెప్పినాగాని మేము నెమ్మదిగా సమాధానం చెప్పుకుంటూ పోతాము. మీరు అట్లాగే చెబుతూ ఉండాలని కూడా కోరుకుంటున్నాము.

అధ్యక్షా, మిత్రులు అక్బరుద్దీన్‌గారు కొన్ని విషయాలు చెప్పారు. ఈ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలి, ఇప్పటికి కొద్ది సమయమే గడిచింది అని చెప్పడమే కాదు, బడ్జెట్‌లో కొన్ని అంశాల మీద అభినందించారు. వారికి నా హృదయపూర్వకమైనటువంటి ధన్యవాదాలు. వారు రేషన్ కార్డుల గురించి కూడా అడిగారు. వారు చెప్పిన అంశాలన్నీ కూడా రాసుకున్నాము. రేషన్ కార్డులకి సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రిగారు ఒక కేబినెట్ సబ్ కమిటీ వేసి, ఆ తరువాత కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడానికి విధి విధానాలు అందులో పొందుపరచడానికి ఆలోచన చేసిన తరువాత, రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలియజేస్తున్నాను. త్వరలోనే ఆ కార్యక్రమం కూడా జరుగుతుందని వారికి నేను తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఎడ్యుకేషన్ గురించి కూడా వారు అడిగారు. మన బడి కార్యక్రమం క్రింద నిధులు విడుదల అయినాయి, పనులు జరగడం లేదని చెప్పారు. దీనికి సంబంధించి మధ్యలో కోడ్ ఆఫ్ కాండక్ట్ రావడం వలన కంటిన్యువస్ మానిటరింగ్ చేసే అవకాశం ఎలక్షన్ కమిషన్ వాళ్లు ఇవ్వకపోవడం వలన, ఆ శాఖ చూస్తున్న ముఖ్యమంత్రిగారు లోతుగా అధ్యయనం చేయడానికి ఎన్నికల నిబంధనల వలన వీలు కాలేకపోయింది. అది అయిన వెంటనే, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు గురించి చాలా లోతుగా రివ్యూ చేసి, ఎప్పుడూ లేని విధంగా దాదాపు 16, 17 వేల మంది టీచర్లకు ప్రమోషన్స్ ఇచ్చి, ఇంతవరకు ఎప్పుడూ ప్రమోషన్లు లేవు అధ్యక్షా, పదేళ్ల నుండి. 16 వేల మందికి ప్రమోషన్లు ఇచ్చి, 30-35 వేల మందికి ట్రాన్స్‌ఫర్స్ ఎటువంటి ఇబ్బంది, అలజడి లేకుండా చేశాము.

7.50 రా. పాఠశాలల కోసం కేటాయించిన నిధులన్నింటిని స్పష్టంగా ఖర్చు అవుతున్నాయా లేదా అని వాటిని సమన్వయపరచడానికి మహిళా డ్వాక్రా సంఘాలకు అప్పచెప్పి వారితో దగ్గర ఉండి ఆ పని చేసే కార్యక్రమం చేయించాలనుకుంటున్నాం. ఎందుకంటే ఆ పాఠశాలల్లో చదువుకునే పిల్లలంతా పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు. వారికి ఎప్పుడు అవసరం అయితే అప్పుడు ప్రతి రూపాయితో సహా అవసరమైన నిధులను విడుదల చేయడానికి ఆదేశాలిచ్చి, అదే రివ్యూలో దీనితోపాటు ఇంకా మెరుగైన విద్యను అందించాలనే ఆలోచన వచ్చి అంగన్‌వాడీ స్కూల్ నుండి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చాలనే ఆలోచన వచ్చింది. ఒక మండలంలో 30 గ్రామాలుంటే పది గ్రామాలకు కలిపి ఒక రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేసి దానిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాలకు చెందిన విద్యార్థులు బడిలో ఉండాలి అనుకున్నవాళ్లు ఉండొచ్చు లేదా ఇంటి దగ్గరే పేరెంటల్ కేర్‌లో వాళ్లు బడికి రావడానికి స్కూల్ ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యాన్ని కల్పించడంతోపాటు, అన్‌ఎంప్లాయిడ్ స్కీమ్ క్రింద బస్సులను వారికి కేటాయించాలనే ఒక ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్‌ను విద్యా విధానంలో తీసుకొని వచ్చి ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఇది తప్పని సరిగా విజయవంతం కావాలని సభ ద్వారా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అధ్యక్షా.

అదే విధంగా డీ మానిటైజేషన్ విషయంలో గత ప్రభుత్వంలోని ముఖ్యమంత్రిగారు ఆ విధంగా మాట్లాడారు, ఇప్పుడు కూడా మేము చెబుతుంటే మీకు కోపం వస్తే రావచ్చు అని అక్బర్ బాయ్ అన్నందుకు, మాకు అసలు కోపమే లేదని, కోపం రాదని వారికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే మీరు చెప్పినా, వారు చెప్పినా, అందరూ కూడా ప్రజల అవసరాల కోసం చెబుతున్నదానిలో సహేతుకత ఉంటే మేము కూడా సంపూర్ణ కమిట్‌మెంట్‌తో ఉన్నందున ఖచ్చితంగా స్వీకరిస్తామని, అత్యంత ప్రజాస్వామ్య వాదులుగా, డెమోక్రటిక్‌గా ఉంటుందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా మరొక విషయానికి వస్తే, బడ్జెట్‌ను యాంబిషియస్‌గా ఎక్కువ పెట్టారన్నారు. Yes, we are ambitious. 100% we are ambitious. అందులో మొహమాటం లేదు. We are dreaming big. ఈ రాష్ట్ర ప్రజల కోసం అద్భుతమైన మానవ వనరులు అభివృద్ధి చెందాలని, మౌళిక వసతులు, విద్యా వ్యవస్థ, అందరికీ ఇండ్లు, నీళ్లు రావాలని, అన్ని ఎకరాలకు నీళ్లు పారాలనేటటువంటి విషయాల్లో మేము పెద్దగా డ్రీమ్ చేస్తున్నాము. We are ambitious and we are sure that definitely, we will achieve our ambitions also. ఖచ్చితంగా మేము ఆ దిశలో పయనిస్తున్నాము.

అదే విధంగా చార్మినార్‌కు pedestrianisation programmeకి సంబంధించి గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని అన్న ప్రశ్నకు సమాధానంగా, వారు చెప్పి ఒదిలేయడం.. దీనికి సంబంధించి చెవికి వినసొంపైన విధంగా నేను చెప్పాను, మీ చెవికి వినసొంపుగా వారు చెప్పారు, దానికి దీనికి చెల్లు అని రాజు అన్నట్లు మీరు ఒక కథ చెప్పారు. మీరన్నట్టే ఆ విధంగా జరిగింది. కానీ, మేము వంద శాతం ఆ విధంగా లేము. దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు మున్సిపల్ అధికారులతో రెవ్యూ మీటింగ్‌లను ఏర్పాటు చేసి వారికి స్పష్టంగా చెప్పడం జరిగింది. కేవలం న్యూ సిటీని డెవలప్ చేయడమే కాకుండా ఓల్డ్ సిటీ కూడా మనకు చారిత్రాత్మక సంపద. ప్రపంచంలో యూరోపియన్ సిటీలలో ఎప్పుడో కట్టిన చారిత్రాత్మక కట్టడాలను, వింతలను, ఆస్తులను చూపించి పెద్ద ఎత్తున మార్కెటింగ్ చేసుకొని వ్యాపారం చేసుకుంటున్నారు, కానీ మనకు ఇంత అద్భుతమైన ఆస్తులైన ఉస్మానియా హాస్పిటల్, సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, హైకోర్టు మరియు ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న కట్టడాలన్నింటిని శుభ్రపరిచి వీటిని రక్షించడమే కాకుండా ప్రపంచానికి మనం వాటిని అద్భుతంగా ఆవిష్కరింపచేయడానికి ఎంత ఖర్చయినా పెడదామని ప్రణాళికలను తయారు చేయమని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఖచ్చితంగా చార్మినార్ pedestrianisation programmeను వంద శాతం ఈ ప్రభుత్వం చేస్తుందని, కట్టుబడి ఉంటామని తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు హర్షధ్వానాలు)

అదే విధంగా Musi beautification and rejuvenation అధ్యక్షా, ఒక్కసారి ఊహించుకోండి. చాలా మంది యూరప్ వెళ్లి వచ్చి ఉంటారు. థేమ్స్ నదిని కూడా చూసి ఉండి ఉంటారు. అక్కడ ఉన్న వెస్ట్ మినిస్టర్ పార్లమెంటును, London hIGH ని కూడా చూసి ఉంటారు. ప్రక్క ప్రక్కన ఉన్నటువంటి విశాలమైన భవనాలను చూసి ఉంటారు. ఆ నది కూడా నగరం మధ్యలో నుండే పారుతుంది అధ్యక్షా. ప్యారిస్‌లో సియాని నదిని చూసుంటారు. ఒలింపిక్స్‌కు సంబంధించి పడవల్లో నది మధ్యలో పోతున్నారు. అది కూడా నగరం మధ్యలో నుండే పారుతుంది. మరి మన హైదరాబాద్ నగరం మధ్యలో నుండే మూసీ నది కూడా పారుతుంది. మనం కూడా ఆ విధంగా ఎందుకు చేసుకోలేమనే ఆలోచనతోనే Musi rejuvenation programme చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం రాగానే ఆ శాఖ లో ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారు నా ఫస్ట్ (ఫ్రస్ట్, ప్రియారిటీ Musi rejuvenation, దీనిలోకి గోదావరి నీళ్లను తీసుకొచ్చి ప్రవహింపచేస్తామని, అటు ఇటు రిక్రియేషన్ జోన్లను పెడతాము, అద్భుతంగా థీమ్ పార్కులను తయారు చేస్తాము. ప్రపంచానికి హైదరాబాద్ నగరం ఏమిటో ఆవిష్కరింపచేస్తాము, థేమ్స్ నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్నట్టుగా మూసి పరివాహక ప్రాంతాల్లో కూడా ఉండేటట్లుగా చేస్తామని చెప్పి ఆరోజు నుండి ఈరోజు వరకు అనేక ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు వెళుతున్నాము. అది పూర్తి అయితే నిజంగా హైదరాబాద్ నగరం అనేది నాకు తెలిసి ఈ దేశంలోనే ఇది ఒక తలమానికంగా తయారయ్యేటటువంటి అద్భుతమైనటువంటి గ్లోబల్ సిటీగా ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేటటువంటి సిటీగా ఇది తయారవుతుంది అధ్యక్షా. చేస్తాము. వంద శాతం దానికి కావలసిన నిధులను కూడా దానిలో పొందుపరిచాము. అక్బర్ గారికి మాట ఇస్తున్నాము. హైదరాబాద్ అనేది మనందరిది. ఈ రాష్ట్రానిది. ఈ రాష్ట్రవనరులను, ఆస్తులను కాపాడుకోవడం

మనందరి బాధ్యత. వంద శాతం చేస్తామని వారికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా కొన్ని ఛానల్స్. అధ్యక్షా, ఇది నాకు కూడా బాధ అనిపించింది. నిన్న బడ్జెట్ ప్రజెంటేషన్ చేసిన దగ్గర నుండి కొద్దిమంది నాయకులు అని చెప్పుకునేటటువంటి వారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనార్టీ సోదరుల కోసం రూ.3 వేల కోట్లు పొందుపరిచారు. హిందువులకు అంతా తీసివేసారు, చాలా అన్యాయం జరుగుతుందని, ఇదేనా ఆ పండక్కి రూ.2 కోట్లు ఇచ్చారు, లేకపోతే ఈ పండక్కి రూ.5 కోట్లు ఇచ్చారని మాట్లాడుతున్నారు. అధ్యక్షా, నిజంగా నేను బరువెక్కిన హృదయంతో మాట్లాడుతున్నాను. ఇది ఎంత బాధాకరం. నాయకులుగా మనం ఈ సమాజంలో విషం చిమ్మి సమాజాన్ని విడగొట్టి ఏం చేద్దామని? ఏం చేస్తున్నాము, ఎవరికి తక్కువ పెట్టాము? ఎస్సీ, ఎస్టీలకు తగ్గించి మైనార్టీ వారికి మూడు వేల కోట్ల రూపాయలు పెట్టారన్నారు. యాడ తగ్గించాము. ఈసారి పెద్ద ఎత్తున నిధులను ఇవ్వడం జరిగింది. కనీవినీ ఎరుగని విధంగా ఇవ్వడం జరిగింది. రెండు కోట్లు ఎక్కడో పండక్కి ఖర్చు పెట్టారు, మీ హిందూ పండక్కి అన్నారు. చెబుతాము అధ్యక్షా గర్వంగా. మా ప్రభుత్వం వచ్చిన తరువాత సమ్మక్క – సారలక్కల కి దాదాపు రూ. 100 కోట్లకు పైబడి రిలీజ్ చేసి పెద్ద ఎత్తున పండగ చేశాము. నేడు బోనాల పండక్కి ప్రతి గుడికి డబ్బులు ఇవ్వడం జరిగింది. దీని క్రింద దాదాపు రూ. 25 కోట్లు ఇచ్చాము. ఎక్కడ పండగ జరిగితే అక్కడ ఇచ్చాము. తప్పా ఇది? ఇట్లా ఈ రకంగా విషం చిమ్మి, కావాలని ఒక రాష్ట్రం మీద ఈ రకమైన ప్రచారం చేస్తుంటే నిజంగా బాధనిపిస్తుంది. నాయకులు అనుకునేటటువంటి వారు కూడా, లెజిస్లేటర్స్‌గా ఎదిగినటువంటివారు కూడా ఈ రకమైన తప్పుడు ప్రచారం చేసి ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ నగరాన్ని, దేశాన్ని, కలుషితం చేసి అందులో నుండి బ్రతుకుదామనుకుంటే అంత కంటే దుర్మార్గం ఏదీ లేదని నేను చాలా స్పష్టంగా సభ ముందు, మీ ముందు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని సమానంగా చూసుకుంటూ, అందరినీ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు తీసుకొని పోవడం, ఇక్కడే పుట్టిన ప్రతి బిడ్డా తెలంగాణ బిడ్డనే. కులం కాదు, మతం కాదు, ఇంకేది కాదు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డా తెలంగాణ బిడ్డే ప్రతి బిడ్డా ఈ ప్రపంచంతో పోటీ పడాల్సిందే. ఆ స్థాయిలో అభివృద్ధి చేయడం కోసం మేము నిధులు ఖర్చు పెడతాము. ఎవడో పనికిమాలిన వాడు బయట కూర్చొని, తలకిమాసిన వాడు అడ్డగోలుగా ఒక విషం చిమ్మి ఈ రకంగా ప్రచారం చేస్తే క్షమించదు ఈ రాష్ట్రం. ఈ సమాజం కూడా క్షమించదు. మేము అక్బరుద్దీన్ గారికి కూడా చెబుతున్నాము తప్పని సరిగా దీనిని సభలో చెప్పాలనే ఆలోచనతోనే నేను పొద్దున బయట ఖండించలేదు. ఎందుకంటే ఈ సభలో ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ కాబట్టి.

8.00 రా. దీని గురించి తప్పనిసరిగా నేను బయట మాట్లాడుతాను. వారు ముగించే ముందు చివరగా ఒక మాట అన్నారు.

ہم لڑیں گے اور ہم جھگڑا کریں گے۔ بھائی! آپ لڑ سکتے، برابر لڑ سکتے، آپ کچھ بھی کر سکتے، ریاست کے لئے آپ برابر پوچھ سکتے، ہم کرنے کے لئے تیار ہیں۔

వారికొక్కరికే కాదు సభలో ఉన్న వారందరికీ చెబుతున్నాను. మీరు మాతో కొట్లాడవచ్చు, గొంతు విప్పి చెప్పవచ్చు. మేము స్వాగతిస్తాము. అది ప్రజలకు సంబంధించినదైతే తు.చ. తప్పకుండా దాన్ని అమలు చేస్తామని ఈ సందర్భంగా సభలో ఉన్న పెద్దలందరికీ చెప్తున్నాను. ఈ ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రభుత్వం కాదు, అందరికీ సంబంధించిన ప్రభుత్వం, ప్రజలందరి ప్రభుత్వం. ఈ సభలో ఉన్న వారందరికీ ప్రభుత్వానికి డైరెక్ట్ చేయడానికి గైడ్ చేయడానికి బాధ్యత ఉంది. ఖచ్చితంగా మేము తీసుకుంటామని చెబుతున్నాను.

అలాగే, కూనంనేని సాంబశివ రావు గారు డ్వాక్రా సంఘాలకు సంబంధించి మేము చేసిన దాన్ని అభినందించినందుకు చాలా సంతోషం. మేము సంవత్సరానికి రూ.20 వేల కోట్లు అనుకుంటున్నాము. ఆ సంఖ్య దాటినా దాటవచ్చు. రూ.25 వేల కోట్లకు కూడా పెరగవచ్చు.

డ్వాక్రా మహిళలక్ష్ములని ఖచ్చితంగా కోటీశ్వరులుగా తయారుచేయడానికి ఆలోచన చేస్తున్నాము. గొత్తికోయల గురించి కూడా చెప్పారు. మేము కూడా ఏకీభవిస్తున్నాము. ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డా మన బిడ్డేనని తెలుపుతున్నాను. చత్తీస్‌ఘడ్‌లో పుట్టినా, ఇంకా ఎక్కడ పుట్టిన ఏదో దిక్కులేక తినడానికి తిండి లేక, ఉండటానికి ఇల్లు లేక, బ్రతకడానికి వచ్చినవాళ్ళు. వాళ్ళను మనం గాలికి వదిలేయలేము. మానవులుగా హ్యూమన్ టచ్ మనకు ఉండాల్సిందే. వారికి ఏ వసతులు కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అందులో భాగంగానే ఈ మధ్య చేశాము. బోర్లు వేయించి మంచినీటి వసతిని కల్పించాము. అవసరమైతే భవిష్యత్తులో వారికి ఇళ్ళను కూడా ఇస్తామని తెలుపుతున్నాను. అలాగే, ఇంకా ఆదిలాబాద్ గురించి కూనంనేని సాంబశివ రావు గారు, శ్రీశ్రీ గారు చెప్పిన కవితను చదివి వినిపించారు. తప్పనిసరిగా వాటన్నింటిని పరిగణనలోకి తీసుకుంటాము. మీరు సూచించిన సూచనలను తప్పనిసరిగా ఈ ప్రభుత్వం ఏ మాత్రం అవకాశం ఉన్నా కూడా వాటన్నింటిని చేయడానికి ప్రయత్నిస్తామని తమ ద్వారా తెలుపుతున్నాను.

అలాగే, పాయల్ శంకర్ గారు మాట్లాడుతూ, మా ఆదిలాబాద్ జిల్లాకు అన్ని చేశారు కాని, కొన్ని మిస్ అయ్యాయి, అది వెనకబడిన జిల్లా మమ్మల్ని పట్టించుకోలేదన్నారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి చాలా ఇష్టమైన జిల్లా, ప్రీతిపాత్రమైనటువంటి జిల్లా అని తెలుపుతున్నాను. అత్యంత వెనకబడిన గిరిజన సోదరులున్నటువంటి ప్రాంతం. ఆ జిల్లాను బాగా అభివృద్ధి చేయాలనే ఆలోచన చాలా స్పష్టంగా ఉంది. మేము పాయల్ శంకర్ గారికి మాట ఇస్తున్నాను. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో ఆనాడు ఉమ్మడి ప్రభుత్వంలోనే 8 వరకు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టాము. గడ్డెన్న వాగు దగ్గర నుండి మొదలుపెడితే సుద్దవాగు వరకు, ఆ వాగు ఈ వాగు అన్ని కలిపి ఒక 8 ప్రాజెక్టులను మొదలుపెట్టాము. ఆ మొదలు పెట్టిన ప్రాజెక్టుల్లో కొన్ని పూర్తయ్యాయి, కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి.

శ్రీ పాయల్ శంకర్:- (మైకు లేకుండా) అధ్యక్షా, ఒక్కటి కూడా పూర్తి కాలేదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ఒక్క నిమిషం ఒక్క నిమిషం నేను అన్ని చెప్తాను. ఆ పెండింగ్‌లో ఉన్నవి కూడా గత పదేళ్ళలో పూర్తి అవుతాయేమో అని చూశాము కాని, వారు చేయలేదు. గాలికి వదిలేశారు. ఉదాహరణకి అడాలాంటి ప్రాజెక్టు, కొమరం భీం వంటి ప్రాజెక్టులు పూర్తిగా నిండుకుండలాగా ఉన్నాయి. నీళ్ళు పారిచ్చుకోవడానికి కాలువలు సరిచేయరు. కేవలం చిన్న కాలువ తీస్తే అద్భుతమైన నీళ్ళు పారి లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేవి. వాటన్నింటిని పూర్తి చేస్తాము. అంతేకాదు. మేము గతంలో డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడి హట్టి దగ్గర ఏదైతే మొదలుపెట్టామో, నూటికి నూరు పాళ్ళు ఈ సభలో మళ్ళీ చెప్తున్నాను, మేము తప్పనిసరిగా వాటిని చేపట్టి, వాటన్నింటిని పూర్తి చేస్తాము. మా కాంగ్రెస్ పార్టీ ఏమి గాలికి వదిలేయదు. చిన్న కాళేశ్వరం కూడా కడతాము. అలాగే, కాళేశ్వరం ద్వారా కట్టి మేడిగడ్డ కుంగిపోయి ఆ పైన నీళ్ళు ఏ ఎకరానికి పారక ఆ బ్యాక్‌వాటర్‌తో ముంపుకు గురవుతున్న ప్రాంతాలు కూడా ఉన్నాయి. పొలాలకు నీళ్ళు అయితే పారట్లేదు కాని, నగరాలు మాత్రం మునిగిపోతున్నాయి. అటువంటి వాటికి తప్పనిసరిగ్గా రిటైనింగ్ వాల్స్ కూడా కడతాము. అలాగే, ఆదిలాబాద్‌లో ఇంకా చిన్న చిన్న ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. కుట్టి ప్రాజెక్టు, త్రివేణి సంగమం, పులిమెరుగు వాగు, చిట్మాన్ ప్రాజెక్టు వంటి వాటన్నింటిని కూడా వందశాతం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించాము. వాటన్నింటిని పూర్తి చేస్తామని తమ ద్వారా తెలుపుతున్నాను. ఇంతేకాకుండా ఆదిలాబాద్ జిల్లాలో ధరణికి సంబంధించిన సమస్య కూడా చాలా ఎక్కువగా ఉంది. ఆ సమస్యను పరిష్కారం చేయడం కోసం కూడా రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ వేసి ముందుకుపోతుంది. దానిని కూడా సంపూర్ణంగా పూర్తి చేస్తాము. ఆదిలాబాద్ జిల్లా వాసులందరికీ ఈ సభ ద్వారా మళ్ళీ సందేశం పంపిస్తున్నాము. మీకు కావలసిన అన్ని

కార్యక్రమాలు.... ఎందుకంటే ఒకప్పుడు ఐటిడిఏ అక్కడ అద్భుతంగా పనిచేసింది. అటువంటి ఐటిడిఏను ఈసారి పరిపుష్టి చేయడానికి కావలసిన సబ్‌ప్లాను సంబంధించిన నిధులు పరిపుష్టిగా పెట్టాము. మేము మళ్ళీ గిరిజన సోదరులు హమ్మయ్యా! కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, మళ్ళీ మా బ్రతుకు వచ్చింది అనే ఆనందం ఉండేట్లుగా చేస్తామని ఈ సందర్భంగా తెలుపుతున్నాను.

(హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఇరిగేషన్‌కు సంబంధించిన కొన్ని అంశాలు కూడా వారడిగారు. ఇరిగేషన్‌కు సంబంధించి చెప్పాలంటే చాలా విషయాలున్నాయి. మేము నీళ్ళను పారిచ్చుకోవడానికి ఈ రాష్ట్రం తెచ్చుకున్నాము. ఆ నీళ్ళకు సంబంధించి మీరు అటు గోదావరిపై ఖర్చు పెట్టిన లక్షల కోట్ల రూపాయలు ఉపయోగపడలేదు. ఇటు పాలమూరు-రంగారెడ్డికోసం ఖర్చు పెట్టిన వేల కోట్లు కూడా ఉపయోగపడలేదు. ఏతావాతా ఎటు చూసిన రెండు నదుల నుండైనా ఒక చుక్క నీళ్ళు తీసుకొచ్చి ఒక ఎకరానికైనా పారిచ్చారా అంటే ఏది లేదు. నీళ్ళు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ ఆ పైన శ్రీపాద ఎల్లంపల్లి నీళ్ళు లిఫ్ట్ చేస్తామనే మేడిగడ్డ 2017 నుంచి అనుకుంటున్నాను పంప్ చేస్తామని అన్నది. అప్పటి నుండి పైకి లిఫ్ట్ చేసిన దానికంటే, క్రిందికి వదిలిన నీళ్ళే ఎక్కువ. ఎటువంటి ఉపయోగం లేదు. తరువాత వాళ్ళు చెబుతున్నారు పారుతున్నాయి కదా! కాకతీయ కెనాల్ నీళ్ళు సూర్యాపేట వరకు వచ్చాయి ఇదిగో చూడండి, కాళేశ్వరం నీళ్ళు అని చెప్తున్నారు అధ్యక్షా. కాకతీయ కెనాల్ పారే నీళ్ళు మేడిగడ్డ నుండి పంప్ చేసిన నీళ్ళు కావు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టినటువంటి శ్రీపాద ఎల్లంపల్లి నుండి వచ్చినటువంటి నీళ్ళు, కడెం నుండి వచ్చిన నీళ్ళు, ఆ రెండు ప్రాజెక్టుల నుండి వచ్చిన నీళ్ళు మిడ్‌మానేరులో వచ్చి ఆ రెండింటి మధ్యలో ఉన్న కాకతీయ కెనాల్‌కి లింక్ చేస్తే, కాకతీయ కెనాల్ ఫేజ్-2 పూర్తి చేసి, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మంలో ఉన్న తిరుమలాయపాలెం వరకు కాలువ తెస్తే, ఆ కాలువల ద్వారా నీళ్ళు పారితే సూర్యాపేటకు వచ్చి ఇదిగో కాళేశ్వరం నీళ్ళని చెబుతున్నారు.

(అంతరాయం)

ఆ టెయిలెండ్‌లో ఉన్న కాకతీయ కెనాల్‌కి శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్‌మానేరు నుండి పోయడమే కాకుండా అవి సరిపోవేమోనని ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలే దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కట్టి దాని నుండి నీళ్ళు తీసుకొచ్చి కాకతీయ కెనాల్‌కు యాడ్ చేస్తే, ఇదిగో ఇది మేమే కట్టాము, ఈ నీళ్ళు మాద్వారానే వచ్చిందని చెప్పి, ఆ నీళ్ళు పారుతుంటే, ఒకతను పసుపు, కుంకుమ అందులో వేస్తాడు. ఎవరో కట్టిన కాలువ, ఎవరో కట్టిన ప్రాజెక్టు అక్కడి నీళ్ళు వస్తుంటే, నీళ్ళు పసుపు తీసుకొచ్చి అందులో వేసి మా ద్వారా వస్తున్నాయని అంటున్నారు. దీనికి సూర్యాపేటలో సంబరాలు చేసుకుంటున్నారు. లేకపోతే ఇంక ఎక్కడో చేసుకుంటారు. అందుకే మేము ఆలోచన చేసి, తెచ్చుకున్న రాష్ట్రంలో ఇన్ని కోట్లు దుర్వినియోగం అవుతుందని మేము అర్థవంతంగా ప్రయారటైజ్ చేసి, మొదటి సంవత్సరంలో పూర్తి చేసి నీళ్ళు ఇవ్వడానికి ఎన్ని ప్రాజెక్టులున్నాయి. లేకపోతే కొద్దిగా ఖర్చు పెడితే లక్షల ఎకరాలు నీళ్ళు పారే ప్రాజెక్టులకు ప్రయారిటీ ఇచ్చి వాటికి అనుగుణంగా కేబినెట్ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో, ఇరిగేషన్ మినిస్టర్ గారు కూర్చోని కొంత ప్రయారటైజ్ చేసుకొని ముందుకు పోతున్నారు. ఆ ప్రయారటైజ్ చేయడానికి ఈ బడ్జెట్‌లో స్పష్టంగా నిధులు కేటాయించాము. వీటి ద్వారా ఒక సంవత్సరం తరువాత నేను మళ్ళీ చెబుతున్నాను అధ్యక్షా. వచ్చే సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెట్టే వరకల్లా ఈరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖర్చు పెట్టే అరకొర నిధులతో కొన్ని లక్షల ఎకరాలకు నీళ్ళు పారుతుంటాయి. లక్షల కోట్లు కాదు అధ్యక్షా, వేల కోట్ల రూపాయలతోనే నీళ్ళు పారిస్తామని తమ ద్వారా తెలుపుతున్నాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

దీనిలో భాగంగా వారు ప్రాధాన్యతగా పెట్టుకున్న రాజీవ్ సాగర్ ప్రాజెక్టు.... అధ్యక్షా, వారు ఇంకో మాట కూడా అన్నారు. ప్రాజెక్టుల మూల ధనం తగ్గించారన్నారు. ఎక్కడ తగ్గించాము అధ్యక్షా? ఇరిగేషన్‌కు దాదాపు రూ.22,300 కోట్లు పెట్టాము. కేవలం క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్ కోసం ఎస్టాబ్లిష్‌మెంట్ కాకుండా రూ.10,829 కోట్లు పెట్టాము. అందులో

తగ్గినాయంటున్నారు. దానిని అప్పు కట్టి తగ్గించాము. ఆ అప్పును అలాగే ఉంచి పెంచుదామా? అది చూడకుండా తగ్గాయంటున్నారు. ఎస్టాబ్లిష్‌మెంట్‌లో అప్పు కట్టాల్సిందాంట్లో మేము కొంత అప్పు రూ.40వేల కోట్లు కట్టాము అధ్యక్షా. అందులో తగ్గించాము తప్ప, క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్ కోసం పెట్టిన దానిలో ఏమి తగ్గించలేదు రూ.10,829 కోట్లు పెట్టి ముందుకు పోతున్నాము.

8.10 రా. అధ్యక్షా, పాలమూరు రంగారెడ్డిగురించి మాట్లాడారు. అలాగే ఎస్.ఎల్.బి.సి టన్నెల్, డిండి ప్రాజెక్టు, గౌరవెల్లి ప్రాజెక్టు వంటి రకరకాల ప్రాజెక్టులకు నీళ్ళు పారించాలనే ఆలోచనతో ఉన్నాము. అలాగే గౌరవ సభ్యులు మేము 8వేల కోట్ల రూపాయలు పెట్టి సీతారామ ప్రాజెక్టు కట్టిస్తే మీరెళ్ళి పంపులు ఆన్ చేసి వచ్చారన్నారు. అధ్యక్షా, నేను స్పష్టంగా ఒక మాట చెప్పదలచుకున్నాను. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ రెండింటికీ సంబంధించి 4లక్షల ఎకరాలకు నీళ్ళు పారించడానికి కేవలం 1400 కోట్ల రూపాయలు మాత్రమే పెండింగ్ బిల్లులు ఉన్నాయి. 1400 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే 4లక్షల ఎకరాలకు నీళ్ళు పారేవి. దాన్ని రీ-డిజైన్ చేసి సీతారామ ప్రాజెక్టు అని పెట్టి, దానిని 20 వేల కోట్ల రూపాయలకు పెంచి, దాదాపు ఇప్పటికే 8వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఒక ఎకరానికి కూడా నీళ్ళు ఇవ్వలేదు. ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టినా ఇప్పట్లో అయ్యేటట్లు లేదని ఆలోచన చేసి, దాన్ని ముందుకు తీసుకుపోవటానికి ఏమి చేయాలో అర్థం కాక, చాలా కన్‌స్ట్రక్టివ్‌గా ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ మంత్రి గారు, మా జిల్లా మంత్రులు అందరం భద్రాచలం వచ్చి కూర్చొని రివ్యూ చేసి ఇన్ని వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి, ఏదో రకంగా నీళ్ళు పారించాలంటే ఏమి చేయాలని ఇంజనీర్లను అడిగితే వారందరూ ఆలోచన చేసి ఒక చిన్న కాలువను అందులో నుంచి వేస్తే సరిపోతుందని చెప్పారు. ఖర్చు ఎంత అవుతుంది అని వారిని అడిగితే ఒక దాదాపు 70-75కోట్ల రూపాయలు అవుతుందని చెప్పారు. ఇన్ని వేల కోట్ల రూపాయలవుతే కూడా నీళ్ళు రానిది దాదాపు 75కోట్ల రూపాయలతో చేయవచ్చంటే వెంటనే వాటిని శాంక్షన్ చేస్తే ఆ కాలువ మొదలు పెట్టడం జరిగింది. అధ్యక్ష 8వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే కూడా చుక్క నీరు ఎకరానికి పారించనటువంటి ప్రాజెక్టులో కేవలం 75కోట్ల రూపాయలు రిలీజ్ చేసి పని చేయించి ఆగష్టు 15వ తేది నాడు ఆ కాలువ ద్వారా 1లక్ష 25వేల ఎకరాలకు నీళ్ళు పారించబోతున్నాము. ఆ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు అక్కడకు వచ్చి ప్రారంభోత్సవం చేస్తారు. మేము ఈ రాష్ట్రానికి కూడా చూపిస్తాం. వచ్చి కావాలంటే గోదావరి నీళ్ళు చల్లుకోవచ్చు. అది కేవలం 75కోట్ల రూపాయలతో చేస్తున్నాము.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

మీరు చేయలేకపోయారు. నేను మళ్ళీ ఈ విషయం మీకు చెబుతున్నాను. మేము ఆ రాజీవ్ కెనాల్ ద్వారా కేవలం 75 కోట్లతో మేము 1లక్ష 25వేల ఎకరాలకు నీళ్ళు పారించే కార్యక్రమం కేవలం రెండు మూడు నెలల్లో చేస్తున్నాము. ఆ తరువాత ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్‌ను కూడా పునరుద్ధరిస్తాము. నీళ్ళు ఇందిరా సాగర్‌ను వదిలి వేయడం వల్ల ఏమి జరిగిందనే విషయం రాష్ట్రప్రజలందరికీ కూడా అర్థం కావాలి. ఇందిరా సాగర్‌ను గోదావరి మరియు శబరి నదుల సంగమం దగ్గర పెట్టారు. శబరి నది ఆంధ్రలో ఉన్నది. అందులో 365రోజులు 400 టియంసీల నీళ్ళు పారుతుంటాయి. దాన్ని అలాగే కంటిన్యూ చేసుకొని ఉంటే గోదావరితో పాటు శబరి నది కూడా ఈ రోజు తెలంగాణకు ఉండి ఉండేది. కేవలం రీ-డిజైన్ అనే దురాశతో శాశ్వతంగా ఒక నదినే రాష్ట్రానికి లేకుండా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి వరకు ఏమైనా ప్రాజెక్టులు మొదలు పెట్టి ఉంటే రాష్ట్ర విభజన జరిగిన తరువాత కూడా ఆ ప్రాజెక్టులు అలాగే కొనసాగేటట్లుగా ఏ.పి రీ-ఆర్గనైజేషన్ యాక్టులో హక్కుగా పొందుపరచడం జరిగింది. ఏమి ఇబ్బంది లేదు. దాన్ని మళ్ళీ రివైవ్ చేస్తాము, పారిస్తాము కూడా.

శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (మైకు లేకుండా):- 75కోట్లతో 1లక్ష 25వేల ఎకరాలకు నీళ్ళు ఎలా పారిస్తారు?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- మీలాగా మేము చేయలేము. అధ్యక్షా, నేను చిన్న ఉదాహరణ చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- ఇక్కడ రిప్లై అయిన తరువాత పెద్దల సభలో కూడా మంత్రిగారి రిప్లై ఉన్నది. వాళ్ళు అక్కడ వెయిట్ చేస్తున్నారు. మంత్రులు వెళ్ళాలి. ప్లీజ్, ప్లీజ్

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- అధ్యక్ష, మొన్న 24వ తేది నాడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్ర పునర్విభజన చట్టం అమలు జరగలేదని ఒక చర్చ పెట్టడం జరిగింది. అందులో ఆ సభ్యులు కూడా పాల్గొని చాలా విషయాలు ప్రస్తావించారు. అప్పుడు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వచ్చి సమాధానం చెప్తే బాగుంటుందని నేను చెప్పాను. అంటే వారు అవసరం లేదు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రానే రాడు, మేమే చూసుకుంటామన్నారు. కానీ అక్కడ టీవీలో చూసే ఆయన ఈయన ఏదో కొంప ముంచేటట్లు ఉన్నారని తెల్లారి గం.12.00లకు సభ అంటే గం.11.30ని.లకు వచ్చి కూర్చున్నాడు. ఆయనకు తెలుసు 'తిక్క లోడు తిరునాళ్ళకు పోతేనంటా ఎక్కనీకే దిగనీకే సరిపోయిందంట' అసలు ఏ ప్రాజెక్టు ఎక్కడ ఉన్నది, ఏ నీళ్ళ ఏక్కడికి వస్తాయి, ఎక్కడ నుంచి ఎక్కడికి పారుతాయి అనేది ఏమైనా తెలుసా అధ్యక్షా.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు సర్వశ్రీటి.హరీష్ రావు గారు మరియు కల్వకుంట్ల తారక రామారావు గారు మాట్లాడటానికి మైకు ఇవ్వవలసిందిగా కోరారు)

మా దగ్గర బాలయ్య అని ఒక డ్రైవర్ ఉన్నడు అధ్యక్షా. వాళ్ళ పిల్లవాడు 10వ తరగతి ఫెయిల్ అయ్యాడు. నేను నిన్న ఇంటికి పోయే వరకు అక్కడ ఇక్కడ హడావుడిగా తిరుగుతున్నాడు. ఏంటి ఏంటో టెన్షన్‌లో ఉన్నావంటే మా ఎమ్మెల్యే గారు గోదావరి వెళ్ళారు, మేడిగడ్డ చూస్తానని అన్నారు, ఆయనకు అసెంబ్లీలో నోరు జారుడు అలవాటు, అక్కడకు వెళ్ళి చూస్తా చూస్తా కాలుజారి గోదావరిలో కొట్టుకుపోయిండంటే పరేషాన్, ఎందుకంటే ఆ సార్‌కు సెల్ఫీలు దిగడం, సెల్ఫ్ డబ్బాలు కొట్టుకోవడం అలవాటు, ఏమైనా అవుతుందేమోనని నేను టెన్షన్‌లో ఉన్నా సార్ అని అన్నాడు. అంటే అది ఏంటి అని అంటే మనం అప్పుడప్పుడు చూస్తున్నాం కదా సార్, బుల్లెట్ రైలు వేగంగా వస్తుంటే సెల్ఫీ దిగడానికి నిలబడి రైలు క్రింద పడి చనిపోతుంటారు, ఎవరెస్ట్ లాంటి గుట్టల మీద ఎక్కి సెల్ఫీ దిగడానికి వెళ్ళి క్రిందపడి పోతుంటారు అని మనం వింటూ ఉంటాము. అలాగే నిన్న మేడిగడ్డ దగ్గర సెల్ఫీలు దిగడానికి ప్రయత్నం చేశారు. నేను ఏమి చెప్పదలచుకున్నానంటే ఈ సభలో వారు ఏమి మాట్లాడినా ఏమి చెప్పినా దానికి ఏమి విలువ లేదు.

(బీఆర్ఎస్ సభ్యులు శ్రీ టి.హరీష్ రావు గారు మాట్లాడటానికి మైకు ఇవ్వవలసిందిగా కోరారు)

వాళ్ళు ప్రశ్నలు అడిగారు, వాళ్ళు చాలా అంశాలు లేవనెత్తారు. ఉప ముఖ్యమంత్రి గారు వివరంగా రాష్ట్రానికి ఉపయోగపడే అంశాలన్నింటినీ కూడా ప్రస్తావిస్తున్నారు. వాళ్ళకు ఎలాగూ క్లారిఫికేషన్ అడగడానికి అవకాశముంది. అందులో వారు ఇంకేమున్న అడగాలంటే క్లారిఫికేషన్ అడగవచ్చు. దానికి ఉప ముఖ్యమంత్రి గారు సమాధానమిస్తారు. అంతే తప్ప ఇద్దరు ఒకరి తరువాత ఒకరు పోటీలు పడి ఉప ముఖ్యమంత్రి గారిని సమాధానం చెప్పకుండా ఇట్లా ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా నా సూచన ఏంటంటే, పది సంవత్సరాల తరువాత ప్రజల తీర్పుని అసెంబ్లీలో చూపించారు, పార్లమెంట్‌లో చూపించారు. ఇప్పటికైనా కొంచెం ఓపికతో జరుగుతున్న అభివృద్ధిని కళ్ళతో చూసి అభినందిస్తే బాగుంటుంది. ఇప్పటికైనా వారు చెప్పే సమాధానాన్ని కొంచెం సావధానంగా వినమనండి అధ్యక్షా.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు సర్వశ్రీ టి.హరీష్ రావు గారు మరియు కల్వకుంట్ల తారక రామారావు గారు మాట్లాడటానికి మైకు ఇవ్వవలసిందిగా కోరారు)

మిస్టర్ స్పీకర్:- రిప్లై తరువాత మాట్లాడుదురు కానీ,

(బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఇరిగేషన్‌కు సంబంధించి..

మిస్టర్ స్పీకర్:- సభా నాయకుడు మాట్లాడేటప్పుడు జవాబు ఇవ్వాలంటే ఎల్ఓపి గారు ఇవ్వాలి. మీరడిగితే నేను ఇవ్వను. దయచేసి కూర్చోండి.

(బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

సభా నాయకుడు మధ్యలో మాట్లాడారు, వారు మాట్లాడినప్పుడు ఎల్ఓపి గారు జవాబు ఇవ్వాలి. వారు లేరు. మీకు ఆ అధికారం లేదు. మీరు కూర్చోండి. తరువాత క్లారిఫికేషన్‌లో అడగండి. దయచేసి కూర్చోండి. అక్కడ మండలిలో కూడా వెయిట్ చేస్తున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఇరిగేషన్‌కు సంబంధించి, వారు అనవసరంగా ఆవేదన చెందుతున్నారు. మేము 75 కోట్ల రూపాయలతో ఆలోచన చేసి 1లక్ష 25ఎకరాలకు నీళ్ళు పారిస్తున్నామంటే, నిజంగా జనం మమ్మల్ని ఏమంటారోనని వారు ఆందోళన చెందుతున్నారు. నీళ్ళు పారిస్తాము, మిమ్మల్ని కూడా పిలుస్తాము, మీరు కూడా వద్దురు కానీ. అధ్యక్షా, ఎస్ఎల్‌బిసి టన్నెల్‌కు సంబంధించి 42 కిలోమీటర్లు ఉంటే, గతంలో అప్పటికే 32 కిలోమీటర్లు తవ్వితే పది సంవత్సరాలలో 8 కిలోమీటర్లు తవ్వలేరా అధ్యక్షా. మొత్తం గాలికి వదిలేశారు. దాన్ని గాలికి వదిలేయబట్టి ఈ రోజు నల్గొండ జిల్లాకు రావాల్సిన నీళ్ళన్ని రాకుండాపోయాయి. దానికి కొద్దిగా ఖర్చు పెట్టి ఉన్నా కానీ ఆ నల్గొండ జిల్లా సస్యశ్యామలం అయి ఉండేది. అందుకే మేము ప్రయారిటీగా తీసుకొని ఏ.ఎం.ఆర్., ఎస్.ఎల్.బి.సి. టన్నెల్‌ను సంపూర్ణంగా పూర్తి చేస్తాం.

8.20 రా. పాలమూరు - రంగారెడ్డి రిజర్వాయరు ఇంక్లూడింగ్ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌తో సహా మాకు ప్రయార్టీ ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా సందర్భాలలో లక్ష్మీదేవిపల్లికి పోయి మీటింగ్ పెట్టి ఎన్నికలకు ముందు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కట్టుడో లేదో తేల్చుకుంటామని, మేము కుర్చీ వేసుకొని కూర్చొని కడుతామని అన్నారు, దాని తరువాత అసలు ఆ విషయమే మర్చిపోయారు. ఈ రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన ప్రదేశం లక్ష్మీదేవిపల్లి, ఇక్కడికి కనుక నీళ్లు తెచ్చుకొని నింపుకోగలిగితే, ఇక్కడి నుండి ఎక్కడికైనా అంటే హైదరాబాద్‌కు, ఇటు షాద్‌నగర్‌కు నీళ్లు తెచ్చుకోవచ్చు, అటు రంగారెడ్డి జిల్లాకు పంపించవచ్చు అన్ని రకాలుగా చేసుకోవచ్చు. పాలమూరు - రంగారెడ్డి రిజర్వాయర్ ఇంక్లూడింగ్ లక్ష్మీదేవిపల్లి కూడా పూర్తి చేస్తాము. అదే విధంగా జూరాల-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి పూర్తిగా మొదట్లోనే ట్యాప్ చేసి అక్కడి నుండి అత్యంత వెనుకబడినటువంటి కొడంగల్ నియోజకవర్గ దారిలో ఉన్నటువంటి ప్రాంతాలన్నింటికి నీళ్లు అందించే కార్యక్రమాన్ని పూర్తి చేస్తాము. అంతే కాకుండా గౌరవెల్లి ప్రాజెక్టు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు, పత్తిపాక ప్రాజెక్టు, ఆదిలాబాద్ ప్రాజెక్టు, ఉదయ సముద్రం బ్రాహ్మణవెల్లెంల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు,చివరగా శివన్నగూడెం ప్రాజెక్టు, జవహర్‌లాల్ పాలేరు కాలువతో సహా మున్నేరు నదిలో నుండి చిన్న వాగు మాదిరిగా కొట్టి కాలువ ద్వారా పాలేరు నియోజకవర్గానికి కూడా సాగునీరు ఇచ్చే కార్యక్రమాన్ని చేయబోతున్నాము. మాకు ఇరిగేషన్‌కు సంబంధించి మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ వీటితోబాటు ఎన్.ఎస్.పి లెఫ్ట్ కెనాల్ పైన అనేక లిఫ్ట్‌లు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పెడితే మధ్యలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి గత పదేళ్లలో వాటిని సరిగా పట్టించుకోకపోవడం వల్ల చాలా లిఫ్ట్‌లు రైతుల కోసం పెట్టినవి నిరుపయోగమైపోయాయి. మీ ప్రభుత్వం వచ్చాక రైతుల కోసం పెట్టిన లిఫ్ట్ ఇరిగేషన్‌లన్ని చాలా నిరుపయోగంగా ఉన్నాయి. ఆ డీఫంక్ట్ అయిన లిఫ్ట్ ఇరిగేషన్లన్నీ తిరిగి ఫంక్షనింగ్‌లోకి తీసుకొని వస్తాము. ఎన్.ఎస్.పి మీద పెట్టిన లెఫ్ట్ కెనాల్‌ను కూడ ఫంక్షనింగ్ చేసి పొలాలకు సాగునీరు ఇచ్చే కార్యమాలను చేస్తాము.

ఇంకొక మాట కూడా వారు అన్నారు. లాఅండ్ ఆర్డర్ సరిగా లేనందున ఇబ్బంది ఉందన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత టాప్ ప్రయారిటీ లా అండ్ ఆర్డర్‌కి ఇచ్చాము. మీరు చూడండి హైదరాబాద్ నగర కమిషనర్ కానీ, సైబరాబాద్ కమిషనర్ కానీ నగరంలో సైబర్ సెక్యూరిటీ కోసం తీసుకొచ్చిన కొత్త విధానం, డ్రగ్ ఫ్రీ కంట్రోల్ అని చెప్పే విధంగా Anti Narcotics Bureau కానీ అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాళ్లకు

కావాల్సిన నిధులతో సహా నిరంతరం మానిటర్ చేస్తూ నిత్యం కొన్ని వందల వేల సి.సి కెమెరాలు పెట్టి మానిటరింగ్ చేసుకుంటూ ముందుకు పోతున్నాము. కావాలనే కొద్ది మంది తప్పుడు ప్రచారం చేస్తూ హైదరాబాద్ నగరంలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్‌లో లేదని అంటున్నారు. ఏమి లా అండ్ ఆర్డర్ లేదో.....మేము అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. ఒక్క సంఘటన కూడా ఇబ్బందికరంగా లేకుండా ఎన్నికలు నిర్వహించాము.

(కొంత మంది బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ టి.హరీష్‌రావు (మైకు లేకుండా):- అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో ఒక్క నెలలో 30మర్డర్లు జరిగాయి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, వారు అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని మర్డర్లు అయ్యాయనే విషయాలు నేను చెప్పనా? వారు ఎందుకు ఈ విధంగా మాట్లాడుతున్నారు? ముఖ్యంగా సమ్మక్క-సారలమ్మ జాతర, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, రంజాన్, బోనాలు, బక్రీద్, మొహర్రం వంటి కార్యక్రమాలు ఒక్క చిన్న సంఘటన కూడా జరగకుండా ఈ రాష్ట్రంలో చేసుకుంటూ వచ్చాము. లా అండ్ ఆర్డర్‌లో ఎటువంటి ఇబ్బంది లేదు. ఈ రాష్ట్రానికి వివిధ ప్రాంతాల నుంచి, వివిధ దేశాల నుంచి వచ్చే ఇతర సెక్టార్‌లు అయిన ఐ.టి, ఫార్మా వంటివి, ఇతర దేశాల నుంచి వచ్చే విద్యార్థులు, టూరిస్టులు.. వాళ్ల శాటిస్‌ఫ్యాక్టరీ లెవల్‌లో నేడు పెద్దఎత్తున మేము చేస్తున్నాము. గౌరవ సభ్యులు మర్డర్లు పెరిగాయని అంటున్నారు. హైదరాబాద్‌కు సంబంధించి నేను చెబుతాను. హైదరాబాద్ సిటీలో 2023నాడు జనవరి నుంచి జూన్ వరకు ఆరు నెలల్లో 48 మర్డర్లు జరిగాయి.

(కొంత మంది బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

లెక్క వినండి. ఊరికే మీడియా మాచేతిలో ఉంది కాదా అని అడ్డగోలుగా వార్తా కథనాలు రాయిస్తే అది నిజమైపోతుందా? ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేదు. రాష్ట్రానికి కావాల్సిన విధంగా బ్రహ్మాండంగా సెక్యూరిటీని ఏర్పాటు చేస్తున్నాము. 123కోట్ల రూపాయలు ఇప్పటికే బ్యాంకుల్లో అటు ఇటు ఏమైనా ఇబ్బందైతే వాటిని రికవరీ చేయించి ఇచ్చాము. ఇక్కడ కావాల్సిన విధంగా సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్ ఇనిషియేటివ్స్ కూడా చేస్తున్నాము. There is zero tolerance towards Narcotics. ఇక్కడ కావాల్సిన విధంగా స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్‌తో ఉన్న disaster response and crisis management - HYDRAA ఎవరు పొరపాటున ఎక్కడైనా చిన్న తప్పు చేసినా, ఎంత పెద్దవాళ్లు అయినా సరే ఈ హైడ్రా చూస్తూ ఊరుకోదు. వెంటనే పట్టుకొని తీసుకొస్తుంది. అసలు ఎవరిని వదిలిపెట్టదు.

(కొంత మంది బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

2014లో రాష్ట్రవిభజన జరిగినప్పటి నుంచి మొన్న ఈ రాష్ట్రాన్ని తిరిగి మాకు అప్పజెప్పిన నాటి వరకు హైదరాబాద్, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎన్ని చెరువులు ఉన్నాయో ఆ చెరువులు ఎన్ని కబ్జా అయ్యాయో 2014నాటికి ఎన్ని ఉన్నాయి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయని, మధ్యలో ఉన్నవి ఎటు పోయాయి, ఇవన్నీ ఎవరి హస్తగతం అయ్యాయి, ఎక్కడ పోయాయి అనేవాటన్నింటితో సహా లెక్క తీస్తున్నాము. హైడ్రా వస్తుంది, లెక్క తీస్తుంది. భూములు ఆక్రమించుకున్న వాళ్ల సంగతి కూడా తేలుస్తుంది. చెరువులన్నింటిని మళ్లీ పునరుద్ధరిస్తాము. ఎక్కడ చిన్న పొరపాటు జరిగినా పోలీస్, రెవెన్యూ, మునిసిపాలిటీ అందరు కలిసి ఒక కంబైన్డ్ ఎఫర్ట్‌తో రేప్పొద్దున హైదరాబాదు నగరాన్ని కంటికి రెప్పలా కాపాడుకునే ఈ హైడ్రాను తీసుకొని వస్తున్నాం, మీరెవ్వరూ కంగారు పడాల్సిన అవసరం లేకుండా నిశ్చింతగా ఉండండి. నేరస్తులు మాత్రం జాగ్రత్త, హైడ్రా వస్తుంది, హైదరాబాదు వదిలిపెట్టి వెళ్లిపోండి, ఈ రాష్ట్రం వదిలిపెట్టి కూడా బయటికి పోండి.

అట్లాగే హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ సమస్యలపై కూడా చర్యలు తీసుకుంటున్నాము. అలాగే లా అండ్ ఆర్డర్

మెయింటెయిన్ చేయడానికి ఇంకొకటి కూడా చెప్పాలి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 14వేల 661 పోస్టులలో పోలీస్ రిక్రూట్‌మెంటు చేసి 12వేల 718 ఎస్సై మరియు పోలీస్ కానిస్టేబుల్ ఈక్వలెంట్ క్యాండిడేట్స్ ఇప్పుడు ట్రైనింగ్ తీసుకుంటున్నారు. వీరందరు ఈ హైదరాబాదు నగరాన్ని, రాష్ట్రాన్ని కంటికి రెప్పలా కాపాడటానికి ఉపయోగపడేటటువంటి సైనికులను తయారు చేస్తున్నాము. అలాగే ఇప్పుడొచ్చిన కొత్త క్రిమినల్ లాస్‌కు సంబంధించి 01.07.2024 నుంచి వీళ్లకు కావలసిన విధంగా ట్రైనింగ్ కూడా ఇప్పిస్తున్నాం, హైదరాబాద్ నగరంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఫుల్ సెక్యూర్డ్‌గా బతకొచ్చు అనే నమ్మకాన్ని కలిగించే స్థాయిలో హైదరాబాదులో అన్ని రకాల వ్యవస్థలుంటాయి.

సభ్యులు మెట్రో గురించి అడిగారు. ముఖ్యమంత్రి గారు ఆల్‌రెడీ సమాధానం చెప్పారు అయినప్పటికీ నేను కూడా కొద్దిగా యాడ్ చేస్తాను. మెట్రోకు సంబంధించి కాంట్రాక్టరును పిలవలేదు, ఏజెన్సీ ఫిక్స్ చేయకుండా కేవలం ఫౌండేషన్ స్టోన్ వేస్తారని అన్నారు. ఇది ఒక ప్రభుత్వం, ఫౌండేషన్ స్టోన్ వేయకపోతే ఏం చేస్తారు?.

8.30 రా. అధ్యక్షా, మాకు పని చేయాలనే సంకల్పం ఉంది. ఆలస్యం అవుతుందేమో, ఒక్కరోజు ఆలస్యమైనా నగరానికి నష్టం జరుగుతుంది, రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే ఆలోచనతో తొందరగా పనులు చేయాలనే ఆలోచనతో మేము ఉన్నామనే రకంగా మీరు పాజిటివ్‌గా తీసుకోవాలి తప్ప, టెండర్స్ పిలవలేదు. ఏజెన్సీ రాలేదనేది కరెక్ట్ కాదు. వందశాతం పద్ధతి ప్రకారమే జరుగుతాయి. ఇంతకుముందు ఏ, ఏ ఏజెన్సీ వారు ఉన్నారో వారిని పిలుస్తారు. కావాల్సిన విధంగా టెండర్స్ అవుతాయి, అన్నీ జరుగుతాయి.

మెట్రో రైల్ అనేది అద్భుతంగా హైదరాబాద్‌కి ఒక మణిహారంగా ఉంటుంది. అధ్యక్షా, వారు విద్యుత్ గురించి మాట్లాడుతూ, 15 నిమిషాలు బయటకు పోదాం విద్యుత్ విషయంలో మాగురించి ఏమి చెబుతారో, మీగురించి ఏమి చెబుతారో చూద్దామని మాట్లాడారు. అధ్యక్షా, నాకేమో సోషల్ మీడియా గురించి పెద్దగా తెలియదు. నాకు పని చేయడం తప్ప, ప్రచారం చేసుకోవడం కూడా రాదు. పని చేస్తూ ప్రజలకు సేవలు ఎలా అందించాలనే ఆలోచన తప్ప, ప్రచారం చేసుకునే కార్యక్రమం తెలియదు. అది చేసుకొని ఉంటే వేరే రకంగా ఉండేది. అధ్యక్షా, నేను చెప్పేవి గాలి మాటలు కాదు, కనపడనివీ అసలే కాదు లెక్కలే చెబుతాను. మేము వచ్చిన తరువాతవారు ఇచ్చిన దానికంటే ఎంత క్వాలిటిపవర్ ఇచ్చామనే సంగతి తెలియజేస్తాను. 2023 డిసెంబర్‌లో మేము అధికారంలోకి వచ్చాం. 2022 డిసెంబర్‌లో, 2023 డిసెంబర్‌లో పర్ డే ఎలా ఇచ్చామనేది చూస్తే.. 2022 డిసెంబర్‌లో వారు 202.49మిలియన్ యూనిట్స్ ఇస్తే, మేము 209.39మిలియన్ యూనిట్స్ విద్యుత్‌ను అందించాం. అంటే, వారికంటే ఎక్కువగానే ఇచ్చామని తెలియజేస్తున్నాను. 2023 జనవరిలో వారు 230.54మిలియన్ యూనిట్స్ ఇస్తే, మేము 2024 జనవరి నెలలో 246.40మిలియన్ యూనిట్స్ అందించడం జరిగింది. అంటే, గ్రోత్ రేట్ 6.88శాతం ఎక్కువ ఇచ్చాం. అట్లాగే 2023 ఫిబ్రవరిలో 268.13మిలియన్ యూనిట్స్ వారు ఇస్తే, మేము 270.93మిలియన్ యూనిట్స్ అందజేయడం జరిగింది. అంటే, 1.04శాతం ఎక్కువ ఇచ్చామే గానీ తక్కువ ఇవ్వలేదు. అట్లాగే మార్చి నెలలో 278.598 మిలియన్ యూనిట్స్ వారు ఇస్తే, మేము 295.06మిలియన్ యూనిట్స్ అందజేయడం జరిగింది. 5.92శాతం అంటే దాదాపు 6శాతం వారికంటే ఎక్కువగా ఇచ్చాం. ఏప్రిల్ నెలలో వారు 234.16మిలియన్ యూనిట్స్ ఇస్తే, మేము 244.08 మిలియన్ యూనిట్స్ ఇవ్వడం జరిగింది. అంటే, 4.02శాతం వారికంటే ఎక్కువగా ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, మే నెలలో ఎండలు బాగా తీవ్రంగా ఉన్నప్పుడు 181.10మిలియన్ యూనిట్స్ వారు ఇస్తే, మేము 202.41మిలియన్ యూనిట్స్ ఇవ్వడం జరిగింది. అంటే, 11.76శాతం ఎక్కువగా ఇచ్చాం. అంత పీక్ పీరియడ్‌లో, దేశమంతా విద్యుత్ ఉత్పత్తి తక్కువ అవుతున్న సమయంలో కూడా ఎక్కువ ఇవ్వడం జరిగింది. జూన్‌లో వారు ఇచ్చింది 200 మిలియన్ యూనిట్స్ ఇస్తే, మేము 202 మిలియన్ యూనిట్స్ ఇవ్వడం జరిగింది. జూలై 24, 2024వరకు చూసుకున్నా గత సంవత్సరం వారు 214.74మిలియన్ యూనిట్స్ ఇస్తే, 220.71మిలియన్

యూనిట్స్ మేము ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, ఇది ఒక్కటే కాకుండా highest in a day 2024లో 308.54మిలియన్ యూనిట్స్ విద్యుత్‌ను 14.03.2024నాడు మేము అందజేస్తే, వారు మొత్తంలో ఎక్కువగా ఇచ్చింది 297.89మిలియన్ యూనిట్స్ మాత్రమే. ఇది లెక్కే కదా అధ్యక్షా. అట్లాగే, 8.3.2024 నాడు రాష్ట్ర highest peak demandలో 15,623మెగావాట్లు మేము ఇస్తే, వారు 2023లో కేవలం 15,497మెగావాట్ల విద్యుత్‌ను అందజేయడం జరిగింది. ఇవ్వడమే కాకుండా మేము ఇస్తున్నప్పుడు ఎక్కడా కూడా షార్ట్‌ఫాల్ లేకుండా చేశాం.

అధ్యక్షా, highest ever energy supplied in GHMC. ఇంతవరకు హైదరాబాద్ నగర చరిత్రలో ఇంత peak highest utilisation ఎప్పుడూ జరగలేదు. అయినా గానీ, హైదరాబాద్‌లో ఎప్పుడూ విద్యుత్ అంతరాయం లేకుండా 4.5.2024 నాడు 90.68మిలియన్ యూనిట్స్ అందజేయడం జరిగింది. It is highest energy supplied in the history of GHMC. కానీ, వారు 2023లో 79.33మిలియన్ యూనిట్స్ అందజేయడం జరిగింది. 6.5.2024నాడు జిహెచ్ఎంసిలో highest peak demand 4,352 మెగావాట్ల విద్యుత్‌ను అందజేయడం జరిగింది. వారు మాత్రం కేవలం 3,075మెగావాట్ల విద్యుత్‌ను అందజేయడం జరిగింది. అధ్యక్షా, ఈ లెక్కలన్నీ ఎందుకు చెబుతున్నానంటే, ఇవన్నీ వాస్తవాలు. ఈ వాస్తవాలు ఎక్కడా సోషల్ మీడియాలో కనపడవు. ఎందుకంటే సోషల్ మీడియాలో I am weak.

2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు మనం చీకట్లో ఉన్నాం. మేము వచ్చిన తరువాతనే వెలుగులు నింపినాము, రాష్ట్రంలో నిరంతరం కరెంట్‌ను వెలిగిస్తున్నాం, మేము మామూలుగా ఉత్పత్తి చేయలేదని వారు మాట్లాడారు. నిజమేమో అని నేను కూడా లెక్కలు తీశాను. అధ్యక్షా, వారు వచ్చిన తరువాత అంటే 2014 తరువాత వారు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులు ఏమిటనేది నేను తెలియజేస్తాను. ఒకటి - భద్రాద్రి, రెండు యాదాద్రి. మూడవది ఛత్తీస్‌ఘడ్. అధ్యక్షా, యాదాద్రి ఇంకా పూర్తే కాలేదు, ప్రొడక్షన్‌లోకే రాలేదు. మరోటి భద్రాద్రి. పెట్టక పెట్టక భద్రాద్రిలో sub critical technology పెడితే అందులో మొన్న ఒకటి పేలిపోయింది. వద్దురాబాబు అని అంటే మరోటి 10,000కోట్ల భారంతో పెట్టారు. దానిని 30 సంవత్సరాలు మనం భరించాలి. వారు ఇంత చేసి మొత్తం చేసింది ఏమిటంటే, 1080మెగావాట్ల భద్రాద్రి తప్ప, ఇంకోటి ఏమీ లేదు. అలాగే సోలార్‌ది కూడా చెబుతాను.

అధ్యక్షా, KTPP Stage-II మా పీరియడ్‌లోనే 2009లో మంజూరు చేయడం జరిగింది. KTPS Stage-VII ను 2012లో మంజూరు చేయడం జరిగింది. సింగరేణిది 2010లో మంజూరు చేయడం జరిగింది. NTPC Bifurcation Act ద్వారా వస్తోంది. Lower Jurala 2008లో చేసిందే, పులిచింతల 2007లో చేసిందే. ఇవన్నీ మేము వచ్చిన తరువాతనే వచ్చాయని వారు చెప్పుకుంటున్నారు. మేము మంజూరు చేసిన వాటికే స్విచ్ ఆన్ చేసి మేము చేసిందే, మేము చేసిందే అని వారు చెప్పుకుంటుంటే ఆ గోదావరి నీళ్లు చల్లుకున్నట్లే ఉంది.

సోలార్‌లో వాళ్లు వచ్చిన తరువాత పెట్టింది కేవలం 1మెగావాట్ విద్యుత్ మాత్రమే. ఒక్క మెగావాట్ పెట్టి మేము రాష్ట్రం మొత్తం 12,000మెగావాట్లు తీసుకువచ్చామని చెబితే ఎట్లా అధ్యక్షా? మిగతావన్నీ ప్రైవేట్ వాళ్లు పెట్టుకున్నవే. ప్రభుత్వం నుండి చేసింది మాత్రం కేవలం ఒక్క మెగావాట్ విద్యుత్ మాత్రమే. ఇవన్నీ ఉత్పత్తి చేసి ఏమైనా ఇచ్చారంటే, ఏమీ ఇవ్వకుండా వీటన్నింటి పేరు మీద మాత్రం అప్పులు మాత్రం బ్రహ్మాండంగా చేశారు. ఎంత చేశారంటే, రూ.90,143కోట్లు ఈ ప్రాజెక్టుల పేరు మీదనే అప్పు చేసి మనకు అప్పజెప్పి పోయారు. విద్యుత్ మాత్రం ఇవ్వలేదు, అప్పులు మాత్రం ఇన్ని చేసి ఇచ్చిపోయారు. టిఎస్ జెన్కో పేరుమీద రూ.32,218కోట్లు, టిఎస్ ట్రాన్స్‌కో పేరుమీద రూ.10,117కోట్లు, డిస్కమ్స్ పేరుమీద రూ.47,748కోట్లు మొత్తంగా రూ.90,143కోట్లు అప్పులు చేశారు. ఇవి కాదన్నట్లు ఇంకోటి కూడా చేశారు. సింగరేణి కాలరీస్‌కి మరో రూ.33,625కోట్లు అప్పు పెట్టి పోయారు. ఇన్ని అప్పులు చేసి మేము అద్భుతంగా రాష్ట్రానికి వెలుగులు నింపాం

అంటున్నారు. వాస్తవాలు తెలియకపోతే ఎలా అధ్యక్షా? ఇక ట్వీట్స్‌లో చాలా కంప్లెయింట్స్ వస్తున్నాయని చెబుతున్నారు. ఈ ట్విట్టర్ లెక్కలు కూడా నేను తీసుకొని వచ్చాను.

8.40 రా. అధ్యక్షా, నేను ఎందుకు పదే పదే చెప్తున్నానంటే, అధ్యక్షా, (పేపర్ ప్రింట్స్ ప్రతులని సభలో చూపిస్తూ) నేను ఇది చూపించాలి, రాష్ట్రానికి తెలియాలి. మేమెంతో కష్టపడుతున్నాం, ఈ ప్రభుత్వంగానీ, ఇందులో పనిచేసే సిబ్బందిగానీ, 24 గంటలూ కష్టపడుతున్నారు. విద్యుత్తు విభాగంలో పని చేసేవాళ్ళు, కరెంటు పోకుండా 24 గంటలు కష్టపడి పనిచేస్తుంటే, వీళ్ళు సూర్యాపేట పోతారు.., అధ్యక్షా, ఇది వాస్తవం. ఈ రాష్ట్రంలో వీళ్ళ గోబెల్స్ ప్రచారం ఎలా ఉందనేది నేను చూపిస్తాను.

శ్రీ కె. తారక రామారావు (మైకు లేకుండా):- రోడ్డుమీద అడుగుదాం...

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ఇది చూడండి, 31st March, 2024 Telugu Scribe, Social media... supply interruption at BRS Party office during Sri K. Chandra Shekhar Rao, Former Chief Minister's Media speech in Suryapet.... ఇది చూడండయ్యా అని వెంటనే అధికారులని పంపిస్తే, వాళ్ళేమి చెప్పారంటే, అక్కడేమీ కరెంటు కట్ కాలేదు, కరెంటు పోలేదని చెప్పారు. వీళ్ళు సొంతంగా జనరేటర్ ఒకటి పెట్టుకుని, ఆ జనరేటర్ నుంచి పవర్‌ని మైకుకు తీసుకుని మాట్లాడుతుంటే, ఆ జనరేటర్ వైరు కట్ అయ్యిందో, లేదా పక్కకు పోయిందో గానీ... కరెంటు పోయింది, కరెంటు పోయిందని అన్నారు. కరెంటు కాదు పోయింది, పోయింది మీ మైకు... పోయింది మీ వాయిస్. కాంగ్రెస్ పార్టీ వల్ల కరెంటు పోయిందని, సాక్షాత్తూ ex-Chief Minister మాట్లాడుతున్నప్పుడు పోయిందంటూ ఇలా సోషల్ మీడియాలో ప్రచారం. ఇది వాస్తవం.

శ్రీ కె. తారక రామారావు (మైకు లేకుండా):- బయటకు వెళ్ళి ప్రజల్ని అడుగుదాం.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అబద్ధాలకు అంతుండాలి కదా అధ్యక్షా. అధ్యక్షా, నేను యాక్చువల్ పిక్చర్స్ చెప్తున్నాను. మిగతావి చెప్పడం లేదు. Established Current Flows తో సహా చెప్తున్నాను.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి (మైకు లేకుండా):- గాంధీ భవన్‌లో మంత్రి సీతక్కగారు మాట్లాడుతున్నప్పుడు కరెంటు పోయింది సార్.

శ్రీ కె. తారక రామారావు (మైకు లేకుండా):- గాంధీ భవన్‌లో కరెంటు పోయిందట, చూసుకోండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, చంద్రశేఖర్ రావు గారు మహబూబ్‌నగర్ వెళ్ళి, అక్కడ శ్రీనివాస్ గౌడ్ గారింట్లో కూర్చొని, భోజనం చేస్తున్నప్పుడు రెండుసార్లు కరెంటుపోయిందట. ప్రతి రోజూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కరెంటు పోవడం లేదంటూ ఊదర కొడుతున్నారు, నాతోపాటున్న మాజీ శాసనసభ్యుల నియోజకవర్గంలో రోజుకి పదిసార్లు కరెంటు పోతోంది, ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏమిటని సాక్షాత్తూ కేసీఆర్ గారే ట్వీట్ చేశారు.

శ్రీ కె. తారక రామారావు (మైకు లేకుండా):- ఎస్... ఎస్. మీకు తెలియదు. మీ ఇంట్లో పోదు. బయట పోతోంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఆ రోజు వారు ట్వీట్ చేస్తే, The DISCOMS immediately checked Distribution Transformer connected to the residence sub-station transformer. No interruption was recorded at all. S.E. Mahabubnagar has verified and confirmed and has given a certificate. అధ్యక్షా, ఇది వాస్తవం.

అధ్యక్షా, వీరు కావాలని, సాక్షాత్తు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన పెద్ద మనిషి, ఇట్లా ఈ రాష్ట్రం మీద

కరెంటు రావడం లేదని తప్పుడు ప్రచారం చేస్తే... తప్పుకదా! అధ్యక్షా, ఇంకొక మీడియా రిపోర్టు, నమస్తే తెలంగాణలో... Article stated that.... "there is supply interruption at BRS Bhawan Deshikatla during Sri K.T. Rama Rao, Former Minister's public meeting at Nagarkurnool. అధ్యక్షా, ఇది కూడా చూడండి, issue experienced during the event was not due to power interruption rather a technical problem with the microphone of the sound system. SE, Operations, Nagarkurnool has certified and it was reported that the other services were connected to the same distribution transformer which supplies power to the BRS Bhavan along with DTR and feeder number details - DTR No.,200501814 and 11 kv industrial feeder no. 2." ఈ లెక్కలతో సహా ఇచ్చారు. ఇది నాగర్‌కర్నూల్‌లోది.

అధ్యక్షా, ఇంకా ఉన్నాయి. నేను అన్నీ తీసుకొచ్చాను. ఈ బుక్‌లో ఉన్నవన్నీ ఇవే. మీరు సోషల్ మీడియాలో ప్రచారం చేసినవి. వాస్తవంలో ఏమో ఇలా ఉంది. వాస్తవంగా పోయి చూస్తేనేమో అక్కడ కరెంట్ వస్తోంది, వీళ్ళు మాత్రం సోషల్ మీడియా ఉంది కదా, తగుదునమ్మా అని ట్విట్టర్‌లో, సోషల్ మీడియాలో... టైప్ చేయడం దానిలో అప్‌లోడ్ చేయడం, అధ్యక్షా, ఏందిది? ఇది బాలేదు. ఈ రాష్ట్రంలో మేము ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా ఇంకా... మా ముఖ్యమంత్రి గారు చెప్తున్నారు, పదేళ్ళపాటు మేమే పాలన చేస్తాం, ఆ తరువాత పదేళ్ళు కూడా మేమే పాలన చేస్తామని చెప్తున్నారు. ఈ పదీ, ఆ పదీ.. ఇరవై ఏళ్ళకు సరిపోయే ప్లాన్ కూడా చేస్తున్నాం, కరెంట్ నిరంతరంగా ఇచ్చేందుకు.... ఏమీ కంగారు పడకండి, full projected గా కరెంట్ ఇస్తాం. అధ్యక్షా, మిగతా సభ్యులు, మిత్రులు మాట్లాడినవి కూడా నేను రాసుకున్నాను. సాధ్యమైనంతవరకు అవన్నీ కూడా...,

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

చెప్పమంటే, ఇంకా నా దగ్గరున్నాయి. అవి కూడా చెప్తాను. కానీ, మావాళ్ళు కౌన్సిల్‌కు పోవాలని చెప్తున్నారు. పాపం, అక్కడ సీనియర్ సిటిజన్స్ వెయిట్ చేస్తున్నారు, రండి అనంటున్నారు.

శ్రీ టి. హరీష్‌రావు (మైకు లేకుండా):- నిరుద్యోగ భృతి లేదు. 2500 లేదు. హైదరాబాద్ మహానగరం గురించి లేదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను చెప్పేది ఒక్కటే. ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల అవసరాలు, ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని, వారి గుండె చప్పుళ్ళకు అనుగుణంగా తయారు చేసినటువంటి ప్రోగ్రెసివ్ బడ్జెట్ అధ్యక్షా. ఇది బలహీనవర్గాలను చూసుకుంది, పేద వర్గాలను చూసుకుంది, రైతాంగ సోదరులని చూసుకుంది, నిరుద్యోగ యువతీ, యువకులని చూసుకుంది, కార్పొరేట్ సెక్టార్‌ను చూసుకుంది, హైదరాబాద్ మహానగరాన్ని చూసుకుంది, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మహాలక్ష్మిలైన మహిళలందరినీ కూడా చూసుకుంది. అందరికీ సరిపోయినటువంటి అన్ని కార్యక్రమాలను పొందుపరిచాం. ఈ బడ్జెట్‌ని ఇంత మంచిగా తయారు చేసి ప్రజలకు అందించడం జరిగింది. ఇది ప్రజల బడ్జెట్. ఇది పీపుల్స్ గవర్నమెంట్. కాబట్టి, అందరూ కూడా దీనిని ప్రోత్సహించి, రాష్ట్రం బాగు కోసం ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాను.

(క్లారిఫికేషన్స్‌కి అవకాశమివ్వాలని బీఆర్ఎస్ సభ్యులు శ్రీ టి. హరీష్‌రావుగారు కోరారు.)

అన్నింటికీ సమాధానం ఇంత ఎలాబొరేటెడ్‌గా చెప్తే ఇంకా ఏముందండీ? కాగితాలతో సహా, ఎవిడెన్స్‌తో సహా ఇంత ఎలాబొరేటెడ్‌గా నేను చెప్పిన తరువాత కూడా హరీష్‌రావుగారు ఇంకా శాటిస్‌ఫై కాకపోతే, ఇంకా మళ్ళీ నేను కాగితాలు తీయవలసి వస్తుంది అధ్యక్షా. ఈ ప్రభుత్వం చేసిన మంచి పనులని ముందుకు తీసుకుపోవడం కోసం మీవేమైనా సూచనలుంటే చెప్పండి. దాదాపు మీరు చెప్పినవన్నీ నేను క్లారిఫై చేశాను. థ్యాక్యూ.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా)ః- క్లారిఫై చేయలేదు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే క్లారిఫికేషన్స్కై కొరకు తమ సభ్యులకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః- ఇస్తున్నా. ఇప్పటికే చాలా సమయమయ్యింది. వివరంగా డెప్యూటీ సీఎం గారు ఆన్సర్ చేశారు. కాబట్టి, క్లారిఫికేషన్స్ ఒకటి, లేకుంటే రెండు ముఖ్యమైనవి అడగాలి. కౌన్సిల్లో...

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా)ః- సార్, వారు గంటలు గంటలు మాట్లాడితే కౌన్సిల్ గుర్తుకు రాదు, మేము మాట్లాడే సమయానికి కౌన్సిల్ గుర్తుకొస్తుందా సార్? మాకున్న సభ్యులెంత మంది? ఏ పార్టీకి ఎంత సమయం ఇచ్చారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ః- మీకు 57 నిమిషాలు రావలసి ఉంటే, గంట 47 నిమిషాలు మీకిచ్చాను.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా)ః- సార్, ఎవరెవరికి ఎంత సమయమిచ్చారో ఒకసారి చూడండి.

మిస్టర్ స్పీకర్ః- నేను మీ సంగతి చెప్తున్నాను. వాళ్ళ సంగతి కూడా చెప్తాను. మీకు ఇస్తున్నాను, మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావుః- సార్, మీరు మా గొంతు నొక్కుతున్నారు. సభలో ఈరోజు ఏపార్టీకి ఎంత సమయమిచ్చారో చెప్పండి సార్. సభలో ఏ పార్టీకి ఎంతిచ్చారు? సభ్యుల సంఖ్య ఎంతో చెప్పండి. అప్పుడు బయటపడుతుంది, మా గొంతు నొక్కుతున్నారా, లేదా.

మిస్టర్ స్పీకర్ః- చెప్తాను.

శ్రీ టి. హరీష్ రావుః- అధ్యక్షా, రెండు విషయాలు అధ్యక్షా. ఉదయం గౌరవనీయులు ముఖ్యమంత్రి గారు ఆయన ఈ సభను తప్పుదోవ పట్టిస్తూ..., పాపం తొందరపాటు ఎక్కువ మన ముఖ్యమంత్రి గారికి.

I suggest him. ఆయన కూడా సీనియర్ సభ్యులే. కానీ, ఎవరో ఒక కాగితం తెచ్చియ్యగానే తొందరపడి మాట్లాడితే, అది వారి గౌరవాన్ని తగ్గిస్తుంది. ఆ కుర్చీ గౌరవాన్ని తగ్గిస్తుంది. నేను వారితో ఏమి కోరుతున్నానంటే, మీరు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకొని మాట్లాడితే, ఈ సభ హుందాతనం, మీ హుందాతనం కూడా పెరుగుతుంది. I would like to set the record.

(ఒక పేపర్ను సభకు చూపిస్తూ)

వారిచ్చిన పేపర్ ఇది, అధ్యక్షా. ఉదయం మాట్లాడేటప్పుడు నేనేం చెప్పాను? ఉదయ్ పథకంలో కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రూ.9000 కోట్ల అప్పు మన మీద బలవంతంగా రుద్దింది అని ఉదయం చెప్పాను. చెప్తే, ముఖ్యమంత్రి గారు ఈ కాగితం తెచ్చి, ఇందులో ఏమి చదివారు? మీరన్నీ మీటర్లు పెట్టారు, మీరు సంతకాలు పెట్టారు, ఫలానా ఆయన పెట్టిండు, ఈయన పెట్టిండు, ఆయన పెట్టిండని చాలా సుదీర్ఘంగా చెప్పారు. మేము చెప్పిందేంటి? కేంద్ర ప్రభుత్వం రూ.30 వేల కోట్ల అప్పు మాకిస్తామన్నా, బోరు బావుల కాడ మీటర్లు పెట్టము. మేము విద్యుత్తు సంస్కరణలకు ఒప్పుకోము అని సభానాయకుడిగా కేసీఆర్ గారు ఇక్కడుండి చెప్పారని నేను చెప్పాను. దానిమీద ముఖ్యమంత్రి గారు లేచి ఈ కాగితం నాకు పంపారు. నేను ఇచ్చే కాగితం కూడా మీ ద్వారా వారికి పంపుతాను. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన కాగితం, ఇది ఎప్పటిదంటే, జనవరి 4, 2017. ఈ కాగితంలో ఎంత స్పష్టంగా ఉందంటే, Installation of Smart meters for all consumers other than agriculture consumers, other than agriculture consumers. వ్యవసాయ బోరు బావులకు కాకుండా పాత మీటర్లున్న చోట, కొత్త మీటర్లు పెట్టడం. రీప్లేస్ చేయడమే తప్ప, కొత్తగా మీటర్లు పెట్టే ముచ్చటనే ఇందులో లేదు. ఇక మేము చెప్పిన కాగితం. ఇదెప్పుడొచ్చిందంటే, జూన్ 9, 2021. 2021లో కేంద్ర ప్రభుత్వం మనకి పంపిన కాగితం. Ministry of Finance Department of expenditure నుంచి వచ్చినటువంటి కాగితం.

8.50 రా. ఇందులో స్పష్టంగా వాళ్ళేమి చెప్పారంటే.. The special dispensation has been recommended for each year for a 4 years period from 2021-22 to 2024-25. This borrowings space will be in addition to the regular borrowing limit 4% of GSDP including 0.5% linked to incremental capital expenditure. ఇందులో స్పష్టంగా ఏమన్నారు? ఏ రాష్ట్రాలైతే ఈ 0.5 శాతం అదనంగా అప్పు తీసుకోవాలనుకుంటున్నారో, మీ ప్రతిపాదనలు పంపండి, మేము మీకు వరుసగా నాలుగేండ్లు ఇస్తామన్నారు. నాలుగేండ్లు మేము తీసుకొని ఉంటే 30 వేల కోట్ల రూపాయలొచ్చేవి. కానీ, ఈ విద్యుత్ సంస్థలను ప్రైవేటుపరం చేయొద్దని, రైతులకు ఇబ్బంది రావద్దని, వ్యవసాయ బావులకు విద్యుత్ మోటర్లు పెట్టొదని ఆనాడు మేము తీసుకోలేమని చెప్పాం. ఈ కాగితాన్ని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి పంపిస్తున్నాను అధ్యక్షా.

(సంబంధిత కాగితాన్ని స్పీకర్‌గారికి అందించారు)

గౌరవనీయులు భట్టి విక్రమార్క గారికి ఒక విషయంలో నేను ధన్యవాదాలు చెబుతాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మీరు లేఖను చూపించి, సభను, రాష్ట్రప్రజలను కూడా తప్పుదోవ పట్టించే కార్యక్రమంలో ఉన్నారు. హరీష్‌రావుగారూ, ముఖ్యమంత్రిగారు మీకేమైనా వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెడుతున్నామని చెప్పారా? మేము చెప్పలేదే?

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

మీరెందుకు అనవసరంగా చూపించేసి...మీరు తలకిందులుగా తపస్సు చేసి ఇబ్బంది పెట్టినా, మేము రైతులకు మీటర్లు పెట్టనే పెట్టం. రైతులకు మేము పవర్ ఇచ్చేది ఇస్తూనే ఉంటాం. మీరు అనవసరంగా మిస్ గైడ్ చేసి, ఇంకేదో మాట్లాడి, ఇది చేయాలనే ప్రయత్నం చేయబాకండి.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి 'చెప్పారు సార్' అంటూ అంతరాయం)

మేము చెప్పామా, మీటర్లు పెడ్తామని? ఎట్లాగండీ మీరు?

శ్రీ టి. హరీష్ రావు:- మేము కూడా బీఆర్ఎస్ బాటలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు పెట్టమని చెప్పినందుకు భట్టిగారికి ధన్యవాదాలు. రెండవ విషయంలో కూడా నేను భట్టిగారికి థ్యాంక్స్ చెప్పాలి. ఉదయం ఆసరా పింఛన్లు పెండింగ్‌లో ఉన్నాయని చెబితే, సాయంత్రం కల్లా రిలీజ్ చేసి పింఛన్లు పెండింగ్ లేవని చెప్పినందుకు వారికి కూడా ధన్యవాదాలు.

ఇక రెండవ విషయం - అధ్యక్షా, భట్టిగారు మాట్లాడిన మాటలు ఆ గోబెల్స్ అనే వ్యక్తి బ్రతికి ఉంటే ఆయన ఉరేసుకునేవారు. అలా ఉన్నాయి వారి మాటలు. ఇకపోతే, భట్టిగారు ఒక మాటన్నారు, నేను betrayal గురించి మాట్లాడితే భట్టిగారు చాలా బాధపడ్డారు. గ్యారెంటీల అమలు ఎప్పుడని మాట్లాడితే, మళ్ళీ అదే పాత ముచ్చట చెప్పే ప్రయత్నం భట్టిగారు చేశారు. ఇవాళ నిజంగా betrayal చేయలేదా మీరు? ఇవాళ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల అమలు చేస్తామని బాండ్ పేపర్ మీద రాసిచ్చి నాలుగు వేల పింఛనివ్వకుండా మోసం చేసింది నిజం కాదా? రూ.2500 మహిళలకు అందజేయంది నిజం కాదా? విద్యార్థులకు భరోసా కార్డు ఇయ్యనిది నిజం కాదా? అందువల్ల ఆ మాట మాట్లాడినాం తప్ప, మేము ఉద్దేశ్యపూర్వకంగా మిమ్మల్ని ఏమీ అనాలనుకోలేదు అధ్యక్షా.

ఇకపోతే, ఎక్సైజ్ విషయంలో ఆదాయం పెంచుతారా, పెంచరా అని మేము అడిగాం. వారొక మాటన్నారు. షాపులు తదుపరి సంవత్సరానికి ముందే మీరు వేలం వేశారన్నారు. Next yearకాదు, అదే సంవత్సరం డిసెంబరు 1వ తారీఖున కొత్త షాపులు ప్రారంభం కావాలి, డిసెంబరు అంటే మనం ఎన్నికలలో ఉంటాం కనుక రెండు, మూడు నెలల ముందు ఆక్షన్ తీసుకొని చేసింది తప్ప, ఒక సంవత్సరం ముందు చేయలేదు అధ్యక్షా. ఎక్సైజ్ ఆదాయం విషయానికి వస్తే, మేము ధరలు పెంచము, మాకు పెంచే ఆలోచన లేదు అన్నారు.

ఇది Budget estimates for 2024-2025(కాగితాన్ని చూపిస్తూ), గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారి సంతకముంది, వారి పేరుంది, వారు పెట్టిన బడ్జెట్‌లోనే, ఇందులో ఏం రాశారు అధ్యక్షా? ఎక్సైజ్ ఆదాయం ఎలా పెంచుతారో బడ్జెట్‌లో చెప్పారు. కానీ, వారు మాటల్లో ఏమంటున్నారు? మేము ధరలు పెంచము, ప్రజల మీద భారం వేయమని ఉపన్యాసంలో చెప్పారు. ఉపన్యాసంలో చెప్పింది నిజమా? బడ్జెట్ బుక్కుల్లో పెట్టింది నిజమా? బడ్జెట్ బుక్కులో Duty on beer, మొన్న రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో 2,766 కోట్ల రూపాయలొస్తే, ఈ బడ్జెట్‌లో వారు ప్రతిపాదించింది, 3500 కోట్ల రూపాయలు. Duty on beer అంటే, బీర్ మీద పన్నులు పెంచుతాము, రూ.2766 కోట్ల నుంచి 3500 కోట్ల రూపాయలకు పెంచుతామన్నారు. అదే విధంగా, Duty on spirits అంటే లిక్కర్, విస్కీ దీని మీద గత సంవత్సరం 11,031 కోట్ల రూపాయలొస్తే, దానిని రూ.15,500 కోట్లకు పెంచుతామని స్పష్టంగా భట్టిగారి బడ్జెట్ బుక్‌లోనే ఉంది. ధరలు పెంచుతాం, పేదల రక్త మాంసాలు పీలుస్తామని బడ్జెట్ బుక్‌లోనే చెప్తారు.

(అంతరాయం)

మరి పెంచలేదు అనే మాట ఎలా చెబుతారని అడుగుతున్నాను. ఇకపోతే హైదరాబాదులో త్రాగునీరు మేమే చేశామన్నారు. నేను వారిలాగా దీర్ఘంగా చెప్పను కానీ, మీ హయాంలో జల మండలి ముందు ధర్నాలెందుకున్నాయి, మీ హయాంలో ఎందుకు అసెంబ్లీలో త్రాగునీటి కోసం వాగ్యుద్ధాలున్నాయి?

శ్రీ డి. శ్రీధర్ బాబు:– అధ్యక్షా, మీరు స్పష్టంగా చెప్పారు, ఒకటీ, రెండు అన్నారు, మరి హరీష్ రావుగారు అడుగుతూనే పోతున్నారు. వారు క్లారిఫికేషన్ ఒకటో, రెండో అడగమని మీరు సూచిస్తే, మొత్తం మరొక్కసారి ఆవు కథ మొదలు పెట్టారు.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు:– స్పీకర్ సార్, నేనెక్కువ వివరాలలోకి పోను కానీ షార్ట్‌గానే చెప్పే ప్రయత్నం చేస్తాను. త్రాగునీటిలో అంతా మేమే చేశామని మంత్రిగారన్నారు. మరి గత కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు హైదరాబాదులో ఎందుకు నీళ్ళ కొట్లాటలున్నాయి? బిందెలు పట్టుకొని రోడ్డు మీదకు ఎందుకు వచ్చారు? ఎందుకు త్రాగునీటి వాగ్యుద్ధాలు శాసనసభలో జరిగాయి? అనేది నేనడుగుతున్నాను.

రెండవది - గ్యాస్ సిలిండర్ల విషయంలో భట్టిగారు గొప్పగా చెప్పారు, మేము రూ.500/-కి గ్యాస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న తెల్ల రేషన్ కార్డులు 90 లక్షలు, మీరిప్పటి దాకా ఇచ్చింది 42 లక్షల మందికి. అంటే, సగం మందికి కూడా ఇవ్వలేదు. పోనీ, ఆ 42 లక్షల మందికి ఎన్ని సిలిండర్లు ఇచ్చారు? 68 లక్షల సిలిండర్లిచ్చారు. అంటే, ప్రతి కుటుంబానికి ఒకటిన్నర సిలిండరు కూడా ఎనిమిది నెలల్లో మీరిచ్చింది లేదు. మీరిచ్చింది 1.3 సిలిండరు మాత్రమే. ఒకటిన్నర సిలిండరు కూడా ఇవ్వలేదని వారి బుక్‌లోనే ఉన్నదనే విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను.

ఇకపోతే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లో 4000 కోట్ల ఆదాయం ఎలా పెంచుకుంటారని అడిగితే, మేము ఎల్.ఆర్.ఎస్. చేస్తాము అన్నారు. అధ్యక్షా, ఆరోజు మా ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్. తెస్తే, గౌరవనీయులు భట్టిగారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు, అప్పుడున్న ఉత్తమ్ కుమార్ రెడ్డిగారేమన్నారు.. మీరు పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా? అని అన్నారు. ఇది అన్యాయం. ఎల్.ఆర్.ఎస్. ఉచితంగా చేయాలని మమ్మల్ని తిట్టి పోసారు అధ్యక్షా. భట్టన్న తల ఊపిండు. నేను బయటకు పోగానే ఆ వీడియోను భట్టన్నకు పంపుతాను. ఆనాడు ఉచితంగా ఎల్.ఆర్.ఎస్. చేయాలని భట్టిగారన్నారా? లేదా? రేవంత్ రెడ్డిగారన్నారా? లేదా? ఉత్తమ్ కుమార్ రెడ్డిగారికి వీడియోలు పంపుతా. ఒకవేళ మీ మాట మీద మీకు నమ్మకం ఉంటే, మీరు మాట మీద నిలబడేవాళ్ళైతే, మీకు నిజాయితీ ఉంటే, మీరిచ్చిన మాటకు కట్టుబడి 25 లక్షల మంది పేద ప్రజలకు ఎల్.ఆర్.ఎస్.ను ఉచితంగా చేయాలని నేను కోరుతున్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, విద్యుత్తు విషయంలో భట్టన్న చాలా సుదీర్ఘంగా మాట్లాడారు. రేపు మా మాజీ విద్యుత్ శాఖ మంత్రిగారు పద్దులో వివరంగా సమాధానం చెబుతారు. నాది మాత్రం సూటి ముచ్చట. మీరు ఇవాళ విద్యుత్తును సరిగా అందిస్తే, ప్రజలు, రైతులు రోడ్ల మీద వచ్చి ధర్నాలెందుకు చేస్తున్నారు?

(అధికార పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

Power interruptions ఎందుకున్నాయి? ఇది ప్రజలు చూస్తా ఉన్నారు అధ్యక్షా. ఇకపోతే సీతారామ ప్రాజెక్టు విషయంలో మాత్రం, తప్పకుండా మా భట్టి గారికి సన్మానం చేయాల్సిందే. 75 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 1.25లక్షల ఎకరాలకి నీళ్ళిచ్చామన్నారు. అంటే, మేము పంప్ హౌజులు కట్టంది, పవర్ హౌజులు కట్టంది, కెనాల్లు కట్టంది, మేము పైపులైన్లు వేయందే, ఇదంతా జరగుతుందా అధ్యక్షా? ఇది పూర్తిగా సత్యదూరమైనటువంటి విషయం.

కొన్ని క్లారిఫికేషన్స్ సూటిగా అడగాలనుకుంటున్నాను. భట్టిగారు రాసుకొని, సూటిగా సమాధానం చెప్పాలని నా రిక్వెస్ట్. ఒకటి, ఆసరా పింఛన్లు ఇచ్చారు సంతోషం. కేంద్ర ప్రభుత్వం నుంచి 800 కోట్ల రూపాయలు ఉపాధి హామీ డబ్బులొచ్చినాయి. దానికి మ్యాచింగ్ గ్రాంట్ రూ.350 కోట్లు కలిపి ఆ 1150 కోట్ల రూపాయలు వెంటనే ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలని, మెటీరియల్ కాంపొనెంట్ డబ్బులు ఎప్పటిలోగా విడుదల చేస్తారో చెప్పాలి.

రెండవది, ఫైనాన్స్ కమీషన్ నుంచి, ఢిల్లీ నుంచి 500 కోట్ల రూపాయలొచ్చినాయి. మూడు నెలలు దాటింది. అవి ఎప్పటిలోగా గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తారు? గ్రామ పంచాయతీలో బుగ్గలేయడానికి, ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి, బ్లీచింగ్ పౌడరుకు డబ్బులు లేని పరిస్థితి ఉంది. మీ రాష్ట్రం ఇవ్వకపోయినా, ఢిల్లీ నుంచి వచ్చిన 500 కోట్ల రూపాయలు ఎప్పటి లోపు ఇస్తారో చెప్పండి.

అధ్యక్షా, అదే విధంగా, ఇవాళ ACDP విషయంలో, ముఖ్యమంత్రిగారితోని, ఉప ముఖ్యమంత్రిగారితోని నాదొక విజ్ఞప్తి, గతంలో ఇక్కడ జానారెడ్డిగారు లేసి, ACDP నిధులు అధికారపక్షంతోబాటు ప్రతిపక్షానికి కూడా సమానంగా ఇవ్వాలని అన్నారు. ఆనాడు ఎం.పి. ఫండ్స్ ఏ పార్టీకి అయినా అందరికీ రూ. 5 కోట్లు వస్తున్నాయి, ఎం.ఎల్.ఏ. ఫండ్స్ కూడా అట్లానే ఇవ్వాలని జానా రెడ్డిగారు కోరగానే కేసీఆర్‌గారు లేసి, అప్పటికప్పుడు ఒప్పుకొని, అధికారపక్ష ఎం.ఎల్.ఏలతో సమానంగా ప్రతిపక్ష ఎం.ఎల్.ఏలకు ఇచ్చారు. మీది ప్రజా ప్రభుత్వం అన్నారు, మీది ప్రజా పాలన అన్నారు, అందరికీ సమ పాలన అన్నారు. దయచేసి ACDP నిధులు ముఖ్యమంత్రిగారు ఈ 5 కోట్ల రూపాయలు అధికార పక్షంతోబాటు ప్రతిపక్ష ఎం.ఎల్.ఏలకు కూడా సమానంగా ఇవ్వాలని, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, ఉపముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

9.00 రా. 3500 ఇళ్ళు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇస్తామన్నారు. ఆ ఇళ్ళు కూడా దయచేసి అధికార పక్షంతోపాటూ ప్రతిపక్ష ఎం.ఎల్.ఎలకు కూడా ఇప్పించాలని మీద్వారా కోరుతున్నాను.

గౌరవనీయులు భట్టి గారికి నాదొక విజ్ఞప్తి అధ్యక్షా. చాలా మంది పేదలు ఐదులక్షలు, పది లక్షలు, ఇరవై లక్షల లోపు బిల్లులు ఉన్నవాళ్ళు చాలా మంది తిరిగి తిరిగి అలసిపోతున్నారు. గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మార్చి నెలలో కోటి రూపాయలలోపు ఉన్న బిల్లులన్నీ క్లియరు చేసే వాళ్ళం. దయచేసి ఆ చిన్న వాళ్ళకు కోటి రూపాయల బిల్లులోపు ఉన్న వాళ్ళకి కూడా గత ప్రభుత్వంలో చేసినట్లుగా క్లియరు చేయాలని అవి ఎప్పటిలోగా చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

కళ్యాణలక్ష్మి - దాదాపు ఒకటిన్నర లక్షల మంది పెళ్ళిళ్ళు చేసుకొని చెక్కుల కోసం ఎదురుచూస్తున్నారు. దాన్ని గ్రీన్ ఛానెల్‌లో పెట్టి ఆ చెక్కులను కూడా విడుదల చేయాలని కోరుతున్నాను.

ఫీజు రీయింబర్సుమెంటు డబ్బులు నేను క్లియరుగా చర్చించినపుడు మాట్లాడతా. 2014-15 సంవత్సరం మా

ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడు గత ప్రభుత్వం విడిచిపెట్టిన రూ.2200 కోట్లు మొదటి సంవత్సరంలోనే ఫీజు రీయింబర్సుమెంటు ఇచ్చాం. it is a continuous process. దయచేసి ఫీజు రీయింబర్సుమెంటు ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

ఇకపోతే అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో మిడ్ డే మీల్స్ వండినటువంటి వర్కర్లకు జీతాలు గానీ, వంట వండే సామాగ్రి బిల్లులు పెండింగులో ఉన్నాయి. దయచేసి వాటిని కూడా తొందరగా రిలీజ్ చేయాలని నేను కోరుతున్నాను.

ఈరోజు వరకు కూడా మోడల్ స్కూల్ టీచర్లకు 27వ తారీఖు వచ్చినా కానీ ఇంకా జీతాలు పడలేదు. మీరు ఒకటవ తారీఖు జీతం అన్నారు. మోడల్ స్కూల్‌లో పనిచేసే టీచర్లకు ఇంకా తొమ్మిది, పది జిల్లాలలో జీతాలు పడలేదు.

సర్పంచులు, ఎం.పి.టి.సిలకు దాదాపు ఐదు నెలల జీతం పెండింగు ఉన్నది. వారి పదవీకాలం ముగిసినా వారికిచ్చే ఆనరోరియం ఇంకా ఇవ్వలేదు. దయచేసి వాటిని విడుదల చేయండి. పాపం సర్పంచులు, ఎం.పి.టి.సిలు దిగిపోయారు, వాళ్ళ చిన్న చిన్న బిల్లులు పెండింగులో ఉన్నాయి. దయచేసి వాటిని కూడా వెంటనే రిలీజ్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- పద్దులు వచ్చినపుడు మాట్లాడండి.

(సార్.. అయన సబ్జెక్టును డీవియేట్ చేస్తున్నారంటూ కాంగ్రెసు సభ్యుల కామెంట్లు)

శ్రీ టి. హరీష్‌రావు:- స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను కదా సార్, నేనేమీ సబ్జెక్టు డీవియేట్ కావడం లేదు. డబ్బులు వస్తే మీ నియోజకవర్గాలకే మంచిది కదా. మీరెట్లాగో అడగలేరు, కనీసం మమ్మల్ని అయినా అడగనీయండి. మీకే లాభం.

అధ్యక్షా, భట్టి గారిని ఇంకొక విషయం నేరుగా అడగాలని అనుకుంటున్నాను. అప్పు రూ.35వేల కోట్లు మాత్రమేమేము చేశామని మీ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఇది ఎఫ్.ఆర్.బి.ఎం అప్పులు. బడ్జెట్ బయట మీ ప్రభుత్వం హడ్కోనుంచి తెచ్చిన రూ.3000 కోట్లు ఏమి చేశారు. విద్యుత్ శాఖకు ఇచ్చిన గ్యారెంటీ ఎంత? మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సివిల్ సప్లైస్‌కు మీరు ఇచ్చిన గ్యారెంటీ ఎంత? జి.హెచ్.ఎం.సి బ్యాంకుల దగ్గర తెచ్చిన అప్పు ఎంత? నిన్న కాక మొన్న ఎన్.సి.డి.సి రూ.5000 కోట్లు అప్పు తెచ్చారు. ఇవన్నీ ఎందుకు దాచిపెడుతున్నారు?ఎఫ్.ఆర్.బి.ఎంది మాత్రమే చూపించి, అవుట్ సైడ్ ద బడ్జెట్ వివిధ కార్పోరేషన్లకు గ్యారెంటీల రూపంలో తెచ్చిన అప్పుల లెక్కలు ఎందుకు దాస్తున్నారు? వాటి వివరాలు కూడా మాకు చెప్పాలి. మొత్తం ఎంత తెచ్చారు? సివిల్ సప్లైస్ కార్పోరేషన్‌లో కానీ, ఎలక్ట్రిసిటీకి ఎంత గ్యారంటీ ఇచ్చారు? హడ్కోకి ఎంత ఇచ్చారు. ఎన్.సి.డి.సి నుంచి ఎంత తెస్తున్నారు, ఇతర వివిధ కార్పోరేషన్లకు ఎంత గ్యారెంటీలిచ్చారు? ఎంత తెచ్చారోకూడా చెపితే ఈ సభలో ఉండే సభ్యులకు, ప్రజలకు కూడా అర్థంఅవుతుంది.

రీపేమెంట్లు- రీపేమెంట్లు కూడా మీరు తక్కువ చేసి చూపించారు. మీ అంకెలను అడ్జస్ట్ చేయడానికి చెప్పారా, నిజంగా రీపేమెంట్లు తగ్గుతున్నాయా? ఈ వచ్చే సంవత్సరం మనం కట్టాల్సిన ప్రిన్సిపల్ అమౌంటు ఎంత? వడ్డీ ఎంత? వాస్తవాలకు సరిపోకుండా మీ అంకెలున్నాయని గతంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవంతో నేను చెపుతున్నాను. వాస్తవానికి కట్టాల్సిన దానిలో సగం కూడా మీరు బడ్జెట్‌లో పెట్టలేదు. అంటే మీరు ఏమి చేయబోతున్నారు? ఎలా మీరు ప్రిన్సిపల్ అండ్ ఇంట్రెస్ట్ అమౌంట్ పేచేయబోతున్నారు. ఎందుకు బడ్జెట్‌లో తక్కువ పెట్టారు. యాక్చువల్స్ ఎంత? పెట్టింది ఎంత? ఆ గ్యాప్‌ని ఎలా పూర్తి చేస్తారో కూడా ఈ సభకు చెప్పాలని, మేము అడిగిన వాటికి సూటిగా చెప్పాలని కోరుతూ సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- సభ్యుడు మళ్ళీ సభను తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారు సార్. నేను స్పష్టంగా.. ఎందుకంటేవారి అబద్ధాలను చూసి నాకే ఒకసారి అనుమానం వచ్చింది. నేనేమన్నా నిజంగా వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడతారని అన్నానా ఏంది అని నాకూ అనుమానం వచ్చింది. మొత్తం రికార్డులు తెప్పించాను. నేను సూటిగా తమ ద్వారా సవాలు విసురుతున్నాను. నేను చదివింది వారు సంతకాలు

పెట్టిన అగ్రిమెంటులో కాలమ్ బై కాలమ్, tripartite అగ్రిమెంటు ఎలా చేశారు, ఏ విధంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర మీటర్లు పెడతామన్నారు, ఏ విధంగా 500 యూనిట్ల కన్నా ఎక్కువ ఉన్న వినియోగదారుల దగ్గర మీటర్లు పెడతావున్నారు, 200 యూనిట్లకంటే పైన ఉన్న వినియోగదారులకు ఏ విధంగా మీటర్లు పెడతామన్నారు, సంతకాలు పెట్టిన అధికారులకు సంబంధించిన వివరాలు నేను స్పష్టంగా చెప్పడమే కాకుండా ఈ డాక్యుమెంటు, వాస్తవాలను వారు చూసి నేర్చుకుంటారు, సరిదిద్దుకుంటారు, ఈ సభకు క్షమాపణ చెబుతారనుకుంటే దీన్ని మళ్ళీ తప్పుదోవ పట్టిస్తున్నారు. అధ్యక్షా, ఇపుడు ఈ సభలో నేను ఏం మాట్లాడానో అన్ని రికార్డులు తెప్పించాను. ఎక్కడైనా కానీ వ్యవసాయ పంపుసెట్ల దగ్గర వీళ్ళు మీటర్లు పెడతరని నేను మాట్లాడానా? నేను స్పష్టంగా ఒక్క మాట అడగాలనుకుంటున్నాను. ఆ వెనుక కూర్చున్నాయన (శ్రీ జగదీష్‌రెడ్డి గారిని ఉద్దేశించి) విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు.

అధ్యక్షా, మనందరం వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చాము, గ్రామాల నుంచి వచ్చాము. ఆ మాత్రం ఇంగిత జ్ఞానం లేకుంటే, అవగాహన లేకుంటే కూడా రాజకీయాల్లోకి రాలేము. నేను ఒక మాట అడగదలచుకున్నాను. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర 100 శాతం మీటర్లు పెడితే, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కడుంటాయి అధ్యక్షా. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల క్రింద వ్యవసాయ కనెక్షన్లు ఉండవా? వ్యవసాయానికి పవర్ పోయే దగ్గర హోల్‌సేల్‌గా డిస్ట్రిబ్యూషన్‌కు మీటర్లు పెడుతున్నావు. ఇండివిడ్యువల్ వ్యవసాయదారునికి నువ్వు మీటర్లు పెట్టడంలేదు. కానీ నేను ఎక్కడైనా ఆ మాట అన్నానా? నేను ఎగ్జాక్ట్‌గా ఇందులో ఉన్న కంటెంటును చదివి వినిపించి నరేంద్ర మోదీతోటి వీళ్ళు 2017వ సంవత్సరం జనవరి 4వ తేదీనాడు సంతకాలు పెట్టారు. ఆ సంతకాలలో స్పష్టంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర జూన్ 30వ తారీఖు 2017 సంవత్సరం నాడు మీటర్లు పెడతారు, అదేవిధంగా ఫీడర్ మీటర్ల దగ్గర జూన్ 2017న పెడతారు, అదేవిధంగా 500 యూనిట్లు వినియోగించే వినియోగదారుల దగ్గర స్మార్ట్ మీటర్లు పెడతారు డిసెంబరు 31, 2018లోపు. అదేవిధంగా 200 యూనిట్లు వినియోగించే వినియోగదారుల దగ్గర 2019 వ సంవత్సరంలో స్మార్ట్ మీటర్లు పెడతారని చెప్పి ఎవరెవరు సంతకాలు పెట్టారో అధికారుల పేర్లు కూడా చెప్పాను.

ఇప్పుడు నేను అడుగుతున్నా అధ్యక్షా. స్పష్టంగా ఈ రికార్డు అంతా ఇక్కడ ఉంది. ఈ రికార్డును కూడా వారిని ఒకసారి చూడమనండి. మళ్ళీ సభను తప్పుదోవ పట్టించి ముఖ్యమంత్రిగారు తొందర పడతారు, కాగితాలు తెచ్చిస్తే చదువుతరు. నాకేమి తొందర ఉంది? పదవి పోయినందుకు మీకు తొందరుంది, మీకు బాధ ఉంది, మీకు దుఃఖం ఉంది, ఆ దుఃఖంలో మీరు ఏమి మాట్లాడుతున్నారో మీకు అర్థమవుతలేదు.

ఈరోజు మీరు స్పష్టంగా ఒప్పందాలు చేసుకున్నారు. నరేంద్రమోదీగారు మీరు కలిసి 2017 సంవత్సరం జనవరి 4న సంతకాలు పెట్టారు. ఈ ఒప్పందం ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఒప్పందాలను ఒకవేళ అమలు చేయలేకపోతే, ఈ స్మార్ట్ మీటర్లు బిగించకపోతే, ఈ అగ్రిమెంటును ఉల్లంఘించామని కేంద్ర ప్రభుత్వం డిస్కంల మీద చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇప్పుడు మెడమీద కత్తి వేళ్లాడుతుంది. వీళ్ళు చేసిన దుర్మార్గం, దుర్మార్గమైన ఒప్పందాలు తెలంగాణ రాష్ట్రానికి గుదిబండగా మారింది. ఆనాడు వాళ్ళు ప్రేమించుకున్నప్పుడు సంతకాలు పెట్టుకున్నప్పుడు ఇవన్నీ కనపడలేదు. కానీ ఎన్నికలొచ్చినపుడు వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెడితే రైతులు ఉరేస్తారని తెలిసి ఈరోజు మేము తిరగబడ్డాం, మేము 30,000 కోట్ల రూపాయలు తెచ్చుకోలేదు.. ఎవరిని మభ్యపెడుతున్నారు అధ్యక్షా? ఇప్పుడు కూడా మేము స్పష్టంగా చెపుతున్నాం ఇది మీరు సంతకాలు పెట్టిందా? కాదా. మీరు ఒప్పందాలు చేసిందా? కాదా? ఈ 28 పేజీలలో మీరు సంతకాలు పెట్టి తెలంగాణ రాష్ట్రవిద్యుత్ శాఖను కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పి, ఈరోజు విధిలేని పరిస్థితిని తెలంగాణ రాష్ట్రానికి, విద్యుత్ శాఖకు కల్పించి మళ్ళీ కూడా అబద్ధాలతో కప్పిపుచ్చే ప్రయత్నం

చేస్తున్నారు. ఇప్పటికైనా మీ అనుభవాన్ని అంతా అబద్ధాల కోసం వినియోగించకు. మీ అనుభవం కనీసం ప్రజలకు, రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా, అదేవిధంగా గతంలో చేసిన పాపాలు సభ ద్వారా చర్చకు వచ్చినపుడు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెపితేరేపు రాబోయే రోజుల్లో ఒకటో, అరో సీట్లు వస్తాయి. అంతే తప్ప ఇట్లానే అబద్ధాలు చెపితే ఈసారి ఒక్క వార్డు మెంబరుగా కూడా గెలవరు. ఈసారి పార్లమెంటు మెంబరు పోయింది. ఒక్కటి రాలేదు, గుండుసున్నా వచ్చింది, ఇట్లానే మాట్లాడితే పంచాయతీ మెంబరు కూడా గుండుసున్నా అయితది. కాబట్టి నేను వారికి చెప్పదలచుకున్నది ఒక్కటే. ఇట్లాంటి అబద్ధాలతోని మీరు ఎక్కువ కాలం వెళ్ళదీయలేరు. మీరు ఇప్పటికైనా ఈ బడ్జెట్ సమావేశాలల్లో ఈ డాక్యుమెంటును మేము ప్రజలల్లోకి తీసుకొచ్చి పెట్టాం, ఈ సభలో పెట్టినం, ఇప్పటికైనా వాస్తవాలు బయటకు వచ్చాయి, తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలి.

9.10 రా. ఇంత కాలం ఊకదంపుడు ఉపన్యాసాలు ఏవైతే చేశారో, మేము కేంద్ర ప్రభుత్వం మీద పోరాటం చేశాము, మేము సంతకాలే పెట్టలేదు, మేము మీటర్లు పెట్టమన్నామని చెప్పామని చెప్పడం పచ్చి అబద్ధాలు అధ్యక్షా. సంతకాలు పెట్టిన అధికారుల పేర్లను మళ్లీ ఒకసారి చదివి వినిపించదలుచుకున్నాను అధ్యక్షా. ప్రభుత్వం తరఫున వెళ్లి సంతకాలు పెట్టింది అజయ్ మిశ్రా IAS, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎనర్జీ డిపార్ట్‌మెంట్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ మరియు సదరన్ డిస్కం పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ శ్రీ రఘుమా రెడ్డి, ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ, ఏ. గోపాల్ రావు, ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వీరందరూ స్పష్టంగా ఒప్పందాలు చేసి, సంతకాలు పెట్టి, ప్రజలు ఎప్పుడైతే గుర్తు పట్టి కర్రు కాల్చి వాత పెడతారని అనుకున్నారో అప్పుడే మాట తిప్పేసి మాట్లాడుతున్నారు అధ్యక్షా. ఈ రోజు ఈ ఒప్పందం ప్రకారం తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యంగా జెన్కో మరియు ట్రాన్స్‌కో విద్యుత్తు సంస్థలపై ఈ ఒప్పందాన్ని అమలు చేయకపోతే, ఈ అగ్రిమెంటును ఉల్లంఘించినందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. ఇప్పుడు విధి లేని పరిస్థితుల్లో స్మార్ట్ మీటర్లు వినియోగదారులకు పెట్టక తప్పని పరిస్థితి మన ప్రభుత్వానికి, మన ప్రజలకు వచ్చింది. కాబట్టి, వారు ఇప్పటికైనా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెబితే బాగుంటుందని అని మీ ద్వారా తెలియజేస్తున్నాను. వారు మాట్లాడిన అబద్ధాలన్నింటిని రికార్డుల నుండి తొలగించాలని కోరుతున్నాను అధ్యక్షా.

(బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

(మైకు లేకుండా హరీష్ రావుగారు.. తనకు కొంత సమయం ఇవ్వాలని అధ్యక్షులను కోరడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్:– క్లారిఫికేషన్స్ అన్నింటిని మినిస్టర్ గారు వ్రాత రూపంలో మీకందరికీ పంపిస్తారు.

(బీఆర్ఎస్ సభ్యులు... తమకు మాట్లాడడానికి మైకివ్వాలని వెల్ వద్దకు వచ్చారు)

మీరిలా చేయడం వల్ల వేరే పార్టీలకు అవకాశం దొరకదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అధ్యక్షా, సమగ్రమైన క్లారిఫికేషన్స్‌ను అంతా సంపూర్ణంగా ......, ఇప్పటికే అధ్యక్షా, దయచేసి పెద్దలందరినీ నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. కౌన్సిల్‌లో కూడా చాలా మంది వెయిట్ చేస్తున్నారు. ఇప్పుడు సమయం రాత్రి గం.9.12నిమిషాలవుతోంది, కాలాతీతమైనది. దయచేసి ఇంకా ఏమన్నా మాట్లాడేది ఉంటే వారు డిమాండ్స్‌లో మాట్లాడవచ్చు. క్లారిఫికేషన్స్‌ను నేను సంపూర్ణంగా చెప్పాను. దయచేసి ఎవరికన్నా కావాలంటే వారికి వ్రాత పూర్వకంగా పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్:– 29.07.2024 సోమవారం ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశమగుటకు సభను వాయిదా వేస్తున్నాను.

(29.07.2024 సోమవారం ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశమగుటకు రాత్రి 9.14 గంటలకు సభ వాయిదా పడింది.)

* * *

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Assembly and Printed
at Assembly Press, Public Gardens, Hyderabad.”